
'సంపద పంపిణీ సక్రమంగా జరిగితే అట్టడుగు వర్గాలకు చేరుతుంది. అప్పుడే వారి కొనుగోలు శక్తి పెరుగుతుంది'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 14+4+16 వెల: ₹ 5.00

సంపుటి: 11 సంచిక: 298

శనివారం 19-1-2019

SIMULTANEOUSLY PRINTED AT NALGONDA | HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL

Lalithaa® © లలితా జ్యూవెల్లరి మార్ట్ ప్రై. లిమిటెడ్



ఇది ప్రకటన కాదు!

మీ కష్టార్జితానికి సంబంధించినది!

మా వద్ద కోట్లాది రూపాయలు తీసుకునే బ్రాండ్ అంబాసిడర్లు లేరు... తియ్యని మాటలతో మైమరిపించే ఉద్యోగులు మా షోరూంలో అస్సలు లేరు.. టీ, కాఫీ, కూల్‌డ్రింక్స్ వంటి ఆతిథ్యాలతో ఆకట్టుకునే తీరు మేం ప్రదర్శించం.. నగల రంగంలో వీటిని అనుసరించడం చాలా క్లిష్టమైన విషయం. ఇది గొప్ప విషయమని చెప్పడం లేదు. మీరు చెల్లించే డబ్బుకు పూర్తిస్థాయి విలువతో బంగారాన్ని అందించడమే, వీటన్నింటికన్నా గొప్ప విషయం! అదే లలితా జ్యూవెల్లరీ అక్షరాలా అనుసరిస్తోంది!!

ఒక్కసారి ఆలోచించండి! మార్కెట్‌లోని పలురకాల డ్రామాల వల్ల మీరు పొందే బంగారం విలువ పెరుగుతుందా? మీరు చెల్లించే డబ్బుకు న్యాయమైన గ్రాముల బంగారాన్ని ఇంటికి తీసుకెళ్తున్నారా? ఇదే ఆలోచించాల్సిన విషయం. అందుకే మేం మీ కష్టార్జితాన్ని గౌరవిస్తాం.

గ్రాముకు రూ.50, రూ.100 తగ్గింపు, V.A.లో 50%, 20% రాయితీ, పాతనగలు ఎక్స్ఛేంజ్ చేసుకునేటప్పుడు గ్రాముకు రూ.100 ఎక్కువ.. వంటి జిమ్మిక్కు ఆఫర్లను చూసి పక్కదోవ పట్టకండి. ఇలాంటి ఆఫర్లన్నీ ఎందుకు పండగలు, ప్రత్యేకమైన రోజుల్లో ఇస్తున్నారు?.. నిజంగానే మీ మంచి కోరుకునేవారైతే.. ప్రతిరోజూ ఇలాంటి ఆఫర్లను ఇవ్వొచ్చుగా. ఇంకోవిషయం.. కాస్త ధరలు తగ్గించమని మేనేజరు దగ్గరకు వెళితే.. 2% లేదా 3% తగ్గిస్తారు. ఒకవేళ.. అలా భేరమాడే శక్తి లేనివాళ్ల పరిస్థితి ఏంటి?... వాళ్లు మోసపోయినట్టేగా!.. అసలు కస్టమర్లను అలా ఎందుకు కన్ఫ్యూజ్ చేయాలి. అందుకే లలితా జ్యూవెల్లరిలో మేం అలాంటివేం చేయం.

గరిష్ట గ్రాముల బంగారాన్ని పొందామనే సంతృప్తిని మీకు కలిగించడమే మా లక్ష్యం! మార్కెట్‌లోనే మరెవరికీ సాధ్యంకాని తక్కువ ధరల్లో, నాణ్యమైన నగలను మీకు అందించడంపై మాత్రమే మేం దృష్టిపెడుతున్నాం. సుస్వాగతం!



విజయవాడలో

బ్రహ్మాండమైన ప్రారంభోత్సవం.
21.01.2019, సోమవారం.

60-9-10, పిన్నమనేని పాలిక్లినిక్ రోడ్,
సిద్ధార్థ నగర్, సిద్ధార్థ క్యాటరింగ్ కాలేజ్ ఎదురుగా.
ఫోన్: 0866-2481133 / 91332 98333
91332 98444.

మార్కెట్‌లోని ఉచితాలు,
ఆఫర్లను చూసి పక్కదోవ పట్టకండి.
దయచేసి మా వద్ద ఎస్టిమేట్‌స్లిప్,
మొబైల్‌లో ఫొటోను తీసుకోండి.
నాలుగైదు షోరూంలలో
ధరలు పోల్చిచూడండి.



లలితా జ్యూవెల్లరి మార్ట్ ప్రై. లిమిటెడ్

త్వరలో రాజమండ్రిలో!

లక్షలాది డిజైన్లు! 100% నాణ్యత - BIS 916 హాల్‌మార్క్



వైజాగ్
29-1-75/1, ఆర్‌టీసీ బస్టాండ్,
ద్వారకా నగర్.
ఫోన్: 0891 - 6600001.



తిరుపతి
481/482, రెడ్డి అండ్ రెడ్డి కాలనీ,
మాస్కరోడ్, (V.V. మహల్‌రోడ్)
ఫోన్: 0877 - 666 0505 /
0606 / 7888.



హైదరాబాద్
6-3-883, SBR సౌక్,
రాజీవ్‌గాంధి విగ్రహం ఎదురుగా,
సోమాజిగూడ సర్కిల్.
ఫోన్: 040 - 6748 6677.

విశాఖపట్నం • తిరుపతి • హైదరాబాద్ • చెన్నై • తిరువళ్లూరు • మదురై • తిరుచ్చి • పుదుచ్చేరి
కుంభకోణం • రామనాథపురం • కోయంబత్తూరు • సేలం • నాగర్‌కోవిల్ • ఈరోడ్ • బెంగళూరు

www.lalithaajewellery.com

Lalithaa® ©

నగల విక్రయాల్లో.. నిజం, పారదర్శకత!

బంగారు ఆభరణాలు తయారీ ధరకే..!



వజ్రాభరణాలు

క్యారెట్ రూ.46,000 కన్నా అధికంగా ఇస్తున్నారంటే..

మీరు తెలిసే మోసపోతున్నట్టు!

భారతదేశంలోనే తక్కువ ధరకు వజ్రాభరణాలు!

క్యారెట్ రూ. 46000 నుంచి!

V.A. గ్రాముకు రూ.975 మాత్రమే



అన్ని వజ్రాభరణాలకు అంతర్జాతీయ స్థాయి సర్టిఫికెట్ అందజేస్తాం.

మా దగ్గర కొన్న వజ్రాభరణాలకు 100% ఎక్స్ఛేంజ్ చేసుకునే సౌకర్యం మరియు 85% క్యాష్‌బాక్ సౌకర్యం.

100% Quality. E-F Colour Grade & VVS Clarity.

నాణ్యత తక్కువైన G-H కలర్‌గ్రేడ్ ఆభరణాలను మేం విక్రయించం.

వెండి వస్తువులు

కనువిందు చేసే సంప్రదాయ మరియు వినూత్నమైన వెండిసామగ్రి.

మార్కెట్‌లోనే అతి తక్కువ ధరకు అందిస్తున్నాం!



నగల బుకింగ్ పథకం

One Time Payment !

ఏ నగకూ 100% V.A. లేదు

మొత్తం నగదును ఒకసారి చెల్లించి, తర్వాత..
V.A. లేకుండా నగలు కొనుగోలు చేసుకోండి.

5 నెలల నుంచే ఫలితం!

11 నెలల తర్వాత నగను కొనేటప్పుడు, 14% లేదా 16% వరకు V.A. ఉన్న నగ అయినప్పటికీ..
1% V.A. కూడా చెల్లించనక్కర్లేదు.

మీ పాత నగలను ఇచ్చి కూడా ఈ పథకంలో చేరొచ్చు.

కేవలం అరశాతం (0.5%) మీ పాత బంగారు నగలను మెల్టింగ్, ప్యూరిఫికేషన్ చేసేందుకు పట్టుకుంటాం.

నగలు కొనుగోలు పథకం

11 నెలల 'నగలు కొనుగోలు పథకం'!

తొలి వాయిదా ఉచితం!
+
V.A. 50% ఉచితం!

ఈ సువర్ణ అవకాశం అన్ని బంగారు నగలకు వర్తిస్తుంది!

రూ.1000 / రూ.1500 / రూ.2000 / రూ.2500
చిన్న వాయిదాలు, రెండింతల ప్రయోజనం!

ప్రతినెలా నగల కొనుగోలు పథకంలో చెల్లిస్తున్నది డబ్బు కాదు..
అది మీ శ్రమ! అందుకు తగ్గ ఫలితాన్ని అందించాలన్నదే నా ఉద్దేశం!

లలితా జ్యువెల్లరి మార్ట్ ప్రై. లిమిటెడ్

100% నాణ్యత - BIS 916 హాల్‌మార్క్
లక్షలాది డిజైన్లు!

వైజాగ్ : 29-1-75/1, ఆర్‌టీసీ బస్టాండ్, ద్వారకా నగర్. ఫోన్: 0891-6600001.

తిరుపతి : 481/482, రెడ్డి అండ్ రెడ్డి కాలనీ, మాస్కరోడ్, (V.V. మహల్‌రోడ్) ఫోన్: 0877-666 0505 / 0606 / 7888.

విజయవాడ : 60-9-10, పిన్నమనేని పాలిక్లినిక్ రోడ్, సిద్ధార్థ నగర్,
సిద్ధార్థ క్యాటెరింగ్ కాలేజ్ ఎదురుగా. ఫోన్: 0866-2481133 / 91332 98333 / 91332 98444.

హైదరాబాద్ : 6-3-883, SBR సౌక్, రాజీవ్‌గాంధి విగ్రహం ఎదురుగా, సోమాజిగూడ సర్కిల్. ఫోన్: 040 - 6748 6677. www.lalithaajewellery.com

చెన్నై • తిరువళ్లూరు • మదురై • తిరుచ్చి • పుదుచ్చేరి • కుంభకోణం • బెంగళూరు • రామనాథపురం • కోయంబత్తూరు • సేలం • నాగర్‌కోవిల్ • ఈరోడ్



సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 14+4+16 వెల: ₹ 5.00

సంపుటి: 11

సంచిక: 298

శనివారం 19-1-2019

SIMULTANEOUSLY PRINTED AT NALGONDA | HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL



'మిషన్ ఆసీస్' దిగ్విజయం

- చివరి వన్డేలోనూ భారత్ ఘన విజయం
- 7 వికెట్లతో ఆస్ట్రేలియా చిత్తు.. చహల్‌కు 6 వికెట్లు.. ధోని, జాదవ్ అర్ధ సెంచరీలు
- 2-1తో సిరీస్ సొంతం..

– స్పోర్ట్స్‌లో



భట్టికే సీఎల్పీ కిరీటం...

సాక్షి, హైదరాబాద్: కాంగ్రెస్ శాసనసభాపక్ష (సీఎల్పీ) నేతగా ఖమ్మం జిలా మధిర శాసన సభ్యుడు మల్లు భట్టివిక్రమార్క నియమితులయ్యారు. ఈ పదవి కోసం పార్టీలోని సీనియర్ నేతలు తీవ్రంగా పోటీపడినప్పటికీ.. భట్టి వైపే కాంగ్రెస్ అధిష్టానం మొగ్గుచూపింది. ఏఐసీసీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు ఆయన్ను సీఎల్పీ నేతగా నియమిస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఎన్నికల సమయంలో పార్టీ ప్రచార కమిటీ

- విక్రమార్కుడికే పట్టంగట్టిన అధిష్టానం.. కలిసొచ్చిన రాజకీయ, సామాజిక సమీకరణాలు
- 3 దశాబ్దాలుగా రాజకీయాల్లో..
- నమ్మకాన్ని నిలబెట్టుకుంటా: భట్టి

చైర్మన్‌గా పనిచేసిన భట్టి వైపే రాహుల్ మొగ్గుచూపారు. సామాజిక సమీకరణాల కోణంలోనూ దళిత వర్గాలకు చెందిన భట్టిని ప్రతిపక్ష నాయకుడిగా నియమిస్తే బాగుంటుందనే ఆలోచనతో రాహుల్ ఈ నిర్ణయం తీసుకున్నారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ప్రచార కమిటీ చైర్మన్‌ను సీఎల్పీ నేతగా ఎన్నుకునే ఆనవాయితీ కాంగ్రెస్‌కు ఉంది. అయితే.. ఈసారి సీఎల్పీ నేత పదవి కోసం చాలా మంది నేతలు ప్రయత్నించారు. టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో పాటు మాజీ మంత్రులు శ్రీధర్‌బాబు,

మిగతా 2వ పేజీలో ▶

పోచారం ఏకగ్రీవం

తెలంగాణ రెండో శాసనసభాపతిగా శ్రీనివాస్‌రెడ్డి ఎన్నిక

- బాధ్యతల స్వీకరణకు సీఎం, ఇతరుల ఆహ్వానం
- స్పీకర్ స్థానం వరకు సాదరంగా తీసుకెళ్లిన కేసీఆర్, ఉత్తమ్, బలాల తదితరులు
- ఉదయం 11: 10 గంటలకు బాధ్యతలు స్వీకరించిన పోచారం
- ఆయన ఎన్నికను అభినందిస్తూ 25 మంది సభ్యుల ప్రసంగాలు
- ఏకగ్రీవానికి సహకరించిన ప్రతిపక్షాలకు సీఎం కృతజ్ఞతలు



శుక్రవారం స్పీకర్‌గా బాధ్యతలు స్వీకరించి సభాపతి స్థానంలో కూర్చున్న పోచారం శ్రీనివాస్‌రెడ్డి

సాక్షి, హైదరాబాద్

తెలంగాణ రెండో శాసనసభ స్పీకర్‌గా బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. స్పీకర్ పదవికి శ్రీనివాస్‌రెడ్డి గురువారం ఒక్కరే నామినేషన్ వేయడంతో ఆయన ఎన్నిక ఏకగ్రీవమైంది. శుక్రవారం ఉదయం 11 గంటలకు శాసనసభ సమావేశమైంది. తాత్కాలిక స్పీకర్ ముంతాజ్ అహ్మద్‌ఖాన్ వెంటనే తొలిరోజు ప్రమాణం చేయని ఎమ్మెల్యేలతో ఈ కార్యక్రమం కొనసాగించారు. అనంతరం స్పీకర్ ఎన్నికను ప్రకటించారు. 'తెలంగాణ శాసనసభ స్పీకర్ పదవికి నిర్వహించిన ఎన్నికల ప్రక్రియలో పోచారం శ్రీనివాస్‌రెడ్డి ఒక్కరే నామినేషన్ దాఖలు చేశారు. ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్‌రావు, ఎమ్మెల్యేలు అజ్మీరా రేఖానాయక్ (టీఆర్‌ఎస్), వి.ఎం.అబ్రహం (టీఆర్‌ఎస్), తలసాని శ్రీనివాస్ యాదవ్ (టీఆర్ఎస్), అహ్మద్ బిన్ అబ్దుల్ బలాల(ఎంఐఎం), మల్లు భట్టివిక్రమార్క (కాంగ్రెస్) స్పీకర్ పదవికి శ్రీనివాస్‌రెడ్డిని ప్రతిపాదించారు. ఒకే నామినేషన్ దాఖలు కావడంతో శ్రీనివాస్‌రెడ్డి ఏకగ్రీవంగా స్పీకర్‌గా ఎన్నికయ్యారు' అని ప్రకటించారు. స్పీకర్‌గా శ్రీనివాస్‌రెడ్డిని బాధ్యతలు చేపట్టాల్సిందిగా కోరారు. సభానాయకుడు, ఇతర పార్టీల నేతలు కలసి ఈ ప్రక్రియ కొనసాగించాలని సూచించారు. దీంతో సీఎం కేసీఆర్ లేచి కాంగ్రెస్, ఎంఐఎం సభ్యుల వద్దకు వెళ్లి ఆహ్వానించారు. అలాగే పోచారం వద్దకు వెళ్లి చేతిలో చెయ్యి వేసి అభినందనపూర్వకంగా ఆహ్వానం పలికారు. సీఎం కేసీఆర్, కాంగ్రెస్ ఎమ్మెల్యే ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎంఐఎం ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్ బలాల, టీఆర్‌ఎస్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డిని స్పీకర్ సీటు వద్దకు తోడ్కొని వెళ్లారు. తాత్కాలిక స్పీకర్ ముంతాజ్ అహ్మద్‌ఖాన్ ఒకవైపు, కేసీఆర్ సహా మిగిలిన పార్టీల నేతలు మరోవైపు ఉండగా పోచారం శ్రీనివాస్‌రెడ్డి ఉదయం 11.10 గంటలకు స్పీకర్ సీటులో కూర్చున్నారు. వెంటనే పోచారం సభా నిర్వహణ ప్రారంభించారు. స్పీకర్ ఎన్నికపై మాట్లాడాలని సభానాయకుడైన సీఎం కేసీఆర్‌కు సూచించారు. దీంతో కేసీఆర్, మంత్రి మహమూద్ అలీతోపాటు కాంగ్రెస్, ఎంఐఎం, టీఆర్‌ఎస్‌లకు చెందిన 25 మంది ఎమ్మెల్యేలు పోచారం శ్రీనివాస్‌రెడ్డికి అభినందనలు తెలిపారు. శ్రీనివాస్‌రెడ్డి వ్యక్తిగత, రాజకీయ జీవితంలోని

మిగతా 2వ పేజీలో ▶

హైదరాబాద్‌లోని కుషాయిగూడలో సిలిండర్ పేలుడు ధాటికి పూర్తిగా ధ్వంసమైన భవనం మొదటి అంతస్తు



పేలిన సిలిండర్..

ఇంటి యజమాని సహా రోడ్డుపై వెళ్తున్న వ్యక్తి మృతి

- తీవ్రంగా గాయపడ్డ యజమాని భార్య... మరికొందరికీ గాయాలు
- పేలుడు ధాటికి ఇంట్లోని మొదటి అంతస్తు పూర్తిగా ధ్వంసం
- ఎగిరిపడ్డ శిథిలాలు.. చుట్టుపక్కల పాక్షికంగా దెబ్బతిన్న ఇళ్లు
- పైప్‌కు రంధ్రాలతో రాత్రంతా గ్యాస్ లీక్
- ఉదయం కరెంట్ స్విచ్ స్పార్క్‌తో అంటుకున్న మంటలు, భారీ పేలుడు
- కెమికల్ ఎక్స్‌ప్లోజరే కారణమన్న పోలీసులు
- హైదరాబాద్‌లోని కుషాయిగూడలో దుర్ఘటన

5లో

రిసార్టుకు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు

రసకందాయంలో కర్ణాటక రాజకీయాలు

- వివరాలు 9లో

29న 'రీజినల్' డీపీఆర్‌కు ఆమోదం..!



- అలైన్‌మెంట్లను ఖరారు చేయనున్న కేంద్ర ప్రభుత్వం
- ఆ తర్వాత 2, 3 రోజులకు అధికారిక అనుమతులు వచ్చే అవకాశం
- ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్
- కేంద్ర ప్రభుత్వ అనుమతిపై అధికారుల ధీమా

2లో

రైతుకు నీరివ్వడమే ముఖ్యం



అంతకుమించిన ప్రాధాన్యత మరొకటి లేదు: సీఎం కేసీఆర్

- ప్రాజెక్టుల నిర్మాణంపై ప్రగతి భవన్‌లో అధికారులతో సమీక్ష
- ఐదేళ్లలో 1.25 కోట్ల ఎకరాలకు సాగు నీరివ్వడమే లక్ష్యం
- ప్రాజెక్టులకు నిధుల కొరత లేదు.. వెంటనే బిల్లుల చెల్లింపులు
- తమ్మిడిహెట్టి బ్యారేజీ, పెద్దవాగు నీటి వినియోగంపై సమగ్ర వ్యూహం.. వచ్చే నెలలో పాలమూరు, డిండి ప్రాజెక్టులను స్వయంగా పరిశీలిస్తా

- వివరాలు 4లో

టాప్ 50లో నిలవడమే లక్ష్యం



- సంస్కరణల జోరు కొనసాగిస్తాం.. నియంత్రణలు తొలగిస్తాం
- మన ఆర్థిక వ్యవస్థపై అంతర్జాతీయ సంస్థల విశ్వాసం
- వైబ్రంట్ గుజరాత్ సదస్సులో ప్రధాని

- వివరాలు 10లో

బడి.. సమస్యల ఒడి!

పాఠశాలల్లో సదుపాయాలు అంతంతే!



- 42.8 శాతం స్కూళ్లలో తాగునీటికి కటకటే
- 89 శాతం పాఠశాలల్లో కంప్యూటర్లు లేవు
- 39.9 శాతం స్కూళ్లలో పీఈటీలకు దిక్కులేదు
- 33 శాతం స్కూళ్లలో ఆట స్థలాల ఊసేలేదు
- 22 శాతం పాఠశాలల్లో లైబ్రరీలు లేవు..
- పాఠశాలల్లో సదుపాయాల లెక్క తేల్చిన అసర్

- వివరాలు 5లో



శుక్రవారం అసెంబ్లీలో పోచారంను స్పీకర్ కుర్చీ వద్దకు తీసుకెళ్తున్న సీఎం కేసీఆర్, ఉత్తమ్‌కుమార్, ఈటల రాజేందర్, అబ్దుల్లా బలాలా



పోచారం శ్రీనివాస్‌కు స్పీకర్ బాధ్యతలు అప్పగిస్తున్న ప్రొటెం స్పీకర్ ముంతాజ్‌ఖాన్



పోచారంకు శుభాకాంక్షలు తెలుపుతున్న సీఎం కేసీఆర్. చిత్రంలో ఎమ్మెల్సీ ఫరూక్ హుస్సేన్, ఉప ముఖ్యమంత్రి మహమూద్ అలీ, శ్రీనివాస్‌గౌడ్, పల్లా రాజేశ్వర్ రెడ్డి తదితరులు

పోచారం ఏకగ్రీవం

▶ మొదటి పేజీ తరువాయి

అంశాలను స్పృశిస్తూ మాట్లాడారు. తెలంగాణ శాసన సభకు ఆయన గుర్తింపు తీసుకొస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో వ్యవసాయ మంత్రిగా ఆయన చేసిన కృషిని అభినందించారు.

ఏకగ్రీవానికి అందరూ ఒప్పుకోవడం హర్షణీయం: సీఎం కేసీఆర్

స్పీకర్‌గా పోచారం ఏకగ్రీవంగా ఎన్నిక కావడం ఆనందదాయకమని సీఎం కేసీఆర్ పేర్కొన్నారు. స్పీకర్ ఎన్నికను ఏకగ్రీవం చేసిన కాంగ్రెస్, బీజేపీ, ఎంఐఎం పార్టీలకు కృతజ్ఞతలు తెలియజేశారు. స్పీకర్ ఏకగ్రీవ ఎన్నికకు సహకరించాలని కోరగానే అంగీకరించిన పీసీసీ చీఫ్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి, బీజేపీ అధ్యక్షుడు కె.లక్ష్మణ్‌కు, ఎంఐఎం అధినేత ఒవైసీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. 'ఏకగ్రీవ ఎన్నికకు అన్ని పార్టీలు ఒప్పుకోవడం హర్షణీయం. పోచారం శ్రీనివాస్‌రెడ్డి అనేక మెట్లు అధిగమిస్తూ ఆరుసార్లు శాసనసభకు ఎన్నికయ్యారు. వ్యవసాయ మంత్రిగా పోచారం హయాంలో వ్యవసాయం బాగా అభివృద్ధి చెందింది. పోచారం ఆధ్వర్యంలో ప్రవేశపెట్టిన రైతు బంధు, రైతు బీమా పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయి. వ్యవసాయ మంత్రిగా పోచారం అందించిన సేవలను నేను మరిచిపోలేను. రైతు బంధు పథకాన్ని ఐక్యరాజ్యసమితి కూడా ప్రశంసించింది. పోచారం కాలుమోపిన వేళావిశేషం బాగుంది. అందుకే వ్యవసాయంలో అద్భుత ఫలితాలు వచ్చాయి. రైతు బంధు పథకాన్ని కాలియా అనే పేరుతో ఒడిశాలో ప్రవేశపెడుతున్నట్లు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ చెప్పారు. పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ కూడా అక్కడ ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. అలాగే మరికొన్ని రాష్ట్రాలు ఈ పథకం అమలును పరిశీలిస్తున్నాయి' అని కేసీఆర్ తెలిపారు.



శుక్రవారం అసెంబ్లీలో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి కేసీఆర్

నా కేబినెట్‌లో ఆయన లేకపోవడం లోటే...

'ఉస్మానియా ఇంజనీరింగ్ కాలేజీలో మెకానికల్ ఇంజనీరింగ్ చదువుతున్నప్పుడు తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారు. 1977లో సింగిల్ విండో చైర్మన్‌గా రాజకీయ ప్రస్థానం ప్రారంభించారు. నేను అప్పుడు ఇదే పదవిలో ఉన్నాను. బాన్సువాడ ఉప ఎన్నికలో అఖండమైన మెజారిటీతో గెలుపొందారు. అందుకే పోచారం శ్రీనివాస్‌రెడ్డి లక్ష్మీపుత్రుడని మేము పిలుచుకుంటాం. సుదీర్ఘ రాజకీయ జీవితంలో గొప్ప సేవలు అందించిన పోచారం శ్రీనివాస్‌రెడ్డి రాజ్యాంగ అత్యున్నత స్థానంలో బాధ్యతలు స్వీకరించడంపై ఆయన సొంత ఊరు పోచారంవాసులు సంబురాలు చేసుకున్నారు. నా కేబినెట్‌లో ఆయన లేకపోవడం ఒక విధంగా లోటే. పోచారం స్థానంలో సమర్థుడికి బాధ్యతలు అప్పగిస్తాం. తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలోనూ పోచారం పోరాడారు. పోచారం శ్రీనివాస్‌రెడ్డికి... నిజాంసాగర్ ఆయకట్టుకు అవినాభావ సంబంధం ఉంది. ఉమ్మడి రాష్ట్రంలో ఆ ప్రాజెక్టు ఆయకట్టు తగ్గింది. వంద ఎకరాలు ఉన్న పోచారం ఉమ్మడి కుటుంబ పొలం ఇలాగే తగ్గింది. పోచారం శ్రీనివాస్‌రెడ్డిదీ ఇప్పటికీ ఉమ్మడి కుటుంబమే. ఆ కుటుంబానికి పెద్దగా శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు. ఇప్పుడు రాజ్యాంగపరంగా పెద్దదైన సభాపతి పదవిని శాసనసభ పెద్దగా నిర్వహిస్తారు. శ్రీనివాస్‌రెడ్డికి వివాదరహితుడిగా పేరుంది. భగవంతుడు ఆయనకు పరిపూర్ణమైన ఆరోగ్యం, ఆయుష్షు ఇవ్వాలి' అని కేసీఆర్ పేర్కొన్నారు.

న్యాయబద్ధంగా వ్యవహరిస్తా: స్పీకర్ పోచారం

తెలంగాణ రెండో శాసనసభకు స్పీకర్‌గా తనను ఎన్నుకున్నందుకు ఎమ్మెల్యేలకు పోచారం హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే తాను ఏకగ్రీవంగా ఎన్నికయ్యేందుకు కృషి చేసిన సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. 'శాసన సభాపతి పదవి అత్యంత కీలకం. సభ నిర్వహణలో అనేక సమస్యలు ఎదుర్కోవాల్సి ఉంటుంది. విధుల నిర్వహణలో సభాపతిగా న్యాయబద్ధంగా వ్యవహరిస్తా. సభ్యులందరి సహకారంతో సభా కార్యక్రమాలను ఆదర్శవంతంగా నిర్వహించేందుకు కృషి చేస్తా. అసెంబ్లీని ప్రజాసమస్యలు చర్చించే వేదికగా నడుపుకోవడం మనందరి బాధ్యత. ఒకరిపై ఒకరు నిందలు వేసుకోవడం, సభకు అంతరాయం కలిగించడం గౌరవప్రదం కాదు. ప్రజల ఆశలకు, ఆశయాలకు అనుగుణంగా సభ నిర్వహించుకుందాం. ప్రజలకు న్యాయం చేసే క్రమంలో మీరంతా (ఎమ్మె ల్యేలు) సహకరిస్తారని ఆశిస్తున్నా. అందరం కలసి సభను ఆదర్శ శాసనసభగా తీర్చిదిద్దుదాం. శాసన సభ గౌరవాన్ని ఇనుమడింపజేసేలా సభ్యులందరూ వ్యవహరిస్తారని ఆశిస్తున్నా. వ్యవసాయ మంత్రిగా రాష్ట్ర రైతాంగానికి సేవ చేసే అవకాశం కల్పించడమే కాకుండా లక్ష్మీపుత్రుడిగా బిరుదు ఇచ్చిన సీఎం కేసీఆర్‌కు ధన్యవాదాలు' అని పోచారం పేర్కొన్నారు.

ఉద్యమకారుడికి దక్కిన గౌరవమిది: హరీశ్‌రావు

ఎదిగిన కొద్దీ ఒదిగి ఉండే పోచారం మనస్తత్వం గొప్పదని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి కితాబివ్వగా వ్యవసాయ మంత్రిగా శ్రీనివాస్‌రెడ్డి చేపట్టిన కార్యక్రమాలన్నీ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ కొనియాడారు. ఒకప్పుడు తెలంగాణ పదాన్ని వాడకూడదని నిషేధించిన ఈ సభలోనే తెలంగాణ ఉద్యమకారుడు స్పీకర్ కావడం, శ్రీనివాస్‌రెడ్డి స్పీకర్ స్థానంలో కూర్చోవడం ప్రతి తెలంగాణ ఉద్యమకారుడికి దక్కిన గౌరవమని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. హోంమంత్రి మహమూద్ అలీ, ఎమ్మెల్యేలు ఈటల రాజేందర్, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఎం. పద్మా దేవేందర్‌రెడ్డి, వి. శ్రీనివాస్‌గౌడ్, వేముల ప్రశాంత్ రెడ్డి, నోముల నర్సింహయ్య, తలసాని శ్రీనివాస్ యాదవ్, కొప్పుల ఈశ్వర్, గ్యాదరి కిశోర్ కుమార్, బిగాల గణేష్‌గుప్తా, పువ్వాడ అజయ్ కుమార్, గంప గోవర్ధన్, హన్మంత్ షిండే, జాజుల సురేందర్, ఎర్రబెల్లి దయాకర్‌రావు, డి.ఎస్. రెడ్యానాయక్, అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి, బాజిరెడ్డి గోవర్ధన్, ఎ. జీవన్‌రెడ్డి, గంగుల కమలాకర్, ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, ఎంఐఎం ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్ బలాలా సైతం స్పీకర్‌కు అభినందనలు తెలుపుతూ మాట్లాడారు.

పోచారం చతురత...

స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డిని అభినందించే క్రమంలో కాంగ్రెస్ సభ్యుడు జాజుల సురేందర్ చేసిన వ్యాఖ్యలపై వివరణ ఇచ్చే క్రమంలో పోచారం సభ్యులందరినీ నవ్వించారు. జాజుల సురేందర్ మాట్లాడుతూ 'పోచారం శ్రీనివాస్‌రెడ్డి నాకు తండ్రి లాంటి వారు. నేను ఎమ్మెల్యేగా ఎన్నిక కావడంలో స్ఫూర్తిగా నిలిచారు. నేను ఎమ్మెల్యేగా ఎన్నికయ్యేందుకు సహకరించారు' అని అన్నారు. దీనిపై పోచారం వివరణ ఇస్తూ 'జాజుల సురేందర్, నేను టీడీపీలో కలసి పని చేశాం. సురేందర్ మూడుసార్లు ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయారు. అప్పుడు ఆయనకు టికెట్ వచ్చేలా నేను ప్రయత్నించా. మా ఇద్దరిదీ తండ్రీకొడుకుల బంధం అనే ఉద్దేశంతో ఎమ్మెల్యే ఎన్నిక విషయంలో ఆయన అలా అన్నారు. అంతేగానీ ఇటీవలి ఎన్నికల్లో ఆయన ఎమ్మెల్యేగా ఎన్నిక కావడానికి నా సహకారం ఉందని కాదు' అని అనడంతో సభ్యులందరూ నవ్వారు.



పోచారం శ్రీనివాస్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న గవర్నర్ నరసింహన్



ఎమ్మెల్యేలు పద్మాదేవేందర్‌రెడ్డి, రేఖానాయక్‌ల శుభాకాంక్షలు



స్పీకర్‌గా ఎన్నికైన అనంతరం కుటుంబ సభ్యులతో పోచారం శ్రీనివాస్. చిత్రంలో ప్రొటెం స్పీకర్ ముంతాజ్‌ఖాన్

నేడు అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగం

ఉదయం 11.30 గంటలకు ఉమ్మడి సభల సంయుక్త సమావేశం

సాక్షి, హైదరాబాద్: తెలంగాణ రెండో శాసనసభలో తొలిసారి గవర్నర్ ఈఎస్ఎల్ నరసింహన్ ప్రసంగించనున్నారు. శనివారం ఉదయం 11.30 గంటలకు శాసనసభ, శాసనమండలి సంయుక్త సమావేశం జరగనుంది. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కలిసి పాల్గొనే ఉమ్మడి సభల సమావేశంలో గవర్నర్ ప్రసంగిస్తారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే గవర్నర్ ప్రసంగ పాఠాన్ని సిద్ధం చేసింది. గణాంకాలు, వివరాలను పరిశీలించిన అనంతరం సీఎం కేసీఆర్ దీన్ని ఆమోదించారు. సంప్రదాయం ప్రకారం కొత్త శాసనసభ కొలువుదీరిన తర్వాత గవర్నర్ ఉమ్మడి సభలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. దాదాపు గంటసేపు గవర్నర్ ప్రసంగం ఉంటుంది. గవర్నర్ ప్రసంగం అనంతరం ఉభయసభలు ఆదివారానికి వాయిదా పడతాయి. ఆదివారం శాసనసభ, శాసనమండలి వేర్వేరుగా సమావేశమై గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలుపుతాయి. అనంతరం అసెంబ్లీ సమావేశాలు ముగుస్తాయి.

ప్రమాణం చేసిన మాధవరం...

కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హైదరాబాద్‌లో లేకపోవడంతో తొలిరోజు ప్రమాణ స్వీకారం చేయలేదు. తాత్కాలిక స్పీకర్ ముంతాజ్ అహ్మద్‌ఖాన్ శుక్రవారం శాసనసభ సమావేశాలు మొదలుకాగానే ప్రమాణం చేయని ఎమ్మెల్యేల ప్రమాణస్వీకార కార్యక్రమం నిర్వహించారు. మాధవరం కృష్ణారావు ఒక్కరే ప్రమాణం చేశారు. ఎంఐఎం సభ్యుడు అక్బరుద్దీన్ ఒవైసీ, జాఫర్ హుస్సేన్, టీడీపీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, బీజేపీ సభ్యుడు రాజాసింగ్ పలు కారణాలతో రెండో రోజూ ప్రమాణం చేయలేదు.

గవర్నర్‌ను కలిసిన స్పీకర్

సాక్షి, హైదరాబాద్: శాసనసభ నూతన స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి శుక్రవారం గవర్నర్ ఈఎస్ఎల్ నరసింహన్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. పోచారం శ్రీనివాస్‌రెడ్డి కుటుంబసభ్యులు, సన్నిహితులతో కలసి రాజ్‌భవన్‌కు వెళ్లారు. గవర్నర్‌కు పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా గవర్నర్ నరసింహన్ స్పీకర్‌గా ఎన్నికై న శ్రీనివాస్‌రెడ్డికి అభినందనలు తెలిపారు.

భట్టికే సీఎల్పీ కిరీటం...

▶ మొదటి పేజీ తరువాయి

సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎంపీ, ఎమ్మెల్సీ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిల పేర్లు వినిపించాయి. అయితే, అందరు ఎమ్మెల్యేల అభిప్రాయాలను తీసుకున్న కాంగ్రెస్ అధిష్టానం అన్ని కోణాల్లో ఆలోచించి భట్టిని సీఎల్పీ నాయకుడిగా నియమించింది.

పార్టీ బాధ్యతల్లో ఉత్తమ్

పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌ను అదే పదవిలో కొనసాగించి పార్టీని బలోపేతం చేయడంపై దృష్టిపెట్టాలని అధిష్టానం ఆలోచించింది. చివరి నిమిషంలో ఉత్తమ్ కూడా భట్టి వైపే మొగ్గ చూపారని పార్టీ వర్గాలంటున్నాయి. మహిళల కోటాలో సబితా ఇంద్రారెడ్డి పేరును కూడా తీవ్రంగానే పరిశీలించిన అధిష్టానం.. సీఎల్పీ, పీసీసీ పదవులు రెండూ ఒకే సామాజిక వర్గానికి కేటాయించడం సరైంది కాదనే అభిప్రాయంతో ఆమె పేరును కూడా పక్కనపెట్టింది. మాజీ మంత్రి శ్రీధర్‌బాబు పేరు ఈ రేసులో వినిపించినా ఆయన ప్రజాపద్దుల కమిటీ (పీఏసీ) చైర్మన్ పదవివైపు మొగ్గు చూపుతున్నారని సమాచారం. కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి విషయంలో ఎమ్మెల్యేల మద్దతు కొంత లభించినా.. మొదటిసారి ఎమ్మెల్యే కావడం, సామాజిక వర్గం కారణంగా ఆయన వైపు కూడా అధిష్టానం మొగ్గు చూపలేదు. భట్టిని సీఎల్పీ నేతగా నియమించడం ద్వారా.. దళితుడిని సీఎంను చేస్తానని కేసీఆర్ చేయలేదని, తాము దళిత నాయకుడిని తమ సభానాయకుడిగా ఎన్నుకున్నామన్న సందేశం ఇచ్చేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. దీంతోపాటు.. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ కూటమికి పట్టం కట్టిన ఖమ్మం జిల్లా ప్రజల నిర్ణయాన్ని గౌరవించినట్టు ఉంటుందని కూడా అధిష్టానం ఆలోచించి ఉండొచ్చనే చర్చ జరుగుతోంది. అన్ని అంశాలు కలిసిరావడంతో తెలంగాణ రాష్ట్ర ప్రతిపక్ష నాయకుడిగా మల్లు భట్టివిక్రమార్క నియమితులయ్యారు.

రాజీలేని పోరాటం చేస్తా: భట్టి

తనను సీఎల్పీ నేతగా నియమించడం పట్ల భట్టి విక్రమార్క ఏఐసీసీ అధ్యక్షుడు రాహుల్ గాంధీకి కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా తెలంగాణలో పార్టీకి పునర్వైభవం తెచ్చేలా పనిచేస్తానని, అసెంబ్లీలో ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తానని 'సాక్షి'కి వెల్లడించారు.

ఎమ్మెల్సీగా, డిప్యూటీ స్పీకర్‌గా

గతంలో పీసీసీ అధ్యక్షుడిగా పనిచేసిన మల్లు అనంత రాములు సోదరుడైన భట్టి విక్రమార్క 1961లో జన్మించారు. కాంగ్రెస్ పార్టీ నాయకుడిగా ఖమ్మం జిల్లాలో పనిచేసిన ఆయన ఆంధ్రాబ్యాంక్ డైరెక్టర్‌గా 1996–2000 నామినేటెడ్ (తొలిసారి) పదవి చేపట్టారు. 1990–92 వరకు పీసీసీ కార్యవర్గ సభ్యుడిగా, 2000–03 వరకు పీసీసీ కార్యదర్శిగా పనిచేశారు. ఆ తర్వాత 2007–2009 వరకు ఖమ్మం జిల్లా స్థానిక సంస్థల నియోజకవర్గం నుంచి ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. 2009 ఎన్నికల్లో మధిర అసెంబ్లీ నియోజకవర్గం నుంచి గెలుపొందిన భట్టి.. 2014, 18 ఎన్నికల్లో కూడా అక్కడి నుంచే విజయం సాధించారు. 2009లో ప్రభుత్వ చీఫ్ విప్‌గా, 2014లో డిప్యూటీ స్పీకర్‌గా పనిచేశారు. 2015లో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమితులయ్యారు. ఐఏఎస్ అధికారి కావాలని కలలుగన్న భట్టి.. ఇంటర్వ్యూ వరకు వెళ్లారు. 3 దశాబ్దాలుగా రాజకీయాల్లో రాణిస్తున్నారు.

ప్రకృతా! అయితే ఓకే..

అసెంబ్లీ ప్రాంగణంలో జర్నలిస్టులతో కేటీఆర్ ముచ్చట్లు

సాక్షి, హైదరాబాద్: అసెంబ్లీ సమావేశాల సందర్భంగా టీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కె.తారకరామారావు అసెంబ్లీ ప్రాంగణంలో పాత్రికేయులతో కాసేపు సరదాగా ముచ్చటించారు. శుక్రవారం సభ వాయిదా పడిన అనంతరం టీఆర్ఎస్ఎల్పీ కార్యాలయం వద్ద ఆయనను కలిసేందుకు ప్రయత్నించిన జర్నలిస్టులను ఆత్మీయంగా పలకరించారు. ఓ జర్నలిస్టు పసుపు పచ్చ రంగు వేసుకుని ఉండటాన్ని చూసిన కేటీఆర్ 'పచ్చరంగు చొక్కానా..? ఆ రంగు లేకుండా చేద్దామనుకుంటుంటే ఆ రంగు చొక్కానే వేసుకొచ్చావా?'అని సరదాగా అన్నారు. దీనికి ప్రతిస్పందించిన ఆ జర్నలిస్టు పచ్చరంగు ప్రకృతిలో భాగమే కదా అన్నారు. ఆ మాట సరిగా వినబడకపోవడంతో మళ్లీ అడిగి తెలుసుకున్న కేటీఆర్ ప్రకృతేనా...వికృతి కాదు కదా..! అంటూ నవ్వుతూ బదులిచ్చి అక్కడి నుంచి వెళ్లిపోయారు.

29న 'రీజినల్' డీపీఆర్‌కు ఆమోదం!

- అలైన్‌మెంట్లను ఖరారు చేయనున్న కేంద్రం
- ఆ తర్వాత 2, 3 రోజులకు అధికారిక అనుమతులు
- ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్న సీఎం కేసీఆర్



సాక్షి, హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న రీజినల్ రింగ్‌రోడ్డు (ఆర్ఆర్ఆర్) ప్రాజెక్టుకు సంబంధించిన అలైన్‌మెంట్లు దాదాపు సిద్ధమయ్యాయి. ప్రస్తుతం రోడ్లు, భవనాలశాఖ అధికారులు వాటికి తుదిరూపు ఇచ్చే పనుల్లో నిమగ్నమయ్యారు. ఈ నెల 29న ఢిల్లీలో జాతీయ రహదారుల సంస్థ (ఎన్‌హెచ్ఏఐ) అధికారులతో జరిగే సమావేశంలో అలైన్‌మెంట్ల వివరాలతో కూడిన సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్)ను రాష్ట్ర అధికారులు సమర్పించనున్నారు. ఈ భేటీలోనే డీపీఆర్‌ను ఎన్‌హెచ్ఏఐ ఆమోదించి ఆ తర్వాత రెండు, మూడు రోజులకు అధికారికంగా అనుమతుల మంజూరును ప్రకటించనున్నట్లు తెలిసింది.

రెండు వారాల్లో స్పష్టత..!

ఎన్‌హెచ్ఏఐకి సమర్పించేందుకు అధికారులు దాదాపు నాలుగు అలైన్‌మెంట్లు సిద్ధం చేసినట్లు తెలిసింది. ప్రాజెక్టులో ఎక్కడా న్యాయపరమైన, సాంకేతికపరమైన చిక్కులు, వివాదాలు తలెత్తకుండా ఉండేలా పకడ్బందీగా వాటిని రూపొందిస్తున్నారు. దాదాపుగా తుది దశకు వచ్చిన డీపీఆర్ పనులకు అధికారులు ఎక్కడా పొరపాట్లకు తావులేకుండా తుది మెరుగులు దిద్దుతున్నట్లు తెలిసింది. ఈ ప్రక్రియ కూడా పూర్తయితే ఈ ప్రాజెక్టులో కీలక ముందడుగు పడినట్లు అవుతుందని ఇంజనీర్లు చెబుతున్నారు. కేం ద్రం అనుమతిపై ధీమా వ్యక్తం చేస్తున్నారు. రెండు దశల్లో నిర్మించే ఈ ప్రాజెక్టులో సంగారెడ్డి–గజ్వేల్ రోడ్డుకు జాతీయ రహదారిగా గుర్తింపు రాగా షాద్‌నగర్–చౌటుప్పల్ రోడ్డుకు ఇంకా గుర్తింపు రావాల్సి ఉంది.

ఆమోదం పొందగానే భూసేకరణ...

డీపీఆర్ విషయంలో ఎన్‌హెచ్ఏఐ అధికారుల సందేహాలను నివృత్తి చేసేందుకు రాష్ట్ర అధికారులు సమాయత్తమవుతున్నారు. గత సమావేశంలో ఆర్ఆర్ఆర్ ప్రాజెక్టు తెలంగాణకు ఎందుకు అవసరమో విపులంగా వివరించి వారిని ఒప్పించగా ఇప్పుడు కీలకమైన డీపీఆర్ ఆమోదానికి మరోసారి ఢిల్లీ వెళ్లనున్నారు. డీపీఆర్‌కు ఆమోదం లభించగానే భూసేకరణ పనులు మొదలవుతాయని సమాచారం. మొత్తం 334 కి.మీ.లతో రెండు దశల్లో (సంగారెడ్డి–నర్సాపూర్–తూప్రాన్–గజ్వేల్–జగదేవ్‌పూర్–భువనగిరి–చౌటుప్పల్–దాదాపు 154 కి.మీ., చౌటుప్పల్–షాద్‌నగర్–కంది–దాదాపు 180 కి.మీ.) నిర్మించనున్న ఈ ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణానికి రూ. 12,000 కోట్లు ఖర్చు కానుంది. ఈ ప్రాజెక్టు కోసం 11,000 ఎకరాలు అవసరమవు తుందని అధికారులు ఇప్పటికే నిర్ణయించారు. భూ సేకరణకు ఖర్చయ్యే రూ. 3,000 కోట్లలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెరి సగం భరించనున్నాయి. గ్రేట ర్ హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్యలను తీర్చేందుకు ఆర్ఆర్ఆర్ స్వయంగా ప్రతిపాదించిన సీఎం కేసీఆర్.. ఈ పనుల పురోగతికి సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు అధికారులను అడిగి తెలుసుకుంటున్నారు.



ఒళ్లంతా ఒకటే నొప్పులు
అలా రైల్వే స్టేషన్‌కి వెళ్లొస్తా!

ఏప్రిల్‌లో డీఎడ్ వార్షిక పరీక్షలు

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ (డీఎడ్) విద్యార్థులకు వచ్చే ఏప్రిల్‌లో వార్షిక పరీక్షలు నిర్వహించాలని ప్రభుత్వ పరీక్షల విభాగం నిర్ణయించింది. ఇందులో భాగంగా డీఎడ్ ప్రథమ సంవత్సర విద్యార్థులు వచ్చేనెల 1వ తేదీలోగా పరీక్ష ఫీజు చెల్లించాలని పేర్కొంది. రూ.50 ఆలస్య రుసుముతో వచ్చేనెల 7వ తేదీలోగా ఫీజు చెల్లించవచ్చని తెలిపింది. రెగ్యులర్ విద్యార్థులతో పాటు, 2015–17 బ్యాచ్ నుంచి కొత్త సిలబస్‌లో చదువుకొని ఒకసారి ఫెయిలైన వారు మాత్రమే ఈ పరీక్షలకు హాజరయ్యేందుకు అర్హులని వెల్లడించింది. రెగ్యులర్ విద్యార్థులకు రూ.150 పరీక్ష ఫీజుగా నిర్ణయించినట్లు తెలిపింది. ఫెయిలైన విద్యార్థులు నాలుగు లేదా అంతకంటే ఎక్కువ సబ్జెక్టులకు రూ.150 చెల్లించాలని పేర్కొంది. మూడు సబ్జెక్టులకు రూ.140, రెండు సబ్జెక్టులకు రూ.120, ఒక సబ్జెక్టుకు రూ.100 చెల్లించాలని పేర్కొంది. డీఎడ్ ద్వితీయ సంవత్సర విద్యార్థులు ఈ నెల 24వ తేదీలోగా పరీక్ష ఫీజు చెల్లించాలని పేర్కొంది. రూ.50 ఆలస్య రుసుముతో ఈ నెల 28వ తేదీలోగా ఫీజు చెల్లించవచ్చని తెలిపింది. ఓల్డ్ సిలబస్ వారికి ఇదే ఆఖరి చాన్స్ అని, మళ్లీ వారికి పరీక్ష నిర్వహించేది లేదని స్పష్టం చేసింది. విద్యార్థులు నాలుగు లేదా ఐదు సబ్జెక్టులకు రూ.250, మూడు సబ్జెక్టులకు రూ.175, రెండు సబ్జెక్టులకు రూ.150, ఒక సబ్జెక్టుకు రూ.125 చెల్లించాలని తెలిపింది. ఆన్‌లైన్‌లో దరఖాస్తులు అప్‌లోడ్ చేసే లింక్‌ను ఈ నెల 24వ తేదీ నుంచి అందుబాటులోకి తెస్తామని వివరించింది.

అంబేడ్కర్ విద్యానిధికి 42 మంది ఎంపిక

సాక్షి, హైదరాబాద్: ఎస్సీ అభివృద్ధి శాఖ అమలు చేస్తున్న అంబేడ్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకానికి 42 మంది ఎంపికైనట్లు ఆ శాఖ సంచాలకులు పి.కరుణాకర్ తెలిపారు. ఈ పథకం కింద దరఖాస్తు చేసుకున్న వారికి శుక్రవారం సంక్షేమ భవన్‌లో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్‌మిశ్రా సమక్షంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. మొత్తం 48 మంది దరఖాస్తు చేసుకోగా.. 45 మంది ఇంటర్వ్యూకు హాజరయ్యారని, వారిలో 42 మంది అర్హత సాధించినట్లు కరుణాకర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు బి.శ్రీనివాస్‌రెడ్డి తదితరులు హాజరయ్యారు.

అధిక ఫీజులు చెల్లించొద్దు: ఇంటర్ బోర్డు

సాక్షి, హైదరాబాద్: ప్రాక్టికల్ పరీక్షల్లో మెరుగైన మార్కుల కోసం కొన్ని జూనియర్ కళాశాలలు అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయన్న ఆరోపణలపై తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు స్పందించింది. ఈ విషయంపై ఇటీవల ఫిర్యాదులు వెల్లువెత్తడంతో బోర్డు శుక్రవారం ప్రకటన విడుదల చేసింది. విద్యార్థులు అధిక ఫీజులు చెల్లించొద్దని పేర్కొంది. అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న కాలేజీలను ఇప్పటికే హెచ్చరించినట్లు తెలిపింది. ఇకపై ఇలాంటి పనులకు పాల్పడితే 040–246001100 నంబర్‌లో ఫిర్యాదు చేయాలని సూచించింది.

మహిళకు యావజ్జీవ శిక్ష రద్దు

భర్త హత్య కేసులో హైకోర్టు తీర్పు

సాక్షి, హైదరాబాద్: భర్తకు విషం తాగించి హత్య చేశారన్న ఆరోపణలపై ఓ మహిళకు, ఆమెతో సన్నిహితంగా మెలిగిన వ్యక్తికి కింది కోర్టు విధించిన యావజ్జీవ కారాగార శిక్షను ఉమ్మడి హైకోర్టు రద్దు చేసింది. భర్త హత్యకు వారిద్దరే కారణమని నిరూపించడంలో పోలీసులు విఫలమయ్యారని తేల్చింది. ఇతర కేసుల్లో వారి ప్రమేయం లేకుంటే వెంటనే వారిద్దరిని విడుదల చేయాలని ఆదేశించింది. ఈ మేరకు న్యాయమూర్తులు జస్టిస్ రాఘవేంద్రసింగ్ చౌహాన్, జస్టిస్ మల్లవోలు సత్యనారాయణమూర్తిలతో కూడిన ధర్మాసనం ఇటీవల తీర్పు వెలువరించింది. తన కుమారుడు జగన్‌మోహనరెడ్డి హత్యకు కోడలు, ఆమెతో సన్నిహితంగా ఉంటున్న కృష్ణ అనే వ్యక్తి కారణమంటూ మృతుడి తండ్రి మల్లారెడ్డి 2007లో ఉప్పల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దర్యాప్తు చేసిన పోలీసులు చార్జిషీట్ దాఖలు చేసి ఆ ఇరువురిపై హత్య అభియోగాలు మోపారు. విచారణ జరిపిన రంగారెడ్డి జిల్లా పదవ అదనపు జిల్లా, సెషన్స్ జడ్జి కోర్టు, పోలీసుల వాదనలను పరిగణనలోకి తీసుకుని జగన్‌మోహనరెడ్డి భార్య, ఆమెతో సన్నిహితంగా మెలిగిన వ్యక్తి కృష్ణకు యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ 2012లో తీర్పునిచ్చింది. దీన్ని సవాల్ చేస్తూ వారిద్దరూ హైకోర్టులో వేర్వేరుగా అప్పీళ్లు దాఖలు చేశారు. వీటిపై విచారణ జరిపిన హైకోర్టు ధర్మాసనం.. జగన్‌మోహనరెడ్డి మృతికి అతని భార్య, ఆమెతో సన్నిహితంగా ఉంటున్న వ్యక్తే కారణమని నిరూపించడంలో పోలీసులు విఫలమయ్యారని తేల్చింది. అందువల్ల వారిద్దరికీ విధించిన యావజ్జీవ శిక్షను రద్దు చేస్తున్నట్లు తీర్పులో పేర్కొంది.

'3 రోజుల్లోగా సర్టిఫికెట్లు అందజేయండి'

సాక్షి, హైదరాబాద్: వీఆర్వో పోస్టుకు అర్హత సాధించిన అభ్యర్థులు కులధ్రువీకరణ పత్రం, నాన్ క్రీమిలేయర్, స్టడీ సర్టిఫికెట్, ఎన్‌వోసీ సర్టిఫికెట్లను 3రోజుల్లోగా అందించాలని టీఎస్‌పీఎస్సీ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపింది. కమిషన్ వెబ్‌సైట్‌లో పొందుపరిచిన ఫార్మాట్ ప్రకారం సర్టిఫికెట్‌లు అందజేయాలని పేర్కొంది. పూర్తి వివరాలకు www.tspsc.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించింది.

రూ.100 కోట్లు కేటాయించండి

అర్బన్ ఫారెస్ట్ పార్కులపై కేంద్రానికి సర్కార్ విజ్ఞప్తి

సాక్షి, హైదరాబాద్: తెలంగాణలో అర్బన్ ఫారెస్ట్ పార్కుల ఏర్పాటుకు రూ.100 కోట్లను గ్రాంట్‌గా ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి విజ్ఞప్తి చేసింది. పచ్చదనాన్ని పెంచేందుకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు అదనపు గ్రాంట్లు, నిధుల విడుదల ద్వారా తోడ్పాటునందించాలని కేంద్రాన్ని కోరింది. అటవీశాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులు, కొత్త ప్రాజెక్టులను పరిశీలించేందుకు కేంద్ర ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి, డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఫారెస్ట్స్ సిద్ధాంతదాస్ శుక్రవారం రాష్ట్రంలో పర్యటించారు. పర్యటనలో భాగంగా మహబూబ్‌నగర్‌లోని మయూరి అర్బన్ ఫారెస్ట్ పార్కును సందర్శించారు. అనంతరం సిద్దిపేట జిల్లా గజ్వేల్‌లో హరితహారం కార్యక్రమం కింద చేపడుతున్న పనులను, కోమటిబండలో చెట్ల పెంపకానికి తీసుకుంటున్న చర్యలను పరిశీలించారు. ఇదే జిల్లాలోని సంగాయ్‌పేట, గజ్వేల్ షరీఫ్, నర్సాయ్‌పల్లి రిజర్వ్ ఫారెస్ట్‌లో చేపడుతున్న అర్బన్ ఫారెస్ట్ బ్లాక్, ప్లాంటేషన్, అటవీ పరిరక్షణకు అవలంబిస్తున్న విధానాలు పరిశీలించారు. అటవీ పరిరక్షణ చర్యలతో పాటు పచ్చదనం పెంచేందుకు చేపడుతున్న కార్యక్రమాలకు ఏడాదికి పదిశాతం నిధులు కేటాయించాలనే నిబంధన నుంచి రాష్ట్రానికి మినహాయింపునివ్వాలని ఈ సందర్భంగా అటవీశాఖ ఆయనను కోరింది. నగరంలో ఏర్పాటు చేసిన రెండు సదస్సుల్లో పాల్గొన్న అనంతరం సిద్ధాంతదాస్ శనివారం సాయంత్రం ఢిల్లీకి తిరుగు ప్రయాణమవుతారు.

జైళ్ల శాఖ..కొత్తబాట

- ఖైదీల పరివర్తన, భద్రతపై కేంద్ర హోంశాఖ నజర్
- జైళ్లలో చేపట్టాల్సిన కార్యక్రమాలపై ఆలిండియా కాన్ఫరెన్స్
- ఈనెల 29,30 తేదీల్లో విశాఖపట్నంలో నిర్వహణ

సాక్షి, హైదరాబాద్: దేశవ్యాప్తంగా జైళ్ల శాఖను ఆధునీకరించడంతో పాటు రీఆర్గనైజేషన్ చేసేందుకు కేంద్ర హోంశాఖ దృష్టి సారించింది. ఇందులో భాగంగా ప్రతి రాష్ట్రంలో ఉన్న జైళ్ల స్వరూపాలు, వాటిలో ఉన్న ఖైదీల పరిస్థితి, చేపట్టాల్సిన నూతన కార్యాచరణపై చర్చించేందుకు ఈనెల 29, 30వ తేదీల్లో ఆలిండియా కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నారు. బ్యూరో ఆఫ్ పోలీస్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ (బీపీఆర్‌అండ్‌డీ) నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నంలో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నారు. ఈ సదస్సులో కేంద్ర కారాగారాలు, జిల్లా కారాగారాల ఆధునికీకరణ, ఖైదీలకు కలిగిస్తున్న సదుపాయాలు, వాటి అభివృద్ధికి కావాల్సిన అంశాలపై ప్రతి రాష్ట్ర జైళ్ల శాఖ నుంచి ప్రజెంటేషన్ కోరుతున్నారు. ఖైదీలకు జైళ్లలో కల్పిస్తున్న ఉపాధిపై ప్రధానంగా దృష్టి సారించనున్నట్టు బీపీఆర్‌అండ్‌డీ ఇప్పటికే జైళ్ల శాఖ డీజీలకు లేఖలు రాసింది. ఈమేరకు ఆయా రాష్ట్రాల్లో ఖైదీలతో ఏర్పాటుచేసిన ఇండస్ట్రియల్స్ వివరాలు, ఉపాధి ద్వారా ఖైదీల్లో వచ్చిన పరివర్తన అంశాలపై చర్చించనున్నారు. ఇకపోతే జైళ్లలో ఇప్పటివరకు చేపట్టిన భద్రత అంశాలు, సీసీ కెమెరాల ఏర్పాటు, వాచ్ టవర్లు, జైళ్ల గోడల ఎత్తు, మెటల్ డిటెక్టర్, లగేజీ స్కానర్స్, వాటి మానిటరింగ్ విషయంలో చేపడుతున్న కార్యక్రమాలపై బీపీఆర్‌అండ్‌డీ సమీక్ష నిర్వహించనుంది. ఏ రాష్ట్రంలో జైళ్ల శాఖ చేపట్టిన కార్యక్రమాలు ఆదర్శవంతంగా ఉంటాయో ఆయా అంశాలను మిగతా రాష్ట్రాలు అనుసరించేలా బీపీఆర్‌అండ్‌డీ సూచనలు జారీచేయనుంది. జైళ్లలోని ఖైదీల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని కాలుష్య రహిత పరిశ్రమలను ఏర్పాటు చేయడానికి హైలెవల్ కమిటీ సైతం వేసి, కమిటీ సూచించే అంశాలపై సమీక్ష చేయనుంది. అయితే తెలంగాణలోని జైళ్ల శాఖ ఇప్పటికే అనేక సంస్కరణలు తీసుకువచ్చింది. ఖైదీల నేతృత్వంలోనే పెట్రోల్ బంకుల నిర్వహణ, ఫర్నిచర్ తయారీ పరిశ్రమలు నడిపిస్తోంది. వ్యవసాయ క్షేత్రంలో కూరగాయలు సాగు, పాల ఉత్పత్తుల తయారీని కూడా ప్రోత్సహిస్తోంది. ఖైదీలు దూరవిద్య ద్వారా ఉన్నత విద్యావంతులు అయ్యే అవకాశం ఎప్పటినుంచో కల్పిస్తోంది. ఈ అంశాలన్నింటిపై ఉన్నతాధికారులు సదస్సుల్లో ప్రజెంటేషన్ ఇవ్వనున్నట్టు తెలిసింది.



ఆ గట్టునుంటావా ఈ గట్టుకొస్తావా..

మాంసాహారం, షుగర్ వినియోగాన్ని సగానికి సగం తగ్గించాల్సిందేనని నివేదిక పేర్కొంది. పళ్లు, గింజలు, కూరగాయలు తినడాన్ని రెట్టింపు చేయాలని చెబుతోంది. భారతీయులు బంగాళ దుంపలను ఎక్కువగా తింటున్నారని.. వీటి వాడకాన్ని వీలైనంత తగ్గించాలని సూచించింది. 'భారత్‌లో అవసరానికంటే 1.5 రెట్లు ఎక్కువగా బంగాళ దుంపలు తింటున్నారు. ఇది సరైన పద్ధతి కాదు. వీటి బదులుగా ప్రొటీన్లను తీసుకోవడంపై దృష్టిపెట్టాలి. పప్పులు, గింజలు, పళ్లు మొదలైన శాకాహార ప్రొటీన్లను ఎక్కువగా తీసుకోవాలి. చేపలు, మాంసం వంటివి ఎంత మితంగా తింటే అంత మంచిది' అని లాన్సెట్ కమిషన్ సభ్యుడు, న్యూఢిల్లీకి చెందిన పబ్లిక్ హెల్త్ ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి చెప్పారు. భారత్‌లో పప్పులు, కూరగాయలు, పండ్ల సాగు, వినియోగం విస్తృతంగా పెరగాల్సిన అవసరం ఉందన్నారు. చక్కెర వినియోగాన్ని అరికట్టడంపై ప్రపంచదేశాలన్నీ ఏకమై ఉద్యమాన్ని చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు.

చేపలు, మాంసం తగ్గిస్తేనే!

ఈట్-లాన్సెట్ కమిషన్ పరిశోధనలో భాగంగా.. 16 దేశాలకు చెందిన 37 మంది శాస్త్రవేత్తలు, ఆరోగ్య నిపుణులు కలిసి మూడేళ్ల పాటు ప్రపంచ ఆహార అలవాట్లను అధ్యయనం చేశారు. మొత్తంమీద మాంసాహారం వినియోగాన్ని తగ్గించి శాకాహారాన్ని తినడం వల్ల ఈ భూగోళాన్ని కాపాడుకోగలమని కమిషన్‌కు నేతృత్వం వహించిన ప్రొఫెసర్ జాన్ రాక్‌స్ట్రామ్ అన్నారు. అదనపు భూమిని వినియోగించుకోకుండా, జీవవైవిధ్యాన్ని కాపాడుకుంటూ, నీటి వాడకాన్ని తగ్గించుకుంటూ, కర్బన ఉద్గారాల విడుదలను అరికట్టేవిధంగా ప్రపంచ జనాభా ఆహార అలవాట్లు మార్చుకోవాల్సిన అవసరం ఉంది. ప్రజలందరూ సమతుల ఆహారం తీసుకుంటేనే పర్యావరణం పరిరక్షణ జరుగుతుందని ఆయన వివరించారు. ఈ పరిశోధనల ఆధారంగా వీరు రూపొందించిన నివేదిక ఈ విషయాలను వెల్లడించింది.

భూమండలమూ సురక్షితం

పప్పన్నం తినమంటే ముఖం అదోలా పెడతాం. అదే బంగాళ దుంపల వేపుడు జోడిస్తే.. ఎగిరి గంతేసి ఓ పట్టుపడతాం. ఇష్టంగా లాగించేస్తాం. వేపుళ్లు, అందులోనూ బంగాళాదుంప వినియోగం భారత్‌లో ఎక్కువగా ఉంటోందని 'ఈట్‌-లాన్సెట్ కమిషన్' తన తాజా నివేదికలో స్పష్టం చేసింది. ఇది ఏమాత్రం దీర్ఘకాల ఆరోగ్యానికి మంచిది కాదని హెచ్చరించింది. భౌగోళిక, వాతావరణ పరిస్థితులకు తగినట్లుగా భారత ప్రజలు ప్రొటీన్లను ఎక్కువగా తీసుకోవాల్సిన అవసరం ఉన్నప్పటికీ.. పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారని స్పష్టం చేసింది. తరచుగా భారతీయులు అనారోగ్యం పాలవడానికి కారణం శరీరానికి అవసరమైన స్థాయిలో ప్రొటీన్లు తీసుకోకపోవడమే కారణమని నివేదికలో పేర్కొంది. పరిస్థితులు మరింత విషమించకముందే భారీస్థాయిలో మార్పులు చేసుకోవాలని తెలిపింది. భారత్ సహా ప్రపంచదేశాలన్నీ ఆహారపు అలవాట్లను మార్చుకుంటే ఏటా 1.1కోట్ల ముందస్తు మరణాలను అరికట్టవచ్చని లాన్సెట్ మెడికల్ మ్యాగజైన్ ఒక నివేదికలో పేర్కొంది.

- మనం ఎలాంటి ఆహారాన్ని తింటున్నాం అనేదే కాదు, అదెక్కడి నుంచి వచ్చిందో అన్నది కూడా ముఖ్యమే.
- మాంసం, పాల ఉత్పత్తుల వాడకాన్ని తగ్గించి, శాకాహారాన్ని అధికంగా తీసుకుంటే ప్రజలు ఆరోగ్యంగా ఉండటంతో పాటు.. భూగోళం కూడా పచ్చగా ఉంటుంది.
- మొక్కల నుంచి వచ్చే గింజలు, కూరగాయలు, పండ్ల వినియోగం 100% పెంచాలి. మాంసం, షుగర్ వాడకాన్ని 50%తగ్గించాలి.
- మాంసం వినియోగం పెరిగే కొద్దీ గ్రీన్ హౌస్ ఉద్గారాలు పెరుగుతాయి.
- మాంసాహారం తినడం వల్ల వచ్చే వ్యాధుల్ని అరికట్టేందుకు యాంటీబయాటిక్స్‌ను ఎక్కువగా వినియోగించాల్సి వస్తుంది. ఇది ఆరోగ్యానికి హానికరం.
- ప్రపంచవ్యాప్తంగా 100 కోట్ల మంది ఆకలితో మాడుతుంటే.. ఆహారపు అలవాట్లు సరిగా లేని వారు 200 కోట్ల వరకు ఉన్నారు.
- కేవలం ఆహారపు అలవాట్ల కారణంగానే ఏటా ప్రపంచవ్యాప్తంగా కోటి మందికిపైగా చనిపోతున్నారు.
- గత ఏభై ఏళ్లుగా ఆహార అలవాట్లలో అనూహ్యమైన మార్పులు వచ్చాయి.
- కేలరీలు ఎక్కువగా ఉన్న తిండి తింటున్నాం. ప్రతీ రోజూ సగటున 2,500 కేలరీల ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలి. అంతకు మించి తీసుకోవడం వల్ల ప్రపంచ దేశాలు ఊబకాయం సమస్యని ఎదుర్కొంటున్నాయి.
- ఉత్తర అమెరికా వంటి దేశాల్లో మాంసాన్ని అవసరమైన దాని కంటే 6 రెట్లు ఎక్కువగా తీసుకుంటున్నారు. అదే దక్షిణాసియా దేశాల్లో తినాల్సిన దానికంటే 50% తక్కువగా మాంసం తింటున్నారు.
- 2050కి జనాభా 1000 కోట్లకు చేరుకోవచ్చని అంచనా, వారందరి కడుపు నిండాలంటే ప్రస్తుతం ఉన్న ఆహార అలవాట్లను అందరూ తప్పనిసరిగా మార్చుకోవాల్సిందే.
- ఆహారపు అలవాట్లు మారేలా ప్రభుత్వాల విధానాలు కూడా మారాలి. ప్రజల ఆరోగ్యానికి హాని చేసే ఆహారాపదార్థాలపై కొత్త పన్నులు విధించాలి. వాటి అమ్మకంలో పరిమితులు విధించాలి. ఇంకా అవసరమైతే వాటిని నిషేధించాలి.

ఏవేవి ఎంత తినొచ్చని అంటే (రోజుకి గ్రాముల్లో)

కార్బోహైడ్రేట్స్ (గోధుమ రొట్టెలు, అన్నం వంటివి)	232
దుంప కూరలు	50
ప్రొటీన్స్ పప్పులు	75
మాంసం (రెడ్‌మీట్)	14
చికెన్	29
చేపలు	28
కోడి గుడ్లు	13
కూరగాయలు	300
పండ్లు	200
పాలు	250
పంచదార	31
నూనె	50

సాక్షి నాలెడ్జ్ సెంటర్

కొత్తగా మరో గురుకుల సొసైటీ

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో కొత్తగా మరో గురుకుల సొసైటీ ఏర్పాటు కానుంది. ఇప్పటివరకు 5 సంక్షేమ శాఖల పరిధిలో 5 గురుకుల సొసైటీలు ఉన్నాయి. ఎస్సీలకు సంబంధించి ఎస్‌డబ్ల్యూఆర్‌ఈఐఎస్, గిరిజనులకు సంబంధించి టీటీడబ్ల్యూఆర్‌ఈఐఎస్, బీసీలకు సంబంధించి ఎంజేపీటీఎస్‌బీసీడబ్ల్యూఆర్‌ఈఐఎస్, మైనారిటీల కోసం ఎండబ్ల్యూఆర్‌ఈఐఎస్, విద్యాశాఖ పరిధిలో టీఎస్‌ఆర్‌ఈఐఎస్ పేరుతో గురుకుల విద్యాలయ సొసైటీలు కార్యకలాపాలు సాగిస్తున్నాయి. తాజాగా ఏకలవ్య గురుకుల విద్యా సంస్థల సొసైటీ (ఈఆర్‌ఈఐఎస్) పేరుతో ఏర్పాటు కానుంది. ఈ సొసైటీకి సంబంధించిన నిధులు, విధులన్నీ కేంద్రమే నిర్వహించనుంది. ఇందుకు సంబంధించి రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ కార్యాచరణ మొదలుపెట్టింది.

సులభంగా నిధుల వినియోగం..

ఈఎంఆర్‌ఎస్‌ల నిర్వహణకు అధిక నిధులు కేంద్రమే ఇస్తుంది. వీటిని గిరిజన సంక్షేమ శాఖకు విడుదల చేయడంతో అక్కడి నుంచి అవసరాలను బట్టి నిధులు వినియోగిస్తున్నారు. ఈ క్రమంలో నిధులు నేరుగా కాకుండా ప్రత్యేక పద్దుల ద్వారా ఖర్చు కావడంతో ప్రాధాన్యాంశాలు, అత్యవసర కేటగిరీల్లో నిధుల వినియోగంలో సమస్యలు తలెత్తుతున్నాయి. కొత్తగా గురుకుల సొసైటీ ఏర్పాటు చేస్తే నిధులను నేరుగా విడుదల చేయడం సులభతరం కానుంది. వాటి వినియోగంలోనూ స్వయం ప్రతిపత్తి ఉంటుందని కేంద్ర గిరిజన సంక్షేమ శాఖ యోచిస్తోంది. జాతీయ స్థాయిలో సొసైటీ ఏర్పాటు చేసి.. రాష్ట్రాల్లో అనుబంధ సొసైటీల ఏర్పాటుకు కేంద్రం సూచించింది. గురువారం కేంద్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి జుయల్ ఓరమ్ రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో సమావేశమయ్యారు. త్వరలో సొసైటీ ప్రతిపాదనలు పంపేందుకు రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ కసరత్తు చేస్తోంది.

- ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూళ్లతో ఏర్పాటు
- కేంద్రం ఇచ్చే నిధులను నేరుగా వినియోగించేందుకే..
- అదనంగా 13 ఈఎంఆర్‌ఎస్‌ల ఏర్పాటుకు కేంద్రం ఆమోదం
- వచ్చే విద్యాసంవత్సరంలోగా అందుబాటులోకి!



కొత్తగా మరో 13 ఈఎంఆర్‌ఎస్‌లు

ప్రస్తుతం రాష్ట్రంలో 11 ఈఎంఆర్‌ఎస్‌లు ఉన్నాయి. ఇవన్నీ గిరిజన మండలాల్లోనే ఉన్నాయి. తాజాగా మరో 13 ఈఎంఆర్‌ఎస్‌లను మంజూరు చేసేందుకు కేంద్రం సుముఖత వ్యక్తం చేసింది. ఇవన్నీ 50 శాతంపైగా గిరిజన జనాభా ఉన్న మండలాల్లోనే ఏర్పాటు కానున్నాయి. సగం జనాభా గిరిజనులతో పాటు మండలంలో కనిష్ఠంగా 20 వేల గిరిజన జనాభా ఉండాలి. ఆ నిబంధనల మేరకు రాష్ట్రంలో 13 ఏర్పాటుకు అవకాశం ఉంది. ఆదిలాబాద్ జిల్లాలోని ఇంద్రవెల్లి, నర్నూర్, ఉట్నూర్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో చర్ల, దుమ్ముగూడెం, టేకులపల్లి, గుండాల, ముల్కలపల్లె, ఖమ్మం జిల్లాలోని సింగరేణి, కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలో సిర్పూర్, మహబూబాబాద్ జిల్లాలోని కొత్తగూడ, గూడూరు, బయ్యారం మండలాలు కేంద్ర నిబంధనలకు సరితూగడంతో ఇక్కడ ఈఎంఆర్‌ఎస్‌లను ఏర్పాటు చేసే అవకాశం ఉంది.

కేసీఆర్‌కు మమతా బెనర్జీ ఆహ్వానం



సాక్షి, హైదరాబాద్: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కోల్‌కతాలో శనివారం భారీ ర్యాలీ నిర్వహించనున్నారు. ప్రతిపక్ష పార్టీలతో కలిసి నిర్వహించే ఈ ర్యాలీకి రావాలని తెలంగాణ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావును ఆమె ఆహ్వానించారు. అయితే టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఈ ర్యాలీకి హాజరవుతుండటంతో ఆయనతో వేదిక పంచుకోవడం సరికాదని సీఎం కేసీఆర్ భావిస్తున్నారు. దీంతో కోల్‌కతా ర్యాలీకి వెళ్లకూడదని నిర్ణయించుకున్నారు.

త్వరలోనే వరంగల్ మేయర్ పదవి భర్తీ

ఎమ్మెల్యేలతో కేటీఆర్ భేటీ



సాక్షి, హైదరాబాద్: వరంగల్ మహానగరపాలక సంస్థ (జీడబ్ల్యూఎంసీ) మేయర్ పదవి భర్తీపై టీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తారకరామారావు కసరత్తు ప్రారంభించారు. జీడబ్ల్యూఎంసీ పరిధిలోని ఎమ్మెల్యేలు అరూరి రమేశ్(వర్ధన్నపేట), దాస్యం వినయభాస్కర్(వరంగల్ పశ్చిమ), నన్నపునేని నరేందర్(వరంగల్ తూర్పు), ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డిలతో కేటీఆర్ శుక్రవారం అసెంబ్లీలోని టీఆర్‌ఎస్ శాసనసభపక్ష కార్యాలయంలో సమావేశమయ్యారు. ఎమ్మెల్యేలు తాటికొండ రాజయ్య(స్టేషన్‌ఘన్‌పూర్), చల్లా ధర్మారెడ్డి (పరకాల)లతో ఫోన్‌లో మాట్లాడారు. అందరి అభిప్రాయాలు తీసుకుని టీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్‌కు నివేదించి మేయర్ అభ్యర్థిపై తుది నిర్ణయం తీసుకుంటామని ఎమ్మెల్యేలతో కేటీఆర్ చెప్పారు. జీడబ్ల్యూఎంసీ మేయర్‌గా ఉన్న నన్నపునేని నరేందర్ ఇటీవలి ఎన్నికలలో వరంగల్ తూర్పు ఎమ్మెల్యేగా ఎన్నికవ్వడంతో కొత్త మేయర్ ఎన్నిక అనివార్యమైంది. టీఆర్‌ఎస్ అధిష్టానం మేయర్ పదవి కోసం కార్పొరేటర్లు గుండా ప్రకాశ్, రావు నాగమల్ల ఝాన్సీ, బోయినపల్లి రంజిత్‌రావు పేర్లను పరిశీలిస్తున్నట్లు సమాచారం.

ఆ శాఖలను వేర్వేరుగానే ఉంచాలి: జాజుల



సాక్షి, హైదరాబాద్: ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ శాఖలను ఒకే గొడుగు కిందకు తీసుకొచ్చే ఆలోచనను విరమించుకోవాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శుక్రవారం బీసీ ప్రతినిధుల బృందంతో కలిసి ముఖ్యమంత్రి కార్యదర్శి భూపాల్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా జాజుల మాట్లాడుతూ.. పరిపాలన సౌలభ్యం కోసం 10 జిల్లాలను 33 జిల్లాలుగా విభజించిన ప్రభుత్వం, విస్తృత స్థాయిలో అధికారుల విభజన చేయాల్సింది పోయి, ఉన్న శాఖలను ఒకే శాఖగా మార్చాలనుకోవడం సరికాదన్నారు. జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీ సంక్షేమ శాఖ పరిధి చాలా పెద్దదని ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీల సహా వివిధ సంక్షేమ శాఖలను కుదించాలనే ఆలోచన మానుకోవాలన్నారు. ప్రతినిధి బృందంలో ఈ.నిరంజన్, కనకల శ్యామ్, జాజుల లింగమ్ గౌడ్ తదితరులు ఉన్నారు.

ఆ ఆర్డినెన్స్ రద్దు చేయాలి: ఆర్.కృష్ణయ్య



హైదరాబాద్: గ్రామపంచాయతీ ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లను 34 నుంచి 22 శాతానికి తగ్గిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఆర్డినెన్స్ రద్దు చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్‌ను దాఖలు చేశారు. మంత్రివర్గ సమావేశం లేకుండా, అసెంబ్లీలో పాసైన పంచాయతీరాజ్ చట్టాన్ని సవరించడం రాజ్యాంగ విరుద్ధమని పేర్కొన్నారు. రాష్ట్రంలో 56 శాతం పైగా ఉన్న బీసీలకు రిజర్వేషన్లను 22 శాతానికి తగ్గించడం వల్ల బీసీలకు అన్యాయం జరుగుతుందన్నారు. 1,400 సర్పంచ్ పదవులు, 18 వేల వార్డు మెంబర్ పదవులు బీసీలకు దక్కకుండా పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. త్వరలో జరిగే ఎంపీటీసీ, జెడ్పీటీసీ పదవులు కూడా దక్కకుండా పోయే ప్రమాదముందని చెప్పారు. జనాభా లెక్కలు శాస్త్రీయంగా ఉంటే రిజర్వేషన్లు 50 శాతం దాటి పెంచుకోవచ్చని సుప్రీంకోర్టు గతంలో తీర్పునిచ్చిందన్నారు. రాష్ట్రంలో 2014లో జరిగిన సమగ్రసర్వేలో బీసీ జనాభా 52 శాతం ఉన్నట్లు తేలిందని, జనాభా నిష్పత్తి ప్రకారం బీసీ రిజర్వేషన్లను పెంచాలని కోరారు. విద్యా, ఉద్యోగాల రిజర్వేషన్లలో మెరిట్ దెబ్బ తినరాదని 50 శాతం సీలింగ్ పెట్టారన్నారు. రాజకీయ రిజర్వేషన్లకు మెరిట్ లేదు కాబట్టి 50 శాతం గరిష్ట పరిమితి విధించడంలో అర్థంలేదని కృష్ణయ్య అన్నారు. ఈ కేసు సోమవారం విచారణకు రానుందని ఆయన తెలిపారు.

కాంగ్రెస్‌లో లాబీయింగ్ బంద్ కావాలి



జగ్గారెడ్డి

సాక్షి, హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీలో లాబీయింగ్ వ్యవస్థ బంద్ కావాలని, పార్టీ కోసం కష్టపడే వారిని గుర్తించాలని కాంగ్రెస్ ఎమ్మెల్యే టి.జయప్రకాశ్‌రెడ్డి(జగ్గారెడ్డి) వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో కష్టపడే కాంగ్రెస్ నాయకులకు గుర్తింపు లేదని, నిజంగా కష్టపడుతున్న వారికి ఢిల్లీలో ప్రాధాన్యత లేదని ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం సీఎల్పీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ కష్టపడేవారిని రాహుల్ దగ్గరికి వెళ్లకుండా ఓ కోటరీ అడ్డుకుంటోందని ఆరోపించారు. సీఎల్పీ నేతగా సమర్థుడికి అవకాశం ఇవ్వాలని అన్నారు. సీఎల్పీ నేత ఎంపిక కోసం రాహుల్ రహస్య నివేదిక తెప్పించుకోవాలని కోరారు. సీఎల్పీ నేత ఎంపికలో ఎమ్మెల్యేలు, పార్టీ ముఖ్య నేతల అభిప్రాయాలను గౌరవించాలని కోరారు. వరుసగా రెండు ఎన్నికల్లో ఒంటేరు ప్రతాప్‌రెడ్డి పోరాడి ఆర్థికంగా చితికిపోయారని అన్నారు. ప్రతాప్‌రెడ్డి నాయకుడిగా బలహీనుడు కాదని, పరిస్థితుల్లే ఆయన్ను బలహీనుడిగా మార్చాయన్నారు. ఆయన పార్టీ మారడాన్ని తాను తప్పుపట్టబోనని అన్నారు. పార్టీ పరిస్థితిలో మార్పు రాకపోతే ప్రతి బలహీనుడు టీఆర్‌ఎస్‌కు ఆకర్షితులవుతారని నర్మగర్భంగా వ్యాఖ్యానించారు.

అప్పటివరకల్లా భవనాలు అప్పగించాలి



సి.పార్థసారథి

సాక్షి, హైదరాబాద్: ములుగులో ప్రతిపాదించిన కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన వర్సిటీలో ప్రధాన పరిపాలన కార్యాలయం, పోస్ట్ గ్రాడ్యుయేట్ కళాశాల, అనుబంధ విభాగాల నిర్మాణ పనులను మార్చి చివరి నాటికి పూర్తి చేసి తమకు అప్పగించాలని వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి సి.పార్థసారథి ఇంజనీర్లను ఆదేశించారు. ఈ మేరకు శుక్రవారం ఆయా విభాగాల అధికారులు, ఇంజనీర్లు, శాస్త్రవేత్తలతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్థసారథి మాట్లాడుతూ.. ప్రయోగశాలలు అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో ఉండేలా చూసేందుకు వర్సిటీ అధికారులు, నిపుణులు, శాస్త్రవేత్తలతో సంయుక్త కమిటీని ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం చేపడుతున్న వ్యవసాయ, ఉద్యాన పథకాలకు సలహాలు అందించాలని ఆయన శాస్త్రవేత్తలను కోరారు. రాష్ట్ర స్థాయిలో అత్యంత అనువైన పంటలసాగుకు కాలనీలను ఏర్పాటు చేసేందుకు సర్వే చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా ఉద్యాన విశ్వవిద్యాలయం రూపొందించిన వార్షిక కేలండర్‌ను ఆయన ఆవిష్కరించారు. సమావేశంలో విశ్వవిద్యాలయ విస్తరణ సంచాలకులు ఎమ్.విజయ, భగవాన్, రవీందర్ రెడ్డి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఆహార లభ్యతలో స్వయం సమృద్ధి

ఐసీఏఆర్ డైరెక్టర్ జనరల్ త్రిలోచన్ మహాపాత్ర

సాక్షి, హైదరాబాద్: ఆహార లభ్యతలో దేశం నేడు పూర్తిస్థాయి స్వయం సమృద్ధిని సాధించిందని భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి(ఐసీఏఆర్) డైరెక్టర్ జనరల్ త్రిలోచన్ మహాపాత్ర అన్నారు. శుక్రవారం హైటెక్ సిటీలో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం, కార్నెల్ విశ్వవిద్యాలయం సంయుక్తంగా నిర్వహించిన అగ్రి విజన్ సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇక నుంచి ఫుడ్ ప్రాసెసింగ్, వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా చేయడం గురించి పరిశోధనలు చేయాలన్నారు. ఒకప్పుడు ఆహార ధాన్యాల్ని దేశం దిగుమతి చేసుకోవాల్సిన పరిస్థితి ఉండేదని, కానీ ప్రస్తుతం ఉత్పాదకతలు పెరిగి ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించగలిగామన్నారు. రైతులకి వ్యవసాయం లాభసాటిగా మార్చడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కూడా తమ ముందు ఇదే లక్ష్యాన్ని ఉంచారని అన్నారు. మారుతున్న ఆహారపు అలవాట్లు, పెరిగిపోతున్న పట్టణీకరణ, వాతావరణ మార్పుల వల్ల వ్యవసాయ రంగం కూడా కొత్త సవాళ్లను ఎదుర్కొంటోందని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రవీణ్‌కుమార్ అన్నారు.

రైతుకు నీరందించడమే ముఖ్యం

అంతకుమించిన ప్రాధాన్యత మరొకటి లేదు: సీఎం కేసీఆర్

- ప్రాజెక్టుల నిర్మాణంపై ప్రగతిభవన్‌లో అధికారులతో సమీక్ష
- ఐదేళ్లలో 1.25 కోట్ల ఎకరాలకు సాగునీరివ్వడమే లక్ష్యం
- ప్రాజెక్టులకు నిధుల కొరత లేదు.. వెంటనే బిల్లుల చెల్లింపులు
- తమ్మిడిహెట్టి బ్యారేజీ, పెద్దవాగు నీటి వినియోగంపై సమగ్ర వ్యూహం
- వచ్చే నెలలో పాలమూరు, డిండి ప్రాజెక్టులను స్వయంగా పరిశీలిస్తా



శుక్రవారం ప్రగతిభవన్‌లో నీటి పారుదల ప్రాజెక్టులపై సమీక్షలో సీఎం కేసీఆర్

సాక్షి, హైదరాబాద్: రైతులకు సాగు నీరు అందించడాని కన్నా మించిన ప్రాధాన్యత మరొకటి లేదని సీఎం కేసీఆర్ అన్నారు. నీటి పారుదల ప్రాజెక్టుల నిర్మాణంలో వేగం పెరగాలని, నిధుల కొరత లేదని చెప్పారు. రాష్ట్రంలో 1.25 కోట్ల ఎకరాలకు సాగు నీరు అందించేందుకు రూ.2.25 లక్షల కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన నీటి పారుదల ప్రాజెక్టుల పనులు వేగంగా పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ప్రాజెక్టుల నిర్మాణానికి వెంట వెంటనే బిల్లులు చెల్లించనున్నట్లు వెల్లడించారు. తమ్మిడిహెట్టి వద్ద బ్యారేజీ నిర్మాణంతో పాటు, పెద్దవాగు నీటిని సద్వినియోగం చేసుకోవడానికి సమగ్ర వ్యూహం రూపొందించుకుని నిర్మాణాలు ప్రారంభించాలని చెప్పారు. నీటి పారుదల ప్రాజెక్టుల నిర్మాణంపై సీఎం కేసీఆర్ శుక్రవారం ప్రగతిభవన్‌లో అధికారులతో సమీక్ష నిర్వహించారు.

నిధుల విడుదలకు సిద్ధం..

రాష్ట్రంలో నిర్మిస్తున్న ప్రాజెక్టుల కోసం ఇప్పటివరకు రూ.77,777 కోట్ల వ్యయమైందని సీఎం కేసీఆర్ చెప్పారు. 'భూ సేకరణ, ప్రత్యామ్నాయ అడవుల పెంపకానికి, ఆర్‌ఆర్ ప్యాకేజీల కోసం మరో రూ.22 వేల కోట్లు ఖర్చు చేశాం. మొత్తంగా ఇప్పటివరకు రూ.99,643 కోట్లు ఖర్చయింది. ఈ ఏడాది మార్చి నాటికి మరో రూ.7 వేల కోట్లకు పైగా వ్యయం కానుంది. దీంతో ఈ ఆర్థిక సంవత్సరం వరకు వ్యయం రూ.1.07 లక్షల కోట్లకు చేరనుంది. గోదావరి, కృష్ణా బేసిన్లలోని ప్రాజెక్టులతో పాటు, మిషన్ కాకతీయ పనుల కోసం మరో రూ.1.17 లక్షల కోట్లు ఖర్చు అవుతాయని అంచనా. రాబోయే ఐదేళ్లలో ఈ నిధులు ఖర్చు చేసి, ప్రాజెక్టులన్నీ పూర్తి చేసి, మొత్తం 1.25 కోట్ల ఎకరాలకు సాగు నీరు అందించడం ప్రభుత్వ లక్ష్యం. అధికారులు, ఇంజనీర్లు, వర్క్ ఏజెన్సీలు కృషి చేయాలి. నిర్మాణాల కోసం నిధులు విడుదల చేసేందుకు సిద్ధంగా ఉన్నాం..'అని స్పష్టం చేశారు.

ఆదిలాబాద్ జిల్లా చరిత్రను మార్చాలి

సమైక్య రాష్ట్రంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో నీటి పారుదల ప్రాజెక్టులు ఓ జోక్‌గా మారాయని సీఎం కేసీఆర్ విమర్శించారు. 'ఎన్నికలప్పుడు ప్రాజెక్టుల పేర్లు చెప్పి ఓట్లు అడుక్కోవడమే తప్ప ప్రాజెక్టులు కట్టి నీళ్లివ్వలేదు. అత్యధిక వర్షపాతం, పుష్కలమైన నీటి లభ్యత కలిగిన ఆదిలాబాద్ జిల్లా చరిత్ర మార్చాలి. తమ్మిడిహెట్టి వద్ద ప్రాజెక్టు నిర్మించి దాని ద్వారా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని 2 లక్షల ఎకరాలకు సాగు నీరు అందించాలి. సిర్పూర్ కాగజ్‌నగర్ నియోజక వర్గంలో 56,900 ఎకరాలకు, ఆసిఫాబాద్‌లో 38,830 ఎకరాలకు, చెన్నూరులో 31,500 ఎకరాలకు, బెల్లంపల్లి నియోజక వర్గంలో 72,770 ఎకరాలకు సాగునీరు ఇవ్వాలి. తమ్మిడిహెట్టి వద్ద బ్యారేజీ నిర్మించి, 20 టీఎంసీల నీటిని వినియోగించుకోవడానికి సీడబ్ల్యూసీ అంగీకారం తెలిపింది. దీనిద్వారా ఆదిలాబాద్ జిల్లా రైతులకు సాగునీరు ఇవ్వడానికి సమగ్ర వ్యూహం రూపొందించాలి. అలాగే అక్కడే పారే పెద్దవాగుకు నీటి ప్రవాహం ఎక్కువగా ఉంటుంది. చాలా నియోజకవర్గాల గుండా వెళ్తుంది. ఈ పెద్దవాగు నీటిని వినియోగించుకోవడానికి అవసరమైన నిర్మాణాలు చేపట్టాలి. పెన్‌గంగ ప్రాజెక్టుపై నిర్మిస్తున్న చనఖా–కొరటా ప్రాజెక్టు పనుల్లో వేగం పెంచాలి. కుప్టి రిజర్వాయర్ నిర్మాణానికి వెంటనే టెండర్లు పిలిచి, పనులు ప్రారంభించాలి..' అని ముఖ్యమంత్రి ఆదేశించారు.

రాష్ట్రం వాటాను వినియోగించుకోవాలి

కాళేశ్వరం, సీతారామ, దేవాదుల ప్రాజెక్టుల ద్వారా గోదావరి బేసిన్‌లో రాష్ట్రం వాటాను పూర్తిగా వినియోగించుకోవాలని సీఎం సూచించారు. 'ఇటీవలే కాళేశ్వరం ప్రాజెక్టు పనులను స్వయంగా పరిశీలించాను. నీటి పారుదల శాఖ అధికారులు, రిటైర్డ్ ఇంజనీర్లు కూడా ఈ ప్రాజెక్టు పనులను సందర్శించారు. మొత్తం గోదావరి బేసిన్‌లో ప్రాజెక్టుల నిర్మాణానికి సంబంధించి చేయాల్సిన పనులపై పూర్తి అవగాహన వచ్చింది. ఈ అవగాహనతో ఈ నెలాఖరులోగా కార్యాచరణ ఖరారు చేయాలి. ఫిబ్రవరిలో స్వయంగా పాలమూరు–రంగారెడ్డి, డిండి ప్రాజెక్టు పనులను పరిశీలిస్తాను. అదే నెలలో కృష్ణా బేసిన్ ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి చేయడంపై కార్యాచరణ రూపొందిస్తాం. వర్షాకాలం వరకు వేగంగా పనులు చేసుకునే అవకాశముంది. కాబట్టి వెంటనే కార్యరంగంలోకి దిగాలి..'అని కేసీఆర్ వ్యాఖ్యానించారు.

తొలుత నీటిని చెరువులకు మళ్లించాలి

ప్రాజెక్టుల ద్వారా వచ్చే నీటిని మొదట చెరువులకు మళ్లించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ ఏడాది కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా అటు మిడ్ మానేరు నుంచి ఎస్సారెస్పీ వరకు, ఇటు మల్లన్నసాగర్ వరకు నీరు అందుతుందన్నారు. అలా వచ్చిన నీటిని మొదట చెరువులకు తరలించేందుకు ప్రాధాన్యమివ్వాలని చెప్పారు. ప్రాజెక్టు కాల్వలపై తూములు నిర్మించి, చెరువులను నింపాలని చెప్పారు. సమావేశంలో ప్రభుత్వ ముఖ్య సలహాదారు రాజీవ్‌శర్మ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్‌కే జోషి, ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్, సీఎంఓ కార్యదర్శి స్మితా సభర్వాల్, నీటిపారుదల శాఖ ఈఎన్సీ మురళీధర్, ఓఎస్డీ శ్రీధర్ దేశ్‌పాండే, సీఈలు హరిరామ్, శంకర్, శ్రీనివాస్‌రెడ్డి, ఎస్ఈలు విష్ణు ప్రసాద్, వేణు, ఈఈ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



మారెడ్డిని అభినందిస్తున్న రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షుడు నాగేందర్, ప్రధాన కార్యదర్శి మోహన్‌రెడ్డి

అత్యున్నత సంస్థగా తీర్చిదిద్దుతా

పౌరసరఫరాల సంస్థ చైర్మన్ మారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి

సాక్షి, హైదరాబాద్: సీఎం కేసీఆర్ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పౌరసరఫరాల సంస్థను అత్యున్నత సంస్థగా తీర్చిదిద్దుతానని ఆ సంస్థ చైర్మన్ మారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం సివిల్ సప్లయ్స్ భవన్‌లో సంస్థ చైర్మన్‌గా శ్రీనివాస్‌రెడ్డి పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మారెడ్డి మాట్లాడుతూ సంస్థ, రైతు సమస్యలపై క్షేత్రస్థాయిలో అవగాహన ఉందని, సిద్దిపేట మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ప్రత్యక్షంగా రైతుల వెతలను పరిశీలించానని తెలిపారు. రైతు ప్రయోజనాలే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తోందని, దానికి అనుగుణంగానే మా కార్పొరేషన్ ముందుకెళ్తుందన్నారు. పౌరసరఫరాల విభాగం ప్రభుత్వానికి చాలా కీలకమైందని, ప్రభుత్వం చేపడుతున్న సాగునీటి ప్రాజెక్టుల వల్ల రాబోయే రోజుల్లో అదనంగా లక్షలాది ఎకరాలు సాగులోకి వస్తాయన్నారు. రాబోయే రోజుల్లో ధాన్యం దిగుబడులు భారీగా పెరగనున్న నేపథ్యంలో రైతులకు కనీస మద్దతు ధర లభించేలా, కోటి టన్నులకు పైగా ధాన్యాన్ని పౌరసరఫరాల సంస్థ కొనుగోలు లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించుకుంటామన్నారు. కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ కమిషనర్ అకున్ సభర్వాల్, హోంమంత్రి మహమూద్ అలీ, ఎమ్మెల్యేలు హరీశ్‌రావు, ఈటల రాజేందర్, తలసాని శ్రీనివాస్‌యాదవ్, జగదీశ్‌రెడ్డి, పెద్ది సుదర్శన్‌రెడ్డి, ఎంపీలు కొత్త ప్రభాకర్‌రెడ్డి, బీబీ పాటిల్, ఎమ్మెల్సీలు నాయిని నరసింహారెడ్డి, కర్నె ప్రభాకర్, టీఎస్ఐఐసీ చైర్మన్ బాలమల్లు, జీహెచ్ఎంసీ మేయర్ బొంతు రామ్మోహన్‌తో పాటు పలువురు శాసనసభ, శాసనమండలి సభ్యులు, కార్పొరేషన్ చైర్మన్లు పాల్గొన్నారు.

చెప్పేందుకే నీతులా?

సీఎంను ప్రశ్నించిన విజయశాంతి

సాక్షి, హైదరాబాద్: కేంద్రం వివక్షపై నీతులు చెబుతున్న సీఎం కేసీఆర్ తాను పాటించేదేమైనా ఉందా.. అని కాంగ్రెస్ నాయకురాలు విజయశాంతి ఓ ప్రకటనలో ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వాలపై కేంద్ర ప్రభుత్వం వివక్షపై మాట్లాడుతున్న కేసీఆర్ కేవలం కాంగ్రెస్ నుంచి గెలిచిన ఎమ్మెల్యేలకు నిధుల కేటాయించడంలో ఎందుకు వివక్ష ప్రదర్శిస్తున్నారని నిలదీశారు. కేంద్రం చేసేది తప్పయితే.. మీరు చేసేదాన్ని ఏమంటారని ప్రశ్నించారు. కేంద్రంపై పోరుకు పొరుగు రాష్ట్రాలను కూడగడుతున్న మీరు.. నిధుల కోసం ఇతర పార్టీల నాయకులను పార్టీలో చేర్చుకోవడాన్ని ఏ విధంగా సమర్థించుకుంటారని అడిగారు. కాంగ్రెస్ నుంచి టీఆర్‌ఎస్‌లో చేరేందుకు వంటేరు ప్రతాపరెడ్డి చెప్పిన కారణాలను తెలంగాణ ప్రజలు విశ్వసించడంలేదని ఆమె పేర్కొన్నారు.

వర్కింగ్ ఉమెన్స్ హాస్టళ్లు ఏర్పాటు చేయండి

కేంద్రానికి రాగం సుజాత వినతి

సాక్షి, హైదరాబాద్: తెలంగాణలో వర్కింగ్ ఉమెన్స్ హాస్టళ్లను ఏర్పాటు చేయాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ బోర్డు చైర్‌పర్సన్ రాగం సుజాత యాదవ్ కోరారు. ఈ మేరకు శుక్రవారం ఆమె కేంద్ర మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అదనపు కార్యదర్శి, కేంద్ర సాంఘిక సంక్షేమ బోర్డు చైర్మన్ అజయ్ టర్కీకి వినతి పత్రం అందజేశారు. వర్కింగ్ ఉమెన్స్ హాస్టళ్లను ఏర్పాటు చేసి వాటి నిర్వహణ బాధ్యతలు సాంఘిక సంక్షేమ బోర్డుకు అప్పగించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

సుస్థిర అభివృద్ధే ధ్యేయంగా...

- మూడురోజుల జాగృతి యువజన సదస్సు ప్రారంభం
- దేశీ, విదేశీ అతిథులకు స్వాగతం పలికిన ఎంపీ కవిత
- 135 దేశాల నుంచి 550 మంది ప్రతినిధుల రాక
- సుస్థిర అభివృద్ధి – నూతన ఆవిష్కరణలే ప్రధాన ఎజెండా



అన్నా హజారేకు పుష్పగుచ్ఛంతో స్వాగతం పలుకుతున్న ఎంపీ కవిత

సాక్షి, హైదరాబాద్: 'గాంధేయమార్గంలో సుస్థిర అభివృద్ధి –నూతన ఆవిష్కరణ'లే ప్రధాన ఎజెండాగా తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం హైదరాబాద్ గచ్చిబౌలి నోవాటెల్‌లో అంతర్జాతీయ యువజన సదస్సు ప్రారంభమైంది. 135 దేశాలకు చెందిన 550 మంది ప్రతినిధులతో పాటు 16 దేశాల నుండి డెబ్బై మందికిపైగా నిపుణులు హాజరయ్యారు. తొలిరోజు సంప్రదాయ దుస్తుల్లో హాజరైన దేశ, విదేశీ ప్రతినిధులకు నిర్వాహకులు ఘనంగా స్వాగతం పలికారు. వారికి తెలంగాణ వంటకాలు వడ్డించారు. ఐక్యరాజ్యసమితి నిర్దేశించిన లక్ష్యసాధనలో భాగంగా వివిధ రంగాలకు చెందిన నిపుణులు పేదరిక నిర్మూలన, ఆహార సమృద్ధి, ఆరోగ్యం, నాణ్యమైన విద్య, జెండర్ ఈక్వాలిటీ వంటి పదిహేడు అంశాలపై లోతైన చర్చలు, విశ్లేషణలు సాగనున్నాయి.

అన్నా హజారే తొలివక్తగా...

పద్మభూషణ్ అన్నాహజారే శనివారం ఉదయం సదస్సును ప్రారంభించి ప్రసంగిస్తారు. ఈ కార్యక్రమానికి సార్క్ మాజీ సెక్రటరీ జనరల్ అర్జున్ బహదూర్ తాపా ప్రత్యేక అతిథిగా హాజరవుతారు. సదస్సులో ప్రముఖ జర్నలిస్టు శేఖర్‌గుప్తా, ఎంపీలు గౌరవ్ గొగోయ్, అసదుద్దీన్ ఒవైసీ, కల్వకుంట్ల కవిత తదితరులు పాల్గొననున్నారు. ఆయా సెషన్లలో వివిధ అంశాలపై మాసిడోనియా మాజీమంత్రి గ్లిగోర్, యూకే ఎంపీ సీమా మల్హోత్రా, న్యూజిలాండ్ ఎంపీ కన్వల్జిత్‌సింగ్ బక్షీ, శ్రీలంక డిప్యూటీ మినిస్టర్ బుధీక పతిరాన పాల్గొంటారు. 20వ తేదీ ఉదయం వివిధ అంశాలపై అర్పిత్ చతుర్వేది, పుల్లెల గోపీచంద్, కమల్ సింగ్, షబ్నం సిద్ధిఖీ, ఆండ్రూ ఫ్లెమింగ్, సీమా మల్హోత్రా తదితరులు ప్రసంగిస్తారు. సాయంత్రం జరిగే ముగింపు సమావేశానికి రాష్ట్ర గవర్నర్ నరసింహన్ హాజరవుతారు.

భవిష్యత్ అవసరాల కోసమే..: ఎంపీ కవిత

ప్రపంచంలో నేటి సమాజం ఎదుర్కొంటున్న సమస్యలు, భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లను అధిగమించే దిశగా ఏం చేయాలన్న ఉద్దేశంతోనే మూడ్రోజుల అంతర్జాతీయ యువజన సదస్సుకు రూపకల్పన చేసినట్లు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎంపీ కవిత తెలిపారు.

విపక్షాల ఐక్యతతో మోదీలో వణుకు



మాట్లాడుతున్న సురవరం. చిత్రంలో చాడ

వచ్చే ఎన్నికల్లో బీజేపీ ఓటమి ఖాయం: సురవరం

సాక్షి, హైదరాబాద్: జాతీయస్థాయిలో బీజేపీని ఓడించేందుకు వివిధ రాజకీయపార్టీలు కలుస్తుంటే ప్రధాని నరేంద్ర మోదీ కాళ్లు వణుకుతున్నాయని సీపీఐ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకరరెడ్డి ఎద్దేవా చేశారు. అందువల్లే విపక్ష కూటమిపై విషప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. బీజేపీ 34 పార్టీలతో ఎన్డీఏ పేరిట కూటమి కట్టగా లేనిది, ప్రతిపక్షాలు 10, 12 పార్టీలతో ఫ్రంట్ కడితే తప్పా అని ప్రశ్నించారు. శుక్రవారం ఇక్కడ మఖ్దూంభవన్‌లో పార్టీ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకటరెడ్డితో కలసి మాట్లాడారు. ఎన్డీయేని అధికారంలోంచి దించేందుకు ప్రత్యామ్నాయ, సెక్యులర్ శక్తులు అధికారంలోకి వచ్చేందుకు విపక్షాలు ప్రయత్నిస్తున్నాయన్నారు. కార్పొరేట్ అనుకూల, ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడుతూ మతోన్మాదాన్ని రెచ్చగొట్టే చర్యలకు పాల్పడుతున్న మోదీకి వ్యతిరేకంగా విపక్షాలు ఏకమవుతున్నాయన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ ఓటమి ఖాయమని జోస్యం చెప్పారు. డిఫెన్స్ పరిశ్రమ ప్రైవేటీకరణకు కేంద్రం చేస్తున్న ప్రయత్నాలను ఖండిస్తున్నామన్నారు. ఈ ప్రయత్నాలకు నిరసనగా ఈ నెల 23,24, 25 తేదీల్లో దేశవ్యాప్తంగా ఆర్డినెన్స్ ఫ్యాక్టరీల్లోని నాలుగున్నర లక్షల కార్మికులు చేపడుతున్న సమ్మెకు సీపీఐ మద్దతు ప్రకటించిందన్నారు. సీబీఐ డైరెక్టర్ ఆలోక్ వర్మ బదిలీ వ్యవహారంలో మోదీ విశ్వసనీయత ప్రశ్నార్థకంగా మారిందన్నారు.

ఫిరాయింపులు ఉధృతం: రెండోసారి అధికారంలోకి వచ్చాక కేసీఆర్ ఇతర పార్టీల నుంచి ఫిరాయింపులను మరింత ఉధృతం చేశారని చాడ ఆరోపించారు. ఇందుకు అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారన్నారు. ఎన్నికల్లో మెజారిటీ రావడంతో తనకు ఎదురు లేదన్న విధంగా కేసీఆర్ వ్యవహరిస్తున్నారని విమర్శించారు.

అసమర్థతను కప్పిపుచ్చుకోడానికి కేసీఆర్‌పై నిందలా?

- బీజేపీని చిత్తుగా ఓడించింది మేం కాదా!
- ప్రధాని, సీఎం కేసీఆర్‌ను బూచిగా చూపేయత్నం
- సోనియాను నానా మాటలని అదే పార్టీతో పొత్తా?
- టీఆర్‌ఎస్‌లో వంటేరు చేరిక సందర్భంగా చంద్రబాబుపై మండిపడ్డ కేటీఆర్
- ప్రగతిభవన్‌లో సీఎం కేసీఆర్‌ను కలిసిన ఒంటేరు



ప్రగతిభవన్‌లో సీఎం కేసీఆర్‌తో వంటేరు ప్రతాపరెడ్డి



వంటేరుకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న కేటీఆర్. చిత్రంలో ఎంపీ ప్రభాకర్‌రెడ్డి

సాక్షి, హైదరాబాద్: ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు తన అసమర్థతను కప్పిపుచ్చుకోవడానికి కేసీఆర్‌పై నిందారోపణలకు దిగుతున్నారని టీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె. తారకరామారావు అన్నారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో గజ్వేల్ కాంగ్రెస్ నేత వంటేరు ప్రతాపరెడ్డి టీఆర్‌ఎస్‌లో చేరారిన సందర్భంగా కేటీఆర్ ప్రసంగించారు. పార్టీలోకి వస్తున్న వంటేరు ప్రతాపరెడ్డికి స్వాగతం పలికారు. తాము ప్రతాపరెడ్డిని 2009లోనే పార్టీలో చేరాలని కోరామని, కొన్ని కారణాలతో ఆయన చేరలేకపోయారని గుర్తుచేసుకున్నారు. 2009–19 వరకు రకరకాల పోరాటాలు చేసి ఇప్పుడు ఆయన మంచి నిర్ణయం తీసుకున్నారన్నారు. గజ్వేల్‌లో ఎవరు అడగకపోయినా.. అభివృద్ధి పనులు జరుగుతున్నాయి... ఇప్పుడు ప్రతాపరెడ్డి చేరికతో పార్టీ తిరుగులేని శక్తిగా మారిందన్నారు. మొన్నటి ఎన్నికల్లో 40 నుంచి 50 శాతం ఓట్లు టీఆర్‌ఎస్‌కు పడ్డాయని తెలిపారు. తెలంగాణలో ఆశించినంత వేగంగా అభివృద్ధి పనులు జరగాలంటే.. కేంద్రాన్ని శాసించాల్సిన స్థాయికి పార్టీ ఎదగాల్సిన అవసరముందని అన్నారు.

మాకు బీజేపీతో ఏం సంబంధం?

చంద్రబాబు తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు ప్రధాని మోదీ, సీఎం కేసీఆర్‌లపై అభాండాలకు దిగుతున్నారని కేటీఆర్ మండిపడ్డారు. 'మాకు– బీజేపీకి ఏం సంబంధం? బీజేపీ బిల్డప్‌పార్టీ. మోదీది పైన పటారం లోన లొటారం. తెలంగాణలో 103 స్థానాల్లో బీజేపీకి డిపాజిట్ రాకుండా, చిత్తుచిత్తుగా ఓడించింది మా పార్టీ కాదా? చంద్రబాబు తన వైఫల్యాలను కప్పిపుచ్చుకోడానికి ఏపీపై గద్దల్లా వాలారంటూ కేసీఆర్, ప్రధానిలను బూచిగా చూపిస్తున్నాడు. సోనియాను ఇటలీ మాఫియాగా అభివర్ణించిన బాబు ఇపుడు అదే పార్టీతో ఎలా పొత్తు పెట్టుకుంటాడు? ఆంధ్రప్రజలకు మాది ఒకటే విజ్ఞప్తి. ఏపీ అభివృద్ధికి మేం వ్యతిరేకం కాదు. తెలంగాణలోని సెటిలర్లు అంతా మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్‌కు జైకొట్టారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీలు రెంటికీ మేజిక్ ఫిగర్ వచ్చే అవకాశాల్లేవు. ప్రాంతీయ పార్టీలన్నీ నిర్ణయాత్మక పాత్ర పోషించాలి. ఈ విషయంలో వైఎస్సార్ సీపీ అధినేత జగన్ కూడా మా ఆలోచనతో ఏకీభవించారు.'అని కేటీఆర్ అన్నారు.

కేసీఆర్ ఏ పని అప్పగించినా చేస్తా : వంటేరు

అనంతరం వంటేరు ప్రతాపరెడ్డి మాట్లాడుతూ.. 'వాస్తవానికి 2009, 14, 18లో నన్ను టీఆర్‌ఎస్‌లో చేరమని అడిగినా నేను చేరలేదు. కేసీఆర్ సంక్షేమ పథకాలు పేదలకు చేరాయి. మిషన్ భగీరథ, రైతు బంధు పథకాలు మధ్యలో బ్రోకర్లకు కాకుండా ప్రజలకు అందాయి. అభివృద్ధి, సంక్షేమ పథకాలే టీఆర్‌ఎస్‌ను విజయతీరాలకు చేర్చాయి. మల్లన్నసాగర్, వేములఘాట్ నిర్వాసితులే టీఆర్‌ఎస్‌ను గెలిపించారు. దీంతో నేను చేసిన ఉద్యమమే తప్పని ఒప్పుకుంటున్నా.. కేసీఆర్ నాకు ఎలాంటి బాధ్యత అప్పగించినా పనిచేస్తా'అని స్పష్టం చేశారు.

కేసీఆర్‌ను కలసిన వంటేరు

టీఆర్‌ఎస్‌లో చేరిన అనంతరం వంటేరు ప్రతాపరెడ్డి సీఎంను కలిశారు. శుక్రవారం సాయంత్రం ప్రగతి భవన్‌లో ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావును మర్యాదపూర్వకంగా కలిశారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో గజ్వేల్ నుంచి కేసీఆర్‌కు ప్రత్యర్థిగా కాంగ్రెస్ నుంచి వంటేరు ప్రతాపరెడ్డి పోటీ చేసిన విషయం తెలిసిందే. పార్లమెంటు ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేయాలని ఈ సందర్భంగా కేసీఆర్ ప్రతాపరెడ్డికి సూచించారు.

వచ్చే మూడు రోజులు పొగమంచు

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో వచ్చే మూడు రోజులు వాతావరణం పొడిగా ఉండడంతో కొన్ని ప్రాంతాల్లో రాత్రి, ఉదయం సమయాల్లో పొగమంచు ఏర్పడే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ప్రధానంగా ఈశాన్య, తూర్పు దిశల నుంచి గాలులు వీస్తుండటంతో చలిగాలుల తీవ్రత అధికంగా ఉంటుందని పేర్కొంది. శుక్రవారం రాష్ట్రంలో అత్యల్పంగా ఆదిలాబాద్‌లో 11 డిగ్రీలు ఉష్ణోగ్రత నమోదైంది.

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు: ఎస్‌ఈసీ

సాక్షి, హైదరాబాద్: గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల నియమావళి ప్రకారం పోలింగ్‌కు 44 గంటల ముందే మీడియా ప్రచార, ప్రసార కార్యక్రమాలను ముగించాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపింది. మూడు దశల్లో జరిగే పోలింగ్ సందర్భంగా ఈ నెల 19, 23, 28 తేదీల్లో సాయంత్రం 5 గంటల్లోపు టీవీ చానెల్స్, రేడియో తదితర ఎలక్ట్రానిక్ మీడియా సంస్థలు అభ్యర్థుల ఎన్నికల సంబంధిత ప్రచార కార్యక్రమాల ప్రసారం ముగించాలని, ఒకవేళ ప్రసారం కొనసాగిస్తే ఎన్నికల నిబంధనల ఉల్లంఘన కిందకు వస్తుందని పేర్కొంది. ప్రచారం చేసే మీడియా సంస్థలపై చట్టరీత్యా చర్యలు ఉంటాయని తెలిపింది.

25 నుంచి హైదరాబాద్ లిటరరీ ఫెస్టివల్

సాక్షి, హైదరాబాద్: హైదరాబాద్ లిటరరీ ఫెస్టివల్‌ను ఈ నెల 25 నుంచి 27వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ కార్యదర్శి బుర్రా వెంకటేశం తెలిపారు. ఈ ఫెస్టివల్ ఏర్పాట్లపై శుక్రవారం సచివాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఆసియా దేశాలు, రాష్ట్రాల నుంచి కవులు, రచయితలను ఫెస్టివల్‌కు ఆహ్వానిస్తున్నామన్నారు. బేగంపేట హెచ్‌పీఎస్‌లో నిర్వహించే ఈ ఉత్సవాల్లో సుమారు 200 మంది ప్రముఖ కవులు, రచయితలు, సినిమా రచయితలు పాల్గొంటారని తెలిపారు. ఫెస్టివల్‌లో భాగంగా పుస్తకావిష్కరణలు, సాంస్కృతిక, పుస్తక ప్రదర్శనలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు అజయ్‌గాంధీ, విజయ్‌కుమార్, అమిత్ దేశాయ్, వీణారాణి తదితరులు పాల్గొన్నారు.

విజయ డెయిరీలో సమ్మెలు నిషేధం

పశుసంవర్ధకశాఖ కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా

సాక్షి, హైదరాబాద్: విజయ డెయిరీ సంస్థలో సమ్మెలను ఆరు నెలల పాటు నిషేధిస్తూ పశుసంవర్ధకశాఖ కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా శుక్రవారం ఉత్తర్వులు జారీచేశారు. డెయిరీ, పాల సరఫరా సంబంధిత పథకాల అమలుకు ఏమాత్రం అంతరాయం కలగకూడదనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ ఉత్తర్వులు తక్షణమే అమలులోకి వస్తాయని పేర్కొన్నారు. ఇటీవల విజయ డెయిరీలో కార్మికులు, ఉద్యోగులు కొందరు తమ సమస్యల పరిష్కారం కోసం ఆందోళన చేపడుతుండటంతో సర్కారు ఈ నిర్ణయం తీసుకుందని అధికారులు చెబుతున్నారు.

గల్ఫ్ బాధితులకు అండగా ఉంటాం: బీజేపీ

సాక్షి, హైదరాబాద్: ఇరాక్, ఇర్బిల్‌లో చిక్కుకున్న నిజామాబాద్‌కు చెందిన 15 మంది బాధితులకు అండగా ఉంటామని బీజేపీ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపింది. నకిలీ ఏజెంట్ల చేతిలో మోసపోతున్న వారి పట్ల ప్రభుత్వం అండగా ఉండాలని సూచించింది. గల్ఫ్‌కు వెళుతున్న వాళ్లు నకిలీ ఏజెంట్ల బారిన పడకుండా ప్రభుత్వం ఎన్‌ఆర్‌ఐ పాలసీలు రూపొందించాలని కోరింది.

సదుపాయాల కల్పనకు రైల్వే పెద్దపీట

కేంద్ర రైల్వే బోర్డు చైర్మన్ వినోద్‌కుమార్ యాదవ్

సాక్షి, హైదరాబాద్: మౌలిక సదుపాయాల కల్పనకు భారతీయ రైల్వే పెద్దపీట వేస్తోందని కేంద్ర రైల్వే బోర్డు చైర్మన్ వినోద్‌కుమార్ యాదవ్ అన్నారు. దక్షిణ మధ్య రైల్వే జోన్ పర్యటనలో భాగంగా శుక్రవారం సికింద్రాబాద్‌లోని రైల్‌నిలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా జీఎం కుల్‌శ్రేష్ఠతో సమావేశమయ్యారు. దక్షిణ మధ్య రైల్వే పరిధిలో ఉద్యోగులు అద్భుతమైన పనితీరు కనబరుస్తారని అందుకే, అనేక ప్రతిష్టాత్మక మైలురాళ్లు అధిరోహించగలిగిందని కొనియాడారు. దక్షిణ మధ్య రైల్వే చేపట్టిన పనులు ఇతర జోన్లకు ఆదర్శంగా నిలిచాయని ప్రశంసించారు. భవిష్యత్తులో ప్రయాణికుల అవసరాలకు తగినట్లుగా మౌలిక సదుపాయాలను కల్పించాల్సిన బాధ్యత భారతీయ రైల్వేపై ఉందన్నారు. సిర్పూర్ కాగజ్‌నగర్, రామగుండం, బెల్లంపల్లి రైల్వేస్టేషన్లలో ఏర్పాటు చేసిన సోలార్ పవర్‌ప్లాంట్లు, లాలాగూడలో ఆస్పత్రి ఆధునికీకరణ, ఈఎంయూ కార్‌షెడ్ విస్తరణ, ప్రింటింగ్ ప్రెస్‌కు శంకుస్థాపన కార్యక్రమాలను రిమోట్ కంట్రోల్ ద్వారా ఆయన ప్రారంభించారు. అనంతరం సేఫ్టీ డైరీని ఆవిష్కరించారు.

ఉన్నత విద్యాసంస్థల్లో సీట్లు పెంచండి

'రిజర్వేషన్ల' పెంపు నేపథ్యంలో రాష్ట్రాలకు కేంద్రం ఆదేశాలు

సాక్షి, హైదరాబాద్: ఆర్థికంగా వెనుకబడిన వర్గాల (ఈడబ్ల్యూఎస్)కు పెంచిన రిజర్వేషన్లకు అనుగుణంగా ఉన్నత విద్యాసంస్థల్లో సీట్లు పెంచాలని కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్, అఖిల భారత సాంకేతిక విద్యామండలి, జాతీయ ఉపాధ్యాయ విద్యామండలిల చైర్మన్లతో పాటు అన్ని రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులకు ఎంహెచ్‌ఆర్‌డీ డైరెక్టర్ స్మితా శ్రీవాత్సవ లేఖలు రాశారు. కేంద్రం రిజర్వేషన్లు పెంచిన నేపథ్యంలో దేశంలోని సెంట్రల్ వర్సిటీలు, ఎన్‌ఐటీ, ఐఐటీల వంటి జాతీయ స్థాయి విద్యా సంస్థలు, రాష్ట్ర విద్యా సంస్థల్లో సీట్లను పెంచాలని పేర్కొన్నారు. మార్చి 31 లోగా ప్రక్రియ పూర్తి చేయాలని పేర్కొన్నారు. అయితే ఈ సీట్ల పెంపు ఉత్తర్వులు 8 జాతీయ స్థాయి సంస్థలైన హోమీబాబా నేషనల్ ఇన్‌స్టిట్యూట్, దాని పరిధిలోని 10 యూనిట్లు, టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్, నార్త్ ఈస్టర్న్ ఇందిరాగాంధీ రీజినల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అండ్ మెడికల్ సైన్స్, నేషనల్ బ్రెయిన్ రీసెర్చ్ సెంటర్, జవహర్‌లాల్ నెహ్రూ సెంటర్ ఫర్ అడ్వాన్స్‌డ్ సైంటిఫిక్ రీసెర్చ్, ఫిజికల్ రీసెర్చ్ ల్యాబొరేటరీ, స్పేస్ ఫిజిక్స్ ల్యాబొరేటరీ, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రిమోట్ సెన్సింగ్‌కు వర్తించవని ఎంహెచ్‌ఆర్‌డీ పేర్కొంది.


హైదరాబాద్‌లోని కాప్రాలో జరిగిన పేలుడుకు ధ్వంసమైన ఇల్లు


పేలుడు ధాటికి ధ్వంసమైన చుట్టుపక్కల ఇళ్లు


పేలుడు తీవ్రతకు ఇంటి నుంచి బయట పడ్డ సామగ్రి

పేలిన సిలిండర్

హైదరాబాద్‌లోని కుషాయిగూడలో ఘటన

సాక్షి, హైదరాబాద్: హైదరాబాద్‌లోని కుషాయిగూడ ప్రాంతంలో ఓ ఇంట్లో శుక్రవారం ఉదయం జరిగిన పేలుడు కలకలం రేపింది. మొదట ఈ పేలుడికి కారణం తెలియక ఆందోళన చెందినా.. తర్వాత సిలిండర్ గ్యాస్ వల్లే పేలుడు జరిగిందని ప్రాథమిక ఆధారాల ద్వారా తెలిసింది. ఈ ఘటనలో ఆ ఇంటి యజమానితోపాటు మరొకరు చనిపోగా.. యజమాని భార్యకు తీవ్రగాయాలయ్యాయి. సిలిండర్ గ్యాస్ కారణంగా మంటలు ఎగిసిపడటంతో ఆమె తీవ్రమైన గాయాలతో చికిత్స పొందుతున్నారు. ఆమె పరిస్థితి విషమంగా ఉంది. అప్పుడప్పుడే నగరం నిద్రలేస్తున్న సమయంలో కాప్రాలో జరిగిన ఈ పేలుడు స్థానికంగా భయాందోళనలు సృష్టించింది. పేలుడు ధాటికి ఆ ఇంటి మొదటి అంతస్తు పూర్తిగా ధ్వంసమైంది. ఇంట్లో వస్తువులు చిందరవందరగా పడిపోయాయి. పేలుడు తీవ్రత ఎక్కువగా ఉండటంతో.. ఇంటి శకలాలు తాకి రోడ్డుపై వెళ్తున్న ఓ వ్యక్తి చనిపోయాడు. రోడ్డుపై వెళ్తున్న పలువురికి గాయాలయ్యాయి. ఎదురుగా, పక్కన ఇళ్లు కూడా పాక్షికంగా ధ్వంసమయ్యాయి. పక్కనున్న లైఫ్ స్ప్రింగ్ ఆసుపత్రితోపాటు సమీపంలోని ఇళ్లలో వస్తువులు చిందరవందరగా పడిపోయాయి.

అసలేం జరిగింది!

పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం.. రాజస్తాన్ నుంచి వచ్చిన మోహన్ చందూలాల్ చౌదరి నగరంలో పాన్‌బ్రోకర్ వ్యాపారం చేస్తూ కాప్రాలో సొంతిల్లు కట్టుకున్నారు. ఆయనతో పాటు భార్య లీల, కుమారుడు గోవింద్ బాబు, కుమార్తె నిఖితలు మొదటి అంతస్తులో ఉంటుండగా.. పైన, కింద అంతస్తులను అద్దెకిచ్చారు. గురువారం రాత్రి తలుపులు మూసుకుని అంతా పడకగదిలో నిద్రకు ఉపక్రమించారు. సిలిండర్‌కు ఉండే రెగ్యులేటర్ ఆఫ్ చేయకపోవడంతో గ్యాస్ పైప్‌కు ఉన్న రంధ్రాల నుంచి గ్యాస్ లీకైంది. నిద్రలో ఉన్న కుటుంబసభ్యులు ఈ విషయం గమనించలేదు. శుక్రవారం ఉదయం నిద్ర లేచిన చందూలాల్ 7.10 గంటల సమయంలో వంటింట్లోకి వెళ్లారు. గ్యాస్ వాసన రావడంతో.. ఏం జరిగిందో చూద్దామని లైట్ స్విచ్ వేయడమే ఆయన చేసిన పాపమైంది. అప్పటికే గ్యాస్ ఇల్లంతా వ్యాపించి ఉండటంతో స్విచ్ ఆన్ చెయ్యగానే వచ్చిన స్పార్క్‌తో భారీ పేలుడు సంభవించింది. ఈ ధాటికి ఆ ఇంటి గోడలు, కిటికీలు, తలుపులూ పూర్తిగా ధ్వంసమయ్యాయి.


ఇంటి యజమాని మోహన్ చందులాల్ చౌదరి (ఫైల్)


పేలుడు తీవ్రతకు పగిలిపోయిన ఓ ఇంటి రేకులు

ఇంట్లోంచి రోడ్డుపైకి ఎగిరిపడి..

మంటల ప్రభావంతో కాలినగాయాలైన చందూలాల్ పేలుడు ధాటికి మొదటి అంతస్తు నుంచి ఎగిరి రోడ్డుపై పడ్డారు. ఈ గ్యాస్ మంట తాకిడి భూమి నుంచి కొంత ఎత్తులోనే పని చేసింది. గదికి పక్కనే ఉన్న బెడ్‌రూంలోకీ గ్యాస్ వ్యాపించడంతో మంటలంటుకున్నాయి. దీంతో బెడ్‌పై పడుకున్న లీలకు కాలినగాయాలయ్యాయి. మంటల నుంచి తప్పించుకోలేక.. ఆమె అరుచుకుంటూ పక్కింటిలోకి వెళ్లి కుప్పకూలింది. ఇంటి హాల్‌లో పడుకున్న చందూలాల్ పిల్లలు గోవింద్‌బాబు, నిఖితలకు స్వల్ప గాయాలయ్యాయి. 50%వరకు కాలిన గాయాలైన లీలను, రోడ్డుపై పడ్డ చందూలాల్‌ను, వీరి పిల్లలను స్థానికులు ఆసుపత్రికి తరలించారు. చికిత్సపొందుతూ చందూలాల్ చనిపోయారు.

ఏ పాపం తెలియని వారు కూడా..

మొదటి అంతస్తు నుంచి ఎగిరిపడిన సిమెంట్ పెళ్లలు రోడ్డుపై వెళ్తున్న ఓ వ్యక్తి ప్రాణం తీశాయి. స్థానికంగా సెలూన్ నిర్వహించే ఎలగందుల రవి (33) దుకాణం తెరిచేందుకు ద్విచక్ర వాహనంపై వెళ్తున్నాడు. ఈ సమయంలోనే గాల్లో ఎగురుతూ వచ్చిన సిమెంట్ పెళ్ల తగలడంతో తలకు తీవ్రగాయమై రవి అక్కడికక్కడే చనిపోయాడు. పాఠశాలకు తండ్రితో కలిసి రోడ్డుపై వెళ్తున్న యశస్వి అనే బాలుడికి శిథిలాలు తగిలి గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న రాచకొండ సీపీ మహేశ్ భగవత్, జాయింట్ సీపీ సుధీర్‌బాబు, మల్కాజిగిరి డీసీపీ ఉమామహేశ్వర శర్మ, కుషాయిగూడ ఏసీపీ శివకుమార్‌లు హుటాహుటిన ఘటనాస్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. సిలిండర్ గ్యాస్ పేలుడు కారణంగానే దుర్ఘటన జరిగిందని నిర్ణయించారు. ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, మేయర్ రామ్మోహన్, డిప్యూటీ మేయర్ ఫసియొద్దీన్ తదితరులు ఘటనాస్థలాన్ని సందర్శించారు. ఈ ఘటనలో లీక్ అయిన సిలిండర్‌తోపాటు దానికి పక్కనే ఉన్న సగం వరకు నిండి ఉన్న సిలిండర్‌లు అలాగే ఉన్నాయి. ఇవి పేలుంటే తీవ్రత మరింత ఎక్కువగా ఉండేదని భావిస్తున్నారు. కేవలం గ్యాస్ లీకైనందున దీన్ని కెమికల్ ఎక్స్‌ప్లోజర్‌గానే భావిస్తున్నారు.

చెల్లాచెదురైన జీవితాలు

రెక్కాడితే కానీ డొక్కాడని ఆ కుటుంబం మరోసారి పెద్దదిక్కును కోల్పోయింది. బొమ్మల రామారం మండలం నానినేనిపల్లికి చెందిన ఎలగందుల సత్తయ్య, పద్మ దంపతులకు రవి (33), ఇద్దరు కుమార్తెలు. బతుకు దెరువు కోసం 20ఏళ్ల క్రితం కాప్రాకు వలస వచ్చిందీ కుటుంబం. ఇటీవలే తండ్రి సత్తయ్య మరణించాడు. అప్పటి నుంచి ఏఎస్‌రావు నగర్‌లో మంగలి దుకాణం నిర్వహిస్తున్న రవి ఆ కుటుంబానికి పెద్దదిక్కయ్యాడు. తండ్రి సంపాదించిన ఇల్లు అమ్మి ఇద్దరు చెల్లెళ్ల పెళ్లిళ్లు చేశాడు. స్థానికంగా ఓ ఇంటిని అద్దెకు తీసుకుని తల్లి, భార్యతో ఉంటున్నాడు. దుకాణంలో రోజంతా పని చేసినా రూ.500 కూడా రావడం లేదని తన మిత్రులతో వాపోయేవాడు. ఎప్పటిలాగే శుక్రవారం ఉదయం ఇంటి నుంచి బైక్‌పై షాప్‌కు బయలుదేరిన రవికి చందూలాల్ ఇంట్లో పేలుడు యమపాశంగా మారింది. ఈ పేలుడు ధాటికి ఇంటి గోడల శిథిలాలు ఎగిరొచ్చి అటుగా వెళ్తున్న రవి తలకు బలంగా తగిలాయి. దీంతో రవి అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ విషయం తెలిసి భార్య మాధవి, తల్లి పద్మ అక్కడిక్కడే కుప్పకూలారు. తమకు అండగా ఉండాల్సిన వాడు ఇక తిరిగిరాడని తెలిసి వారు విలపించిన తీరు అక్కడకు వచ్చిన వారిని కన్నీరు పెట్టించింది.


భార్యతో ఎలగందుల రవి (ఫైల్)

బరిలో సర్పంచ్ అభ్యర్థులు 10,668 మంది

- ముగిసిన రెండో విడత పంచాయతీ ఎన్నికల నామినేషన్ల ఉపసంహరణ
- 3,342 సర్పంచ్ స్థానాల్లో ఎన్నికలు.. 26,191 వార్డుల్లో 63,480 మంది
- మూడో విడతకు ముగిసిన నామినేషన్ల పర్వం.. 23 వరకు ఉపసంహరణ
- ఎన్నికలకు 44 గంటల ముందు ప్రచారం బంద్: ఎస్‌ఈసీ కార్యదర్శి

సాక్షి, హైదరాబాద్: గ్రామ పంచాయతీ రెండో విడత (ఈ నెల 25న) ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల ఉపసంహరణ పూర్తయ్యాక మొత్తం 3,342 సర్పంచ్ స్థానాలకు 10,668 మంది అభ్యర్థులు బరిలో మిగిలారు. అలాగే మొత్తం 26,191 వార్డు మెంబర్ స్థానాలకు 63,480 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. రెండో విడతలో భాగంగా 4,135 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహిస్తున్నట్టు నోటిఫై చేయగా, 788 సర్పంచ్‌లు ఏకగ్రీవంగా ఎన్నిక కాగా, 5 పంచాయతీలకు నామినేషన్లు దాఖలు కాలేదు. దీంతో 3,342 సర్పంచ్ స్థానాలకు ఎన్నికలు నిర్వహిస్తున్నట్టు రాష్ట్ర ఎన్నికల కమిషన్ (ఎస్‌ఈసీ) తెలిపింది. రెండో విడత ఎన్నికల్లో మొత్తం 36,602 వార్డు సభ్యులకు ఎన్నికలు నిర్వహిస్తున్నట్టు ఎస్‌ఈసీ నోటిఫై చేయగా అందులో 10,317 వార్డు సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వివిధ జిల్లాల్లోని 94 వార్డు మెంబర్ స్థానాలకు నామినేషన్లు దాఖలు కాలేదు. దీంతో ఈ విడతలో మొత్తం 26,191 వార్డులకు జరుగుతున్న ఎన్నికల్లో 63,480 అభ్యర్థులు పోటీలో ఉన్నట్టుగా ఎస్‌ఈసీ ప్రకటించింది.

మూడో విడతకు ముగిసిన నామినేషన్లు

మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ల దాఖలు శుక్రవారం (18న)తో ముగిసింది. ఈ విడతలో 4,116 సర్పంచ్ స్థానాలు, 36,729 వార్డు మెంబర్ స్థానాలకు ఎన్నికలు జరగాల్సి ఉంది. దాఖలైన సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థుల నామినేషన్లను శనివారం పరిశీలించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. బుధవారం (23న) సాయంత్రం 3 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువుంటుంది. అదే రోజు సాయంత్రం 5 గంటలకు గుర్తులు కేటాయిస్తారు. ఈ నెల 30న మూడో విడత ఎన్నికలు జరగనున్నాయి.

తొలివిడతకు నేటితో ప్రచారం బంద్

ఈ నెల 21న జరగనున్న తొలి విడత ఎన్నికల ప్రచారాన్ని శనివారం సాయంత్రం 5 గంటల్లోపు ముగించాలని ఎస్‌ఈసీ ఆదేశించింది. మొదటి, రెండు, మూడో విడత ఎన్నికలు పూర్తి కావడానికి 44 గంటల ముందు దృశ్య శ్రవణ, ఇతరత్రా రూపాల్లో ప్రచారాలు నిలిపివేయాలని ఎస్‌ఈసీ కార్యదర్శి ఎం.అశోక్ కుమార్ ఓ ప్రకటనలో ఆదేశించారు. రెండో విడత ఎన్నికలకు ముందు 23న సాయంత్రం 5 లోపు, మూడో విడత ఎన్నికలకు ముందు 28న సాయంత్రం 5 గంటల్లోపు ప్రచారాన్ని నిలిపివేయాల్సి ఉంటుందన్నారు. దీన్ని ఉల్లంఘించే వారికి రెండేళ్ల వరకు జైలు శిక్ష లేదా జరిమాన లేక ఈ రెండింటిని అమలు చేసే అవకాశాలుంటాయని హెచ్చరించారు.



పంచాయతీ ఎన్నికలపై పోలీసుల అలర్ట్

- గోదావరి పరీవాహక ప్రాంతాల్లో కూంబింగ్ ముమ్మరం
- ఎన్నికలకు అడ్డంకులు సృష్టించేందుకు మావోయిస్టుల యత్నాలు
- అప్రమత్తమైన పోలీసులు

సాక్షి, హైదరాబాద్: రాష్ట్ర వ్యాప్తంగా మూడు దఫాలుగా జరుగనున్న పంచాయతీ ఎన్నికలపై పోలీస్ శాఖ దృష్టిసారించింది. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలుగా పలు జిల్లాల్లో భద్రతను కట్టుదిటం చేయడంతోపాటు అటవీ ప్రాంతాల్లో కూంబింగ్‌ను ముమ్మరం చేసింది. ఈమేరకు ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు ఆయా జిల్లాల్లోని ఎస్పీలు, కమిషనర్లతో ప్రస్తుత పరిస్థితులపై సమీక్షిస్తున్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలను లక్ష్యంగా చేసుకొని అలజడి సృష్టించేం దుకు మావోయిస్టు ప్రయత్నాలు చేసినా, రాష్ట్ర స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో పోలీసులు ఎప్పటికప్పుడు వారి చర్యలను పసిగట్టి వాటిని నిర్వీర్యం చేస్తూ వచ్చారు. కింది స్థాయిలో ఉన్న అధికారులు, సిబ్బంది సైతం ఉన్నతాధికారు ల ఆదేశాలతో పకడ్బందీ భద్రత ఏర్పాట్లు చేసి అసెంబ్లీ ఎన్నికలను ప్రశాంతవాతావరణంలో ముగించారు. తాజాగా జరుగనున్న పంచాయతీ ఎన్నికలను అడ్డుకునేందుకు మావోయిస్టు పార్టీ ప్రయత్నాలు చేస్తున్నట్టు నిఘా బృందా లు గుర్తించాయి. మంచిర్యాల, భూపాలపల్లి, కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్‌లోని కొన్ని గ్రామాల్లో స్థానిక దళాలు సంచరింస్తున్నట్టు తెలిసింది. దీనితో అక్కడ పోటీచేస్తున్న అభ్యర్థులు భయాందోళనకు గురైనట్టు సమాచారం. దీనితో ఆయా జిల్లాల ఎస్పీలు గ్రేహౌండ్స్ బలగాలతో పాటు ప్రతీ పోలీస్‌స్టేషన్ పరిధిలో టీఎస్ఎస్‌పీ(స్పెషల్ పోలీస్)బృందాలను రంగంలోకి దించారు. ఆయా గ్రామపంచాయతీలు పూర్తి స్థాయిలో అటవీ ప్రాంతంలో ఉండటంతో కూంబింగ్ విస్తృతంచేయాలని ఉన్నతాధికారులు సైతం ఆదేశించారు. దీనితో ప్రజలు అనుమానిత వ్యక్తులు కనిపిస్తే తమకు సమాచారం అందించాలని, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా తోడ్పాటు అందించాలని అవగాహన కల్పిస్తున్నారు. ఆయా ప్రాంతాల్లోని అభ్యర్థులకు సైతం పోలీసులు ప్రత్యేక సూచనలు, సలహాలు ఇచ్చినట్టు తెలుస్తోంది.



బడి.. సమస్యల ఒడి

తాగునీటికి కటకటే.. పీఈటీలకు దిక్కులేదు..

పాఠశాలల్లో సదుపాయాల లెక్క తేల్చిన అసర్

రాష్ట్రంలోని పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కొరతతో విద్యార్థులకు ఇబ్బందులు తప్పట్లేదు. ఎక్కువ శాతం పాఠశాలల్లో తాగునీటి సమస్యతో విద్యార్థులు తంటాలు పడుతున్నారు. బాలికలకు ప్రత్యేక టాయిలెట్ల సదుపాయం గతంలో కంటే కొంత మెరుగైనా.. ఇంకా పూర్తిస్థాయిలో సమకూరకపోవడంతో బాలికలకు ఇబ్బందులు తప్పట్లేదు. మరోవైపు విద్యాబోధనలో అవసరమైన లైబ్రరీలు, కంప్యూటర్లు లేవు. విద్యార్థుల శారీరక ఎదుగుదల, మానసిక ఉల్లాసానికి దోహదపడే ఆట స్థలాలు లేక తరగతి గదికే విద్యార్థులు పరిమితం కావాల్సి వస్తోంది. పాఠశాలల్లో నెలకొన్న ఇలాంటి అనేక సమస్యలను ఇటీవల విడుదలైన అసర్ సర్వే బయటపెట్టింది.

– సాక్షి, హైదరాబాద్


ఆటలకు తంటాలే..

పలు పాఠశాలల్లో ఆట స్థలాల్లేక, ఆడించే వారు (పీఈటీ) లేక ఎలిమెంటరీ విద్యార్థులకు ఆటలే లేకుండా పోయాయి. 23 శాతం పాఠశాలల్లో ఆట స్థలాలు విద్యార్థులకు అందుబాటులో లేవు. 39.9 శాతం పాఠశాలల్లో ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లు (పీఈటీ) అందుబాటులో లేరు. ఆట స్థలాల పరిస్థితీ అలాగే ఉంది. 2010లో రాష్ట్రంలోని 83.9 పాఠశాలల్లో ఆట స్థలాలు ఉంటే ఏటా వాటి సంఖ్య తగ్గుతూ వస్తోంది. 2014లో ఆట స్థలాలు 76.7 శాతం పాఠశాలకు పరిమితం కాగా, 2016లో 78 శాతానికి, 2018లో 77 శాతం పాఠశాలలకు పరిమితమయ్యాయి. మిగతా 23 శాతం పాఠశాలల్లో 6.2 శాతం స్కూళ్లకు ఆట స్థలాలే లేకపోగా, 16.7 శాతం పాఠశాలలకు దూరంగా ఆట స్థలాలు ఉన్నాయి.

టాయిలెట్ల పరిస్థితి మెరుగైనా..

రాష్ట్రంలోని పాఠశాలల్లో టాయిలెట్ల సదుపాయం ఐదేళ్ల కిందటితో పోలిస్తే కొంత మెరుగైంది. అయితే రెండేళ్ల కిందటితో పోలిస్తే మాత్రం టాయిలెట్లు లేని పాఠశాలల సంఖ్య పెరిగింది. 2010లో టాయిలెట్లు లేని పాఠశాలలు 23.4 శాతం ఉంటే, 2014 నాటికి 13 శాతానికి తగ్గింది. 2016 నాటికి వాటి సంఖ్య మరింతగా తగ్గి 1.9 శాతానికి చేరింది. కానీ 2018 వచ్చేసరికి టాయిలెట్లు లేని పాఠశాలల సంఖ్య 3.5 శాతానికి పెరిగింది. బాలికలకు ప్రత్యేక టాయిలెట్ల విషయంలో పరిస్థితి మాత్రం రెండేళ్ల కిందటితో పోలిస్తే సగానికి సగం మెరుగైంది. 2010లో 53.1 పాఠశాలల్లో బాలికలకు ప్రత్యేక టాయిలెట్లు లేకపోగా, 2014 నాటికి వాటి సంఖ్య 28.4 శాతానికి తగ్గింది. 2016 నాటికి టాయిలెట్లు లేని పాఠశాలల సంఖ్య 15.1 శాతం ఉండగా 2018 నాటికి 8.7 శాతానికి చేరుకుంది.

ఈ సంవత్సరంలో మరో 8.7 శాతం టాయిలెట్లకు తాళాలు వేసి ఉన్నాయి. మరో 10.7 శాతం వినియోగించడానికి వీల్లేని పరిస్థితి నెలకొంది. మొత్తం 71.9 శాతం పాఠశాలల్లో బాలికల ప్రత్యేక టాయిలెట్లు వినియోగంలో ఉన్నాయి.



ఇదీ సదుపాయాల పరిస్థితి..

అసర్ నివేదికలోని మరికొన్ని ప్రధానాంశాలు..

- 41 వేలకు పైగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు ఉంటే అందులో 42.8% పాఠశాలల్లో విద్యార్థులకు తాగునీటికి తంటాలు తప్పట్లేదు.
- 55.7% పాఠశాలల్లోనే లైబ్రరీలు ఉండి, వాటిని వినియోగిస్తున్నారు. 22.3 శాతం పాఠశాలల్లో లైబ్రరీలు లేకపోగా మరో 22% పాఠశాలల్లో లైబ్రరీలు ఉన్నా వినియోగంలో లేవు. లైబ్రరీల్లో ఉన్న కొన్ని పనికిరాని పుస్తకాలు కావడం, వాటిని ఉపయోగించుకునే స్థితి లేకపోవడంతో ఉన్నా లేనట్లే వాటి పరిస్థితి తయారైంది.
- రాష్ట్రంలో ఇంకా అత్యధిక పాఠశాలల్లో కంప్యూటర్లకు దిక్కులేదు. 89.5% పాఠశాలల్లో కంప్యూటర్లు లేకపోవడం పరిస్థితికి అద్దం పడుతోంది. 3.1% పాఠశాలల్లోనే కంప్యూటర్లు పని చేస్తుండగా, మరో 7.4% పాఠశాలల్లో అవి వినియోగంలోనే లేవు.

శనివారం, జనవరి, 19

చరిత్ర సృష్టించిన కోహ్లీసేన

భారత క్రికెట్ శుక్రవారంనాడు ఒక అద్భుతం సాధించింది. ఆస్ట్రేలియా గడ్డపైన మూడు ఫార్మట్లలోనూ అజేయంగా నిలిచి చరిత్ర సృష్టించింది. టెస్ట్ సిరీస్‌ను 2–1తోనూ, వన్‌డే పరంపరను 2–1తోనూ గెలుచుకొని టీ–20 సిరీస్‌ను డ్రా చేసుకున్నది. ఆస్ట్రేలియా గడ్డ మీద క్రికెట్ ఆడి ఓడిపోకుండా బయటకు వచ్చిన ఒకే ఒక దేశంగా ఇండియా రికార్డు నెలకొల్పింది. భారత క్రికెట్ జట్టు మూడవ వన్‌డేలో విజయం సాధించినప్పుడు మెల్బోర్న్ క్రికెట్ గ్రౌండ్ (ఎంసీజీ)లో వేలమంది భారతీయ సంతతి క్రికెట్ అభిమానులు ఆనందోత్సాహాలతో కేరింతలు కొట్టారు. భారత జట్టు నిన్నటి వరకూ ఆస్ట్రేలియాలోనూ, దక్షిణాఫ్రికాలోనూ ఒక్క సిరీస్ కూడా గెలవలేదు. మిగతా అన్ని దేశాలలోనూ భారత జట్టు విజయం సాధించింది. వెస్టిండీస్‌పైన నాలుగు సార్లూ, ఇంగ్లండ్, శ్రీలంకలపైన చెరి మూడు విడతలూ, న్యూజిలాండ్, జింబాబ్వేపైన రెండు దఫాలూ ఇండియా గెలిచింది. పాకిస్తాన్, బంగ్లాదేశ్‌లపైన కూడా విజయం సాధించింది. ఇప్పుడు ఆస్ట్రేలియాపైన ఆధిక్యం చాటుకోవడంతో ఇక ఒక్క దక్షిణాఫ్రికాను మాత్రమే జయించవలసి ఉంది. విరాట్ కోహ్లీ నాయకత్వంలో అప్రతిహతంగా జైత్రయాత్ర చేస్తున్న జట్టు భారత క్రికెట్ చరిత్రలోనే అత్యంత శక్తిమంతమైనది. బ్యాటింగ్‌లోనూ, బౌలింగ్‌లోనూ, ఫీల్డింగ్‌లోనూ, వికెట్‌కీపింగ్‌లోనూ ఎవ్వరికీ తీసిపోని క్రికెటర్లు భారత జట్టులో ఉన్నారు. ప్రపంచకప్ పోటీలలో పాల్గొనడానికి తహతహలాడుతున్న యువజట్టు అన్ని విభాగాలలోనూ, అన్ని ఫార్మాట్లలోనూ అద్వితీయమైన ప్రావీణ్యం ప్రదర్శిస్తున్నది.

ఆస్ట్రేలియాలో ముగిసిన మూడో వన్‌డేలో ఎంఎస్ ధోని రాణించాడు. చివరి షాట్‌ను కొట్టి విజయం కైవసం చేసుకున్న కేదార్ జాదవ్ 61 పరుగులు, ధోనీ 87 పరుగులు చేసి అజేయంగా నిలిచారు. ధోనీ వరుసగా మూడు అర్ధ శతకాలు చేసి విమర్శకులకు తగిన సమాధానం చెప్పాడు. లోగడ భారత జట్టు కెప్టెన్ అజహరుద్దీన్ తనపైన ఎవరైనా విమర్శిస్తే వారికి తన బ్యాట్ జవాబు చెబుతుందని అనేవాడు. అదే విధంగా ధోనీ పాటవం తగ్గిపోయిందనీ, ఆట నుంచి విరమించుకోవలసిన సమయం ఆసన్నమైందనీ, ప్రపంచకప్ దాకా ఆడలేడనీ విమర్శకులు సన్నాయినొక్కులు నొక్కుతున్న తరుణంలో ధాటిగా ఆడి దీటుగా జవాబు చెప్పాడు. రాబోయే ప్రపంచ కప్ పోటీలో పాల్గొనే భారత జట్టులో తన స్థానం ఖరారు చేసుకున్నాడు. 231 పరుగులు చేయ వలసిన భారత జట్టు ఆ పని చివరి ఓవర్ దాకా ఆగకుండా కాస్త ముందుగానే చేయగలిగేది. ఆట అదుపు తప్పి పోలేదు. ధోనీ శతకం పూర్తి చేయాలనుకుంటే ఆట వేగం పెంచగలిగేవాడు. కానీ ధోనీ తన సహజ ధోరణిలో 'మిస్టర్ కూల్' అనే పేరు సార్థకం చేసుకుంటూ తొట్రుపడకుండా చివరి ఓవర్ వరకూ ఆడి విజయం సాధించాడు. జట్టులో చివరి వరకూ వికెట్ కోల్పోకుండా ఆడుతూ గెలుపునకు అవసరమైన పరుగులు చేయడంలో (ఆటకు ఫినిషింగ్ టచ్ ఇవ్వడంలో) ప్రపంచంలోనే ధోనీని మించిన క్రికెటర్ లేడు. ధోని వన్‌డేలలో 73 ఇన్నింగ్స్‌లలో ఆడి 46 ఇన్నింగ్స్‌లలో నాటౌట్ బ్యాట్స్‌మన్‌గా నిలిచి జట్టును గెలిపించాడు. ధోనీ ఏ స్థానంలో బ్యాటింగ్ చేయాలనే వివాదానికి అతడే తెరదింపాడు. 14 సంవత్సరాల నుంచి ఫస్ట్‌క్లాస్ క్రికెట్ ఆడుతున్న తాను ఏ స్థానంలో రావాలో చెప్పలేననీ, కెప్టెన్ నిర్దేశించిన స్థానంలో బ్యాట్ చేస్తాననీ అన్నాడు. అనుభవం, ప్రావీణ్యం కలిగిన ధోనీ అయిదో స్థానంలో చక్కగా సరిపోతాడని కోహ్లీ వ్యాఖ్యానించాడు. ధోనీ మ్యాన్ ఆఫ్ ద సిరీస్‌గా నిలవడంలో ఆశ్చర్యం లేదు.

'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' చహల్ విచిత్రమైన క్రీడాకారుడు. అతను ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్నాడు కానీ లేడు. జట్టుతో పాటు పర్యటించాడు కానీ జట్టులో లేడు. చిట్టచివరి మ్యాచ్‌లో చేర్చుకున్నారు. జట్టులోకి తీసుకోలేదని నిరాశానిస్పృహలకు లోను కాకుండా అవకాశం ఇవ్వగానే అద్భుతమైన బౌలింగ్ ప్రదర్శన చేసిన అరుదైన లెగ్‌స్పిన్నర్ యుజువేంద్ర చహల్. రెండు వికెట్లు కోల్పోయి 100 పరుగులు చేసి ఆస్ట్రేలియా బ్యాట్స్‌మన్ కుదురుకుంటున్నట్టు కనిపించినప్పుడు 23వ ఓవర్‌లో చహల్‌కు కోహ్లీ పిలుపు అందింది. ఆస్ట్రేలియా బ్యాట్స్‌మన్ పీటర్ హాండ్స్‌కాంబ్ 58 పరుగులు చేసి దూకుడు పెంచినప్పుడు చహల్ అత్యంత చాకచక్యంగా బౌల్ చేసి అతని వికెట్టు పడగొట్టాడు. అతనితో పాటు మరి అయిదుగురు ఆస్ట్రేలియా బ్యాట్స్‌మన్‌ని చహల్ అవుట్ చేసి (6–42) భారత జట్టు విజయానికీ, చరిత్రను తిరగరాయడానికీ దోహదం చేశాడు. ఆస్ట్రేలియా బౌలింగ్ దిగ్గజం షేన్ వార్న్ 'ఫాక్స్‌స్పోర్ట్స్' టీవీ చానల్‌లో వ్యాఖ్యానిస్తూ ఈ హరియాణా కుర్రవాడిని తెగమెచ్చుకున్నాడు. అంతకు మించిన యోగ్యతాపత్రం ఎవరికి దొరుకుతుంది?

గంగూలీ నాయకత్వంలో భారత జట్టు ఆస్ట్రేలియాలో 2003–04లో సిరీస్ డ్రా చేసుకోగలిగింది. అదే విధంగా దక్షిణాఫ్రికాలో ధోనీ కెప్టెన్‌గా 2010–11లో భారత జట్టు ఓడిపోకుండా సిరీస్ డ్రా చేసుకున్నది. 1947–48 నుంచి ఇండియా టెస్ట్ క్రికెట్ ఆడుతున్నప్పటికీ విదేశాలలో మొదటి విజయం 1967–68 పర్యటనలో నవాబ్ ఆఫ్ పటౌడీ నాయకత్వంలోని జట్టుకు న్యూజిలాండ్‌లో లభించింది. అప్పటి న్యూజీలాండ్ జట్టులో కూనలు ఉండేవారు. ఇప్పటి అఫ్గానిస్తాన్ జట్టుకంటే బలహీనంగా నాటి న్యూజిలాండ్ జట్టు ఉండేది. అజిత్ వాడేకర్ కెప్టెన్‌గా ఇంగ్లండ్‌లో సిరీస్ గెలిచినప్పుడు భారత జట్టును క్రికెట్ ప్రపంచం గుర్తించింది. 1983లో కపిల్‌దేవ్ నాయకత్వంలో ప్రపంచకప్ మొట్టమొదటిసారి గెలిచినప్పుడు భారత క్రికెట్ సగర్వంగా తలెత్తుకొని నిలిచింది. ఆ సన్నివేశం క్రికెట్ అభిమానుల హృదయాలలో శాశ్వతంగా నిలిచిపోయింది. ధోనీ కెప్టెన్‌గా 2013లో చాంపియన్స్ ట్రాఫీ గెలిచాం. ఈ సంవత్సరం మే 30న ఇంగ్లండ్‌లో ప్రారంభం కానున్న ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) ప్రపంచకప్ పోటీలో జయపతాకను ఎగరవేయగలిగితే కోహ్లీసేనకు చరిత్రలో చెరగని స్థానం దక్కుతుంది.

గ్రహం అనుగ్రహం

శ్రీ విళంబి నామ సంవత్సరం, ఉత్తరాయణం, హేమంత ఋతువు, పుష్యమాసం, తిథి శు.త్రయోదశి ప.3.44 వరకు తదుపరి చతుర్దశి, నక్షత్రం మృగశిర ఉ.8.50 వరకు తదుపరి ఆరుద్ర, వర్జ్యం సా.4.50 నుంచి 6.20 వరకు దుర్ముహూర్తం 6.39 నుంచి 8.06 వరకు, అమృతఘడియలు... రా.10.09 నుంచి 11.40 వరకు, శనిత్రయోదశి.

సూర్యోదయం : 6.38
సూర్యాస్తమయం: 5.42
రాహుకాలం : ఉ. 9.00 నుంచి 10.30 వరకు
యమగండం : ప.1.30 నుంచి 3.00 వరకు

బహుళ కూటములతో ఎవరికి లబ్ధి?


శేఖర్ గుప్తా

దేశవ్యాప్తంగా ఇప్పటికీ బలంగా కనిపిస్తున్న బీజేపీ ఒకవైపున మరోవైపు వివిధ కూటముల ఏర్పాటుతో చీలిపోయి తలపడనున్న ప్రతిపక్షం మరోవైపుగా భారత రాజకీయాలు చీలిపోయాయి. బీజేపీని, కాంగ్రెస్‌ను తక్కువ స్థానాలకు పరిమితం చేస్తే తామే దేశరాజధానిలో పీఠాన్ని కైవసం చేసుకోవచ్చని ప్రతిపక్షాలు ఆలోచిస్తున్నాయి. అయితే గతంలో దేవెగౌడ పాలనకు లాగా కాంగ్రెస్ మద్దతును వెలుపలనుంచి పొంది అధికారంలోకి వచ్చే పరిస్థితి పునరావృతం అయేటట్లు కనిపించడంలేదు. పైగా ప్రతిపక్షాల కూటమి లోని అనైక్యత, స్వార్థ రాజకీయాలు, తామే అసలైన పెళ్లి కొడుకులం అని భావించే పరిస్థితి ప్రధాని మోదీ స్థానాన్ని బద్దలు చేయలేవు.

నేను రెండు దఫాలుగా పాతికేళ్లపాటు పని చేసిన పత్రికలో ఒక సుప్రసిద్ధమైన కథ రాజ్యమేలేది. ఆ పత్రిక దివంగత సంస్థాపకుడు రామ్‌నాథ్ గోయెంకాతో ముఖ్య స్నేహితుడొకరు ఒక సందర్భంలో మాట్లాడుతూ నీ సంపాదకుడి ఉద్యోగ కాంట్రాక్టును ఎందుకు పొడిగించ లేదని ప్రశ్నించారు. ''ఆయన రుషితుల్యుడు లాంటివాడు. అలాంటి గొప్ప వ్యక్తిని నీవు ఎక్కువకాలం కొనసాగించకపోవడాన్ని నేను ఊహించలేకపోతున్నాను'' అని ఆ స్నేహితుడు వ్యాఖ్యానించారు. ''భాయీ, ఆయన సెయింట్ జార్జి వర్గీస్, కాదనను. కానీ నా పత్రిక మహాశివుడి పెళ్లి ఊరేగింపు (శివ్‌జీ కీ బారాత్) వంటిది. ఎవరికివారు తామే పెళ్లికొడుకులుగా భావించే అలాంటి ఊరేగింపును ఒక రుషి నిర్వహించడం చాలా కష్టం'' అని ఆ పత్రికాధిపతి అభిప్రాయం వ్యక్తం చేశారు.

ఇప్పుడు మహాశివుడి పెళ్లి ఊరేగింపు అనేది తమకిష్టమైనది తిని తాగి, ఊగిపోతూ చిందులేస్తున్న నానావిధమైన ప్రాణులు, దయ్యాలు, ఆత్మలు, భూతాలు, మంత్రగత్తెలు వంటి సంతోషకరమైన గుంపునకు సంకేతంగా మారింది. దేశవ్యాప్తంగా బీజేపీ వ్యతిరేక పార్టీల వ్యవహారం దీనికి భిన్నంగా ఉందేమో దయచేసి నాకు చెప్పండి. అదే సమయంలో మహాశివుడి పెళ్లి ఊరేగింపు ఇప్పటికీ క్రమపద్ధతిలోనే ఉండటానికి కారణం లేకపోలేదు. పెళ్లికొడుకు కాబోతున్న మహా శివుడి స్థాయి, ప్రశ్నించడానికి వీలులేని నాయకత్వమే దానికి కారణం. దాని ఆధునిక రూపంలో ప్రతి ఊరేగింపూ ఒక పెళ్లివేడుకగా మారనుంది. ఇటీవల ముగిసిన రాష్ట్రాల ఎన్నికల ఫలితాల తర్వాత కూడా ప్రధాని నరేంద్ర మోదీ, ఆయన వ్యూహకర్తలు చిరునవ్వులు చిందిస్తున్నారంటే తమ నాయకత్వానికి భవిష్యత్తులోనూ ప్రమాదం లేదనిపించడమే కారణం.

ఇప్పుడు విషయానికి వద్దాం. ఒకవైపున భారతదేశ అత్యంత ప్రముఖమైన నూతన శివ–భక్త పార్టీ అయిన కాంగ్రెస్ నేతృత్వంలో తగుమాత్రపు విశ్వసనీయతతో కూడిన నాలుగు పార్టీల కూటమి ఉంది. అవేమిటంటే శరద్ పవార్ ఎన్సీపీ, ఎంకె స్టాలిన్ డీఎంకే, లాలు ప్రసాద్ యాదవ్ ఆర్జేడీ, హెచ్‌డీ దేవేగౌడకు చెందిన జేడీ(ఎస్) పార్టీలు. ఎన్డీయేని మొదటి కూటమిగా భావిస్తే, దీన్ని రెండో కూటమిగా లెక్కిద్దాం. ఇక తాజాగా ఉత్తరప్రదేశ్‌లో ఎస్పీ, బీఎస్పీలు తమ సొంత ఘటబంధన్‌తో తమదైన మార్గంలో వెళుతున్నాయి. పరిస్థితులు ఇలాగే ఉంటే ఈ రెండు పార్టీలు అటు బీజేపీ, ఇటు కాంగ్రెస్ రెండింటిపైనా ఎన్నికల ప్రచారంలో దాడులకు తలపడనున్నాయి. మన సౌకర్యం కోసం దీన్ని మూడో ఫ్రంట్ అని పిలుద్దాం.

ఇక మమతా బెనర్జీ బలప్రదర్శనతో మరొక కూటమి ప్రదర్శితమవుతోంది. ఈ కూటమిలో కాంగ్రెస్, ఎస్పీ, బీఎస్పీతో పాటు డీఎమ్‌కే, చంద్రబాబు నేతృత్వంలోని టీడీపీ, అరవింద్ కేజ్రీవాల్ నేతృత్వంలోని ఆప్ వంటి పలు ప్రాంతీయ పార్టీలు భాగమై ఉన్నాయి. దీన్ని ఒకరకంగా నాలుగో కూటమిగా భావించవచ్చు.

ఇకపోతే, అటు బీజేపీ ఇటు కాంగ్రెస్ కూటములకు దేనికీ చెందకుండా ప్రత్యేకంగా ఉంటున్న కూటములు కూడా ఇప్పుడు రంగంలోకి వస్తున్నాయి. ఏదో ఒక సందర్భంలో ఇవి ముందుపీఠికి రావడానికి వేచి చూస్తున్నాయి. ఈ విధంగా ఐదో, ఆరో, ఏడో కూటమిలకు కూడా తావు ఉంటుంది. చివరిగా వామపక్షాలు. దురదృష్టకరమైన విషయం ఏమిటంటే ఇప్పుడు వీటిని ఎవరూ కోరుకోవడం లేదు. ఇప్పుడు దేశంలో బీజేపీ వ్యతిరేక పార్టీలన్నింటి స్థితి ఇదే. వీటిని పెళ్లికొడుకు లేని ఊరేగింపుగా చెప్పవచ్చు.

జాతిహితం



కాంగ్రెస్‌ను మినహాయిస్తే వీటిలో ఏ ఒక్క పార్టీ కూడా 50 లోక్‌సభ స్థానాలను సాధించే పరిస్థితి లేదు. వీటి ఆశ ఏమిటంటే బీజేపీని 170 స్థానాలలోపు, కాంగ్రెస్‌ని 100 స్థానాలలోపు కుదించివేయదలచడమే. ఇది సాధ్యమైతే ఈ పార్టీలన్నీ ఒక కూటమిగా మారి కాంగ్రెస్ పార్టీనీ వెలుపల ఉండి మద్దతు తెలిపేలా చేస్తాయి. గతంలోనూ ఇలాంటి సినిమానూ మనం దేవేగౌడ యునైటెడ్ ఫ్రంట్ రూపంలో చూశాం. ఇలాంటి స్థితి సాధ్యమైతే, కాంగ్రెసేతర పార్టీలు ఎంత చిన్నవిగా ఉన్నప్పటికీ లోక్ కల్యాణ్ మార్గ్‌లో పాదం మోపడానికి తమవంతుగా ప్రయత్నిస్తాయి. కారణం ఒకటే. మాజీ ముఖ్యమంత్రిగా ఉండటం కంటే మీ జీవితం చివరలో మాజీ ప్రధానమంత్రిగా ఉండటం చాలా సౌకర్యవంతంగా ఉంటుంది కదా. 1996లో దివంగత సీపీఎం నేత హరికిషన్ సింగ్ సుర్జీత్ ఇలాగే దేవేగౌడకు అలాంటి స్థానమే కల్పించారు. ఈరోజు ప్రతి పక్షం నేను కూడా దేవేగౌడను అవుతాను అని ఆశలు పెట్టుకుంటోంది.

అయితే 1996లో సంభవించిన పరిణామాలను భారత్ 2019లో పునరావృతం చేసేలా కనిపించడం లేదు. దీనివల్లే బీజేపీలో మీరు ఆత్మవిశ్వాసంతోపాటు కాసిన్ని చిరునవ్వులను కూడా మనం చూడగలుగుతాం. ఈ వేసవిలో జరుగునున్న సార్వత్రిక ఎన్నికలు ఇటీవలే ముగిసిన రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలను, అలాగే తాము గత కొంతకాలంగా ఉప ఎన్నికల్లో పొందుతూ వస్తున్న వరాజయాలను ప్రతిబింబించవని మోదీ, ఆయన వ్యూహకర్తలు బలంగానే నమ్ముతున్నారు.

పైగా, ప్రతిపక్షాల అనైక్యత, పరస్పరం ప్రయోజనాల మధ్య ఘర్షణ, వ్యక్తిగత శత్రుత్వాలు, వీటన్నిటికీ మించి మోదీ హఠావో అనే ఏకసూత్ర అజెండా కారణంగా భారత్ మరోసారి ఇందిరాగాంధీ వర్సెస్ ఇతరులు అనే 1971 నాటి పరిస్థితుల వైపునకు చేరబోతోందని బీజేపీ నమ్ముతోంది. అప్పట్లోనూ ఇందిరా గాంధీకి పరాజయం తప్పదని ఎన్నికల విశ్లేషకులు ప్రకటించారు కానీ 'గరీబీ హఠావో' కావాలా లేక 'ఇందిరా హఠావో' కావాలా ఏదో ఒకటి తేల్చుకోండి అనే నినాదంతో ఇందిర నాటి ఎన్నికల్లో అద్వితీయ విజయం సాధించారు.

మధ్యప్రదేశ్, రాజస్థాన్ లేక ఛత్తీస్‌గఢ్ వంటి రాష్ట్రాల ఎన్నికల్లో ముఖ్యమంత్రి అభ్యర్థి లేకుండానే మీరు ప్రజావ్యతిరేకతకు ఎదురొడ్డవచ్చు. మీ పార్టీలో ఉంటున్న ఇద్దరు లేక ముగ్గురు పోటీదారుల గురించి ఓటర్లకు స్పష్టంగా తెలుసు. పైగా వ్యక్తిగత విశ్వాసాల ప్రాతిపదికన ఓటర్లు పెద్దగా చీలిపోవడం కూడా తటస్థించదు. కానీ జాతీయ స్థాయిలో మేం మోదీకి వ్యతిరేకంగా పోరాడుతూనే, అదేసమయంలో మాలో మేముకూడా పోట్లాడుకుంటాం అంటే అది ప్రమాదకర ఫలితాలకు దారితీస్తుంది. 'వీరిలో మీ కొత్త దేవేగౌడ ఎవరై ఉంటారు' అంటూ మోదీ దాన్నే ఒక ఎన్నికల ప్రచారంగా మార్చేస్తారు. అంతేకాకుండా ప్రతిపక్ష నేతలను తునాతునకలు చేస్తారు కూడా.

ఈ 2019 సంవత్సరాన్ని బీజేపీ 1971తో పోలుస్తున్నా–నిజానికి రెండు కారణాలరీత్యా ఆ పార్టీకి అంతకన్నా మెరుగైనదని చెప్పవచ్చు. 1971 మాదిరిగా కాక ఈసారి అత్యధిక స్థానాలు ప్రాంతీయ పార్టీలకు దక్కుతాయి. వీటిలో ద్రవిడ పార్టీలు మొదలుకొని మాయావతి, ఆఖరికి మమత వరకూ చర్చించదగిన స్థాయిలో ఎవరికీ సైద్ధాంతిక జంజాటం లేదు. వారు కాంగ్రెస్, బీజేపీల్లో దేనితోనైనా భాగస్తులు కాగలరు లేదా వ్యతిరేకించగలరు. ఎవరితోనైనా జట్టు కట్టగలరు. ప్రభుత్వ ఏర్పాటుకు బీజేపీ, కాంగ్రెస్‌ల్లో ఏ పార్టీకైనా మొత్తం 543 స్థానాల్లో 350 అవసరమవుతాయి. 300 కన్నా తక్కువ వస్తే కొత్త అవకాశాల అన్వేషణ మొదలవుతుంది. 275 కన్నా తగ్గితే ప్రాంతీయ పార్టీల శక్తి రెండింతలవుతుంది. అప్పుడు ఆ పక్షాలు బీజేపీతో కూడా జత కట్టగలవు.

రెండు–1971లో, ప్రత్యేకించి హిందీ రాష్ట్రాల్లో ప్రధానమైన ప్రతిపక్షాలన్నీ కేవలం కాంగ్రెస్ వ్యతిరేకతపై మాత్రమే ఒకటి కాగలిగేవి. ఇవాళ బీజేపీ ఇజంపై గట్టి వ్యతిరేకత ఉందన్న మాట వాస్తవమే అయినా దానికి పోటీగా కాంగ్రెస్ వ్యతిరేకత కూడా నిలిచి ఉందని మరిచిపోరాదు. ఎవరికీ మెజారిటీ రాని పరిస్థితి ఏర్పడితే 50లోపు స్థానాలుండి కేంద్రంలో బీజేపీయేతర, కాంగ్రెసేతర ప్రభుత్వాన్ని కలలుగనే నేతలకు అది మంచి అవకాశమవుతుంది. దీన్ని బలంగా చెబుతున్నవారు తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్.

ఇప్పుడు ఈ లెక్కలు మీకొక విషయాన్ని చెబుతాయి.

బీజేపీ, కాంగ్రెస్‌లకు కలిసి 250 కన్నా తక్కువ వచ్చినా మిగిలిన పార్టీలు 272కి చేరుకునే అవకాశం లేదు. వారికి ఖచ్చితంగా ఆ రెండు పార్టీల్లో ఏదో ఒకటి బయటినుంచి మద్దతివ్వాల్సిందే. దానర్థం– వీపీ సింగ్, చంద్రశేఖర్, హెచ్‌డీ దేవెగౌడ తరహాలో రోజుకూలీ ప్రధానులు మళ్లీ వస్తారన్నమాట. మోదీ, రాహుల్ మినహా మరే నాయకుడూ 50 స్థానాలకు మించి సంపాదించలేరు గనుక బీజేపీయేతర, కాంగ్రెసేతర నాయకుడెవరినీ ఎవరూ ఏడాదికి మించి భరించే అవకాశం లేదు. అలాంటి ప్రభుత్వం అల్లరల్లరిగా సాగే 'శివ్‌జీ కీ బారాత్' తరహాలోనే ఉంటుంది. నాయకుడు లేదా పెళ్లి కొడుకు లేని ఆ ఏర్పాటు చాలా త్వరగానే ముగిసిపోతుంది. గుర్తుంచుకోండి, రుషి తుల్యుడు జయప్రకాశ్ నారాయణ్‌లాంటి నాయకుడే 1979లో ఈమాదిరి గుంపును ఎన్నాళ్లో ఒకటిగా ఉంచలేకపోయారు.

అంతిమంగా, ప్రతిపక్షం ఇలాగే నాయకుడు లేని రూపంలోనే ఎన్నికలకు వెళతామని పట్టుబట్టిందనుకోండి. అప్పుడు మోదీకి ఈ స్క్రిప్టునే పెద్దగా ఓటర్లకు చదివి వినిపిస్తే సరిపోతుంది. ఓటర్లు మోదీ మాటలను చాలావరకు శ్రద్ధగా వింటారు కూడా. ఒకవేళ అలా జరగకుండా ప్రతిపక్షాల కూటమి అధికారంలోకి వచ్చి 10 నెలల అద్భుతాన్ని పునరావృతం చేసిన పక్షంలో, మరో 50 ఏళ్లపాటు బీజేపీనే అధికారంలో ఉంటుందని గొప్పగా చెప్పుకునే అవకాశాన్ని అమిత్ షాకు మరోసారి ఇస్తుంది.

వ్యాసకర్త ద ప్రింట్ చైర్మన్, ఎడిటర్–ఇన్–చీఫ్
Twitter@ShekarGupta

సోషల్ నెట్ వర్కింగ్ వెబ్‌సైట్లు ఫేస్‌బుక్, ట్విట్టర్‌లలో సెలబ్రిటీల 'మనసులోని మాట'లు తాజాగా ఇలా...!



సోషల్ మీడియా

డబ్బు



"తాను బ్లాక్‌మనీని వెనక్కి తీసుకువస్తాననీ, దేశంలోని ప్రతి పౌరుడి బ్యాంకు ఖాతాలో రూ.15 లక్షలు డిపాజిట్ చేస్తానని 2014లో ప్రధాని నరేంద్ర మోదీ చెప్పారు. సామాన్యుడి బ్యాంకు ఖాతాలో ఇప్పటివరకూ ఒక్క రూపాయి కూడా జమకాలేదు. కానీ, 2019 నాటికి స్విస్ బ్యాంకులో భారతీయుల సొమ్ము మాత్రం ఏకంగా 50 శాతం పెరిగింది"

– షమా మహ్మద్
దంత వైద్యురాలు

ముగింపు



"సమాజంలోని అడ్డంకులను, దాడులను ఎదుర్కొని అనేక రంగాల్లో విజయాలను సొంతం చేసుకున్న మహిళలతో కలిసి తెరపై కనిపించడం నాకెంతో ఆనందాన్నిచ్చింది. మనం ముగిసిపోయిందనుకుంటే తప్ప.. జీవితానికి ముగింపు లేదని నాకు అప్పుడే అర్థమయ్యింది"

– తాప్సీ పన్ను, హీరోయిన్

స్వేచ్ఛ



"భర్తను కోల్పోయిన భార్యగా, పిల్లలు అడిగే క్లిష్టమైన ప్రశ్నలకు సమాధానం చెప్పలేని తల్లిగా అడుగుతున్నా... మిస్టర్ డొనాల్డ్ ట్రంప్ నాకు సహాయం చేయండి. సౌదీ జైలులో మగ్గిపోతున్న నా భర్తను ఇంటికి తీసుకురండి"

– ఇన్సాఫ్ హైదర్
మానవహక్కుల కార్యకర్త

దేశం



"భారతీయ జనతా పార్టీకి చెందిన ముంబై నాయకుడు ఒకరు తన పేరును మార్చుకున్నారు. మోహిత్ కాంభోజ్ అనే నేత తన పేరును మోహిత్ భారతీయగా మార్చుకుంటున్నట్టు పేపర్లో ప్రకటన ఇచ్చారు. 2014లో జరిగిన మహారాష్ట్ర ఎన్నికల్లో 354 కోట్ల రూపాయల ఆస్తులతో అత్యంత ధనవంతుడైన అభ్యర్థిగా ఈయన పేరు గడించాడు. కులం, వర్గం, మతం కంటే తన దేశం ముందుండాలని తాను ఇప్పుడు ఈ ప్రకటన ఇచ్చినట్టు చెబుతున్నారు"

– కునాల్ పురోహిత్
జర్నలిస్ట్

డీల్



"స్వచ్ఛ భారత్ నుంచి ఆయుష్మాన్ భారత్ వరకు ప్రతి దానికీ మీరు ప్రధాని మోదీని పొగుడుతూనే ఉంటారు. ఆడ్–ఈవెన్, మొహల్లా క్లినిక్స్ గురించి మాట్లాడటానికి మాత్రం మీకు సమయం ఉండదు. మోదీతో మీకున్న డీల్ ఏంటి, బిల్‌గేట్స్?"


– కేజ్రీవాల్, ఢిల్లీ సీఎం

ఫెలోషిప్ పెంచాలి

జాతీయ స్థాయిలో ఉన్నటువంటి యు.జి.సి. ఇస్తున్న వివిధ రకాల ఫెలోషిప్‌లను పెంచాలని న్యూఢిల్లీలో తలపెట్టిన నిరసనలను 16వ తేదీన పోలీసులు అడ్డుకొని పరిశోధక విద్యార్థులను జైళ్లకు తరలించడం విచారకరం. ప్రతి నాలుగేళ్లకు ఒకసారి ఫెలోషిప్‌లను గత ప్రభుత్వాలు పెంచుతూ వస్తుంటే, నాలుగేళ్లు దాటినా ఇంతవరకు ఫెలోషిప్‌లను పెంచకపోవడం పరిశోధక విద్యార్థులను ఆందోళనకు గురిచేస్తోంది. సెవెంత్ పే కమిషన్ ప్రకారం అందరికీ జీతభత్యాలు పెరిగాయి. పరిశోధక విద్యార్థులకు మాత్రం పెంచలేదు. ఉపకార వేతనాలు పరిశోధనతో పాటు పరిశోధకుల వ్యక్తిగత, కుటుంబ అవసరాలను తీర్చుకోవడానికి కూడా కేటాయించాలి. ఢిల్లీ, బెంగళూరు, హైదరాబాద్ వంటి మెట్రోపాలిటన్ నగరాల్లో జాతీయ సంస్థల్లో పరిశోధనలు చేస్తున్న పరిశోధకులకు ప్రస్తుతం ఇస్తున్న ఫెలోషిప్ సరిపోవడం లేదు. నిత్యావసర వస్తువులే కాకుండా అన్ని ధరలు పెరిగాయి. కాబట్టి పరిశోధనలకు అంతరాయం కలగకుండా ఒక పరిశోధకుడు పూర్తి స్థాయిలో పరిశోధనలకు సమయం కేటాయించాలంటే వారికి సరిపడా ఉపకారవేతనాలు ఇవ్వాలి. కాబట్టి కేంద్ర ప్రభుత్వం వెంటనే అన్ని రకాల జాతీయ స్థాయి ఫెలోషిప్స్, ప్రాజెక్ట్ ఫెలోషిప్స్ పెంచాల్సిన ఆవశ్యకత ఉంది. ఈ పెంపు గత సంవత్సరం ఏప్రిల్ నుంచి అమలు పరిచే విధంగా చర్యలు తీసుకోవాలి. ప్రతి నెలా, ప్రతి పరిశోధకుడూ ఫెలోషిప్లు అందుకునేలా తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. పరిశోధనలకు దేశ జీ.డీ.పీలో ఎక్కువ మొత్తంలో నిధులను కేటాయించాల్సిన అవసరముంది. ప్రతీ ఏడాదికి ఫెలోషిప్‌లను పెంచడం వల్ల పరిశోధనలో విద్యార్థులు పూర్తి స్థాయి సమయం కేటాయించి మంచి ఫలితాలు అందుకుంటారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఫెలోషిప్‌లకు సంబంధించిన పెంపు ప్రకటన వెంటనే చేయాలి లేకపోతే పార్లమెంట్ ఎన్నికలపై వీటి ప్రభావం పడుతుంది.


కందగట్ల శ్రవణ్ కుమార్, సీనియర్ రీసెర్చ్ ఫెలో
కాకతీయ విశ్వవిద్యాలయం, వరంగల్

రచ్చబండమీద కాసేపు...


శ్రీరమణ

ఎన్నికలు దగ్గర పడుతున్నాయ్. వ్యూహ ప్రతివ్యూహాలతో అన్ని పార్టీలు సిద్ధం అవుతున్నాయ్. మరీ ముఖ్యంగా రాష్ట్రాన్ని వీసంకూడా ముందుకు తీసుకువెళ్లని చంద్రబాబు గుండెల్లో రైళ్లు పరుగెత్తుతూ ఉంటాయ్. వారిలో వారే తమకి అనుకూలంగా పిచ్చి లెక్కలు వేసుకుని ధైర్యం తెచ్చుకుంటూ ఉంటారు. ఇలాంటప్పుడు ఏ టెక్నాలజీ వారికి వెన్నుదన్నుగా నిలవదు. పవర్‌లో ఉన్న వర్గానికి అన్నీ మైనస్ పాయింట్లే ఉంటాయ్. జరిగిన టరమ్‌లో చెప్పినవేవీ చెయ్యలేదు. కాబట్టి అదొక మైనస్. తన వర్గాన్ని మినహా మిగతా వర్గాల్ని పూర్తిగా మర్చిపోవడం మరో పెద్ద మైనస్. అవినీతి, బంధుప్రీతి సాగేటప్పుడు ఏలిన వారికి తెలియదు. పిల్లి కుండ లోపలికి మెడపెట్టి తాగినట్టే ఒక దశలో నడుంమీద ఒకే ఒక దెబ్బ పడ్డప్పుడు పిల్లికి తెలుస్తుంది. మన పవర్ పాలిటిక్స్ కూడా అంతే. 'జనంలోంచి ఒక జెండా గుర్తు మీద గెలిచివచ్చిన ఎమ్మెల్యేలని గుంపుగా కొనేసి పార్టీలో వేసుకోవడం చాలా దారుణం. పైగా ఆ బలంతో పని కూడా ఆ పార్టీకి లేదు. ఈ అప్రజాస్వామిక చర్యని, నైతిక విలువల్ని గౌరవించే వారంతా గమనించారు. ముక్కున వేలేసుకున్నారు. అమ్ముడుబోయిన కొందరికి మంత్రి పదవులు కూడా దక్కినప్పుడు, కొందరు సన్మార్గులు ఈ లోకంలో దేవుడు లేడేమోననే సందేహంలో పడ్డారు. ఆ చర్యకి పాల్పడ్డవారే ఇప్పుడు సాక్షాత్తూ ప్రజాస్వామ్య విలువల గురించి మాట్లాడి, మైకులు పగుల గొడుతుంటే ప్రజలు అవాక్కయిపోతున్నారు. 'జగన్‌మోహన్‌రెడ్డికి పదవీకాంక్ష ఉందని పదే పదే అంటున్న టీడీపీ తమ్ముళ్లు మనకున్నదేవిటో చెబితే తెలుసుకు ఆనందిస్తామని సామాన్య ఓటర్లు అడుగుతున్నారు. దయచేసి చెప్పరా? మనలో తెలుగుతల్లి ముద్దుబిడ్డలు, దేశభక్తులు ఎవరో చేతులెత్తండి. తెలుసుకుని వారికి పాదాభివందనం చేస్తాం' అంటున్నారు పాతకాలపు పెద్దమనుషులు.

అక్షర తూణీరం



ప్రజాధనంతో ప్రజలకు మంజూరు చేసే ధన స్థల వస్తు వాహనాలను 'చంద్రన్న కానుకలుగా' ఇవ్వడం సబబేనా? కనీసం ముఖ్యమంత్రి కానుకగా, ప్రభుత్వ కానుకగా చెప్పవచ్చు. 'జనం సొమ్ము తిన్నంత తిని జనానికి పంచడం కూడా గొప్పేనా?'' అని ఓ స్వాతంత్ర్య సమరయోధుడు నోరు చేసుకున్నాడు. ఇది చాలా దారుణం అంటూ పళ్లుకొరికాడు. రచ్చబండమీద కూచుని వింటున్న ఓ కొత్త ఓటరు, ''అసలామాటకొస్తే చంద్రబాబు ప్రకటించే పథకాలకి, పింఛన్లకి డబ్బు సిద్ధం చేస్తోంది మన ఆర్థికమంత్రి యనమల రామకృష్ణుడు. రాష్ట్రం కటకటలాడుతున్నా యనమల ఎట్లానో డబ్బు పుట్టిస్తున్నాడు. మాకాపు బిడ్డ! నిజానికి కిరీటం ఆయనకి పెట్టాల. 'యనమల బాబాయ్‌సారె' పేరుతో కొన్నైనా ముట్టజెప్పాలి. లేదంటే ఉద్యమిస్తా'' అన్నాడు ఆవేశంగా. 'ఊరుకోరా అబ్బాయ్. అసలే చంద్రబాబు ఎక్కడ ఏ చిన్న అలికిడైనా కంగారు పడుతున్నాడు. ఇప్పుడీమాట తెలిసిందంటే ఇంత చలిలోనూ చెమట్లు పడతాయ్'. ఆ గొంతుతో రచ్చ బండ వంత పలికింది. '.... లేకపోతే జగన్ హత్యా ప్రయత్నం కేసు విచారణ ఏ సంస్థకి అప్పగిస్తే చంద్రబాబుకెందుకు? అసలు ఆయనకేమాత్రం సంబంధంలేని సంగతి కదా? 'జగన్ పాదయాత్ర సంవత్సరంపైగా సాగి, మనిషి మనిషిని ఆత్మీయంగా పలకరించింది. ప్రజా సంకల్పయాత్రని పవర్ నేతలు దిగజార్చే ప్రయత్నం చేశారు. కానీ అది మరింతగా ప్రతిష్ట పెంచుకుంది. అక్కణ్ణించి బాబు ఆకు కదిలినా ఉలికి ఉలికి పడుతున్నారు' అని ఓ స్టూడెంట్ కుర్రాడు అరటిపండు ఒలిచి చేతిలో పెట్టినట్టు చెప్పాడు.

'జగన్‌మోహన్‌రెడ్డి ఎప్పుడూ రాష్ట్ర పగ్గాలు పట్టుకోలేదు. పెద్దలనించి సంక్రమించిన వ్యాపారాలని, వ్యాపకాలని నిర్వహించుకుంటున్నారు. ఆయనమీద వీళ్లంతా వేయినోళ్లతో అవినీతి ఆరోపణలు చేయడంలో లాజిక్ ఎక్కడుంది?' అని వేష్ట పడ్డాడు ఒకాయన. మరొకాయన ఏదో గుర్తొచ్చినవాడిలా నవ్వి, అసలు చంద్రబాబు ఓ నలుగురు పెద్ద మంత్రుల్ని పాదయాత్రకి పంపాల్సింది. వదిలిపోయేది' అనేసరికి నవ్వులు శ్రుతి కలిపారు. 'అమ్మో.. ఆయనకి చచ్చే భయం. వాళ్లు నలుగురూ రోడ్డున పడి స్పీచ్‌లిచ్చుకుంటూ జనం మధ్య తిరిగితే ఇంకేమన్నా ఉందీ.. కొంప కొల్లేరైపోదూ... మీరీ నాలుగేళ్లలో బాబు కాకుండా చినబాబు కాకుండా ఏ మంత్రి అయినా గొంతెత్తి ఒక్కమాట మాట్లాడటం ఎవరైనా విన్నారా?' 'కొందరున్నారులే... వాళ్లచేత పనికిమాలిన ప్రకటనలిప్పిస్తూ, తిట్లు తిట్టిస్తూ ఉంటాడు. పాపం, వాళ్లు దానికే పరిమితం' అని ముక్తాయించిందో గొంతు. ఓ పెద్దాయన లాల్చీ చేతులు విదిల్చి, మీరెరుగరు గానీ మునుపు దేశంలో ఏ సమస్య వచ్చినా– 'దీనిలో విదేశీ హస్తం ఉంది' అని ఆరోపించేవారు. చివరికదొక హాస్యోక్తిగా మారింది. ప్రస్తుతం చంద్రబాబు సంక్రాంతి కోడి పందేల బెట్టింగులలో ఒక వర్గం యాభై కోట్లు పోగొట్టుకుందంటే ఇదంతా మోదీ కుట్ర అని తేల్చిచెబుతున్నారు. జనం నవ్వుతున్నారు.

(వ్యాసకర్త ప్రముఖ కథకుడు)


మృత్యుదేవత

ఈ లోకంలో పుట్టిన ప్రతి జీవి మరణించక తప్పదు. ఎవరి జీవితమూ శాశ్వతం కాదు. ఎప్పుడో అప్పుడు ముగింపు తప్పదు. జీవుల కర్తవ్య నిష్ఠకు మృత్యుగంట ఓ హెచ్చరిక. పుట్టిన ప్రాణి గిట్టకపోతే భూమికి భారం ఎక్కువైపోతుంది.

బ్రహ్మ భూభారాన్ని నివారించటమెలా అని ఆలోచించాడు. తగిన సాధనం కనిపించలేదు. కోపం వచ్చింది. ఆ కోపం నుండి మంటలు పుట్టి ప్రపంచాన్ని దహించటానికి సిద్ధమవుతున్నాయి. అప్పుడు లోక క్షేమం కోరి శివుడు బ్రహ్మదేవున్ని ప్రార్థించాడు. కోపాన్ని విడిచిపెట్టి భూభారం తగ్గించటానికి, వినాశకార్యం కలిగేటట్లు మరో విధంగా ఆలోచించమని శివుడు చెప్పాడు. బ్రహ్మ తన కోపాన్ని అణచివేశాడు. లోకాలు సంతోషించి పరమేశ్వరున్ని, బ్రహ్మను స్తుతించాయి.

అప్పుడు బ్రహ్మదేవుని ఇంద్రియాల నుంచి ఎర్రటి ముఖంతో, నల్లని అవయవాలతో, ఎర్రని వస్త్రంతో ఓ స్త్రీ జన్మించింది. బ్రహ్మ ఆమెను 'మృత్యువా' అని సంబోధించి, సంహరించాలనే సంకల్పం తనలో కలిగినప్పుడు పుట్టావు కాబట్టి తారతమ్యం లేకుండా అన్ని ప్రాణులను సంహరించమని ఆజ్ఞాపించాడు.

మృత్యుదేవత కన్నీరు కారుస్తూ, తీగలా వణికిపోతూ 'ఈ అధర్మమైన పని నేను చేయలేనని, తపస్సు చేసుకోవటానికి వెళ్లిపోతానని అనుగ్రహించమని' వేడుకుంటుంది. బ్రహ్మ ఆమె కన్నీటి బిందువులు భూమిపై పడకుండా చేతిలో పట్టాడు. ఈ పని నువ్వే నిర్వర్తించాలి అని ఆజ్ఞాపించాడు. ఆమె అప్పటికే సరే అని భయంతో ఒప్పుకుని అక్కడి నుంచి వెళ్లిపోయింది. హిమవత్పర్వత శిఖరంపై ఘోర తపస్సు చేసింది.



బ్రహ్మ ప్రత్యక్షమై ఎందుకింత కఠినమైన తపస్సు చేస్తున్నావు? అన్నాడు. తమకు హాని చేసే వారిని లోకంలో ఎవరైనా నిందిస్తారు. సుఖంగా ఉన్న ప్రజలను చంపలేను. కరుణించమని మళ్లీ వేడుకుంటుంది మృత్యుదేవత. బ్రహ్మ ఆమె కన్నీటి చుక్కలు మానసిక అనారోగ్యాలై, శారీరక వ్యాధులై జన నాశనాన్ని చేస్తాయని, ఆమెకే పాపం అంటదని అనుగ్రహిస్తాడు. ప్రాణి సంహారం ఆమె పరమ ధర్మమని, ఆమె ధర్మ స్వరూపమని బ్రహ్మ చెబుతాడు. తనకే దోషమూ ఇందువలన అంటదని ఆమె సంతోషిస్తుంది.

అందుకే ఏ వంకా లేనిదే ప్రాణం పోదు అనే నానుడి లోకంలో ఏర్పడింది. చిన్న అనారోగ్యమో, మనో వ్యథో మరణానికి సంకేతమవుతుంది. ఒక్కొక్క ఏడాది గడుస్తున్నకొద్దీ ఆయుష్షు తరిగిపోతుందని గ్రహిస్తూ, మానవులు సహృదయతతో సత్కర్మలు ఆచరిస్తూ జీవితాన్ని సార్థకం చేసుకోవాలని ఆమె మనను ఎప్పుడూ జాగృతులను చేస్తుంది.

– వాసంతి

48 లక్ష్య ఛేదనలో ధోని నాటౌట్‌గా నిలవడం ఇది 48వసారి. ఇందులో భారత్ 46 సార్లు గెలవగా ఒక సారి ఓడింది. మరో మ్యాచ్ 'టై'గా ముగిసింది.

103.07 ఛేదనలో భారత జట్టు గెలిచినప్పుడు ధోని సగటు. వందకు పైగా సగటు ఉన్న ఆటగాడు అతనొక్కడే. తర్వాతి స్థానంలో కోహ్లి (97.98) ఉన్నాడు.

3 ఒకే సిరీస్‌లో ధోని మూడు హాఫ్ సెంచరీలు చేయడం ఇది మూడో సారి. గతంలో ఇంగ్లండ్‌లో (2011), న్యూజిలాండ్‌లో (2014) అతను ఈ ఘనత సాధించాడు.

1 ఆస్ట్రేలియా గడ్డపై ద్వైపాక్షిక వన్డే సిరీస్ నెగ్గడం భారత్‌కిదే తొలిసారి.



మిషన్ ఆసీస్ దిగ్విజయం

టెస్టుల్లో తొలిసారి అద్భుత రీతిలో సిరీస్ సొంతం... వర్షం అడ్డురాకపోతే టి20 సిరీస్ కూడా మన ఖాతాలో చేరేదే... ఇప్పుడు మొదటి సారి వన్డే సిరీస్ సైతం దక్కింది... గతంలో ఏ భారత జట్టుకూ సాధ్యం కాని ఘనతను కోహ్లి సేన చేసి చూపిస్తూ ఆస్ట్రేలియా నుంచి అజేయంగా తిరిగొచ్చింది. కంగారూ గడ్డపై ఒకే పర్యటనలో ఏ ఫార్మాట్‌లోనూ సిరీస్ ఓడని తొలి విదేశీ జట్టుగా ఘనత సాధించింది. వరల్డ్ కప్ సన్నాహకాల బాటలో మరపురాని విజయం భారత్ సొంతమైంది.

టి20 టీమ్‌తో పాటు ఆస్ట్రేలియా వచ్చిన యజువేంద్ర చహల్‌కు ఒక్క మ్యాచ్ కూడా ఆడే అవకాశం రాకుండానే తిరిగి వెళ్లిపోయాడు. వన్డే టీమ్‌తో చేరాక తొలి రెండు మ్యాచ్‌లకు చోటుదక్కలేదు. కానీ తనకు దక్కిన ఒకే ఒక్క చాన్స్‌ను అతను అద్భుతంగా వాడుకున్నాడు. 6 వికెట్లతో ఆసీస్ పని పట్టి టీమిండియా విజయానికి బాటలు వేశాడు. తన కెరీర్‌లో అత్యుత్తమ బౌలింగ్ ప్రదర్శనతో పాటు ఆసీస్ గడ్డపై ఒక బౌలర్ అత్యుత్తమ గణాంకాలను అతను సమం చేశాడు.

వరుసగా మూడు వన్డేల్లో మూడు అర్ధ సెంచరీలు... నా నుంచి ఇంకా ఏం ఆశిస్తారు అన్నట్లుగా విమర్శకులకు తన బ్యాట్‌తోనే మహేంద్ర సింగ్ ధోని సమాధానం చెప్పిన తీరు ఈ సిరీస్‌కే హైలైట్. ఛేదనలో చివరి వరకు అజేయంగా నిలిచి జట్టును గెలిపించడంలో తన అద్భుత రికార్డును నిలబెట్టుకుంటూ మహి మాయ చేశాడు. లక్ష్యం చిన్నదే అయినా పరిస్థితులకు తగినట్లుగా తన ఆటను మార్చుకుంటూ మరో విజయాన్ని అందించి 'మ్యాన్ ఆఫ్ ద సిరీస్'గా నిలిచాడు.

చివరి వన్డేలో భారత్ ఘనవిజయం

- 2–1తో సిరీస్ సొంతం
- 7 వికెట్లతో ఆస్ట్రేలియా చిత్తు
- చహల్‌కు 6 వికెట్లు
- ధోని, జాదవ్ అర్ధ సెంచరీలు

మెల్‌బోర్న్: ఆస్ట్రేలియా పర్యటనకు భారత్ ఘనమైన ముగింపునిచ్చింది. కంగారూ టూర్‌లో టీమిండియా విసిరిన ఆఖరి పంచ్ సరిగ్గా లక్ష్యాన్ని తాకింది. మూడు వన్డేల సిరీస్‌ను 2–1తో గెలుచుకొని కోహ్లి బృందం మరోసారి తమ సత్తాను ప్రదర్శించింది. శుక్రవారం మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్ (ఎంసీజీ)లో జరిగిన చివరి వన్డేలో భారత్ 7 వికెట్ల తేడాతో ఆస్ట్రేలియాను చిత్తు చేసింది. టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్‌కు దిగిన ఆస్ట్రేలియా 48.4 ఓవర్లలో 230 పరుగులకే ఆలౌటైంది. పీటర్ హ్యాండ్స్‌కోంబ్ (63 బంతుల్లో 58; 2 ఫోర్లు) అర్ధ సెంచరీ సాధించగా... షాన్ మార్ష్ (54 బంతుల్లో 39; 3 ఫోర్లు), ఉస్మాన్ ఖాజా (51 బంతుల్లో 34; 2 ఫోర్లు) ఫర్వాలేదనిపించారు. భారత లెగ్ స్పిన్నర్, 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' యజువేంద్ర చహల్ 42 పరుగులిచ్చి 6 వికెట్లు పడగొట్టడం విశేషం. అనంతరం భారత్ 49.2 ఓవర్లలో 3 వికెట్లకు 234 పరుగులు చేసి గెలిచింది. ధోని (114 బంతుల్లో 87 నాటౌట్; 6 ఫోర్లు), కేదార్ జాదవ్ (57 బంతుల్లో 61 నాటౌట్; 7 ఫోర్లు) నాలుగో వికెట్‌కు అభేద్యంగా 121 పరుగులు జోడించి జట్టును గెలిపించారు. కోహ్లి (62 బంతుల్లో 46; 3 ఫోర్లు) మరో కీలక ఇన్నింగ్స్ ఆడాడు. సిరీస్‌లో ధోని మొత్తం 193 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. 'మ్యాన్ ఆఫ్ ద సిరీస్' పురస్కారం అందుకున్నాడు. పలు క్యాచ్‌లు, రనౌట్ అవకాశాలు వృథా చేసి ఆస్ట్రేలియా చేజేతులా మ్యాచ్‌తో పాటు సిరీస్‌నూ కోల్పోయింది.

'చహల్'చల్...

టాస్ గెలిచిన భారత్ తేమను దృష్టిలో ఉంచుకొని ఫీల్డింగ్ ఎంచుకుంది. మూడు మార్పులు చేసిన జట్టు కుల్దీప్, రాయుడు, సిరాజ్ స్థానాల్లో చహల్, జాదవ్, విజయ్ శంకర్‌లకు అవకాశం ఇచ్చింది. 5 టి20లు ఆడిన విజయ్‌కు ఇది తొలి వన్డే కావడం విశేషం. వర్షంతో మ్యాచ్ పది నిమిషాలు ఆలస్యంగా ప్రారంభం కాగా... రెండు బంతులకే మళ్లీ వాన రావడంతో మరో 20 నిమిషాల పాటు ఆట నిలిచిపోయింది. తన రెండో ఓవర్లోనే అలెక్స్ క్యారీ (5)ని ఔట్ చేసి శుభారంభం అందించిన



చహల్

భువనేశ్వర్... కొద్ది సేపటికే ఫించ్ (14) ఆట కూడా ముగించాడు. వరుసగా మూడో మ్యాచ్‌లోనూ ఆసీస్ కెప్టెన్ భువీ బౌలింగ్‌లోనే ఔట్ కావడం గమనార్హం. ఈ దశలో ఖాజా, మార్ష్ కలిసి అతి జాగ్రత్తగా ఆడుతూ జట్టును ఆదుకునే ప్రయత్నం చేశారు. 11 పరుగుల వద్ద మార్ష్ ఇచ్చిన క్యాచ్‌ను ధోని వదిలేశాడు. అయితే చహల్ రంగప్రవేశంతో పరిస్థితి ఒక్కసారిగా మారిపోయింది. మొదటి స్పెల్‌లో మూడు వికెట్లు తీసిన అతను, తన రెండో స్పెల్‌లో మరో మూడు వికెట్లు పడగొట్టాడు. చహల్ తొలి ఓవర్లోనే మార్ష్, ఖాజా వెనుదిరిగారు. ఆ తర్వాత మరో చక్కటి బంతికి స్టొయినిస్ (10)ను కూడా చహల్ ఔట్ చేశాడు. మరో ఎండ్‌లో హ్యాండ్స్‌కోంబ్ మాత్రం కొంత పోరాడే ప్రయత్నం చేసినా ఇతర బ్యాట్స్‌మెన్ నుంచి అతనికి సహకారం లభించలేదు. దూకుడుగా ఆడే ప్రయత్నం చేసిన మ్యాక్స్‌వెల్ (19 బంతుల్లో 26; 5 ఫోర్లు)... షమీ బౌలింగ్‌లో భువీ అద్భుత క్యాచ్‌కు పెవిలియన్ చేరాడు. ఆ తర్వాత మళ్లీ చహల్ జోరు మొదలైంది. రిచర్డ్సన్ (16)ను ఔట్ చేసిన అనంతరం హ్యాండ్స్‌కోంబ్‌ను వికెట్ల ముందు దొరకబుచ్చుకొని ఐదో వికెట్‌ను తన ఖాతాలో వేసుకున్నాడు.

భారీ భాగస్వామ్యం...

స్వల్ప లక్ష్యమే అయినా పిచ్ పరిస్థితుల దృష్ట్యా భారత బ్యాట్స్‌మెన్‌కు పరుగులు అంత సులువుగా రాలేదు. ఫలితంగా చివరి ఓవర్లోనే విజయం సాధ్యమైంది. వ్యక్తిగత స్కోరు 1 వద్ద 'రివ్యూ' ద్వారా ఎల్బీగా ఔట్ కాకుండా తప్పించుకున్నా... రోహిత్ శర్మ (9) ఎక్కువ సేపు నిలవలేకపోయాడు. 14 పరుగుల వద్ద కోహ్లి ఇచ్చిన క్యాచ్‌ను స్లిప్‌లో హ్యాండ్స్‌కోంబ్ వదిలేయగా, ఆరంభం నుంచి తడబడ్డ ధావన్ (46 బంతుల్లో 23) చివరకు స్టొయినిస్‌కు రిటర్న్ క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. తర్వాతి బంతికే మ్యాక్స్‌వెల్ సునాయాస క్యాచ్ వదిలేయడంతో ధోని 'డకౌట్' కాకుండా బయట పడ్డాడు. ధోని 34 వద్ద ఉన్నప్పుడు సిడిల్ బౌలింగ్‌లో ముందుకొచ్చి షాట్ ఆడగా పాయింట్‌లో మ్యాక్స్‌వెల్ క్యాచ్ పట్టాడు. అయితే ఆసీస్ గట్టిగా అప్పీల్ చేయలేదు. రీప్లేలో బంతి ధోని బ్యాట్‌కు తగిలిందని తేలడంతో ఆసీస్ మరో అవకాశం కోల్పోయింది. చివరకు కోహ్లిని రిచర్డ్సన్ ఔట్ చేయడంతో 54 పరుగుల పార్ట్‌నర్‌షిప్ ముగిసింది. ధోని, కోహ్లి భాగస్వామ్యం 82 బంతుల పాటు సాగగా... కోహ్లి 26 బంతులు మాత్రమే ఎదుర్కొన్నాడు! ఈ దశలో జట్టును గెలిపించే బాధ్యత తీసుకున్న ధోని, జాదవ్ జోడి చివరి వరకు అజేయంగా నిలిచి విజయాన్ని అందించింది. 74 బంతుల్లో ధోని 70వ అర్ధ సెంచరీ... 52 బంతుల్లో జాదవ్ హాఫ్ సెంచరీ పూర్తయ్యాయి. భారత్ 3 ఓవర్లలో 27 పరుగులు చేయాల్సిన దశలో ధోని క్యాచ్‌ను మిడాఫ్‌లో ఫించ్ వదిలేశాడు. రెండు ఓవర్లలో 13 చొప్పున భారత్ 26 పరుగులు రాబట్టగా... ఆఖరి ఓవర్ రెండో బంతికి ఫోర్ కొట్టి జాదవ్ మ్యాచ్‌ను ముగించాడు.

స్కోరు వివరాలు

ఆస్ట్రేలియా ఇన్నింగ్స్: క్యారీ (సి) కోహ్లి (బి) భువనేశ్వర్ 5; ఫించ్ (ఎల్బీ) (బి) భువనేశ్వర్ 14; ఖాజా (సి అండ్ బి) చహల్ 34; షాన్ మార్ష్ (స్టంప్డ్) ధోని (బి) చహల్ 39; హ్యాండ్స్‌కోంబ్ (ఎల్బీ) (బి) చహల్ 58; స్టొయినిస్ (సి) రోహిత్ (బి) చహల్ 10; మ్యాక్స్‌వెల్ (సి) భువనేశ్వర్ (బి) షమీ 26; రిచర్డ్సన్ (సి) జాదవ్ (బి) చహల్ 16; జంపా (సి) శంకర్ (బి) చహల్ 8; సిడిల్ (నాటౌట్) 10; స్టాన్‌లేక్ (బి) షమీ 0; ఎక్స్‌ట్రాలు 10; **మొత్తం (48.4 ఓవర్లలో ఆలౌట్) 230.**

వికెట్ల పతనం: 1–8; 2–27; 3–100; 4–101; 5–123; 6–161; 7–206; 8–219; 9–228; 10–230.

బౌలింగ్: భువనేశ్వర్ 8–1–28–2; షమీ 9.4–0–47–2; విజయ్ శంకర్ 6–0–23–0; జాదవ్ 6–0–35–0; జడేజా 9–0–53–0; చహల్ 10–0–42–6.

భారత్ ఇన్నింగ్స్: రోహిత్ (సి) మార్ష్ (బి) సిడిల్ 9; ధావన్ (సి అండ్ బి) స్టొయినిస్ 23; కోహ్లి (సి) క్యారీ (బి) రిచర్డ్సన్ 46; ధోని (నాటౌట్) 87; జాదవ్ (నాటౌట్) 61; ఎక్స్‌ట్రాలు 8; **మొత్తం (49.2 ఓవర్లలో 3 వికెట్లకు) 234.**

వికెట్ల పతనం: 1–15; 2–59; 3–113.

బౌలింగ్: రిచర్డ్సన్ 10–1–27–1; సిడిల్ 9–1–56–1; స్టాన్‌లేక్ 10–0–49–0; మ్యాక్స్‌వెల్ 1–0–7–0; జంపా 10–0–34–0; స్టొయినిస్ 9.2–0–60–1.

భారత క్రికెట్ పట్ల ధోనికి ఉన్న అంకితభావం గురించి ఎంత చెప్పినా తక్కువే. అతను కీలక పరుగులు సాధించడం పట్ల జట్టంతా సంతోషంగా ఉంది. దీంతో అతని ఆత్మవిశ్వాసం కూడా పెరుగుతుంది. బయటి వ్యక్తులు ఎన్నో మాటలు చెబుతుంటారు. కానీ వాటిని పట్టించుకోవాల్సిన అవసరం లేదు. దేశానికి ఎంతో చేసిన ధోనిని తన మానాన వదిలేయండి. అతను చాలా తెలివైనవాడు. తాను ఏం చేయాలో అతనికి బాగా తెలుసు. ఈ టూర్ చాలా అద్భుతంగా గడిచింది. రెండు ఫార్మాట్‌లు గెలిచి మూడో దాంట్లో సమంగా నిలిచాం. ఆస్ట్రేలియా రావడానికి ముందు ఇలాంటి ఫలితం గురించి ఎవరైనా చెప్పి ఉంటే నేను కూడా ఆశ్చర్యపోయేవాడినేమో.

– కోహ్లి, భారత కెప్టెన్

నేను నాలుగో స్థానంలో ఆడినా ఆరో స్థానంలో ఆడినా జట్టు సమతూకం గురించి ఆలోచించాలి. ఆరో స్థానంలో ఆడేందుకు నాకు ఎలాంటి ఇబ్బంది లేదు. కానీ జట్టు కోసం ఎక్కడైనా ఆడేందుకు సిద్ధమే. పిచ్ నెమ్మదిగా ఉండటం వల్ల షాట్లు ఆడటం కష్టంగా మారింది. అందుకే మ్యాచ్ చివరి వరకు వెళ్లింది.

– ధోని

'మళ్లీ రిటైరవుతున్నా అంటారేమో'

మ్యాచ్ ముగిశాక పెవిలియన్‌కు వస్తూ ధోని ఆసక్తికర వ్యాఖ్య చేశాడు. తన చేతిలో ఉన్న బంతిని బ్యాటింగ్ కోచ్ సంజయ్ బంగర్‌కు ఇస్తూ... 'నా దగ్గరి నుంచి బంతి తీసేసుకో. లేదంటే నేను రిటైరవుతున్నానని మళ్లీ అంటారేమో' అని నవ్వుతూ చెప్పడం టీవీలో రికార్డయింది. ఇంగ్లండ్‌లో వన్డే తర్వాత ధోని అప్పట్లో బంతి తీసుకోవడం తీవ్ర చర్చనీయాంశమైంది.



వొజ్నియాకి ఔట్

- మూడో రౌండ్‌లోనే ఓడిన డిఫెండింగ్ చాంపియన్
- షరపోవా సంచలనం
- ఆస్ట్రేలియన్ ఓపెన్

మెల్‌బోర్న్: ఆస్ట్రేలియన్ ఓపెన్ మహిళల సింగిల్స్ విభాగంలో డిఫెండింగ్ చాంపియన్ కరోలైన్ వొజ్నియాకి కథ ముగిసింది. మాజీ విజేత షరపోవా (రష్యా) కీలక దశలో పైచేయి సాధించి వొజ్నియాకిని బోల్తా కొట్టించి ప్రిక్వార్టర్ ఫైనల్లోకి దూసుకెళ్లింది. శుక్రవారం జరిగిన మహిళల సింగిల్స్ మూడో రౌండ్‌లో మాజీ నంబర్‌వన్, 30వ సీడ్ షరపోవా 6–4, 4–6, 6–3తో మూడో సీడ్ వొజ్నియాకి (డెన్మార్క్)పై గెలిచింది. 2 గంటల 24 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్‌లో 2008 చాంపియన్ షరపోవా ఐదు ఏస్‌లు సంధించి, ఏడు డబుల్ ఫాల్ట్‌లు చేసింది. 46 అనవసర తప్పిదాలు చేసిన ఈ రష్యా స్టార్ వొజ్నియాకి సర్వీస్‌ను ఐదుసార్లు బ్రేక్ చేసి ఫలితాన్ని శాసించింది. రెండో సీడ్ కెర్బర్ (జర్మనీ), ఐదో సీడ్ స్లోన్ స్టీఫెన్స్ (అమెరికా), ఎనిమిదో సీడ్ క్విటోవా (చెక్ రిపబ్లిక్) కూడా ప్రిక్వార్టర్ ఫైనల్లోకి ప్రవేశించారు. మూడో రౌండ్ మ్యాచ్‌ల్లో కెర్బర్ 6–1, 6–0తో కింబర్లీ బిరెల్ (ఆస్ట్రేలియా)పై, స్లోన్ స్టీఫెన్స్ 7–6 (8/6), 7–6 (7/5)తో పెట్రా మార్టిక్ (క్రొయేషియా)పై, క్విటోవా 6–1, 6–4తో బెన్సిచ్ (స్విట్జర్లాండ్)పై నెగ్గారు. 11వ సీడ్ సబలెంకా (బెలారస్) 3–6, 2–6తో అనిస్‌మోవా (అమెరికా) చేతిలో... 19వ సీడ్ గార్సియా (ఫ్రాన్స్) 3–6, 2–6తో డానియెలా (అమెరికా) చేతిలో ఓడిపోయారు.

ఫెడరర్, నాదల్ జోరు

పురుషుల సింగిల్స్ విభాగంలో డిఫెండింగ్ చాంపియన్ ఫెడరర్ (స్విట్జర్లాండ్), మాజీ విజేత రాఫెల్ నాదల్ (స్పెయిన్) ప్రిక్వార్టర్ ఫైనల్‌కు చేరారు. మూడో రౌండ్‌లో ఫెడరర్ 6–2, 7–5, 6–2తో టేలర్ ఫ్రిట్జ్ (అమెరికా)పై, నాదల్ 6–1, 6–2, 6–4తో అలెక్స్ డి మినార్ (ఆస్ట్రేలియా)పై గెలిచారు. ఆరో సీడ్ మారిన్ సిలిచ్ (క్రొయేషియా) 4–6, 3–6, 6–1, 7–6 (10/8), 6–3తో ఫెర్నాండో వెర్డాస్కో (స్పెయిన్)పై శ్రమించి నెగ్గగా... పదో సీడ్ కరెన్ ఖచనోవ్ (రష్యా) 4–6, 5–7, 4–6తో బటిస్టా అగుట్ (స్పెయిన్) చేతిలో ఓడిపోయాడు.

సైనా జోరు...



కౌలాలంపూర్: సీజన్ తొలి బ్యాడ్మింటన్ టోర్నమెంట్ మలేసియా మాస్టర్స్ ఓపెన్‌లో భారత స్టార్ సైనా నెహ్వాల్ విజయపరంపర కొనసాగుతోంది. ప్రపంచ మాజీ చాంపియన్ నొజోమి ఒకుహారా (జపాన్)తో శుక్రవారం జరిగిన మహిళల సింగిల్స్ క్వార్టర్ ఫైనల్లో సైనా 21–18, 23–21తో గెలిచింది. 48 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్‌లో సైనా రెండు గేముల్లోనూ వెనుకంజలో ఉండి కోలుకొని విజయాన్ని దక్కించుకోవడం విశేషం. తొలి గేమ్‌లో 9–15తో... రెండో గేమ్‌లో 14–18తో సైనా వెనుకబడినా పట్టుదల కోల్పోకుండా పోరాడి ప్రత్యర్థి ఆట కట్టించింది. నేడు జరిగే సెమీఫైనల్లో రియో ఒలింపిక్స్ చాంపియన్ కరోలినా మారిన్ (స్పెయిన్)తో సైనా తలపడుతుంది. ముఖాముఖీ రికార్డులో ఇద్దరు 5–5తో సమంగా ఉన్నారు. మరోవైపు పురుషుల సింగిల్స్‌లో భారత పోరాటం ముగిసింది. క్వార్టర్ ఫైనల్లో భారత స్టార్ కిడాంబి శ్రీకాంత్ 23–21, 16–21, 17–21తో సన్ వాన్ హో (దక్షిణ కొరియా) చేతిలో ఓడిపోయాడు.

సెమీస్‌లో కర్ణాటక



మనీశ్ పాండే

బెంగళూరు: కెప్టెన్ మనీశ్ పాండే (75 బంతుల్లో 87 నాటౌట్; 14 ఫోర్లు, 2 సిక్స్‌లు), మిడిలార్డర్ బ్యాట్స్‌మన్ కరుణ్ నాయర్ (129 బంతుల్లో 61 నాటౌట్; 6 ఫోర్లు) అజేయ అర్ధ శతకాలతో మెరవడంతో మాజీ చాంపియన్ కర్ణాటక రంజీ ట్రోఫీ సెమీఫైనల్లో ప్రవేశించింది. శుక్రవారం ఇక్కడ ముగిసిన క్వార్టర్ ఫైనల్స్‌లో ఆ జట్టు 6 వికెట్ల తేడాతో రాజస్తాన్‌ను ఓడించింది. 184 పరుగుల లక్ష్య ఛేదనలో ఓవర్‌నైట్ స్కోరు 45/3తో రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన కర్ణాటక... ఆరంభంలోనే రోనిత్ మోరె (8) వికెట్ కోల్పోయింది. ఈ దశలో మనీశ్, కరుణ్ దూకుడుగా ఆడారు. ఐదో వికెట్‌కు 24.5 ఓవర్లలోనే 129 పరుగులు జోడించి జట్టును గెలిపించారు.

సంక్షిప్త స్కోర్లు: రాజస్తాన్ తొలి ఇన్నింగ్స్: 224; కర్ణాటక తొలి ఇన్నింగ్స్: 263; రాజస్తాన్ రెండో ఇన్నింగ్స్: 222; కర్ణాటక రెండో ఇన్నింగ్స్: 185/4.

వన్డే సిరీస్ విజయంలో కీలక పాత్ర పోషించిన మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనిపై టీమిండియా కోచ్ రవిశాస్త్రి ప్రశంసల వర్షం కురిపించాడు. ధోని... భారత క్రికెట్ దిగ్గజాల్లో ఒకడిగా నిలుస్తాడని కొనియాడాడు. డకౌట్ అయినా, సెంచరీ కొట్టినా, ప్రపంచ కప్ గెలిచినా, తొలి మ్యాచ్‌లోనే ఓడినా ఒకే విధంగా స్వీకరించే ధోని స్వభావం తనను ఆశ్చర్యపరుస్తుందని పేర్కొన్నాడు. ఇదే ఊపులో పరోక్షంగా దిగ్గజ బ్యాట్స్‌మన్ సునీల్ గావస్కర్ సహా విమర్శకులపై తనదైన శైలిలో మండిపడ్డాడు. ఓ ఆస్ట్రేలియా పత్రికకు రవిశాస్త్రి ఇచ్చిన ముఖాముఖీ అతడి మాటల్లోనే...

సచిన్‌లో కోపం చూశా...

ధోని ఎప్పుడూ ప్రశాంతమే

- మహి ఓ దిగ్గజం
- 40 ఏళ్లకోసారే అలాంటి ఆటగాళ్లు వస్తారు
- కోహ్లి... రిచర్డ్స్ సరసన చేరతాడు
- పనిగట్టుకుని విమర్శిస్తే ఎదురుదాడి చేస్తా
- టీమిండియా కోచ్ రవిశాస్త్రి



ధోనిని భర్తీ చేయలేం...

ఆటలో కొనసాగుతున్న కాలంలో సచిన్‌లో కోపాన్ని చూశా. కానీ, ధోనిలో ఇంతవరకు అలాంటిదేమీ కనిపించలేదు. 30–40 ఏళ్లకోసారి మాత్రమే ఇలాంటి ఆటగాళ్లు వస్తారు. బ్యాట్స్‌మన్‌గానే కాదు... మంచి వ్యూహకర్తగా కెప్టెన్ కోహ్లిపై భారం తగ్గిస్తాడు. కీపర్‌గా ఆటను అతడు చూసే కోణం వేరు. కుర్రాళ్లతో బాగా ఉంటాడు. డ్రెస్సింగ్ రూమ్‌లో వారంతా ధోనిని గొప్పగా చూస్తారు. ఈ మొత్తం జట్టు అతడి సారథ్యంలోనే రూపుదిద్దుకుంది. తన స్థానాన్ని భర్తీ చేయడం చాలా కష్టం. అందుకని భారతీయులకు నేను ఒకటే చెబుతున్నా. ధోని ఆడినంత కాలం ఆస్వాదించండి.

ఉద్దేశపూర్వకంగా విమర్శిస్తే సహించను

నిర్ణయాత్మక విమర్శలను నేను స్వీకరిస్తా. కానీ, పనిగట్టుకుని చేశారని అనిపిస్తే మాత్రం అవతలి వారు గొప్పవారా? సాధారణ వ్యక్తా? అన్నది కూడా చూడను. వారికి తగిన రీతిలో బదులిస్తా. దీనిపై నా పంథా మారదు.

సచిన్, కోహ్లి మధ్య...

సచిన్, కోహ్లిల్లో మీరు గమనించిన పోలికలేమిటని నిన్న ఎవరో అడిగారు. పరుగుల కోసం తాపత్రయం, నెట్స్‌లో తీవ్రంగా శ్రమించడం, జీవితంలో ముఖ్యమైనవి త్యాగం చేయడం, ఎక్కడా రాజీ పడకపోవడం, ఇతరుల లోపాలను ఎత్తిచూపకపోవడం, తప్పులను అంగీకరించడం.. ఇలా చెప్పేందుకు చాలా ఉన్నాయి. సచిన్ స్థితప్రజ్ఞుడు. ప్రత్యర్థి ఎవరైనా లెక్కచేయని వివియన్ రిచర్డ్స్ తరహాలో కోహ్లి బ్యాటింగ్‌లో దూకుడెక్కువ. ఎంత గొప్పగా ఎదిగినా... పరిమితుల్లో ఉంటాడు. జట్టు సభ్యుల విషయంలో చాలా బాధ్యతగా ఉంటాడు. వారికి అతడో అద్భుతమైన రోల్ మోడల్.

ప్రైజ్‌మనీ లేదా!

గావస్కర్ విమర్శ

వన్డే సిరీస్ విజేతగా నిలిచిన జట్టుకు ఎలాంటి ప్రైజ్‌మనీ లేకపోవడాన్ని మాజీ కెప్టెన్ సునీల్ గావస్కర్ తప్పు పట్టారు. మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్, మ్యాన్ ఆఫ్ ద సిరీస్‌లకు చెరో 500 డాలర్లు ఇవ్వగా... జట్టుకు మాత్రం ఆసీస్ బోర్డు ట్రోఫీతోనే సరి పెట్టింది. '500 డాలర్లు ఇవ్వడం ఏమిటి. పైగా జట్టుకు ఏమీ లేదు. నిర్వాహకులు ప్రసారహక్కుల ద్వారా భారీ మొత్తం ఆర్జిస్తారు. ఆటగాళ్లకు ప్రైజ్‌మనీ కూడా ఇవ్వలేరా. ఆటలో డబ్బులు వస్తున్నాయంటే అందుకు క్రికెటర్లే కారణం కాదా' అని గావస్కర్ ప్రశ్నించారు.

అంబులెన్స్‌లో మద్యం పట్టివేత

కరీంనగర్ క్రైం: పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో అంబులెన్స్‌లో మద్యం తరలిస్తుండగా కరీంనగర్ పోలీసులు శుక్రవారం పట్టుకున్నారు. ఏసీపీ అశోక్ కథనం ప్రకారం.. ఎన్నికల బందోబస్తులో భాగంగా పోలీసులు గురువారం కరీంనగర్ హౌసింగ్‌బోర్డు ప్రాంతంలో వాహనాల తనిఖీలు నిర్వహించారన్నారు. ఈ సందర్భంగా అనుమానాస్పదంగా వెళ్తున్న అంబులెన్స్‌ను ఆపి తనిఖీ చేయగా.. అందులో మద్యం లభించిందని తెలిపారు. డ్రైవర్ దామరపల్లి తిరుపతిని విచారించగా పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం ముప్పిరితోట గ్రామపంచాయతీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థి విజయకుమార్ కోసం కరీంనగర్ నుంచి మద్యాన్ని తీసుకెళ్తున్నట్లు చెప్పాడన్నారు. ఇరవై కాటన్ల ఐబీ బాటిల్లు, నాలుగు కాటన్ల బీర్లు స్వాధీనం చేసుకున్నామని, దీని విలువ రూ.1.20 లక్షలు ఉంటుందని పేర్కొన్నారు. అంబులెన్స్ డ్రైవర్ తిరుపతి, సర్పంచ్ అభ్యర్థి విజయకుమార్, అతడి సోదరుడు కుమార్‌తో పాటు మద్యాన్ని ఎక్కువ మొత్తం విక్రయించిన కరీంనగర్‌లోని రాంపూర్ వైన్స్ నిర్వాహకుడిపై కేసు నమోదు చేశామని పేర్కొన్నారు.

తరగతి గదిలో పేలిన సెల్‌ఫోన్ బ్యాటరీ

మూడో తరగతి విద్యార్థికి గాయాలు



రఘునాథపల్లి: సెల్‌ఫోన్ బ్యాటరీ పేలి ఓ విద్యార్థికి గాయాలయ్యాయి. ఈ సంఘటన జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం అశ్వారావుపల్లి ప్రాథమిక పాఠశాలలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన మామిడాల శంకర్–లక్ష్మి దంపతుల కుమారుడు రాజు స్థానిక ప్రాథమిక పాఠశాలలో మూడో తరగతి చదువుతున్నాడు. శుక్రవారం ఎప్పటిలానే స్కూల్‌కు వచ్చాడు. గణితం టీచర్ సునీత పాఠం బోధిస్తున్న సమయంలో సెల్‌ఫోన్ బ్యాటరీ పెద్ద శబ్దంతో ఒక్కసారిగా పేలింది. దీంతో విద్యార్థి దవడ, ఛాతీ, చేతికి గాయాలయ్యాయి. గాయపడిన రాజును స్థానిక ఆర్‌ఎంపీ వద్ద ప్రథమ చికిత్స చేయించి మెరుగైన వైద్యం కోసం జనగామ ఏరియా ఆస్పత్రికి తరలించారు. సెల్‌ఫోన్ బ్యాటరీతో ఆడుతుండగా ప్రమాదం జరిగినట్లు పాఠశాల హెచ్‌ఎం నర్సింహారెడ్డి తెలిపారు.

పోలీసుల అదుపులో ఎన్డీ దళ నాయకులు

మహబూబాబాద్ రూరల్: ఎన్డీ అశోక్ దళానికి చెందిన డిప్యూటీ కమాండర్, ఇద్దరు కొరియర్లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి ఒక స్ప్రింగ్ ఫీల్డ్ ఆయుధం, 48 తూటాలను స్వాధీనం చేసుకున్నారు. ఎస్పీ కోటిరెడ్డి కథనం ప్రకారం.. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని జిల్లాలోని కొత్తగూడెం మండలం తాటివారివెంపల్లి గ్రామంలో దళ కమాండర్ గ్రామస్తులతో సమావేశం అవుతున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. ఎస్‌ఐ తాహెర్‌బాబా, సీఆర్‌పీఎఫ్ 39వ బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ బిఎస్.రోలానియా, స్పెషల్ పార్టీ పోలీసులు అక్కడకు చేరుకుని ఊరంతా గాలించారు. ఇంతలో నక్సలైట్ల దళం వారికి తారసపడింది. లొంగిపోవాలని పోలీసులు హెచ్చరించినప్పటికీ కొందరు అడవిలోకి పారిపోయారు. అందులో ముగ్గురు అశోక్ దళం డిప్యూటీ కమాండర్ తాటి పవన్‌కల్యాణ్ అలియాస్ గణేష్, అలియాస్ రాకేష్, కొరియర్లు జక్కుల సమ్మయ్య, వాసం వెంకన్నను అరెస్టు చేసి స్ప్రింగ్ ఫీల్డ్ ఆయుధం, 48 తూటాలు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం డిప్యూటీ కమాండర్, ఇద్దరు కొరియర్లను కొత్తగూడ పోలీస్‌స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్పీ కోటిరెడ్డి తెలిపారు. అరెస్టు చేసిన ఎస్‌ఐ తాహెర్‌బాబా, సిబ్బందిని ఎస్పీ అభినందించి అవార్డు అందజేస్తామని తెలిపారు.

రబీలో పంటల సాగు 25శాతం లోపే

ఎడారిని తలపిస్తున్న సింగూరు ప్రాజెక్టు

సాక్షి ప్రతినిధి, సంగారెడ్డి: వర్షాభావంతో ఖరీఫ్‌లో కుదేలైన జిల్లా రైతాంగాన్ని యాసంగి (రబీ)లోనూ కరువుఛాయలు వీడడం లేదు. రబీ సీజన్ ప్రారంభమై మూడు నెలలు కావస్తున్నా పంటల సాగు విస్తీర్ణం కనీస స్థాయిలో కూడా నమోదు కావడం లేదు. రబీలో అత్యధిక విస్తీర్ణంలో సాగు చేసే వరి, జొన్న, గోధుమ, మొక్కజొన్న, శనగ తదితర పంటల సాగు విస్తీర్ణం పూర్తిగా పడిపోయింది. జిల్లాలోని 26 మండలాల పరిధిలోనూ భూగర్భ జలమట్టం గణనీయంగా పడిపోయింది. సింగూరు ప్రాజెక్టు చరిత్రలోనే అత్యంత కనిష్ట స్థాయికి నీటి మట్టం చేరుకుంది. వర్షాభావ పరిస్థితుల్లో జిల్లాలో జరిగిన పంట నష్టంపై వ్యవసాయ శాఖ ప్రభుత్వానికి రెండు నెలల క్రితం నివేదిక పంపించింది. గత ఏడాది రబీ సాగు విస్తీర్ణంతో పోలిస్తే ప్రస్తుతం 24.95 విస్తీర్ణంలో మాత్రమే రైతులు పంటలు సాగు చేశారు. రబీలో ప్రధానంగా సాగు చేసే వరి, గోధుమ, జొన్న, మొక్కజొన్న, శనగతో పాటు కుసుమ, పొద్దు తిరుగుడు వంటి నూనె గింజల సాగు విస్తీర్ణం కూడా గణనీయంగా పడిపోయింది. రబీలో 98,365 ఎకరాల్లో పంటలు సాగు చేస్తారని వ్యవసాయ శాఖ అంచనా వేయగా, ఇప్పటి వరకు 24,554 ఎకరాల్లో మాత్రమే పంటలు సాగు చేశారు. జిల్లాలోని 26 మండలాలకు గాను 23 మండలాల్లో లోటు వర్షపాతం నమోదు కాగా, మరో మూడు మండలాల్లో తీవ్ర లోటు కనిపిస్తోంది.

ఒక్క నామినేషన్ వేస్తే ఒట్టు!

- మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలంలోని మూడు గ్రామాల పరిస్థితి
- ఎస్టీలు లేని గూడెం, వెంకటాపూర్ ఏజెన్సీ గ్రామాల్లో నామినేషన్లు నిల్
- పంచాయతీని వ్యతిరేకించి ఎన్నికలకు దూరంగా వందుర్‌గూడ గ్రామం
- గూడెం పంచాయతీకి 32 ఏళ్లుగా జరగని ఎన్నికలు

సాక్షి ప్రతినిధి, మంచిర్యాల: జిల్లాలోని మూడు గ్రామ పంచాయతీలకు ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాలేదు. సర్పంచ్‌తోపాటు వార్డు సభ్యులకు కూడా నామినేషన్లు దాఖలు చేయలేదు. ఒక్క గిరిజనుడు కూడా లేని రెండు గ్రామాలను ఏజెన్సీలుగా నోటిఫై చేయగా, అక్కడి రెండు గ్రామాల్లో నామినేషన్లు దాఖలు కాలేదు. కొత్త పంచాయతీ ఏర్పాటును వ్యతిరేకించిన ఓ గ్రామం ఎన్నికకు దూరంగా ఉంది. దీంతో మంచిర్యాల జిల్లాలోని మూడు గ్రామాల్లో ఈసారి ఎన్నికలు జరగడం లేదు. మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం ప్రసిద్ధ సత్యనారాయణ స్వామి ఆలయం నెలకొని ఉన్న గూడెం గ్రామ పంచాయతీని 1987లోనే ఏజెన్సీ గ్రామంగా ప్రకటించారు. ఈ గ్రామంలో ఒక్క ఎస్టీ కూడా లేకపోవడంతో ఈ సారి కూడా నామినేషన్లు దాఖలు కాలేదు. వార్డు సభ్యులు సగం మంది గిరిజనేతరులు అందుబాటులో ఉన్నప్పటికీ, సర్పంచ్‌కి ఎన్నిక జరగకుండా వార్డులకు పోటీ చేయడం ఎందుకని ఎవరూ నామినేషన్లు దాఖలు చేయలేదు. 1987 నుంచి అంటే 32 ఏళ్లుగా ఇక్కడ ఎన్నిక జరగలేదు. గూడెంను ఏజెన్సీ గ్రామంగా డీ–నోటిఫై చేయాలని ప్రజలు కోరుతున్నా.. ఎన్నికలకు ముందు అధికార యంత్రాంగం ఎలాంటి చర్యలు చేపట్టలేదు. దీంతో మరోసారి పాలక మండలి లేని పంచాయతీగా గూడెం నిలవబోతుంది. తాజాగా మండలంలోని నెల్కి వెంకటాపూర్ గ్రామం కూడా ఇదే జాబితాలో చేరింది. ఏజెన్సీ గ్రామంగా ఉన్న ఈ పంచాయతీని పునర్విభజనలో వందుర్‌గూడ పంచాయతీగా మార్చారు. ఎస్టీ వర్గంతో కూడిన వందుర్‌గూడ పంచాయతీగా మార్చగా నెల్కివెంకటాపూర్‌లో ఎస్టీలు లేకుండాపోయారు. ఎస్టీలను ప్రత్యేక పంచాయతీగా మార్చినా, నెల్కి వెంకటాపూర్‌ను ఏజెన్సీ గ్రామంగా డీనోటిఫై చేయలేదు. దాంతో ఎస్టీలు లేని ఈ పంచాయతీలో కూడా నామినేషన్లు దాఖలు కాలేదు. ఇక నెల్కి వెంకటాపూర్ గ్రామం నుంచి విభజించి ప్రత్యేక పంచాయతీగా మార్చిన వందుర్‌గూడ ఏజెన్సీ గ్రామంలోనూ ఎన్నికలను బహిష్కరించారు. నెల్కి వెంకటపూర్ గ్రామం నుంచి విడిపోవడం ఈ గ్రామస్తులకు ఇష్టంలేదు. దీంతో నామినేషన్ల చివరి రోజు శుక్రవారం నాటికి ఈ మూడు గ్రామాల్లో ఒక్కరు కూడా నామినేషన్లు వేయలేదు. దీంతో మూడు గ్రామాల్లో పంచాయతీ ఎన్నికలు నిలిచిపోనున్నాయి.



కొయ్యలగూడెం గ్రామ సచివాలయం

మేం ఎన్నికల్లో పోటీ చేయం

'పంచాయతీ'ని బహిష్కరించిన 'కొయ్యలగూడెం'

చౌటుప్పల్: చేనేత వస్త్రాల తయారీలో పేరుగాంచిన యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలంలోని కొయ్యలగూడెం గ్రామం సంచలన నిర్ణయం తీసుకుంది. ఈసారి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పాల్గొనకూడదని గ్రామస్తులు ఏకతాటిపైకి వచ్చి బహిష్కరించారు. మూడో విడతలో ఈ గ్రామంలో ఎన్నికలు జరగాల్సి ఉంది. నామినేషన్లకు శుక్రవారమే చివరి రోజు. ఈ రోజు కూడా ఎవరూ నామినేషన్ వేయలేదు. గతేడాది జరిగిన నూతన గ్రామ పంచాయితీల విభజన సమయంలో తమ గ్రామానికి జరిగిన అన్యాయాన్ని నిరసిస్తూ ఎన్నికలను బహిష్కరించాలని ఈనెల 7న తీర్మానించారు. అనుకున్న ప్రకారం పంచాయతీకి ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాలేదు. అధికారులు గ్రామస్తులకు నచ్చజెప్పినా ఎవరూ తలొగ్గకుండా పంతాన్ని నెగ్గించుకున్నారు.

ఎన్నికల బహిష్కరణ

తిర్మన్‌పల్లి, గంగారాం తండా వాసుల తీర్మానం

ఇందల్‌వాయి: నిజామాబాద్ జిల్లా ఇందల్‌వాయి మండలంలోని తిర్మన్‌పల్లి, నూతనంగా ఏర్పడిన గంగారాం తండా గ్రామ పంచాయతీలు ఎన్నికలకు దూరంగా ఉన్నాయి. నామినేషన్ల గడువు శుక్రవారం నాటికి ముగిసిపోగా ఈ పంచాయతీల నుంచి సర్పంచ్, వార్డు స్థానాలకు నామినేషన్లు వేయలేదు. గతంలో గంగారాం తండా, ఇందల్వాయి స్టేషన్ ప్రాంతాలు తిర్మన్‌పల్లి గ్రామ పంచాయతీలో కలిసి ఉండేవి. ప్రభుత్వం తండాలను నూతన పంచాయతీలుగా మార్చే క్రమంలో ఇందల్వాయి స్టేషన్ ప్రాంతాన్ని గంగారాం తండాలో విలీనం చేస్తూ గంగారాం తండాను నూతన గ్రామ పంచాయతీగా ప్రకటించింది. అయితే అసలు సమస్య అక్కడే మొదలైంది. తమను తిర్మన్‌పల్లిలోనే కొనసాగించాలని గతంలో ఆందోళనలు చేపట్టారు. అత్యధిక శాతం గిరిజనేతరులు ఉన్న గంగారాం తండాలో రిజర్వేషన్ల పరంగా అన్యాయం జరిగిందని గిరిజనేతరులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. సరైన న్యాయం జరగలేదని తిర్మన్‌పల్లి, గంగారాం తండావాసులు ఎన్నికల్లో పోటీ చేయకూడదన్న నిర్ణయంతో నామినేషన్లకు దూరంగా ఉన్నారు.

15 రోజుల్లో యాదాద్రి ధ్వజస్తంభం పూర్తి

40 అడుగుల నారవేప కర్రతో తయారీ

యాదగిరికొండ: యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ప్రధానాలయ పునర్నిర్మాణంలో భాగంగా ధ్వజస్తంభం సిద్ధమవుతోంది. గర్భాలయానికి ధ్వజస్తంభం గుండెలాంటిదని, ఈ ధ్వజస్తంభంలోనే సమస్త శక్తులు ఇమిడి ఉంటాయనేది పురాణాలు చెబుతున్నాయి. అందుకే దీనిని ప్రత్యేక శ్రద్ధతో తయారు చేస్తారు. యాదాద్రి ధ్వజస్తంభాన్ని నారవేప కర్రతో తయారు చేస్తున్నారు. మరో 15 రోజుల్లో ఇది పూర్తి కానుంది. ప్రధానాలయం మొత్తం ఎత్తు 50 నుంచి 60 అడుగుల మధ్యలో ఉండడంతో ధ్వజస్తంభానికి 40 అడుగుల కర్రను వాడుతున్నారు. అంటే దాని ఎత్తు 40 ఫీట్లు ఉంటుంది. గర్భాలయంలోనే ధ్వజస్తంభం వస్తుండటంతో బ్రహ్మోత్సవాల వంటి సందర్భంలో ఆలయంలోపలే ధ్వజారోహణం వంటి కార్యక్రమాలను నిర్వహించనున్నారు. ఇంతకుముందు ఆలయంపైన ధ్వజారోహణ చేసేవారు. ఇప్పుడు ఆలయంలోపలే వస్తుండటంతో స్తంభానికి చేసే ప్రతి కార్యక్రమం ఆలయంలోపలే చేయాల్సి ఉంటుంది.

అందంగా సాలహారం పనులు

యాదాద్రి క్షేత్రానికి సాలహారం పనులు అమితమైన అందాన్ని తీసుకువస్తున్నాయి. ప్రతి ఆలయానికి కూడా సాలహారం పనులే ఆకర్షణనిస్తాయని స్థపతులు చెబుతున్నారు. ప్రస్తుతం యాదాద్రి క్షేత్రానికి చుట్టూ ఉన్న ఆలయ ప్రాకారాలకు సాలహారం పనులు జరుగుతున్నాయి. సాలహారం అంటే ఆలయ ప్రాకారం గోడలకు దండ మాదిరిగా చేసే శిల్పాకృతుల పనులు.

మూడు రోజుల్లో పూర్తి కానున్న రాజగోపురాలు

ఆలయానికి రానున్న సప్త రాజగోపురాల పనులు మరో వారం రోజుల్లో పూర్తి కానున్నాయి. ఇప్పటికే ఆరు రాజగోపురాల పనులు పూర్తి చేశారు. ఇంకా మిగిలి ఉన్న సప్తతల ప్రధాన రాజగోపురం పనులు మరో రెండు మూడు రోజుల్లో పూర్తి చేయనున్నారు. ఇక మిగిలింది ఆలయ తిరమాడ వీధుల్లో ఫ్లోరింగ్ పనులే. చుట్టూ మండపాల పనులు మరో 15 రోజుల్లో పూర్తవుతాయి.

ఫిబ్రవరి కల్లా శివాలయం పూర్తి

శివాలయం పనులు కూడా వేగంగా సాగుతున్నాయి. యాదాద్రి హరిహర క్షేత్రంగా విరాజిల్లుతోంది. ఇందులో భాగంగానే శివాలయంలో సైతం ప్రధానాలయంతో పోటీ పడి పనులు జరిపిస్తున్నారు. తోగుట పీఠాధిపతి మాధవానంద స్వామీజీ సూచనల మేరకు ప్రధానాలయం ప్రతిష్ఠలో భాగంగానే శివాలయ ప్రతిష్ఠ కార్యక్రమాలను కూడా నిర్వహించాలని అధికారులు భావిస్తున్నారు. చినజీయర్‌స్వామి సూచించిన తేదీల ప్రకారంగానే రెండు ఆలయాల పనులు మార్చిలో పూర్తి చేయాలని వైటీడీఏ అధికారులు కృషిచేస్తున్నారు.

25 రోజుల తర్వాత..

అమెరికా నుంచి స్వగ్రామానికి చేరిన చిన్నారుల మృతదేహాలు

నేడు నల్లగొండ జిల్లా గుర్రపుతండాలో అంత్యక్రియలు



కొండమల్లేపల్లికి చేరుకున్న అంబులెన్స్‌లు


రోదిస్తున్న తల్లిదండ్రులు శ్రీనివాస్‌నాయక్, సుజాత

చందంపేట/హైదరాబాద్: అమెరికాలో గత ఏడాది డిసెంబర్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో మృతి చెందిన నల్లగొండ జిల్లాకు చెందిన చిన్నారుల మృతదేహాలు శుక్రవారం వారి స్వగ్రామానికి చేరుకున్నాయి. నేరెడుగొమ్ము మండలం గుర్రపుతండాకు చెందిన పాస్టర్ శ్రీనివాస్‌నాయక్, సుజాత దంపతుల పిల్లలు సాత్విక (18), సుహాస్‌నాయక్ (16), జైసుచిత (14), గత డిసెంబర్ 24న అమెరికాలోని టెన్నెసీ రాష్ట్రం కొలిరివిల్లే ప్రాంతంలో క్రిస్మస్ వేడుకల్లో జరిగిన అగ్ని ప్రమాదంలో చనిపోయిన విషయం తెలిసిందే. ముగ్గురు పిల్లల మృతదేహాలను స్వగ్రామానికి తీసుకురావాలని కుటుంబ సభ్యులు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడంతో శుక్రవారం ఉదయం హైదరాబాద్‌కు తీసుకువచ్చారు. అక్కడి నుంచి మూడు ప్రత్యేక అంబులెన్స్‌లలో స్వగ్రామమైన గుర్రపుతండాకు తరలించారు. శనివారం ఉదయం అంత్యక్రియలు నిర్వహించనున్నారు.

చర్చిలో ప్రార్థనలు

శుక్రవారం ఉదయం శంషాబాద్ విమానాశ్రయానికి తీసుకువచ్చిన పిల్లల మృతదేహాలను తొలుత హైదరాబాద్ నారాయణగూడలోని బాప్టిస్ట్ చర్చికి తరలించారు. నాలుగు గంటలపాటు అక్కడ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. తల్లితండ్రులు, బంధుమిత్రుల కన్నీటి నివాళి అనంతరం మృతదేహాలను స్వస్థలమైన నల్లగొండ జిల్లా గుర్రపుతండాకు అంబులెన్స్‌లలో తరలించారు.

చలిమంటలతో ప్రమాదం..

స్కాలర్‌షిప్ కింద ఉచితంగా చదివిస్తామంటూ అమెరికాలోని 'బైబిల్ మిషనరీ'సంస్థ ముందుకు రావడంతో శ్రీనివాస్‌నాయక్ తమ ముగ్గురు పిల్లల్ని అమెరికాలోని 'ఫ్రెంచ్ కామ్'నగరానికి పంపారు. క్రిస్మస్ ముందురోజు ప్రీ క్రిస్మస్ వేడుకలను స్నేహితుల ఇంట ఘనంగా జరుపుకున్నారు. తీవ్రమైన చలికారణంగా డిసెంబర్ 24న రాత్రి కట్టెలతో చలిమంట వేసుకున్నారు. అర్ధరాత్రి నిద్రలో ఉన్న సమయంలో మంటలు పెద్దవై అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఈ దుర్ఘటనలో ముగ్గురు పిల్లలు ప్రాణాలు కోల్పోయారు.

ఎంబామింగ్ ఆలస్యం కావడం వల్లే..

'విషయం తెలుసుకున్న మరుసటి రోజు మేం అక్కడకు చేరుకున్నాం. మృతదేహాలను ఇండియాకు తీసుకురావడం కష్టమని, ఈ నెల 12న అక్కడే అంత్యక్రియలు చేయాలని నిశ్చయించుకున్నాం. అదే సమయంలో 'కొలియర్ విల్ బైబిల్ మిషన్' వాళ్లు మృతదేహాలకు ఎంబామింగ్ చేసి ఇక్కడకు వచ్చేలా సహకరించారు. మొత్తం రూ.30 లక్షల వరకు ఖర్చు అయింది. దీనికి మా బంధువులు, శ్రేయోభిలాషులు సహకరించారు. ఎంబామింగ్ త్వరగా అయిఉంటే పదిరోజుల ముందే పిల్లల మృతదేహాలను ఇక్కడకు తీసుకువచ్చేవాళ్లం'అని పిల్లల తల్లిదండ్రులు విలపించారు. శనివారం మధ్యాహ్నం గుర్రపుతండాలో అంత్యక్రియలు చేయనున్నట్లు శ్రీనివాస్ నాయక్ తెలిపారు. కాగా, శ్రీనివాస్ నాయక్ కుటుంబానికి అండగా ఉంటామని ఎమ్మెల్యే రవీంద్రకుమార్ నాయక్, ఎమ్మెల్సీ రాజేశ్వరరెడ్డి భరోసా ఇచ్చారు.

పచ్చదనం బాగుంది

కేంద్ర అటవీశాఖ డీజీ సిద్ధాంతదాస్ • మహబూబ్‌నగర్ పార్కు పరిశీలన

జెడ్పీ సెంటర్ (మహబూబ్‌నగర్): మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని మయూరి పార్కులో పచ్చదనం వెల్లివిరుస్తోందని.. ఇక్కడ ఏర్పాటుచేసిన సదుపాయాలు బాగున్నాయని కేంద్ర అటవీ శాఖ డైరెక్టర్ జనరల్ సిద్ధాంతదాస్ కితాబిచ్చారు. శుక్రవారం ఇక్కడకు వచ్చిన సిద్ధాంతదాస్‌కు కలెక్టర్ రొనాల్డ్‌రోస్, ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్‌లు స్వాగతం పలికారు. మయూరి పార్కును అభివృద్ధి చేసిన విధానం, ఏర్పాటు చేసిన సదుపాయాలను వివరించారు. ఈ సందర్భంగా డీజీ మాట్లాడుతూ పట్టణాల్లో రోజురోజుకూ పచ్చదనం కరువవుతోందని, ఇలాంటి తరుణంలో పార్కును అభివృద్ధి చేసిన తీరు అభినందనీయమని అన్నారు. అనంతరం పార్కులో ఏర్పాటుచేసిన రెయిన్ ఫారెస్ట్‌లో ఆయన రెయిన్ కోట్ వేసుకుని తిరుగుతూ కృత్రిమ వర్షాన్ని ఆస్వాదించారు. పార్కులో మొక్క నాటిన సిద్ధాంతదాస్.. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటేలా అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. కాగా, పార్కులో మరిన్ని సదుపాయాల ఏర్పాటుకు రూ.30 కోట్లు కేటాయించాలని ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ డీజీకి వినతిపత్రం అందజేశారు. ఈ పర్యటనలో అటవీ శాఖ రాష్ట్ర ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ పీకే ఝా, సీఎం ఓఎస్‌డీ ప్రియాంక వర్గీస్ పాల్గొన్నారు.

ఏసీబీకి చిక్కిన కోదాడ ఎస్‌ఐ

కోదాడ: కేసులో ఉన్న లారీలను కోర్టు ఉత్తర్వుల ప్రకారం విడుదల చేసేందుకు రూ.1.90 లక్షల లంచం డిమాండ్ చేసిన సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణ ఎస్‌ఐ కేటీ మల్లేష్ శుక్రవారం ఏసీబీకి చిక్కాడు. నల్లగొండ రీజియన్ డీఎస్పీ ఆనంద్‌కుమార్ కథనం ప్రకారం.. భద్రాద్రి కొత్తగూడెం నుంచి కర్ణాటకకు బొగ్గు రవాణా చేయడానికి విజయవాడకు చెందిన డి.వెంకటేశ్వరరావు అగ్రిమెంట్ కుదుర్చుకున్నారు. నవంబర్‌లో నాణ్యత లేని బొగ్గు సరఫరా చేశారని, దానికి ట్రాన్స్‌పోర్టరే బాధ్యత వహించాలని కోదాడ పట్టణ పోలీస్ స్టేషన్‌లో కర్ణాటక కంపెనీ నవంబర్ 2018లో కేసు పెట్టింది. దీనిలో భాగంగా పోలీసులు వెంటేశ్వరరావుకు చెందిన మూడు లారీలను సీజ్ చేశారు. వాటిని విడుదల చేయించుకోవడానికి వెంకటేశ్వరరావు కోర్టు నుంచి ఉత్తర్వులు తెచ్చుకున్నారు. ఇవి అమలు చేయాలంటే రూ.3 లక్షలు ఇవ్వాలని ఎస్‌ఐ మల్లేష్ డిమాండ్ చేశారు. చివరకు రూ.1.90 లక్షలకు బేరం కుదుర్చుకొని శుక్రవారం వాటిని తీసుకుంటూ ఏసీబీ అధికారులకు దొరికిపోయాడు. నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు.



అమెరికా దగ్గర్లోని హవాయి దీవిలో అత్యంత అరుదుగా కనిపించే భారీ తెలుపురంగు ఆడ షార్క్ ఇది. 20 అడుగుల పొడవైన దీని బరువు దాదాపు 2.5 టన్నులు. ఫొటోలో ఉన్న ఓషన్ రామ్సే అనే మహిళా పరిశోధకురాలు దీని జాడ కనుగొన్నారు.

మంచు చరియలు పడి ఐదుగురు మృతి

శ్రీనగర్: కశ్మీర్‌లోని లడఖ్ పరిధిలో ఖర్దుంగ్‌లో శుక్రవారం మంచు చరియలు విరిగిపడి ఐదుగురు మృతి చెందగా మరో ఐదుగురు గల్లంతయ్యారు. ఉదయం ఏడు గంటల ప్రాంతంలో 10 మందితో ప్రయాణిస్తున్న ఓ ట్రక్కు ఖర్దుంగ్‌లాకు చేరుకుంది. అదే సమయంలో ఒక్కసారిగా ట్రక్కుమీదుగా ఒక్కసారిగా మంచుతో కూడుకున్న కొండచరియలు విరిగిపడటంతో ట్రక్కులో ప్రయాణిస్తున్న ఐదుగురు మరణించారు. మరో ఐదుగురు జాడ తెలియలేదు. శిథిలాల్లో కూరుకుపోయిన మృతదేహాలను వెలికి తీశారు. కనిపించకుండా పోయిన వారి కోసం సహాయక చర్యలు చేపట్టినట్లు బోర్డర్ రోడ్ల ఆర్గనైజేషన్ అధికారులు మీడియాకు వెల్లడించారు.

2025లోపు రామమందిరం: భయ్యాజీ



ప్రయాగ్‌రాజ్: అయోధ్యలో రామమందిర నిర్మాణం 2025లోపు పూర్తి అవుతుందని భావిస్తున్నట్లు రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) జనరల్ సెక్రటరీ భయ్యాజీ జోషి అన్నారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే మందిర నిర్మాణం ప్రారంభించాలన్నారు. ట్రిపుల్ తలాక్ అంశంపై ఆర్డినెన్స్ తీసుకొచ్చినట్లుగానే మందిర నిర్మాణం కోసం ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకురావాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పు తర్వాత రామమందిర నిర్మాణంపై ప్రభుత్వం చర్యలు ప్రారంభిస్తుందని ప్రధాని మోదీ ఓ టీవీ ఇంటర్వ్యూలో వ్యాఖ్యానించడం పట్ల భయ్యాజీ పైవిధంగా స్పందించారు.

ప్యాసింజర్ రైళ్ల నిర్వహణ ప్రైవేటుకు!

న్యూఢిల్లీ: ప్యాసింజర్, సరుకు రవాణా రైళ్ల నిర్వహణ బాధ్యతను ప్రైవేటు వారికి ఇవ్వాలని రైల్వే శాఖ యోచిస్తున్నట్లు రైల్వే బోర్డుకు చెందిన సీనియర్ అధికారి గిరీశ్ పిళ్లై చెప్పారు. ఈ విషయంపై సీనియర్ అధికారులు చర్చిస్తున్నామన్నారు. 'ప్రపంచవ్యాప్తంగా రైల్వే నిర్వహణలో మార్పులొచ్చాయి. భారత్‌లోనూ ఈ మార్పులకు సమయం ఆసన్నమైంది. ప్యాసింజర్ రైళ్ల నిర్వహణ బాధ్యతను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించే విషయంపై చర్చిస్తున్నాం' అని అన్నారు. చార్జీల నిర్ణయం, టిక్కెట్ల నిర్వాహణ వంటి వాటి అనుమతించవచ్చా లేదా అన్న విషయంపై సీనియర్ అధికారులు చర్చిస్తున్నట్లు తెలిపారు. ప్యాసింజర్, సరుకు రవాణా నిర్వహణను విడివిడిగా చూడాల్సిన అవసరమొస్తుందని ఆయన వ్యాఖ్యానించారు.

బెంగళూరు సెంట్రల్ నుంచి ప్రకాశ్‌రాజ్



శివాజీనగర(కర్ణాటక): లోక్‌సభ ఎన్నికల్లో బెంగళూరు సెంట్రల్ నుంచి స్వతంత్ర అభ్యర్థిగా బరిలో దిగనున్నట్లు ప్రముఖ నటుడు ప్రకాశ్‌రాజ్ ప్రకటించారు. ప్రస్తుతమున్న ఏ పార్టీలోనూ నిజాయితీ లేదని, అందువల్ల ఏ పార్టీలోనూ చేరబోనన్నారు. బెంగళూరులోని మార్గోస్ ఆస్పత్రిలో జన్మించానని, దామరాజపేట, శాంతినగరలలో కొన్నాళ్లు నివాసం ఉన్నానని చెప్పారు. 'జస్ట్ ఆస్కింగ్' ద్వారా తాను అడిగిన ఏ ప్రశ్నకూ ప్రభుత్వం నుంచి సమాధానం రాలేదన్నారు. పార్లమెంట్‌లోకి అడుగు పెట్టిన నేతలు...ప్రజా సమస్యలపై గళం విప్పకుండా ఎవరో ఒకరి చెప్పుచేతల్లో ఉండిపోతున్నారని విమర్శించారు. త్వరలో ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేస్తానన్నారు.

ఢిల్లీ గ్యాస్ చాంబర్‌లా ఉంది: సుప్రీంకోర్టు



కాలుష్యంగా మారిన ఢిల్లీ ఎయిర్‌పోర్టు

న్యూఢిల్లీ: 'ఢిల్లీలో నివసించడమే పడమే బెటర్. నేనిక్కడ సెటిల్ కావాలనుకోవడం లేదు. కాలుష్యంతో ఢిల్లీ ఓ గ్యాస్ చాంబర్‌లా ఉంది.' ఢిల్లీలో కాలుష్య సమస్యకు సంబంధించిన ఒక కేసు విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ఈ వ్యాఖ్య చేసింది. కాలుష్య నియంత్రణకు, ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని జస్టిస్ అరుణ్ మిశ్రా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉదయం, సాయంత్రాల్లో తీవ్రంగా ట్రాఫిక్ జామ్‌లు కాలుష్యం, ట్రాఫిక్ ఉంటోందన్నారు. ట్రాఫిక్‌పై కొత్త జడ్జీల ప్రమాణ స్వీకారానికి కొద్దిలో మిస్ అయ్యే వాడిననా. ఈ సమస్యలు ప్రజల జీవించే హక్కును కాలరాస్తున్నాయని జస్టిస్ దీపక్ గుప్తా సభ్యుడిగా ఉన్న బెంచ్ వ్యాఖ్యానించింది.

కొలంబియాలో ఉగ్రదాడి

బొగోటా: కొలంబియాలో ఉగ్రవాదులు రెచ్చిపోయారు. బొగొటాలోని పోలీసు క్యాడెట్ శిక్షణ అకాడమీ వద్ద గురువారం ఉగ్రవాదులు జరిపిన కారు బాంబు దాడిలో కనీసం 21 మంది మృతిచెందగా 68 మంది తీవ్రంగా గాయపడ్డారు. సుమారు 80 కిలోల పేలుడు పదార్థాలను ఉగ్రవాదులు ఓ వాహనంలో అమర్చి ఈ దాడికి పాల్పడినట్లు కొలంబియా రక్షణ శాఖ వెల్లడించింది. కొలంబియా దేశ చరిత్రలో గత 16 ఏళ్లలో ఎన్నడూ ఇలాంటి దుర్ఘటన జరగలేదని అధికారులు చెబుతున్నారు. ఈ దాడికి బాధ్యులమంటూ ఇప్పటివరకూ ఏ ఉగ్రవాద సంస్థ ప్రకటించుకోలేదు.

36 రఫేల్ జెట్స్‌నే ఎందుకు కొన్నారు?



సాక్షి, న్యూఢిల్లీ: కేంద్ర ప్రభుత్వం దేశ భద్రత విషయంలో రాజీపడిందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ హోంమంత్రి చిదంబరం విమర్శించారు. అందుకే యూపీఏ ప్రభుత్వ హయాంలో ఫ్రాన్స్‌తో కుదుర్చుకున్న 126 రఫేల్ ఫైటర్ జెట్ల కొనుగోలు ఒప్పందాన్ని రద్దుచేసి, 36 యుద్ధ విమానాలను కొనుగోలు చేస్తోందని ఆరోపించారు. భారత వాయుసేన(ఐఏఎఫ్) అవసరాలు విస్మరించి కేవలం 36 ఫైటర్ జెట్లనే ఎందుకు కొనాల్సి వచ్చిందని కేంద్రాన్ని ప్రశ్నించారు. సుప్రీం తీర్పును బూచీగా చూపుతూ రఫేల్ వ్యవహారం నుంచి తప్పించుకోవాలని బీజేపీ భావిస్తోందని విమర్శించారు. అయితే 'ది హిందూ' పత్రిక కథనం ప్రకారం ఎన్డీఏ ప్రభుత్వం కుదుర్చుకున్న ఒప్పందం వల్ల ఒక్కో రఫేల్ ఫైటర్‌జెట్ కొనుగోలుకు యూపీఏ కంటే 41.42 శాతం అధికంగా చెల్లిస్తున్నామన్నారు. రఫేల్ కొనుగోలు ప్రక్రియలో ప్రతీ దశలో తీసుకున్న నిర్ణయాలను బృందంలోని నలుగురు ప్రభుత్వ అధికారులు సమర్థిస్తే, ముగ్గురు అధికారులు వ్యతిరేకించారని పేర్కొన్నారు.

కాంగ్రెస్‌తో పొత్తు ఉండదు: ఆప్

న్యూఢిల్లీ: రానున్న లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకోబోవడం లేదని ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్) శుక్రవారం తేల్చిచెప్పింది. ఢిల్లీ, హరియాణా, పంజాబ్‌ల్లో లోక్‌సభ బరిలో సొంతంగా అభ్యర్థులను నిలబెట్టనున్నామని తెలిపింది. అనేకా పొత్తును వ్యతిరేకిస్తున్న ఢిల్లీ పీసీసీ చీఫ్ షీలా దీక్షిత్, పంజాబ్ సీఎం అమరీందర్ సింగ్‌లు ఇటీవల చేసిన వ్యాఖ్యలకు స్పందనగానే ఈ నిర్ణయం ప్రకటించినట్లు ఆప్ సీనియర్ నేత గోపాల్ రాయ్ వెల్లడించారు. 'దేశ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని కాంగ్రెస్ అనే విషాన్ని స్వీకరించేందుకు సిద్ధమయ్యాం. కాంగ్రెస్ నేతల వ్యాఖ్యలతో.. వారికెంత అహంకారముందో మనిగిపోతున్నారని తెలుస్తోంది. అందుకే ఒంటరిగానే 3 రాష్ట్రాల్లో పోటీ చేస్తున్నాం' అని అన్నారు. 'కాంగ్రెస్ జాతీయ పార్టీ.. ఆప్ లాంటి చిన్న పార్టీతో మాకు పొత్తు ఏంటి?' అని షీలా, పంజాబ్‌లో 'ఆప్‌కు బలమే లేదు' అని అమరీందర్ వ్యాఖ్యానించడం తెల్సిందే.

నేడే విపక్ష మహా ప్రదర్శన

- కోల్‌కతాలో మమతా బెనర్జీ నేతృత్వంలో మెగా ర్యాలీ
- హాజరుకానున్న 20 ఎన్డీఏయేతర పార్టీలు, లక్షల్లో తృణమూల్ కార్యకర్తలు
- పాల్గొననున్న అఖిలేశ్, దేవెగౌడ, కుమారస్వామి, స్టాలిన్, కేజ్రీవాల్ తదితరులు
- బీజేడీ, వామపక్షాలు దూరం



కోల్‌కతాలో సీఎం మమతతో సమావేశమైన డీఎంకే నేత స్టాలిన్, ఎస్పీ చీఫ్ అఖిలేశ్

కోల్‌కతా: రాబోయే సార్వత్రిక ఎన్నికలకు ముందు ఎన్డీఏయేతర పక్షాలను సంఘటితపరచడమే లక్ష్యంగా తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆధ్వర్యంలో జరిగే విపక్షాల మెగా ర్యాలీకి ఏర్పాట్లు పూర్తయ్యాయి. కోల్‌కతాలోని బ్రిగేడ్ పరేడ్ మైదానంలో 'ఐక్య విపక్ష ర్యాలీ' పేరిట శనివారం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి బీజేపీయేతర ప్రాంతీయ, జాతీయ పార్టీలకు ఆహ్వానాలు అందాయి. కొన్ని పార్టీల అధినేతలే స్వయంగా ఈ ర్యాలీకి హాజరవుతోంటే, మరికొన్ని పార్టీలు తమ ప్రతినిధులను పంపుతున్నాయి. యూపీ మాజీ ముఖ్యమంత్రి అఖిలేష్ యాదవ్(ఎస్పీ), స్టాలిన్(డీఎంకే), కుమార స్వామి, దేవెగౌడ(జేడీఎస్), కేజ్రీవాల్(ఆప్) ఫరూక్ అబ్దుల్లా, ఒమర్ అబ్దుల్లా(ఎన్సీ), శరద్‌పవార్(ఎన్సీపీ), చంద్రబాబు(టీడీపీ), తేజస్వి యాదవ్(ఆర్జేడీ), మాజీ కేంద్ర మంత్రులు యశ్వంత్ సిన్హా, అరుణ్‌శౌరి, బీజేపీ అసంతృప్త నేత శత్రుఘ్న సిన్హా, పటీదార్ ఉద్యమ నేత హార్దిక్ పటేల్, దళితనేత జిగ్నేశ్ మేవానిసహా 20 పార్టీల నేతలు హాజరవుతున్నారు. కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్, యూపీఏ చైర్‌పర్సన్ సోనియా, బీఎస్పీ అధ్యక్షురాలు మాయావతి గైర్హాజరవుతున్నారు. కాంగ్రెస్ తరపున సీనియర్ నాయకులు ఖర్గే, బీఎస్పీ తరపున సతీశ్ మిశ్రా ఈ ర్యాలీలో పాల్గొంటున్నారు. బీజేపీ, కాంగ్రెస్‌కు సమదూరం పాటిస్తున్న టీఆర్ఎస్, బిజూ జనతా దళ్(బీజేడీ) నుంచి ఎవరూ హాజరుకావడం లేదు. వామపక్ష పార్టీలు ర్యాలీలో పాల్గొనవద్దని నిర్ణయించుకున్నాయి. కాగా, కోల్‌కతా ర్యాలీని బీజేపీ ఎగతాళి చేసింది. విపక్ష కూటమి తొలుత ప్రధాని అభ్యర్థిని నిర్ణయించుకోవాలని, ఆ తరువాతే ప్రధాని నరేంద్ర మోదీని గద్దె దించడం గురించి ఆలోచించాలని హితవు పలికింది.

లక్షలాదిగా వస్తున్న టీఎంసీ కార్యకర్తలు

కోల్‌కతా విపక్ష ర్యాలీకి తృణమూల్ కార్యకర్తలు లక్షల్లో తరలివస్తున్నారు. బహిరంగ సభలకు సంబంధించి పాత రికార్డులను బద్దలుకొట్టేందుకు ఆ పార్టీ ఏ ఒక్క అవకాశాన్నీ వదులుకోవడం లేదు. శుక్రవారం నాటికే రాష్ట్రం నలుమూలల నుంచి రైలు, రోడ్డు, జల మార్గాల ద్వారా సుమారు 5 లక్షల మంది కోల్‌కతాకు చేరుకున్నట్లు తృణమూల్ వర్గాలు తెలిపాయి. తమ ప్రాంతాల నుంచి వస్తున్న కార్యకర్తలకు భోజనం, వసతి ఇతర సౌకర్యాలను పార్టీ నాయకులే ఏర్పాటుచేస్తున్నారు. ర్యాలీకి అట్టహాసంగా ఏర్పాట్లు చేశారు. సభాస్థలిలో మొత్తం ఐదు పెద్ద వేదికలను సిద్ధం చేశారు. 3000 మంది వలంటీర్లను నియమించారు. సభా ప్రాంగణంలో రెండ్రోజుల ముందే ఎల్ఈడీ లైట్లు, బారికేడ్లు, తోరణాలు పెద్ద సంఖ్యలో అమర్చారు.

మమతా బెనర్జీ బలం చాటేందుకేనా?

లోక్‌సభ ఎన్నికల తరువాత ఢిల్లీ రాజకీయాల్లో మమతా బెనర్జీని తిరుగులేని నాయకురాలిగా చూపేందుకు ఈ ర్యాలీని ఒక వేదికగా ఉపయోగించుకోవాలని తృణమూల్ కాంగ్రెస్ యోచిస్తోంది. 'దేశంలోని ప్రముఖ విపక్ష నాయకుల్లో మమతా బెనర్జీ కూడా ఒకరనేది కాదనలేని సత్యం. బీజేపీ వ్యతిరేక పోరులో ఇతర పార్టీలను ఆమె కలుపుకుపోగలరు. కేంద్ర మంత్రిగా, ముఖ్యమంత్రిగా పనిచేసిన అనుభవం ఆమెకు ఉంది. ఇక తుది నిర్ణయం తీసుకోవాల్సింది ప్రజలే' అని తృణమూల్ సీనియర్ నాయకుడొకరు వ్యాఖ్యానించారు. కేంద్రంలో తదుపరి ప్రభుత్వం ఆమె నేతృత్వంలోనే ఏర్పడాలని ర్యాలీ ప్రచార సమయంలో ఆ పార్టీ నాయకులు ఆకాంక్షించారు. కోల్‌కతాలో విపక్షాల భారీ ర్యాలీకి కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ మద్దతు ప్రకటిస్తూ మమతా బెనర్జీకి లేఖ రాశారు. 'విపక్షాల ఐక్యతా ప్రదర్శన ర్యాలీ విషయంలో మమతా దీదీకి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నా. దీని ద్వారా మనం ఐక్యభారతానికి సంబంధించి గట్టి సందేశం ఇస్తామని ఆశిస్తున్నాను' అని రాహుల్ పేర్కొన్నారు.

51 మంది మహిళలు దర్శించుకున్నారు

శబరిమల అయ్యప్ప దర్శనంపై సుప్రీంకోర్టుకు తెలిపిన కేరళ ప్రభుత్వం



న్యూఢిల్లీ/తిరువనంతపురం: రుతుస్రావ వయసులో ఉన్న 51 మంది మహిళలు ఇప్పటివరకూ శబరిమలలోని అయ్యప్పస్వామిని దర్శించుకున్నట్లు కేరళ ప్రభుత్వం సుప్రీంకోర్టుకు తెలిపింది. కేరళ ప్రభుత్వం శుక్రవారం సుప్రీంకోర్టు ధర్మాసనానికి అఫిడవిట్‌ను సమర్పించింది. కేరళ ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది హన్సరియా వాదిస్తూ.. స్వామివారి దర్శనం కోసం రుతుస్రావ వయసులో ఉన్న 7,564 మంది మహిళలు దరఖాస్తు చేసుకోగా, 51 మంది దర్శనం చేసుకున్నారన్నారు.

తప్పులతడకగా అఫిడవిట్..

కేరళ ప్రభుత్వం సుప్రీంకోర్టులో సమర్పించిన అఫిడవిట్‌లో అయ్యప్పను దర్శించుకున్న మహిళల ఆధార్, టెలిఫోన్ నంబర్లను బహిర్గతం చేయడంతో ఒక్కసారిగా కలకలం చెలరేగింది. తమిళనాడుకు చెందిన పరంజ్యోతి(47) అనే పురుషుడి పేరును కేరళ ప్రభుత్వం అఫిడవిట్‌లో చేర్చినట్లు బయటపడింది. అలాగే అఫిడవిట్‌లో పేర్కొన్న కళావతి మనోహర్ వయస్సు 52 సంవత్సరాలనీ, 43 ఏళ్లు కాదని ఆమె కొడుకు చెప్పారు.

ఆ మహిళలకు రక్షణ కల్పించండి..

అయ్యప్పస్వామిని దర్శించుకున్న బిందు(42), కనకదుర్గ(44)లకు భద్రత కల్పించాలని కేరళ పోలీసులను సుప్రీంకోర్టు ఆదేశించింది. బిందు, కనకదుర్గల భద్రత మినహా ఈ రిట్ పిటిషన్‌లో తాము ఇతర అంశాల జోలికి వెళ్లడం లేదని ధర్మాసనం స్పష్టం చేసింది. దీంతో కేరళ ప్రభుత్వ న్యాయవాది స్పందిస్తూ బిందు ఇంటివద్ద నలుగురు అధికారులు, అత్త చేతిలో దాడికి గురై ఆసుపత్రిలో ఉన్న కనకదుర్గకు 19 మందితో రక్షణ కల్పిస్తున్నట్లు కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. బిందు కోజికోడ్‌లోని ఓ కళాశాలలో లెక్చరర్‌గా, కనకదుర్గ పౌరసరఫరాల విభాగంలో ఉద్యోగిగా పనిచేస్తున్నారు.

సుప్రీం జడ్జీలుగా దినేశ్, ఖన్నా ప్రమాణం



జస్టిస్ దినేశ్ జస్టిస్ సంజీవ్

న్యూఢిల్లీ: జస్టిస్ దినేశ్ మహేశ్వరి, జస్టిస్ సంజీవ్ ఖన్నా సుప్రీంకోర్టు న్యాయమూర్తులుగా శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ రంజన్ గొగోయ్ సమక్షంలో వారు సుప్రీంకోర్టులోని కోర్టు నంబర్ వన్‌లో బాధ్యతలు స్వీకరించారు. సుప్రీంకోర్టులో ఉండాల్సిన మొత్తం న్యాయమూర్తుల సంఖ్య 31 కాగా, ప్రస్తుతం ఉన్న జడ్జీల సంఖ్య 28కి చేరింది. గతంలో జస్టిస్ మహేశ్వరి కర్ణాటక హైకోర్టుకు, జస్టిస్ ఖన్నా ఢిల్లీ హైకోర్టుకు ప్రధాన జడ్జీలుగా ఉన్నారు.

జస్టిస్ దినేశ్ మహేశ్వరి


రాజస్తాన్‌లో 1958లో జన్మించిన దినేశ్ మహేశ్వరి 1980లో జోథ్‌పూర్ వర్సిటీ నుంచి లా డిగ్రీ పొందారు. 1981లో లాయర్‌గాపేరు నమోదు చేయించుకున్నారు. 2004లో రాజస్తాన్ హైకోర్టు జడ్జీగా నియమితులయ్యారు. 2014లో అలహాబాద్ హైకోర్టుకు బదిలీ అయ్యారు. 2016లో మేఘాలయ హైకోర్టు సీజేగా పదోన్నతి పొందారు. 2018 నుంచి కర్ణాటక హైకోర్టు సీజేగా ఉన్నారు. పౌర, రాజ్యాంగ అంశాలకు సంబంధించిన కేసులను ఆయన ఎక్కువగా విచారించారు. ప్రతీకారం తీర్చుకునేందుకు, అధికారుల ధైర్యాన్ని దెబ్బతీసేందుకు ప్రజాప్రయోజన వ్యాజ్యం (పిల్) దుర్వినియోగం చేయడం తగదని 2018లో ఓ కేసు విచారణ సందర్భంగా వ్యాఖ్యానించారు.

జస్టిస్ సంజీవ్ ఖన్నా

జస్టిస్ సంజీవ్ ఖన్నా 1960లో ఢిల్లీలో జన్మించారు. ఢిల్లీ వర్సిటీ నుంచి లా డిగ్రీ అందుకున్న ఆయన 1983లో బార్ కౌన్సిల్‌లో పేరు నమోదు చేయించుకున్నారు. 2005లో ఢిల్లీ హైకోర్టులో అదనపు జడ్జీగా, అనంతరం 2006లో శాశ్వత న్యాయమూర్తిగా నియమితులయ్యారు. జస్టిస్ డీవై చంద్రచూడ్ తర్వాత సుప్రీంకోర్టులో అత్యంత సీనియర్ న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ ఖన్నా తదుపరి సీజేఐ అయ్యే అవకాశాలున్నాయి. ఈయనకు భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. జస్టిస్ ఖన్నా లాయర్‌గా ఉన్న సమయంలో వినియోగదారుల పరిరక్షణ చట్టం–1986కు సంబంధించి వైద్యంలో నిర్లక్ష్యం, కంపెనీ చట్టాలపై పలు కేసులను వాదించారు. అదేవిధంగా, ఢిల్లీ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ తీరును తీవ్రంగా తప్పుపట్టిన ఢిల్లీ హైకోర్టు ధర్మాసనంలో జస్టిస్ ఖన్నా కూడా ఉన్నారు. అప్పటి ఢిల్లీ ప్రభుత్వాన్ని కూడా తీవ్రంగా ఎండగట్టిన ఈ ధర్మాసనానికి అప్పటి ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, మాజీ సీజేఐ జస్టిస్ దీపక్ మిశ్రా నేతృత్వం వహించడం విశేషం.

స్పీకర్ విదేశీ పర్యటనకు ట్రంప్ చెక్

- మిలటరీ విమానం ఇచ్చేందుకు నిరాకరణ
- షట్‌డౌన్ ముగియగానే అనుమతిస్తానని వ్యాఖ్య



వాషింగ్టన్: అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ డెమొక్రటిక్ పార్టీ నేత, ప్రతినిధుల సభ స్పీకర్ నాన్సీ పెలోసీకి షాకిచ్చారు. అమెరికా–మెక్సికో సరిహద్దు గోడకు నిధుల్ని అడ్డుకుంటున్నందుకు ప్రతీకారంగా ఆమె బ్రస్సెల్స్, ఈజిప్టు, అఫ్గానిస్తాన్ పర్యటనకు మిలటరీ విమానాన్ని ఇచ్చేందుకు సర్వసైన్యాధ్యక్షుడి హోదాలో నిరాకరించారు. ఈ మేరకు ట్రంప్ ఆమెకు లేఖ రాశారు. 'షట్‌డౌన్ కారణంగా మీ విదేశీ పర్యటన వాయిదా పడింది. షట్‌డౌన్ ముగిశాక పర్యటనను రీషెడ్యూల్ చేస్తాం. కానీ మీరు ఈ పర్యటనకు ప్రైవేటుగా వెళ్లాలని అనుకుంటే నిరభ్యంతరంగా వెళ్లొచ్చు. అమెరికాకు చెందిన 8 లక్షల మందికి పైగా గొప్ప ఉద్యోగులకు 27 రోజులుగా వేతనాలు అందడం లేదన్న విషయాన్ని మీరు ఒప్పుకుంటారనే అనుకుంటున్నా. మన సరిహద్దుకు అత్యవసరంగా కావాల్సిన భద్రత, నిధుల విషయంలో మిమ్మల్ని త్వరలోనే కలుసుకుంటానని ఆశిస్తున్నా' అని ట్రంప్ లేఖలో తెలిపారు. మరోవైపు, షట్‌డౌన్ నేపథ్యంలో స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో ఐదురోజులపాటు జరిగే ప్రపంచ ఆర్థిక వేదిక(డబ్ల్యూఈఎఫ్) సదస్సుకు అమెరికా ప్రతినిధుల బృందం పర్యటనను ట్రంప్ రద్దుచేశారు.

ఈసారి 'రైతన్న' బడ్జెటే!



సాక్షి ప్రతినిధి, న్యూఢిల్లీ: సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ రైతాంగ సంక్షోభాన్ని పరిష్కరించేందుకు కేంద్రం కసరత్తు చేస్తోంది. రాబోయే సాధారణ బడ్జెట్‌లో రైతులకు భారీగా తాయిలాలు ప్రకటించాలని యోచిస్తోంది. ఫిబ్రవరి 1న ఆర్థిక మంత్రి జైట్లీ ప్రవేశపెట్టబోయేది మధ్యంతర బడ్జెటే అయినా చిన్న, సన్నకారు రైతుల్ని ఆకర్షించే నిర్ణయాలు తీసుకునే చాన్సుందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ప్రభుత్వం యోచిస్తున్న చర్యల్లో..పంట సాగుకు ముందే నగదు రూపంలో రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ, రూ.3 లక్షల వరకు వడ్డీ రహిత రుణాలు మంజూరు చేయడం లాంటివి ఉన్నట్లు తెలుస్తోంది. పంటల దిగుబడులు పెరిగినా ధరలు తగ్గకుండా ఉండేందుకు స్వామినాథన్ కమిటీ సిఫార్సులను పరిగణనలోకి తీసుకునే వీలుంది. దేశవ్యాప్తంగా నెలకొన్న వ్యవసాయ సంక్షోభ నివారణకు ఇటీవల బీజేపీ జాతీయ మండలి తీర్మానం ఆమోదించిన సంగతి తెలిసిందే. ఈ నాలుగున్నరేళ్లలో మోదీ ప్రభుత్వం రైతులకు చేసిన దాని పట్ల బీజేపీ వర్గాలే సంతృప్తిగా లేనట్లు సమాచారం. ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, రాజస్తాన్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమిపాలైన నేపథ్యంలో లోక్‌సభ ఎన్నికల్లో ప్రయోజనం పొందాలంటే వ్యవసాయ రంగానికి ప్యాకేజీ ప్రకటించాలని బీజేపీపై ఒత్తిళ్లు అధికమైనట్లు ఆ పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఎన్నికల ఏడాది ప్రకటించే బడ్జెట్ సంప్రదాయాల్ని తోసిరాజని, వ్యవసాయ రంగ సవాళ్లను పరిష్కరించడంపై దృష్టిపెట్టామని జైట్లీ ఇటీవల అన్నారు. రైతులకు భారీ పథకం ప్రవేశపెట్టేందుకు కేంద్రం ప్రణాళికలు సిద్ధం చేస్తోందని బీజేపీ రైతు విభాగం అధ్యక్షుడు వీరేంద్ర సింగ్ చెప్పారు.

ప్రభుత్వ ప్రణాళికల్లో కొన్ని

1. రైతులకు నేరుగా నగదు రూపంలో ఇన్‌పుట్ సబ్సిడీ
2. రూ.3 లక్షల వరకు వడ్డీ రహిత రుణాలు
3. స్వామినాథన్ కమిటీ సిఫార్సుల అమలు

'గగన్‌యాన్'తో చైనా సరసన

- 2022 కల్లా మానవ సహిత అంతరిక్ష యాత్ర
- ఇస్రో చైర్మన్ కె.శివన్



న్యూఢిల్లీ: ప్రస్తుతం అంతరిక్ష పరిశోధనల్లో చైనాతో పోటీ పడుతున్నప్పటికీ గగన్‌యాన్ విజయవంతమైతే అంతరిక్ష పరిశోధనల్లో పొరుగుదేశంతో భారత్ సమాన స్థాయి పొందుతుందని భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ చైర్మన్ కె.శివన్ శుక్రవారం వెల్లడించారు. చైనా ప్రయోగించిన చాంగ్–4 చంద్రుడి ఆవలివైపు ఈ నెలలో దిగి పరిశోధనలు ప్రారంభించిందని, భారత్‌కూడా చంద్రయాన్–2 ద్వారా చంద్రుడి ఆవలివైపు పరిశోధనలకు పూనుకుందని ఆయన తెలిపారు. అంతరిక్ష పరిశోధనల్లో ప్రస్తుతానికి భారత్ చైనాతో పోటీ పడుతున్నప్పటికీ, 2022 తరువాత భారత్ కూడా చైనాకు దీటుగా నిలుస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అంతరిక్ష రంగంలో ఈ రెండు దేశాలు కీలకమైనవి, భారత్ ఉపగ్రహాలను ప్రయోగించడం ద్వారా తన పొరుగుదేశాలకు సాంకేతికతను కానుకగా ఇచ్చిందని, అదే సమయంలో చైనా కూడా పాకిస్తాన్, శ్రీలంకలకు తన సాంకేతికతను అందజేస్తోందని ఆయన వివరించారు. 2017లో భారత్ ప్రయోగించిన ఉపగ్రహ సేవల ద్వారా నేపాల్‌లో చాలాచోట్ల ప్రజలు తొలిసారి టీవీ కార్యక్రమాలు వీక్షించగలిగారని ఆయన అన్నారు. భారత్ స్వయంగా అభివృద్ధి చేసిన నావిగేషన్, జీపీఎస్ వ్యవస్థపై అడిగిన ప్రశ్నకు 'సైనిక దళాలు ఇప్పటికే సొంత నావిగేషన్, జీపీఎస్ వ్యవస్థను ఉపయోగిస్తున్నాయని' శివన్ సమాధానమిచ్చారు.

'గగన్‌యాన్'లో పైలెట్లకే అవకాశం

భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ప్రాజెక్టులో భాగమైన గగన్‌యాన్‌లో వ్యోమగాములుగా పైలెట్లు ఉండే అవకాశమే ఎక్కువగా ఉందని ఇస్రో వెల్లడించింది. మానవ సహిత అంతరిక్ష యాత్రకోసం వ్యోమగాముల ఎంపికలో ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ కీలకపాత్ర పోషించే అవకాశం ఉందని ఇస్రో చైర్మన్ శివన్ తెలిపారు. ఈ పరిశోధనలో రక్షణ పరిశోధన శాఖ పాత్ర కీలకమని మరో శాస్త్రవేత్త అన్నారు. మానవరహిత గగన్‌యాన్ మిషన్‌ను 2020 డిసెంబర్ నాటికి, మానవ సహితంగా 2021 డిసెంబర్‌కి పూర్తి చేయడమే తమ లక్ష్యమని శివన్ తెలిపారు.

మైనింగ్ కేసులో ఈడీ సమన్లు

జాబితాలో ఐఏఎస్ అధికారిణి చంద్రకళ



న్యూఢిల్లీ: యూపీ అక్రమ మైనింగ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) విచారణను ముమ్మరం చేసింది. ఈ కేసుకు సంబంధించి తెలంగాణ ఐఏఎస్ అధికారిణి బి.చంద్రకళ, సమాజ్‌వాదీ పార్టీ(ఎస్పీ) ఎమ్మెల్సీ రమేశ్ కుమార్ మిశ్రాతో పాటు మరో ఇద్దరికి సమన్లు జారీచేసింది. ఈడీ విచారణాధికారి ఎదుట జనవరి 24, 28న హాజరు కావాలని చంద్రకళ, రమేశ్ మిశ్రాలను ఆదేశించింది. మిగిలిన ఇద్దరు అధికారులకు వచ్చేవారం సమన్లు జారీ చేస్తామని పేర్కొంది. 2012–16 మధ్య కాలంలో యూపీలోని హామీర్పూర్ జిల్లాలో అక్రమ మైనింగ్ జరిగినట్లు సీబీఐ కేసు నమోదుచేసింది. అప్పట్లో యూపీ సీఎంగా ఉన్న అఖిలేశ్ యాదవ్ తన వద్ద గనుల శాఖను అట్టిపెట్టుకున్నారనీ, అనుమతుల జారీలో నిబంధనలు ఉల్లంఘించారని సీబీఐ ఆరోపించింది. తాజాగా సీబీఐ ఎఫ్ఐఆర్ ఆధారంగా అక్రమ నగదు చెలామణి చట్టం(పీఎంఎల్ఏ) కింద ఈడీ క్రిమినల్ కేసు నమోదుచేసింది. మైనింగ్ అనుమతుల జారీకి నిందితులు అందుకున్న అవినీతి సొమ్ము హవాలా మార్గాల ద్వారా వచ్చిందా? అనే కోణంలో ఈడీ దర్యాప్తు చేస్తోందని అధికారిక వర్గాలు తెలిపాయి. విచారణలో భాగంగా నిందితుల స్థిర, చరాస్తులను జప్తు చేసే విషయాన్ని పరిశీలిస్తున్నట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి.

అమెరికాలో భారతీయుడికి కీలక పదవి



వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు ట్రంప్ యంత్రాంగంలో మరో భారత సంతతి అమెరికన్‌కు కీలక పదవి లభించనుంది. ప్రముఖ ఆర్థికరంగ నిపుణుడు ప్రేమ్ పరమేశ్వరన్(50) 'ఏషియన్–అమెరికన్స్, పసిఫిక్ ఐలాండర్స్ అడ్వైజరీ కమిషన్'లో సభ్యుడిగా నియమించేందుకు ట్రంప్ అంగీకరించినట్లు అధ్యక్ష భవనం వైట్‌హౌస్ తెలిపింది. న్యూయార్క్‌లో స్థిరపడ్డ పరమేశ్వరన్ ప్రస్తుతం ఈరోస్ ఇంటర్నేషనల్ సంస్థ ఉత్తర అమెరికా విభాగం అధ్యక్షుడిగా, గ్రూప్ సీఎఫ్‌వోగా పనిచేస్తున్నారు. ఇండో–అమెరికన్లతో పాటు అగ్రరాజ్యంలో స్థిరపడ్డ పసిఫిక్ ద్వీపవాసుల ఆరోగ్యం, విద్య, ఆర్థిక వృద్ధిని మెరుగుపర్చేందుకు అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా ఈ సలహా కమిషన్‌ను తొలుత ఏర్పాటుచేశారు. ఇందులో వాణిజ్యం, ఆరోగ్యం, విశ్వవిద్యాలయాలు, ఎన్జీవోలు సహా వేర్వేరు రంగాలకు చెందిన నిపుణులు సభ్యులుగా ఉంటారు.

రిసార్టుకు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు

సీఎల్పీ భేటీ తర్వాత తరలింపు

- బీజేపీ ప్రలోభాల నుంచి తప్పించుకునేందుకే..
- నేడు బెంగళూరుకు బీజేపీ ఎమ్మెల్యేలు



సాక్షి బెంగళూరు: కర్ణాటక కాంగ్రెస్‌లో మరోసారి రిసార్టు రాజకీయాలకు తెరలేచింది. 'ఆపరేషన్ కమల' వార్తల నేపథ్యంలో బీజేపీ ప్రలోభాల నుంచి తప్పించుకునేందుకు శుక్రవారం తమ ఎమ్మెల్యేల్ని బెంగళూరు దగ్గర్లోని ఈగల్‌టన్ రిసార్టుకు తరలించింది. గత మేలో అసెంబ్లీ ఎన్నికలయ్యాక తమ సభ్యుల్ని కాపాడుకునేందుకు కాంగ్రెస్ ఇదే రిసార్టులో ఉంచింది. తాజాగా శుక్రవారం బెంగళూరులో సీఎల్పీ భేటీ ముగిసిన వెంటనే విధానసౌధ నుంచి రెండు బస్సుల్లో వారిని మళ్లీ అదే రిసార్టుకు తరలించింది. ఎమ్మెల్యేలు రిసార్టులో ఉన్నంత కాలం రాష్ట్రంలో నెలకొన్న కరవు పరిస్థితి, లోక్‌సభ ఎన్నికల సన్నద్ధతపై చర్చిస్తారని కాంగ్రెస్ పక్ష నేత సిద్దరామయ్య తెలిపారు. కాంగ్రెస్–జేడీఎస్ సంకీర్ణ ప్రభుత్వం నేడో రేపో కూలిపోతుందని వస్తున్న వార్తల్లో నిజం లేదన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో తక్కువ సీట్లు వస్తాయేమోనన్న భయంతోనే మోదీ, అమిత్ షా కర్ణాటక ప్రభుత్వాన్ని అస్థిరపరచేందుకు కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్–జేడీఎస్‌ల ఎమ్మెల్యేలంతా ప్రభుత్వానికి మద్దతుగా ఉన్నారని పునరుద్ఘాటించారు. తమ ఎమ్మెల్యేలకు రూ.50 కోట్ల నుంచి రూ .70 కోట్లు ఇచ్చేందుకు బీజేపీ నేతలు సిద్ధమయ్యారని ఆరోపించారు. తమ ఎమ్మెల్యేలను కొనుగోలు చేసేందుకు అంత డబ్బు ఎక్కడి నుంచి వస్తోందని ముఖ్యమంత్రి హెచ్‌డీ కుమారస్వామి కోల్‌కతాలో ప్రధాని మోదీని ప్రశ్నించారు. మరోవైపు, వారం రోజులుగా గురుగ్రామ్‌లోని రిసార్టులో ఉన్న బీజేపీ ఎమ్మెల్యేలు శనివారం బెంగళూరు రానున్నారు.

సీఎల్పీ భేటీకి నలుగురు డుమ్మా..

కాంగ్రెస్–జేడీఎస్ సంకీర్ణ ప్రభుత్వంలో లుకలుకలు మరోసారి బయటపడ్డాయి. తమ ఎమ్మెల్యేలు తమ వద్దే ఉన్నారని చెప్పేందుకు కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన సీఎల్పీ సమావేశానికి నలుగురు సభ్యులు రాలేదు. 80 మంది ఎమ్మెల్యేల్లో 76 మంది వచ్చారు. నలుగురు ఎమ్మెల్యేల్లో ఇద్దరు వ్యక్తిగత కారణాల రీత్యా సమావేశానికి హాజరు కాలేకపోతున్నట్లు ముందస్తుగానే పార్టీ పెద్దలకు సమాచారమిచ్చారు. అనారోగ్య కారణాలతో గైర్హాజరవుతున్నట్లు చించోలి ఎమ్మెల్యే ఉమేశ్‌జాధవ్..సీఎల్పీ నాయకుడు సిద్దరామయ్యకు ఫ్యాక్స్ చేశారు. కోర్టు పని వల్ల సీఎల్పీ భేటీకి హాజరు కాలేకపోతున్నట్లు బళ్లారి(గ్రామీణ) ఎమ్మెల్యే నాగేంద్ర.. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి కేసీ వేణుగోపాల్‌కు తెలియజేశారు. అయితే గోకాక్ ఎమ్మెల్యే రమేశ్ జారకిహోళి, అథని ఎమ్మెల్యే మహేశ్ కుమటెళ్లి గురించి ఎలాంటి సమాచారం తెలియరాలేదు. రమేశ్ జారకిహోళి తమ పార్టీకి మద్దతిస్తున్నట్లు బీజేపీ ఎంపీ ఒకరు వ్యాఖ్యానించడం కలకలం రేపింది. ప్రస్తుతం బీజేపీకి 106 సభ్యుల మద్దతుండగా, ఇద్దరు ఎమ్మెల్యేలు మద్దతు ఉపసంహరించుకున్నాక కాంగ్రెస్–జేడీఎస్ కూటమి సంఖ్యాబలం 116కు తగ్గిపోయింది.

స్టాక్ మార్కెట్లు

దేశీ సూచీలు

సెన్సెక్స్	నిఫ్టీ
13 ▲	2 ▲
36,387	10,907

మరిన్ని వార్తలు, స్టాక్ అప్‌డేట్స్ కోసం... www.sakshibusiness.com చూడండి

విదేశీ సూచీలు (తొలిరెండు రాత్రి 11.30గం.)

నాస్‌డాక్	7,182	▲ 97
డోజోన్స్	24,733	▲ 363
ఎఫ్‌టీఎస్‌ఈ 100	6,968	▲ 133
డాక్స్	11,206	▲ 287
షాంఘై	2,596	▲ 36
నికాయ్	20,666	▲ 264

● అమెరికా ● బ్రిటన్ ● జర్మనీ ● చైనా ● జపాన్

ఫారెక్స్ రేట్లు రూ. లలో

			● కొనుగోలు	● అమ్మకం
$	యూఎస్ డాలర్	భామినుకే	70.4	72.04
£	బ్రిటన్ పౌండ్	భామినుకే	90.82	94.01
€	యూరో	భామినుకే	79.73	82.67
¥	జపాన్ ఎన్ (100)	భామినుకే	63.94	66.34
AUS	ఆస్ట్రేలియా డాలర్	భామినుకే	50.16	52.41
SS	సింగపూర్ డాలర్	భామినుకే	51.67	53.46
SAR	సౌదీ రియాల్	భామినుకే	17.6	20.75
UAE D	యూఏఈ దిర్హామ్	భామినుకే	--	--
¥	చైనా యువాన్	భామినుకే	9.45	11.15

టాప్ 50లో నిలవడమే లక్ష్యం

ఈజ్ ఆఫ్ డూయింగ్‌లో ఇంకా ముందుకు...

సంస్కరణల జోరు కొనసాగిస్తాం.. నియంత్రణలు తొలగిస్తాం

మన ఆర్థిక వ్యవస్థపై అంతర్జాతీయ సంస్థల విశ్వాసం

వైబ్రాంట్ గుజరాత్ సదస్సులో ప్రధాని మోదీ వ్యాఖ్యలు

భారీ పెట్టుబడులు ప్రకటించిన కార్పొరేట్ సంస్థలు



వైబ్రాంట్ గుజరాత్ సదస్సులో కార్పొరేట్ దిగ్గజాలతో ప్రధాని మోదీ. చిత్రంలో ముకేశ్ అంబానీ, ఉదయ్ కోటక్, ఎన్.చంద్రశేఖరన్ తదితరులు ఉన్నారు

గాంధీనగర్: సులభతర వాణిజ్యం కేటగిరీలో టాప్ 50 దేశాల్లో ఒకటిగా నిలవటమే భారత్ లక్ష్యమని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. ప్రపంచ బ్యాంక్ రూపొందించిన సులభతర వాణిజ్య దేశాల జాబితాలో ప్రస్తుతం మన దేశం 75 స్థానాలు ఎగబాకి 77వ స్థానంలో నిలిచిందని, వచ్చే ఏడాది ఈ జాబితాలో టాప్ 50 దేశాల్లో ఒకటిగా నిలిచేలా కృషి చేయాల్సిందిగా తన జట్టును కోరానని చెప్పారు. ప్రపంచంలోనే అత్యుత్తమమైన నిబంధనలు భారత్‌లో ఉండాలని, వ్యాపారం చేయడం చౌకగా ఉండే ప్రయత్నాలు కూడా చేయనున్నామని తెలిపారు. శుక్రవారం ఇక్కడ 9వ వైబ్రాంట్ గుజరాత్ గ్లోబల్ సదస్సును ప్రారంభిస్తూ... దేశ, విదేశాల నుంచి వచ్చిన రాజకీయ, వ్యాపార వేత్తలను ఉద్దేశించి ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

అడ్డంకులు తొలగిస్తాం...

అభివృద్ధిని కుంటుపరిచే అడ్డంకులను తొలగించటంపై దృష్టి పెడుతున్నామని, సంస్కరణలు కొనసాగిస్తామని, అనవసరమైన నియంత్రణలు ఎత్తివేస్తామని మోదీ ఉద్ఘాటించారు. జీఎస్‌టీ అమలు, పన్నుల హేతుబద్ధీకరణ కారణంగా లావాదేవీల వ్యయాలు తగ్గాయని, వివిధ కార్యకలాపాలు మెరుగుపడ్డాయని వివరించారు. డిజిటల్ ప్రక్రియలు, ఆన్‌లైన్ లావాదేవీలు, సింగిల్ పాయింట్ ఇంటర్‌ఫేస్ వంటి అంశాల కారణంగా వ్యాపారం చేయడం వేగవంతమవుతోందని తెలిపారు. ఐటీ ఆధారిత లావాదేవీల ద్వారానే ప్రభుత్వ కొనుగోళ్లు, సమీకరణలు, డిజిటల్ చెల్లింపులు కూడా జరుగుతున్నాయని వెల్లడించారు. పాలన మెరుగుపడేలా చూస్తున్నామని, 'సంస్కరణలు, పనితీరు సాధించడం, మార్పు తీసుకురావడం, మరింత మెరుగైన పనితీరు సాధించడం తమ తారక మంత్రమని తెలిపారు.

ఆర్థిక వ్యవస్థపై విశ్వాసం....

తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగేళ్లయిందని, వివిధ అంశాల్లో చాలా మార్పు కనిపిస్తోందని మోదీ పేర్కొన్నారు. భారత ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేయడానికి విప్లవాత్మకమైన చర్యలు తీసుకున్నామని, లోతైన వ్యవస్థాగతమైన సంస్కరణలు చేపట్టామని వివరించారు. వీటన్నింటి ఫలితంగానే ప్రపంచ బ్యాంక్, అంతర్జాతీయ ద్రవ్యనిధి, మూడీస్ వంటి అంతర్జాతీయ దిగ్గజాలు మన ఆర్థిక వ్యవస్థపై గట్టి విశ్వాసాన్ని వ్యక్తం చేస్తున్నాయని తెలిపారు. సంస్కరణలు తేవడంలో, నియంత్రణలు తొలగించడంలో ఇదే జోరు కొనసాగిస్తామని పేర్కొన్నారు.

నాలుగేళ్లలో 26,300 కోట్ల డాలర్ల ఎఫ్‌డీఐలు

ప్రభుత్వ విధానాల కారణంగా భారత్‌లోకి గత నాలుగేళ్లలో 26,300 కోట్ల డాలర్ల విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (ఎఫ్‌డీఐ)లు వచ్చాయని నరేంద్ర మోదీ తెలిపారు. అంతకు ముందటి 18 ఏళ్లలో ఈ పెట్టుబడుల్లో సగం కూడా రాలేదని వివరించారు. అన్ని రంగాల్లో ఎఫ్‌డీఐలను ఆహ్వానిస్తున్నామని, 90 శాతానికి పైగా ఆమోదాలు ఆటోమేటిక్ రూట్‌లోనే లభిస్తున్నాయని పేర్కొన్నారు. ఇలాంటి చర్యల కారణంగా మన ఆర్థిక వ్యవస్థ అధిక వృద్ధి బాటన పయనిస్తోందని పేర్కొన్నారు. గత నాలుగేళ్లలో సగటున ఏడాదికి 7.3 శాతం వృద్ధిని సాధించామని, 1991 తర్వాత జీడీపీ జోరు పెరిగిందని తెలిపారు. మన దేశంలో యువ జనాభా బాగా పెరుగుతోందని, వీరి కోసం ఉద్యోగకల్పన, మరింత మెరుగైన మౌలిక సదుపాయాల కల్పన జరిగాల్సిన అవసరముందని పేర్కొన్నారు. అందుకే తయారీ, మౌలిక రంగాలపై ఎన్నడూ లేనంతగా దృష్టి పెడుతున్నామని తెలిపారు. ఆధునికమైన, సత్తాగల నవ భారత్‌ను నిర్మించే దిశగా మౌలిక రంగంలో పెట్టుబడులు సమీకరించే ప్రయత్నాలకు ప్రాధాన్యత ఇస్తున్నామని వివరించారు.

యురేనియం సరఫరాపై ఒప్పందం

వైబ్రాంట్ గుజరాత్ సదస్సు సందర్భంగా అణు రియాక్టర్లలో ఇంధనంగా ఉపయోగపడే యురేనియం సరఫరా కోసం భారత్, ఉజ్బెకిస్తాన్ దేశాల మధ్య ఒప్పందం కుదిరింది. ప్రధాని మోదీ, ఉజ్బెకిస్తాన్ అధ్యక్షుడు షౌకత్ మిర్జియోయెవ్‌ల సమక్షంలో ఈ ఒప్పందంపై సంతకాలు జరిగాయి.

డేటా దురాక్రమణ నుంచి దేశాన్ని కాపాడండి

ప్రధానిని కోరిన ముకేశ్ అంబానీ



ప్రపంచ కంపెనీలు డేటా దురాక్రమణకు (డేటా కాలనైజేషన్) పాల్పడుతున్నాయని, దీనిని నివారించే చర్యలు తీసుకోవాలని ప్రధాని నరేంద్ర మోదీని రిలయన్స్ ఇండస్ట్రీస్ సీఎండీ ముకేశ్ అంబానీ కోరారు. రాజకీయ దురాక్రమణకు వ్యతిరేకంగా మహాత్మా గాంధీ ఉద్యమించినట్లుగానే డేటా దురాక్రమణకు వ్యతిరేకంగా ఉద్యమించాల్సిన అవసరముందని వివరించారు. ప్రస్తుతమున్న ఫేస్‌బుక్, వాట్సాప్ వంటి కొత్త ప్రపంచంలో డేటా అనేది కొత్త సంపద అని, భారతీయుల డేటా భారతీయులకే సొంతమని చెప్పారు. భారత డేటాపై అంతర్జాతీయ కంపెనీల, కార్పొరేట్ల నియంత్రణ ఉండకూడదని భారతీయుల నియంత్రణే ఉండాలని పేర్కొన్నారు.

పదేళ్లలో రూ.6 లక్షల కోట్ల పెట్టుబడులు: రిలయన్స్ ఇండస్ట్రీస్

రిలయన్స్ ఇండస్ట్రీస్ కంపెనీ గుజరాత్‌లో పదేళ్లలో రూ.6 లక్షల కోట్ల మేర పెట్టుబడులు పెట్టనుంది. ఇంధన, పెట్రో కెమికల్, డిజిటల్, తదితర రంగాల్లో ఈ పెట్టుబడులు పెడతామని రిలయన్స్ ఇండస్ట్రీస్ చైర్మన్ ముకేశ్ అంబానీ తెలిపారు. రిలయన్స్‌కు జన్మభూమి, కర్మభూమి(కార్యస్థలం) కూడా ఇదేనని, తమ తొలి ఎంపిక ఎప్పుడూ గుజరాతే అవుతుందని ఈ సందర్భంగా ఆయన వ్యాఖ్యానించారు. ఇప్పటివరకూ రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టామని, పది లక్షలమందికి పైగా జీవనోపాధి కల్పించామని పేర్కొన్నారు. రానున్న పదేళ్లలో రూ.6 లక్షల కోట్ల పెట్టుబడులు పెడతామని, 20 లక్షల మందికి పైగా ఉపాధి అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. రిలయన్స్ జియో త్వరలో వినూత్నమైన కొత్త కామర్స్ ప్లాట్‌ఫార్మ్‌ను అందుబాటులోకి తేనున్నదని ముకేశ్ అంబానీ వెల్లడించారు. గుజరాత్‌లో 12 లక్షలకు పైగా ఉన్న చిన్న దుకాణ దారులు, రిటైలర్ల కోసం ఈ ప్లాట్‌ఫామ్‌ను అందుబాటులోకి తెస్తామన్నారు.

ఐదేళ్లలో రూ.55,000 కోట్లు: అదానీ



గత ఐదేళ్లలో గుజరాత్‌లో రూ.50,000 కోట్లకు మించి పెట్టుబడులు పెట్టామని అదానీ గ్రూప్ పేర్కొంది. పెట్టుబడుల జోరును మరింతగా పెంచుతామని, రానున్న ఐదేళ్లలో రూ.55,000 కోట్ల మేర పెట్టుబడులు పెడతామని గౌతమ్ అదానీ వెల్లడించారు. ముంద్రాలో బీఏఎస్ఎఫ్ భాగస్వామ్యంతో ఏర్పాటు చేస్తున్న పెట్రో కెమికల్ ప్లాంట్ కాకుండా ఈ పెట్టుబడులు పెడతామన్నారు. రూ.55,000 కోట్ల పెట్టుబడుల్లో భాగంగా ప్రపంచంలోనే పెద్దదైన సోలార్ హైబ్రిడ్ పార్క్‌ను ఖవ్డాలో నిర్మిస్తామని, ముంద్రాలో 1 గిగావాట్ డేటా సెంటర్ పార్క్‌ను ఏర్పాటు చేస్తామని, 10 లక్షల టన్నుల కాపర్ స్మెల్టింగ్, రిఫైనింగ్ ప్రాజెక్ట్‌ను, సమగ్రమైన లిథియం అయాన్ బ్యాటరీల ప్లాంట్ ఏర్పాటు చేస్తామని వివరించారు.

టాటాల లిథియం అయాన్ ప్లాంట్



టాటా గ్రూప్ గుజరాత్‌లో లిథియం అయాన్ బ్యాటరీల తయారీ ప్లాంట్‌ను ఏర్పాటు చేయనున్నది. గ్రూప్ కంపెనీల్లో ఒకటైన టాటా కెమికల్స్ సోడాయాష్ ఉత్పత్తి సామర్థ్యాన్ని మరింతగా పెంచుకునే ప్రయత్నాలు చేస్తోందని టాటా గ్రూప్ చైర్మన్ ఎన్. చంద్రశేఖరన్ చెప్పారు. టాటా మోటార్స్, టాటా కెమికల్స్ వంటి తమ గ్రూప్ కంపెనీలు గుజరాత్‌లోనే చెప్పుకోదగ్గ స్థాయిలో కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయని, తమ పెట్టుబడులను మరింతగా కొనసాగిస్తామని పేర్కొన్నారు.

బిర్లా.. మూడేళ్లలో 15,000 కోట్లు



మూడేళ్లలో రూ.15,000 కోట్ల పెట్టుబడులు పెట్టనున్నామని ఆదిత్య బిర్లా గ్రూప్ వెల్లడించింది. ఇప్పటికే గుజరాత్‌లో రూ.30,000 కోట్లకు మించి పెట్టుబడులు పెట్టామని ఈ గ్రూప్ చైర్మన్ కుమార మంగళం బిర్లా తెలిపారు. టెక్స్‌టైల్స్, రసాయనాలు, గనులు ఇలా విభిన్న రంగాల్లో మూడేళ్లలో రూ.15,000 కోట్లు ఇన్వెస్ట్ చేస్తామని పేర్కొన్నారు.

టొరెంట్ గ్రూప్ రూ.10,000 కోట్లు

గుజరాత్‌లో ఇప్పటికే రూ.30,000 కోట్ల పెట్టుబడులు పెట్టామని, మరో రూ.10,000 కోట్ల పెట్టుబడులు పెట్టనున్నామని టొరెంట్ గ్రూప్ చైర్మన్ సుధీర్ మెహతా చెప్పారు. పునరుత్పాదన ఇంధన, విద్యుత్, గ్యాస్ పంపిణీ రంగాల్లో ఈ పెట్టుబడులు పెడతామని వివరించారు.

సుజుకీ మూడో ప్లాంట్



జపాన్ వాహన దిగ్గజం సుజుకి మోటార్ కార్పొరేషన్ (మారుతీ సుజుకీ మాతృ కంపెనీ) తన మూడవ ప్లాంట్‌నూ గుజరాత్‌లోనే ఏర్పాటు చేయనుంది. తొలి ప్లాంట్‌ను 2017లో ప్రారంభించామని, త్వరలో రెండో ప్లాంట్ అందుబాటులోకి రానున్నదని, 2020లో మూడో ప్లాంట్‌ను కూడా గుజరాత్‌లోనే ఏర్పాటు చేస్తామని సుజుకి మోటార్ కార్పొరేషన్ ప్రెసిడెంట్ తొషిహిరో సుజుకీ వెల్లడించారు. టయోటా కంపెనీ సాంకేతిక సహకారంతో కొత్త హైబ్రిడ్, ఎలక్ట్రిక్ వాహనాలను ప్రవేశపెడతామని తెలిపారు.

- నయార ఎనర్జీ (రష్యాకు రాస్‌నెఫ్ట్ సంస్థది) వాదినార్‌లోని రిఫైనరీ విస్తరణ నిమిత్తం 85 కోట్ల డాలర్ల పెట్టుబడులు పెట్టనున్నది.
- మాంగనీస్ తయారు చేసే ఎమ్ఓఐఎల్ గుజరాత్‌కు చెందిన జీఎమ్‌డీసీ కంపెనీతో కలిసి రూ.250 కోట్ల పెట్టుబడులతో ఒక ప్లాంట్‌ను ఏర్పాటు చేయడానికి ఒప్పందం కుదుర్చుకుంది.
- సదస్సు తొలి రోజున గుజరాత్ ప్రభుత్వం వివిధ రంగాల సంస్థలతో 130 ఒప్పందాలు (ఎంవోయూ) కుదుర్చుకుంది. వీటి పెట్టుబడుల విలువ రూ. 56,000 కోట్లపైగా ఉంటుందని అధికార వర్గాలు తెలిపాయి. చైనాకు చెందిన సింగ్‌షాన్ గ్రూప్ రూ. 21,000 కోట్లతో ఉక్కు, కార్ల బ్యాటరీల ప్లాంటు ఏర్పాటుకు ఎంవోయూ కుదుర్చుకుంది.

టయోటా కొత్త 'కామ్రీ హైబ్రీడ్'

ధర రూ.36.95 లక్షలు



న్యూఢిల్లీ: టయోటా కిర్లోస్కర్ మోటార్ (టీకేఎం) తాజాగా 'కామ్రీ హైబ్రీడ్' కారు కొత్త వెర్షన్‌ను భారత మార్కెట్లో శుక్రవారం విడుదలచేసింది. దీని ప్రారంభ ధర రూ.36.95 లక్షలుగా ఉంటుందని తెలిపింది. పెట్రోల్ ఇంజిన్‌తో పాటు ఎలక్ట్రిక్ మోటార్ కూడా ఉండే ఈ కారు లీటరుకు 23.27 కి.మీ. మైలేజీనిస్తుంది. ఇందులో 9 ఎయిర్‌బ్యాగ్స్, బ్రేక్ హోల్డ్ ఫీచర్ మొదలైనవి ఉన్నాయి. మరోవైపు, ఈ తరహా హైబ్రీడ్ కార్ల ఉత్పత్తితో ఆటో పరిశ్రమ పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని సంస్థ ఎండీ మజకాజు యోషిమురా చెప్పారు.

బీఎండబ్ల్యూ 2 కొత్త బైక్‌లు

ప్రారంభ ధర రూ.16.85 లక్షలు




న్యూఢిల్లీ: జర్మనీకి చెందిన ప్రీమియం మోటార్‌సైకిల్ సంస్థ బీఎండబ్ల్యూ మోటరాడ్.. భారత మార్కెట్లో శుక్రవారం రెండు అధునాతన బైక్‌లను విడుదలచేసింది. లగ్జరీ కార్ల తయారీ కంపెనీ బీఎండబ్ల్యూ గ్రూపునకు చెందిన ఈ సంస్థ.. 'ఆర్ 1250 జీఎస్, ఆర్ 1250 జీఎస్ అడ్వెంచర్' పేర్లతో శక్తివంతమైన ఇంజిన్ కలిగిన బైక్‌లను మార్కెట్లోకి తెచ్చింది. శుక్రవారం నుంచే డీలర్ల వద్ద బుకింగ్స్ పూర్తిచేసుకోవచ్చని కంపెనీ ప్రకటించింది. 1,254సీసీ ఇంజిన్ సామర్థ్యం కలిగిన వీటి ధరల శ్రేణిని రూ.16.85 లక్షలు– రూ.21.95 లక్షలుగా నిర్ణయించింది.

కెమికల్స్ కేంద్రం కార్బానియో!

- ఆన్‌లైన్‌లో 4.5 లక్షల రసాయనాలు
- 8 నెలల్లో విదేశాల్లోకి ఎంట్రీ
- 2 నెలల్లో రూ.20 కోట్ల నిధుల సమీకరణ
- 'స్టార్టప్ డైరీ'తో కార్బానియో ఫౌండర్ డాక్టర్ రఫీ



Carbanio.com BUY AND SELL CHEMICALS ONLINE



హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: ఈ రోజుల్లో ఆన్‌లైన్‌లో దొరకనిదంటూ ఏదీ లేదు. కెమికల్స్‌తో సహా! అలాగని, ఆన్‌లైన్‌లో రసాయనాలను విక్రయించడం తేలికేమీ కాదు. ఎవరు విక్రయిస్తున్నారు? ఎవరు కొంటున్నారు? ఇవన్నీ కీలకమే. లేకుంటే చాలా అనర్థాలొస్తాయి. దీన్నో సవాలుగా తీసుకుని... కెమికల్స్ పరిశ్రమను సంఘటిత పరిచి.. ఆన్‌లైన్‌లో విక్రయిస్తోంది హైదరాబాద్‌కు చెందిన కార్బానియో! క్రయవిక్రయాలే కాకుండా అకడమిక్ స్థాయిలో విద్యార్థుల పరిశోధనలకు ఉచితంగా కెమికల్స్‌ను అందిస్తోంది కూడా. మరిన్ని వివరాలను కార్బానియో.కామ్ ఫౌండర్ డాక్టర్ రఫీ 'స్టార్టప్ డైరీ'తో పంచుకున్నారు.

''మాది వైఎస్ఆర్ జిల్లా ప్రొద్దుటూరు. ఎస్‌వీ యూనివర్సిటీలో ఎంఎస్సీ కెమిస్ట్రీ.. పాండిచ్చేరి సెంట్రల్ వర్సిటీలో ఆర్గానిక్ కెమిస్ట్రీలో పీహెచ్‌డీ చేశా. తర్వాత తైవాన్‌లోని నేషనల్ హెల్త్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్‌లో (ఎన్‌హెచ్ఆర్ఐ), ఇటలీలోని బొలోగ్నా యూనివర్సిటీలో పదేళ్లు రీసెర్చర్‌గా పనిచేశా. అకడమిక్, పరిశ్రమ రంగాల్లో గమనించిందొక్కటే.. మన దేశంలో వినియోగించేందుకు సిద్ధంగా ఉన్న రసాయనాల లభ్యత కష్టమని!. దీనికి పరిష్కారంగా కెమికల్స్ అమ్మటం, కొనడం రెండింటికీ ఒకే వేదికపైకి తేవాలనుకున్నా!! టెక్నాలజీ మిత్రుడు విజయ్ ఎస్ దేవరకొండతో కలిసి 2017 అక్టోబర్‌లో రూ.20 లక్షల పెట్టుబడితో హైదరాబాద్ కేంద్రంగా కార్బానియో.కామ్‌ను ప్రారంభించాం. కార్బన్ లేనిదే ఏ రసాయన చర్యా జరగదు. దీన్నే ఇటాలియన్‌లో కార్బానియో అంటారు. అందుకే కంపెనీకి ఈ పేరు పెట్టాం.

4.5 లక్షల రసాయనాలు..

రసాయన తయారీ సంస్థలు, రిటైలర్లు కెమికల్స్‌ను కార్బానియోలో ధరలతో సహా లిస్ట్ చేస్తారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 3 వేల మంది నమోదయ్యారు. ఆగ్రో, పాలిమర్, పెట్రో వంటి అన్ని రంగాల కెమికల్స్ ఉంటాయి. మొత్తం 4.5 లక్షల కెమికల్స్ ఉన్నాయి. నెలకు 30 వేల కొత్త రసాయనాలు జతవుతున్నాయి. వచ్చే ఏడాది కాలంలో 10 లక్షల కెమికల్స్‌ను అందుబాటులోకి తేవాలన్నది మా లక్ష్యం. రూ.85 నుంచి రూ.7.5 లక్షల ధరల వరకూ రసాయనాలున్నాయి. బయటి మార్కెట్‌తో పోలిస్తే కార్బానియోలో ధరలు 65 శాతం వరకు తక్కువగా ఉంటాయి.

8 నెలల్లో అమెరికాలోకి ఎంట్రీ..

కెమికల్స్‌ను యూనివర్సిటీ విద్యార్థులకు పరిశోధన కోసం ఉచితంగా అందిస్తున్నాం. సుమారు 7,500 కిలోల బరువు గల కెమికల్స్‌ను ఉచితంగా అందించాం. 8 నెలల్లో అమెరికా మార్కెట్లోకి ప్రవేశిస్తున్నాం. అక్కడి కెమికల్స్‌ను ఇండియాలో విక్రయిస్తాం. ప్రస్తుతం మా కంపెనీలో 9 మంది ఉద్యోగులున్నారు. ఏడాదిలో ఈ సంఖ్యను 25కి చేరుస్తాం. 2 నెలల్లో రూ.20 కోట్ల నిధులను సమీకరించాలన్నది లక్ష్యం'' అని రఫీ వివరించారు.

ఏడాదిలో రూ.200 కోట్ల ఆదాయం..

విద్యా సంస్థలు, ఫార్మా కంపెనీలకు మాత్రమే రసాయనాలను విక్రయిస్తాం. ప్రస్తుతం 5 వేల మంది కస్టమర్లున్నారు. వీరిలో 700 వరకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుంచి ఉంటారు. మా మొత్తం ఆర్డర్లలో 40 శాతం విద్యా సంస్థలు, 60 శాతం ఫార్మా కంపెనీల నుంచి వస్తున్నాయి. అహ్మదాబాద్, ముంబై వంటి నగరాల నుంచి ఎక్కువ ఆర్డర్లు వస్తున్నాయి. ప్రస్తుతం నెలకు 2,700 ఆర్డర్లను డెలివరీ చేస్తున్నాం. వీటి విలువ రూ.40 లక్షల వరకూ ఉంటుంది. ప్రతి ఆర్డర్‌పై 10 శాతం కమీషన్ ఉంటుంది. ఏడాది కాలంలో రూ.200 కోట్ల ఆదాయాన్ని లక్ష్యించాం. త్వరలోనే సెంట్రల్ యూనివర్సిటీలతో ఎక్స్‌క్లూజివ్ ఒప్పందం చేసుకోనున్నాం.

అద్భుతమైన స్టార్టప్‌ల గురించి అందరికీ తెలియజేయాలనుకుంటే startups@sakshi.com కు మెయిల్ చేయండి...

ఏడాదిలో 2,000 మంది నియామకం

ఫిన్‌కేర్ ఎండీ రాజీవ్ యాదవ్



హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: బ్యాంకింగ్ సేవల రంగంలో ఉన్న ఫిన్‌కేర్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ పెద్ద ఎత్తున నియామకాలను చేపడుతోంది. ఏడాదిలో కొత్తగా 2,000 మందిని చేర్చుకోనున్నట్టు బ్యాంక్ ఎండీ రాజీవ్ యాదవ్ శుక్రవారమిక్కడ తెలిపారు. ప్రస్తుతం సంస్థలో 5,200 మంది పనిచేస్తున్నారని చెప్పారు. '11 రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతంలో బ్యాంకు కార్యకలాపాలు సాగిస్తోంది. 14 లక్షల మంది కస్టమర్లున్నారు. అసెట్ అండర్ మేనేజ్‌మెంట్ (ఏయూఎం) రూ.2,899 కోట్లుంది. 2021కి ఏయూఎం రూ.10,000 కోట్లకు చేర్చాలన్నది ధ్యేయం. అలాగే 40 లక్షల కస్టమర్లకు చేరుకోవాలనేది లక్ష్యం. బ్యాంకింగ్ ఔట్‌లెట్లు ప్రస్తుతమున్న 532 నుంచి 5,000ల స్థాయికి తీసుకెళతాం. డిపాజిట్లపై వడ్డీ రేటు సీనియర్ సిటిజన్లకు 9.5%, ఎన్ఆర్ఐలకు 9% ఆఫర్ చేస్తున్నాం' అని వివరించారు.

బయో ఆసియా అవార్డులు

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: ఈ ఏడాది బయో ఆసియా 2019 జీనోమ్ వ్యాలీ ఎక్సలెన్స్ అవార్డు యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియాకు చెందిన సెల్యులార్, మాలిక్యులర్ మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ డాన్ డబ్ల్యు క్లీవ్‌లాండ్‌తో పాటు వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ ప్రోగ్రామ్స్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ సౌమ్య స్వామినాథన్‌ను వరించింది. హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో ఫిబ్రవరి 25 నుంచి జరిగే బయో ఆసియా సదస్సులో వీరు ఈ అవార్డును స్వీకరిస్తారు.

లాభం భేష్.. బోనస్ జోష్!

- క్యూ3లో విప్రో లాభం రూ. 2,544 కోట్లు; 32 శాతం అప్
- ఆదాయంలో రూ. 10% వృద్ధి
- 1:3 నిష్పత్తిలో బోనస్ షేర్లు
- రూ.1 మధ్యంతర డివిడెండ్..



న్యూఢిల్లీ: ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో ఐటీ సేవల దిగ్గజం విప్రో నికర లాభం సుమారు 31.8 శాతం ఎగిసి రూ.2,544.5 కోట్లుగా నమోదైంది. అంతక్రితం ఆర్థిక సంవత్సరం ఇదే వ్యవధిలో లాభం రూ.1,930.1 కోట్లు. మరోవైపు, కంపెనీ ఆదాయం రూ. 10 శాతం వృద్ధితో రూ.13,669 కోట్ల నుంచి రూ.15,059.5 కోట్లకు చేరింది. క్యూ3 ఫలితాల వెల్లడి సందర్భంగా రూ. 2 ముఖ విలువ గల షేరు ఒక్కో దానికి రూ.1 చొప్పున మధ్యంతర డివిడెండ్ చెల్లించనున్నట్లు కంపెనీ తెలిపింది. ఇందుకోసం జనవరి 30 రికార్డు తేదీగా ఉంటుందని పేర్కొంది. 'క్లయింట్లతో పటిష్టమైన సంబంధాలు, వ్యూహాత్మక పెట్టుబడులు, కార్యకలాపాల ఆధునికీకరణపై క్లయింట్లు గణనీయంగా ఇన్వెస్ట్ చేస్తుండటం తదితర అంశాలు మెరుగైన పనితీరు కనపర్చేందుకు దోహదపడ్డాయి' అని విప్రో సీఈవో, ఈడీ అబిదాలి నీముచ్‌వాలా తెలిపారు.

ఐటీ ఆదాయం 1.8% వృద్ధి..

కీలకమైన ఐటీ సర్వీసుల విభాగం ఆదాయాలు త్రైమాసికాల వారీగా (సీక్వెన్షియల్) చూస్తే 1.8 శాతం వృద్ధితో రూ. 2,046.5 మిలియన్ డాలర్లుగా (దాదాపు రూ. 14,555 కోట్లు) నమోదయ్యాయి. మార్చి త్రైమాసికంలో డాలర్ల మారకంలో చూస్తే ఐటీ సేవల వ్యాపార విభాగం ఆదాయాలు సీక్వెన్షియల్ ప్రాతిపదికన సుమారు 2 శాతం వృద్ధి సాధించవచ్చని విప్రో అంచనా వేస్తోంది. ఇది 2,047 మిలియన్ డాలర్ల నుంచి 2,088 మిలియన్ డాలర్ల శ్రేణిలో ఉండొచ్చని తెలిపింది.

మూడుకు ఒకటి బోనస్..

ప్రతి మూడు షేర్లకు ఒకటి చొప్పున బోనస్ షేర్లు జారీ చేయనున్నట్లు విప్రో తెలిపింది. అటు అమెరికన్ డిపాజిటరీ రిసీట్ ఏడీఆర్‌లకు కూడా ఇదే నిష్పత్తిలో బోనస్ షేర్ల కేటాయింపు ఉంటుందని వివరించింది. ఇందుకు సంబంధించిన రికార్డు తేదీని తర్వాత ప్రకటించనున్నట్లు విప్రో పేర్కొంది. గతంలో 2017 ఏప్రిల్‌లో విప్రో 1:1 నిష్పత్తిలో బోనస్ ఇష్యూ చేపట్టింది. ప్రస్తుతం కంపెనీ వద్ద రూ. 46,848 కోట్ల మేర మిగులు నిధులు ఉన్నాయని విప్రో పేర్కొంది. కొత్తగా రూ.2 ముఖవిలువ గల 700 కోట్ల షేర్లను జారీ చేయడం ద్వారా ఆథరైజ్డ్ షేర్ క్యాపిటల్‌ను రూ. 1,126.5 కోట్ల నుంచి రూ. 2,526.5 కోట్లకు పెంచుకున్నట్లు తెలిపింది. శుక్రవారం బీఎస్ఈలో విప్రో షేరు సుమారు 3 శాతం పెరిగి రూ. 346.20 వద్ద క్లోజయ్యింది.

కార్వీ ప్రైవేట్ వెల్త్ హెడ్‌గా మనీష్ వర్మ

హైదరాబాద్: కార్వీ ప్రైవేట్ వెల్త్ ఫ్యామిలీ ఆఫీస్ బిజినెస్ హెడ్‌గా మనీష్ వర్మ నియమితులయ్యారు. గతంలో మనీష్ ఎంకే గ్లోబల్ ఫైనాన్షియల్‌తో పాటు ఇతర కంపెనీల్లో పనిచేశారు. ఫ్యామిలీ ఫైనాన్షియల్ విభాగంలో దాదాపు రెండు దశాబ్దాల అనుభవముందని కంపెనీ ఒక ప్రకటనలో తెలిపింది.

రూ. 2 వేల కోట్లను సమీకరించనున్న ఐఐఎఫ్ఎల్..

నాన్–కన్వర్టబుల్ డిబెంచర్లను జారీ చేయడం ద్వారా రూ.2,000 కోట్లను సమీకరించనున్నట్లు ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ శుక్రవారం ప్రకటించింది. జనవరి 22న ఈ ఇష్యూ ప్రారంభంకానుండగా.. రూ.1,000 ముఖవిలువ కలిగిన ఎన్‌సీడీలను పబ్లిక్ ఇష్యూ ఆఫర్ చేయనున్నట్లు వివరించింది. మినిమం అప్లికేషన్ సైజ్ రూ.10,000 కాగా, అత్యధికంగా 10.5 శాతం ఈల్డ్‌ను ఆఫర్ చేస్తోంది.

లిథియం బ్యాటరీ ప్లాంట్ ఏర్పాటులో భెల్

న్యూఢిల్లీ: దేశీయంగా తొలి లిథియం అయాన్ బ్యాటరీ ప్లాంట్ ఏర్పాటు చేసే దిశగా బీహెచ్ఈఎల్ కసరత్తు చేస్తోంది. 1 గిగావాట్ అవర్స్ (జీడబ్ల్యూహెచ్) సామర్ధ్యం గల ప్లాంటు నిర్మాణం కోసం లిబ్‌కోయిన్ సంస్థతో భెల్ చర్చలు జరుపుతున్నట్లు కేంద్ర భారీ పరిశ్రమల శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. దీన్ని ఆ తర్వాత 30 జీడబ్ల్యూహెచ్ స్థాయికి పెంచే యోచన ఉన్నట్లు వివరించింది.

మోర్–అమెజాన్ డీల్‌కు సీసీఐ ఆమోదం

న్యూఢిల్లీ: ఈ–కామర్స్ దిగ్గజం అమెజాన్, విట్‌జిగ్ అడ్వైజరీ సర్వీసెస్ సంస్థలు ఆదిత్య బిర్లా రిటైల్‌లో వాటాలను కొనుగోలు చేసేందుకు ఉద్దేశించిన ఒప్పందానికి కాంపిటీషన్ కమిషన్ (సీసీఐ) ఆమోదముద్ర వేసింది. మోర్ సూపర్ మార్కెట్స్ చెయిన్‌ను ఆదిత్య బిర్లా రిటైల్ నిర్వహిస్తోంది. ఈ డీల్ ప్రకారం ఆదిత్య బిర్లా గ్రూప్‌లో 99.99 శాతం వాటాను విట్‌జిగ్ కొనుగోలు చేస్తుంది. అటుపై విట్‌జిగ్‌లో 49% వాటాలను అమెజాన్ అనుబంధ సంస్థ అయిన అమెజాన్ ఎన్‌వీ ఇన్వెస్ట్‌మెంట్ హోల్డింగ్ కొనుగోలు చేస్తుంది. సమారా ఆల్టర్నేటివ్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్ విట్‌జిగ్ అనుబంధ సంస్థ. డీల్ విలువ సుమారు రూ. 4,200 కోట్లు ఉంటుందని అంచనా.

కార్వీ ట్రేడింగ్‌లో 40 శాతం యాప్‌తోనే

ఆన్‌లైన్ ఆధారిత పెట్టుబడుల పెరుగుదల

- వచ్చే ఏడాదికల్లా హైదరాబాద్ రీసెర్చ్ టీమ్‌లో 70 మంది
- స్థిరమైన ప్రభుత్వం ఏర్పడితే నిఫ్టీ కొత్త శిఖరాలకు
- ఆటో షేర్లు వద్దు... ప్రభుత్వ రంగ బ్యాంకులు బెటర్
- కార్వీ స్టాక్ బ్రోకింగ్ సీఈఓ రాజీవ్ సింగ్ వెల్లడి



హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: ఫైనాన్షియల్ బ్రోకరేజ్ కంపెనీ కార్వీ స్టాక్ బ్రోకింగ్ మొత్తం ఆదాయంలో కార్వీ ఆన్‌లైన్ ట్రేడ్ మొబైల్ యాప్ వాటా 40 శాతం వరకూ ఉంటుందని కంపెనీ సీఈఓ రాజీవ్ సింగ్ చెప్పారు. 2017–18 ఆర్థిక సంవత్సరంలో 34 శాతం ఆదాయ వృద్ధిని సాధించామని.. అయితే ఈ సారి కాస్త తగ్గి 22 శాతానికి పరిమితం కావచ్చని చెప్పారాయన. శుక్రవారమిక్కడ 'ఇన్వెస్ట్‌మెంట్ స్ట్రాటజీ రిపోర్ట్'ను విడుదల చేస్తూ ఆయన విలేకరులతో మాట్లాడారు. ''ఇన్వెస్టర్ల ప్రొఫైల్ మారింది. ద్వితీయ, తృతీయ శ్రేణి పట్టణాల నుంచి కూడా పెట్టుబడులు పెడుతున్నారు. గత రెండేళ్లుగా ఆన్‌లైన్, యాప్ ఆధారిత ఇన్వెస్ట్‌మెంట్స్ పెరిగాయి. ఇందులో యువతరమే కీలకం. మొత్తం ఇన్వెస్ట్‌మెంట్స్‌లో 40 శాతం ఆన్‌లైన్ మీడియం ద్వారా జరుగుతున్నదే. అందుకే రెండేళ్ల క్రితమే ట్రేడింగ్ యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చాం. యాప్ ఆధారిత ఇన్వెస్ట్‌మెంట్లకు తక్కువ ధర ఉండటమే కాకుండా లావాదేవీల్లో పారదర్శకత, సౌలభ్యంగా కూడా ఉంటుంది'' అని ఆయన వివరించారు.

కార్వీకి 10 లక్షల మంది కస్టమర్లు..

''ప్రస్తుతం దేశంలో కార్వీకి 60 కార్యాలయాలున్నాయి. త్వరలోనే కొత్తగా తృతీయ శ్రేణి పట్టణాల్లోనూ ఆఫీసులను ప్రారంభించనున్నాం. ఐటీ, ఫార్మా, ఆటో, మెటల్ అన్ని రంగాల్లో కలిపి మాకు 10 లక్షల మంది కస్టమర్లున్నారు. ఇక నుంచి కార్వీ పెట్టుబడులు ఎక్కువగా టెక్నాలజీ, రీసెర్చ్ అండ్ అడ్వైజరీ రంగాల మీద ఉంటాయి. ఇదే మా కస్టమర్లకు ఆదాయాన్ని తెచ్చిపెడుతుంది. ప్రస్తుతం కార్వీలో 800 మంది ఈక్విటీ అడ్వైజర్స్ ఉన్నారు. 2019–20 నాటికి వెయ్యికి చేరుస్తాం. గతంలో సంస్థాగత పెట్టుబడిదారుల కోసం రీసెర్చ్ బృందం ముంబై కేంద్రంగా పనిచేసేది. కానీ, ఇప్పుడు హైదరాబాద్‌లోనూ సొంత పరిశోధన బృందం ఉంది. 2017–18లో 20 మందితో మొదలైన రీసెర్చ్ టీమ్‌లో ప్రస్తుతం 55 మంది ఉన్నారు. 2019–20 నాటికి 70 మందికి చేర్చుతాం'' అని రాజీవ్ తెలిపారు.

అయితే నిఫ్టీ 14 వేలు.. లేకపోతే 9 వేలకు!

2019 క్యాలెండర్ ఇయర్‌ను రెండు సమాన అర్ధ భాగాలు చేస్తే.. మొదటి ఆరు నెలల్లో కేంద్రం, రాష్ట్రాల్లో ఎన్నికల కారణంగా మార్కెట్లపై ప్రభావం ఉంటుందని, రెండో అర్ధ భాగంలో ఒకవేళ కేంద్రంలో మళ్లీ స్థిరమైన ప్రభుత్వం అధికారంలోకి వస్తే.. నిఫ్టీ 14,000 పాయింట్లను దాటుతుందని.. ఒకవేళ రానిపక్షంలో 9,000 పాయింట్లకు పడిపోతుందని కార్వీ విడుదల చేసిన ఇన్వెస్ట్‌మెంట్ స్ట్రాటజీ రిపోర్ట్ తెలిపింది. ''మళ్లీ కేంద్రంలో స్థిరమైన ప్రభుత్వం వస్తే భౌతిక సంస్కరణలుంటాయి. వ్యవసాయ, కార్మిక, స్థల లావాదేవీల్లో పన్ను సంస్కరణలుంటాయి. దీంతో స్థిరమైన ఆర్థిక ప్రగతి చేకూరుతుంది. ఇది సంస్థాగత, వ్యక్తిగత ఇన్వెస్టర్లను మార్కెట్ వైపు దృష్టి మళ్లించేలా చేస్తుందని'' రాజీవ్ సింగ్ చెప్పారు.

2019లోనూ ఆటో రివర్స్ గేర్: 2019లోనూ ఆటో పరిశ్రమ తిరోగమనంలోనే పయనించే సూచనలు కనిపిస్తున్నాయని.. అయితే ఈ రంగంలో కంపెనీలు టెక్నాలజీ వృద్ధి, విస్తరణలపై దృష్టిపెట్టే అవకాశముందని తెలిపారు. 2018 మార్చిలో 11.5 శాతంగా ఉన్న బ్యాంక్‌ల నిరర్థక మూలధన ఆస్తులు (ఎన్‌పీఏ)లు.. 2018 సెప్టెంబర్ నాటికి 10.8 శాతానికి తగ్గాయి. 2019 మార్చి నాటికి ఇవి 10.3 శాతం వరకు తగ్గొచ్చని ఇది ఆర్థిక వ్యవస్థకు, మార్కెట్‌కు ఎంతగానో ఉపయుక్తమని తెలియజేశారు. ప్రత్యేకించి ప్రభుత్వ రంగ బ్యాంక్ షేర్లు బెటరని సూచించారు. క్యాపిటల్ గూడ్స్ సెక్టార్, ఐటీ, ఫార్మా రంగాలు కూడా మంచి ఎంపికేనన్నారు. అధిక వడ్డీ రేట్లతో అమెరికా, ఆయిల్ ధరలతో ఇరాన్, మందగమనంలో చైనా మార్కెట్లు విలవిల్లాడుతున్నాయని.. ప్రస్తుతం ఇండియా, బ్రెజిల్ సురక్షిత పెట్టుబడుల మార్కెట్స్ అని చెప్పారు.

నిఫ్టీ 50

టాప్ 10 గెయినర్స్ (రూపాయిల్లో)

Symbol	LTP	(%)Change
RELIANCE	1,185.80	4.53
WIPRO	346.55	3.32
KOTAKBANK	1,240.20	1.66
HINDALCO	208.95	1.43
HCLTECH	968	1.39
ONGC	146.75	1.21
ADANIPORTS	398.7	1.06
VEDL	198.75	0.66
BAJFINANCE	2,547.95	0.48
MARUTI	7,370.00	0.46

టాప్ 10 లూజర్స్ (రూపాయిల్లో)

Symbol	LTP	(%)Change
SUNPHARMA	390.25	-8.51
BHARTIARTL	310.55	-6.47
GAIL	321.5	-3.28
HINDPETRO	239.3	-2.01
LT	1,319.50	-1.97
BAJAJFINSV	6,236.00	-1.93
AXISBANK	664.25	-1.83
JSWSTEEL	285.15	-1.33
YESBANK	198.95	-1.27
EICHERMOT	20,131.05	-1.17

ఎల్‌అండ్‌టీ ఇన్ఫో లాభం 33% వృద్ధి



న్యూఢిల్లీ: ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో లార్సన్ అండ్ టూబ్రో ఇన్ఫోటెక్ (ఎల్‌టీఐ) నికర లాభం సుమారు 33 శాతం వృద్ధి చెంది రూ.375.5 కోట్లకు చేరింది. 2017 అక్టోబర్–డిసెంబర్ త్రైమాసికంలో ఇది రూ. 282.8 కోట్లు. క్యూ3లో ఆదాయం 31 శాతం పెరిగి రూ. 1,884 కోట్ల నుంచి రూ. 2,473 కోట్లకు చేరింది. సీక్వెన్షియల్ ప్రాతిపదికన చూస్తే నికర లాభం రూ. 400 కోట్ల నుంచి సుమారు 7 శాతం మేర క్షీణించగా, ఆదాయం మాత్రం రూ. 2,331 కోట్ల నుంచి 6 శాతం వృద్ధి సాధించింది. 2018 డిసెంబర్ ఆఖరు నాటికి కంపెనీలో మొత్తం సిబ్బంది సంఖ్య 27,513గా ఉంది.

ఎన్ఐఐటీ ఆదాయం రూ. 972 కోట్లు



న్యూఢిల్లీ: ఎన్ఐఐటీ టెక్నాలజీస్ ఈ ఆర్థిక సంవత్సరం క్యూ3లో రూ. 972 కోట్ల ఆదాయాన్ని ఆర్జించింది. రూ. 100 కోట్ల నికర లాభం ఆర్జించింది. అంతక్రితం ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే లాభం 33%, ఆదాయం 29% పెరిగాయి. 2017–18 క్యూ3లో ఆదాయం లాభం రూ. 76 కోట్లు. వివిధ మార్కెట్లలో విభాగాలన్నీ మెరుగ్గా రాణించడంతో ఆదాయం భారీగా పెరిగిందని ఎన్ఐఐటీ టెక్ ప్రెస్ చైర్మన్, ఎండీ అరవింద్ ఠాకూర్ తెలిపారు.

ఐసీఐసీఐ లాంబార్డ్ జీఐ లాభం 239 కోట్లు



న్యూఢిల్లీ: ఈ ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో ఐసీఐసీఐ లాంబార్డ్ జనరల్ ఇన్సూరెన్స్ సంస్థ నికర లాభం సుమారు 3 శాతం వృద్ధి చెంది రూ. 239 కోట్లుగా నమోదైంది. అంతక్రితం ఆర్థిక సంవత్సరం ఇదే వ్యవధిలో ఇది రూ. 232 కోట్లు. మరోవైపు మొత్తం ఆదాయం రూ. 2,020 కోట్ల నుంచి రూ. 2,416 కోట్లకు చేరింది. 2019 మే 1 నుంచి మరో ఐదేళ్ల పాటు భార్గవ్ దాస్‌గుప్తాను ఎండీ, సీఈవోగా కొనసాగించే ప్రతిపాదనకు బోర్డు ఆమోదం తెలిపింది.

ఎస్‌బీఐ లైఫ్ లాభంలో 15% వృద్ధి



న్యూఢిల్లీ: ఈ ఆర్థిక సంవత్సరం క్యూ3లో ఎస్‌బీఐ లైఫ్ నికర లాభం 15 శాతం వృద్ధి చెంది రూ. 264 కోట్లకు చేరింది. ఇది అంతక్రితం క్యూ3లో రూ.230 కోట్లు. ఆదాయం రూ.9,586 కోట్ల నుంచి రూ.12,156 కోట్లకు పెరిగింది. ఏయూఎం రూ. 1,11,630 కోట్ల నుంచి రూ. 1,34,150 కోట్లకు చేరింది.

కుట్ర జరుగుతోంది.. జోక్యం చేసుకోండి

- సెబీని కోరిన సన్ ఫార్మా
- కంపెనీపై రెండో ప్రజావేగు ఫిర్యాదు
- 8 శాతం పతనమైన షేరు



న్యూఢిల్లీ: కొన్ని సంస్థలు, కొందరు వ్యక్తులు తమ కంపెనీ, కంపెనీ వాటాదారులకు నష్టం కలిగించే, విద్వేషపూరిత విధానాలకు పాల్పడుతున్నారంటూ మార్కెట్ నియంత్రణ సంస్థ, సెబీకి ఫార్మా దిగ్గజం సన్ ఫార్మాస్యూటికల్స్ ఫిర్యాదు చేసింది. ఈ విషయమై జోక్యం చేసుకోవాలని సెబీ చైర్మన్ అజయ్ త్యాగిని కోరుతూ సన్ ఫార్మా ఒక లేఖ రాసింది. నిరాధారమైన ఫిర్యాదులు, ఆరోపణల కారణంగా వాటాదారుల విలువ భారీగా హరించుకుపోయిందని ఆ లేఖలో సన్ ఫార్మా పేర్కొంది. ఈ కుట్రలో కొన్ని మీడియా సంస్థలు, వ్యక్తుల పాత్ర ఉందని ఈ విషయమై పూర్తిగా విచారణ జరపాలని కోరింది. సన్ ఫార్మాకు వ్యతిరేకంగా సెబీకి రెండో ప్రజావేగు ఫిర్యాదు అందిందన్న వార్తల నేపథ్యంలో సన్ ఫార్మా షేర్ భారీగా నష్టపోయింది. కంపెనీకి వ్యతిరేకంగా సెబీకి అందిన రెండో ఫిర్యాదు ఇది. తాజా వార్తలతో శుక్రవారం ఈ కంపెనీ షేర్ 8% క్షీణించి రూ.390 వద్ద ముగిసింది. ఒక్క రోజులోనే ఈ కంపెనీ మార్కెట్ క్యాప్ రూ.8,735 కోట్లు ఆవిరైంది.

స్వల్ప లాభాలతో సరి..

- సెన్సెక్స్ 13 పాయింట్లు అప్
- ఒకే రోజు రూ.31వేల కోట్లు పెరిగిన రిలయన్స్ విలువ
- ప్రజా వేగు ఆరోపణలతో 9 శాతం పతనమైన సన్‌ఫార్మా



ముంబై: అంతర్జాతీయంగా సానుకూల సంకేతాలున్నా.. శుక్రవారం దేశీ మార్కెట్లు తీవ్ర ఒడిదుడుకులలోనయ్యాయి. ఇన్వెస్టర్లు ప్రధానంగా ఐటీ స్టాక్స్‌లోని బడా షేర్లపైనే మొగ్గు చూపడంతో చివరికి స్వల్ప లాభాలతో ముగిశాయి. బీఎస్ఈ సెన్సెక్స్ సుమారు 13 పాయింట్లు పెరిగి 36,387 పాయింట్ల వద్ద, ఎన్ఎస్ఈ నిఫ్టీ 1.75 పాయింట్ల లాభంతో 10,907 పాయింట్ల వద్ద క్లోజయ్యాయి. మొత్తం మీద ఈ వారంలో సెన్సెక్స్ 379 పాయింట్లు (సుమారు 1 శాతం), నిఫ్టీ 112 పాయింట్లు (దాదాపు 1 శాతం) మేర పెరిగాయి. ఫార్మా షేర్లు, బలహీన రూపాయి తదితర అంశాలు సెంటిమెంట్ ప్రతికూలంగా మారాయని, అంతర్జాతీయ మార్కెట్లు కోలుకున్నా దేశీ మార్కెట్లు దాన్ని పరిగణనలోకి తీసుకోలేదని జియోజిత్ ఫైనాన్షియల్ సర్వీసెస్ హెడ్ (రీసెర్చి విభాగం) వినోద్ నాయర్ తెలిపారు. అంతర్జాతీయంగా వాణిజ్య యుద్ధాలు, మళ్లీ మాంద్యం భయాల కారణంగా సమీప భవిష్యత్‌లో భారత మార్కెట్లు స్థిర శ్రేణిలోనే కదలాడే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. శుక్రవారం నాటి ట్రేడింగ్‌లో కోటక్ బ్యాంక్, హెచ్‌సీఎల్ టెక్, ఓఎన్‌జీసీ, ఏషియన్ పెయింట్స్, వేదాంత, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్, మారుతి, టీసీఎస్ దాదాపు 1.41 శాతం దాకా లాభపడ్డాయి. ఎయిర్‌టెల్, ఎల్‌అండ్‌టీ, యాక్సిస్ బ్యాంక్, యస్ బ్యాంక్, ఐటీసీ, టాటా మోటార్స్, పవర్‌గ్రిడ్ మొదలైనవి కూడా ఆరు శాతం దాకా నష్టపోయాయి. సన్ ఫార్మా 6.42 శాతం దాకా క్షీణించింది.

రిలయన్స్ జూమ్...

క్యూ3లో రికార్డు స్థాయిలో రూ. 10,000 కోట్ల పైగా నికర లాభాలు ప్రకటించిన రిలయన్స్ ఇండస్ట్రీస్ షేరు సెన్సెక్స్‌లో అత్యధికంగా 4.34 శాతం లాభపడి రూ. 1,183 వద్ద క్లోజయ్యింది. ఇంట్రాడేలో ఒక దశలో 4.89 శాతం ఎగిసి రూ. 1,185.50 స్థాయిని కూడా తాకింది. కంపెనీ మార్కెట్ వేల్యుయేషన్ ఒక్కరోజులోనే రూ. 31,209 కోట్లు పెరిగి రూ. 7,49,830 కోట్లకు చేరింది.

నేటి బోర్డ్ మీటింగ్స్...

హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, సౌత్ ఇండియన్ బ్యాంక్, సియారామ్ సిల్క్, హిందుస్తాన్ ఆయిల్ ఎక్స్‌ప్లోరేషన్

బులియన్ రూ.లలో

ముంబై		
బంగారం (24 క్యారెట్లు)	33,410	▲ 170
బంగారం (22 క్యారెట్లు)	31,820	▲ 160
వెండి (కిలో)	42,500	▼ 400
చెన్నై		
బంగారం (24 క్యారెట్లు)	32,480	▼ 190
బంగారం (22 క్యారెట్లు)	30,930	▼ 180
వెండి (కిలో)	42,500	▼ 400
హైదరాబాద్		
బంగారం (24 క్యారెట్లు)	32,480	▼ 190
బంగారం (22 క్యారెట్లు)	30,930	▼ 180
వెండి (కిలో)	42,500	▼ 400
ప్రొద్దుటూరు		
బంగారం (24 క్యారెట్లు)	32,850	0
బంగారం (22 క్యారెట్లు)	30,420	▲ 30
వెండి (కిలో)	40,400	▼ 100
విశాఖపట్నం		
బంగారం (24 క్యారెట్లు)	33,310	▼ 100
బంగారం (22 క్యారెట్లు)	30,980	▼ 100
వెండి (కిలో)	41,000	0
విజయవాడ		
బంగారం(24 క్యారెట్లు)	33,500	▲ 50
బంగారం (22 క్యారెట్లు)	30,600	▲ 100
వెండి (కిలో)	40,400	0
ఏపీ బులియన్ అసోసియేషన్		
బంగారం (24 క్యారెట్లు)	33,440	▼ 140
బంగారం (22 క్యారెట్లు)	30,930	▼ 180
వెండి (కిలో)	40,300	▼ 200

గమనిక: గిట్టుబాటు, నిల్వ, పోటీ వంటి పలు అంశాల ప్రాతిపదికన షాపుల మధ్య పసిడి ధరల్లో కొంత వ్యత్యాసం ఉండవచ్చు.

ముడిచమురు... (బ్యారల్)

	రాత్రి 11.30కు	గురువారం ముగింపు
నైమెక్స్ లైట్ స్వీట్	53.63	$52.07
బ్రెంట్	62.58	$61.18

కోడిగుడ్లు (హోల్‌సేల్ -నెక్ /100కు రూ.లలో) 19-01-2019

విజయవాడ	425-00
విశాఖపట్నం	425-00
చిత్తూర్	443-00
వరంగల్	412-00
చెన్నై	450-00
ముంబై	460-00
నమక్కల్	435-00
గోదావరి	425-00
18-1-2019 ఫామ్ ధర...	
హైదరాబాద్	410-00
రిటైల్ (ఒక గుడ్డుకు)	4.70
బెంగళూరు	445-00
కోల్‌కత్త	466-00
ఢిల్లీ	445-00

ఎన్ఎస్ఈ నగదు విభాగంలో ట్రేడైన షేర్లు

కంపెనీ పేరు	ముగింపు ధర	క్రితం ముగింపు
ADANI PORT	399.3	394.5
ASIAN PAINT	1400.45	1389.6
AXIS BANK L	664.6	676.65
BAJAJ AUTO	2720.75	2729.65
BAJAJ FINSE	6249.9	6359
BAJAJ FINAN	2542.9	2535.9
BHARTI AIRT	311.15	332.05
BPCL	354.2	355.2
CIPLA LTD	509.4	509.6
COAL INDIA	230	232.05
EICHER MOTO	20122.75	20369.95
GAIL (INDIA	322.15	332.4
GRASIM INDU	824.95	828.1
HCL TECHNOL	966.3	954.7
HDFC LTD	2006.85	2004.55
HDFC BANK L	2130.25	2132.3
HERO MOTOCO	2898.75	2903.6
HINDALCO I	208.8	206
HPCL	239.5	244.2
HUL	1744.1	1751.5
INDIABULLS	817.35	816.75
ICICI BANK	372	374.6
INDUSIND BA	1516.9	1523
BHARTI INFR	278.05	280.45
INFOSYS LIM	730.95	733.35
INDIAN OIL	137.85	137.65
ITC LTD	291.45	293.95
JSW STEEL L	285.6	289
KOTAK MAHIN	1240.2	1219.95
LARSEN & T	1317.9	1346.05
MAHINDRA &M	734.95	734.65
MARUTI SUZU	7357.95	7336.25
NTPC LTD	144.3	144.9
OIL AND NAT	146.75	145
POWER GRID	193.6	193.9
RIL	1184.35	1134.45
SBI	294.95	297.4
SUN PHARMAC	390.75	426.55
TATA MOTORS	183.3	184.9
TATA STEEL	470.65	473.15
TATA CONSUL	1900.65	1894.3
TECH MAHIND	709.15	705.55
TITAN COMPA	960.95	961.55
ULTRATECH C	3819.95	3846.45
UPL LIMITED	766.05	769.05
VEDANTA LIM	198.7	197.45
WIPRO LTD	346.15	335.4
YES BANK LI	198.6	201.5
ZEE ENTERTA	440.3	440.9
నిఫ్టీ నెక్స్ట్ ఫిఫ్టీ		
ABB INDIA L	1276.1	1286.7
ADITYA BIRL	93.7	95.45
ACC LIMITED	1439.75	1455.15
AMBUJA CEME	212.65	215.25
ASHOK LEYLA	92.3	93.25
BANDHAN BAN	440.15	449.75
BANK OF BAR	118	119.2
BHARAT ELEC	86.35	87.2
BHEL	70.95	70.15
BIOCON LIMI	652.05	657.65
BOSCH LIMIT	19210.45	19150.55
BRITANNIA I	3171.35	3207.1
CADILA HEAL	347.05	355.85
COLGATE PAL	1310.8	1326.6
CONTAINER C	683.85	694.4
DABUR INDIA	424.1	420.3
DLF LIMITED	180.35	184.2
AVENUE SUPE	1383.05	1368
GENERAL INS	254.8	258
GODREJ CONS	789.65	793.3
HAVELLS IND	677.5	676.15
HDFC STAND	383.7	390.85
HINDUSTAN Z	272.4	271.75
ICICI LOMBA	861.4	875.9
ICICI PRU L	351.15	349.75
VODAFONE ID	35.2	36.95
INTERGLOBE	1076	1112.9
L&T FINANCE	140.65	141.3
LIC HOUSING	476.05	490.7
LUPIN LIMIT	862.3	868.75
MARICO LIMI	379.35	380.2
UNITED SPIR	584.3	594.95
MOTHERSON S	157.55	159.6
MRF LTD	65739.8	65802.8
NHPC LTD	25.15	25.55
THE NEW IND	180	182.5
NMDC LTD.	90.7	91.85
ORACLE FIN	3615.85	3694.4
OIL INDIA L	172.4	172.75
PIRAMAL ENT	2296.2	2387.9
PETRONET LN	218.55	221.95
P&G HYGIENE	9962	9996.95
PIDILITE IN	1148.8	1151.55
STEEL AUTHO	49.7	49.9
SBI LIFE IN	620.2	623.35
SHREE CEMEN	15590.25	15914.7
SIEMENS LTD	1054.75	1064.8
SHRIRAM TRA	1135.8	1149.5
SUN TV NETW	525.2	564.95

A B C D		
3M INDIA LI	20984.5	20889.9
5PAISA CAPI	273.1	280.4
63 MOONS TE	90.15	93.25
8K MILES SO	151.8	145.5
A AND M JUM	55.9	56.5
AARTI DRUGS	600.3	608.4
AARTI INDUS	1549.55	1525.9
AAVAS FINAN	842.6	853.85
ABAN OFFSHO	72.95	73.9
ABBOTT INDI	8098.35	8138.4
ACCELYA KAL	932	938.7
ACTION CONS	95.75	97.35
ADANI ENTER	146.75	149
ADANI GAS L	98.6	98.5
ADANI POWER	50.75	50.85
ADANI TRANS	216	220.35
ADF FOODS L	265.35	271.75
ADITYA BIRL	203.25	202.25
ADOR WELDIN	373.8	382.5
ADVANCED EN	170.4	170.95
ADVANI HOT.	72.5	73.2
AEGIS LOGIS	197.35	206.3
AGARWAL IND	174.3	171.75
AGC NETWORK	112.2	118.1
AGRI-TECH (	59.2	60.6
AGRO PHOS I	53.1	53.15
AGRO TECH F	604.4	612.7
AHLUWALIA C	308.05	315
AIA ENGINEE	1682.35	1644.95
AJANTA PHAR	1140.8	1151.55
AJMERA REAL	182.6	192.1
AKASH INFRA	68.5	71.4
AKSHARCHEM	425.7	429.75
AKZO NOBEL	1725.3	1730.8
ALBERT DAVI	404.35	404.9
ALEMBIC PHA	588.5	591.4
ALICON CAST	567.85	570.25
ALKALI META	53.85	53.35
ALKEM LABOR	1897.25	1890.15
ALKYL AMINE	794.65	793.95
ALLCARGO LO	111.2	110.95
ALLSEC TECH	183.9	186.4
ALPHAGEO (I	474.55	480.55
AMBER ENTER	889.65	899.55
AMBIKA COTT	1142.3	1152.85
AMRUTAJAN H	310.5	309.75
ANJANI PORT	129.4	131.95
APAR INDUST	621.25	620.9
APCOTEX IND	518.8	519.65
APEX FROZEN	353.95	359.95
APL APOLLO	1189.2	1150.05
APOLLO HOSP	1366.3	1352.95
APOLLO MICR	123.4	124.1
APOLLO TYRE	217.9	218.4
APTECH LIMI	193.2	201.1
ARIHANT SUP	54.8	55
ARMAN FIN S	397.2	398.95
ARO GRANITE	53.2	55.05
ARTEM GLOBA	69	69
ARVIND LIMI	93.1	94.45
ARVIND SMAR	124.3	124.6
ASAHI INDIA	255	255.4
ASAHI SONGW	213.95	214.05
ASHIANA HOU	116.3	117.9
ASHOKA BUIL	133.75	135
ASIAN GRANI	153.45	155.2
ASIAN HOTEL	149.65	151.65
ASIAN HOTEL	253.6	247.05
ASIAN HOTEL	304.95	303.95
ASPINWALL &	165.95	165.6
ASTEC LIFES	512.1	519.35
ASTER DM HE	163.35	164
ASTRA MICRO	81.85	83.5
ASTRAL POLY	1099.1	1111.9
ASTRAZENECA	1600.3	1624.25
ASTRON PAPE	120.85	112.55
ATUL AUTO L	334.35	329.6
ATUL LTD	3552.85	3490.8
AU SMALL FI	622.2	655.05
AURIONPRO S	130.4	133.45
AUTOLINE IN	65.8	66.6
AUTOMOTIVE	82.2	81.3
AUTOMOTIVE	1211.45	1221.25
AVADH SUG &	384.6	390.05
AVANTI FEED	373.6	379.45
AVG LOGISTI	81	79.1
AXISCADES E	81.45	81.65
BAJAJ CONSU	370.05	385.7
BAJAJ ELECT	468.6	470.45
BAJAJ HOLDI	2960.4	2950.05
BAL PHARMA	78.75	79.65
BALAJI TELE	97.9	99.55
BALKRISHNA	868.4	873.15
BALMER LAWR	194.8	199.2
BALRAMPUR C	108.75	110.55
BANCO PRODU	180.6	180.85
BANG OVERSE	58.25	58.5
BANK OF IND	102.65	104.35
BANNARI AM	203.25	209.75
BANNARI AMM	1445.8	1457.65
BANSWARA SY	80.6	80.95
BASF INDIA	1512.9	1513.05
BATA INDIA	1155.85	1152.25
BAYER CROPS	4325.9	4326.55
BEML LIMITE	892.1	895.1
BERGER PAIN	326.15	324.75
BETA DRUGS	82.5	88.5
BF INVESTME	240	246.5
BF UTILITIE	213.75	225.8
BGR ENERGY	58.7	59.9
BHAGERIA IN	292.55	290.95
BHANSALI EN	82.4	84.5
BHARAT BIJL	1111.9	1120.5
BHARAT DYNA	284.35	291.6
BHARAT FIN	957.9	962.65
BHARAT FORG	479.8	489.2
BHARAT GEAR	177.35	173.6
BHARAT RASA	4758.7	4975.85
BHARAT ROAD	93.05	95.75
BHARAT WIRE	65.05	65.25
BINANI INDU	66.9	67.2
BIRLA CABLE	183.15	186.6
BIRLA CORPO	555	556.25
BLISS GVS P	162.65	165.75
BLS INTL SE	119.75	120.75
BLUE DART E	3327.15	3336.7
BLUE STAR L	610.25	608.35
BODAL CHEMI	112.1	113.25
BOMBAY BURM	1252.2	1251.35
BOMBAY DYEI	120.5	123.75
BOMBAY SUPE	130	126
BOROSIL GLA	219.65	221
BRIGADE ENT	210.65	214.6
BROOKS LAB	55.05	56
BSE LIMITED	592.7	593.65
BTRFLY GAND	245.8	252.35
CAMLIN FINE	56.95	56.9
CAN FIN HOM	268.95	276.1
CANARA BANK	272.6	275.45
CANTABIL RE	131.95	131.1
CAPACITE IN	238.5	243.6
CAPLIN POIN	398.95	423.5
CAPRI GLOBA	131.5	132.6
CARBORUNDUM	359.9	363.4
CARE RATING	1017.35	999.75
CAREER POIN	75.5	75.55
CASTROL IND	165.65	166.45
CCL PRODUCT	272.45	264.5
CEAT LIMITE	1232.1	1232.8
CENTRAL DEP	233.05	233.5
CENTUM ELEC	388.7	388.35
CENTURY ENK	260.75	261.75
CENTURY PLY	179.15	184.8
CENTURY TEX	882.15	893.95
CERA SANITA	2683.85	2611.05
CESC LTD	689	686.15
CHAMBAL FER	163.5	168.25
CHEMFAB ALK	144.75	146.9
CHENNAI PET	263.1	266.2
CHOLAMANDAL	1176.15	1196.2
CIGNITI TEC	367.05	371.25
CITY UNION	190.7	189.6
CL EDUCATE	120.85	117.05
CLARIANT CH	402.85	405.45
CMI LIMITED	146.9	150.5
COCHIN SHIP	362.85	366.35
COFFEE DAY	294.35	292.8
CONTROL PRI	285.9	295.05
CORDS CABLE	67.05	67.05
COROMANDEL	451.9	453.5
COSMO FILMS	206	207.85
COX & KINGS	164.95	169.5
CREATIVE PE	117	116.95
CREDITACCES	402.15	397.45
CREST VENTU	141.55	139.45
CRISIL LTD	1663.9	1654.6
CROMPT GREA	229.2	228.2
CUMMINS IND	844.35	841.75
CUPID LIMIT	151.7	152.3
CYIENT LIMI	612.1	629.45
D-LINK INDI	78.85	80.25
D.B.CORP LT	176.35	177.2
DALMIA BHAR	101.05	103.45
DATAMATICS	107.6	109.15
DCB BANK LI	185.55	186.3
DCM LTD	74.75	75.6
DCM SHRIRAM	346.1	350.2
DE NORA IND	279.6	286.1
DECCAN CEME	400	398.6
DEEP INDUST	123.15	122.8
DEEPAK FERT	130.55	138.1
DEEPAK NITR	231.05	226.25
DELTA CORP	246.65	251.3
DELTA MAGNE	74.55	76
DEN NETWORK	69.9	69.95
DEV INFO TE	71.1	71.3
DEWAN HOUSI	216.05	219.8
DFM FOODS L	199.1	199.95
DHAMPUR SUG	177.25	181.35
DHANUKA AGR	415.1	417.2
DHUNSERI IN	269.2	263.1
DHUNSERI TE	243.6	245.25
DHUNSERI VE	102.85	102.5
DIC INDIA L	365.95	370.05
DILIP BUILD	377.35	385.3
DISHMAN CAR	227.75	230.8
DIXON TECHN	2175.9	2180.2
DOLLAR INDU	298.55	297.2
DOLPHIN OFF	50.8	52.65
DR. LAL PAT	1047.25	1073.05
DYNAMATIC T	1470	1495.3
DYNEMIC PRO	122.75	120.45

E F G H		
ECE INDUSTR	226.2	225
ECLERX SERV	1080.05	1094.5
EDELWEISS F	165.8	168
EID PARRY I	213.35	222.4
EIH ASSOCIA	393.8	384.3
EIH LIMITED	180.25	182.1
EIMCO ELECO	378.25	377.05
ELECON ENG.	69.7	71.5
ELECTROTHER	147.75	153.15
ELGI EQUIPM	260.2	265.1
EMAMI LIMIT	433.5	437.55
EMAMI REALT	143.3	148.1
EMKAY GLOBA	100.35	103.4
EMMBI INDUS	123.35	125.7
ENDURANCE T	1169.25	1164.9
ENGINEERS I	116.95	118.35
ENTERTAIN N	578.95	588.9
EQUITAS HOL	118.95	119.6
ERIS LIFESC	701.55	693.2
EROS INTL M	81	82.15
ESAB INDIA	906.2	905
ESCORTS IND	728.95	733.8
ESSEL PROPA	113.8	110.3
EURO (I) FR	117.35	118.2
EVEREADY IN	224.8	222.55
EVEREST IND	495.85	499.35
EXCEL CROP	3337.5	3401.45
EXCEL INDUS	1149.2	1276.85
EXIDE INDUS	246.8	250.55
FAIRCHEM SP	331.4	330.6
FDC LIMITED	171.75	171.95
FEDERAL BAN	90	88.5
FEDERAL-MOG	505.65	521.9
FIEM INDUST	507.85	510.05
FILATEX IND	58.05	58.3
FINE ORGANI	1170.15	1193.1
FINOLEX CAB	446.45	447.95
FINOLEX IND	542.8	559.4
FIRSTSOURCE	49.4	50.35
FIVE CORE E	111	110
FLEXITUFF V	57.25	60
FOCUS LIGHT	161	162
FORTIS HEAL	135.5	136.55
FOSECO INDI	1621.85	1654.4
FUT LIFESTY	407.35	390.35
FUTURE MKT	53.25	54.65
FUTURE RETA	447.25	455.7
FUTURE SUPP	657.25	660
G M BREWERI	547.95	556.15
GABRIEL IND	145.05	146.2
GALAXY SURF	1181	1175
GALLANTT ME	54.7	55.4
GANDHI SPL.	367.95	368.4
GANESH HOUS	66.85	67.2
GANESHA ECO	292.35	295.15
GARDEN REAC	93.45	93.6
GARWARE TEC	1182.05	1190.5
GATEWAY DIS	111.9	113.85
GAYATRI PRO	177.7	180.65
GE POWER IN	823.95	815.85
GE T&D INDI	319.45	321.2
GEECEE VENT	122	121.45
GENESYS INT	134.45	136.05
GHCL LIMITE	258.8	254.3
GIC HOUSING	262.9	264.5
GILLANDERS	57.65	56
GILLETTE IN	6493.55	6499.7
GKW LIMITED	915.15	912
GLAXOSMITHK	1417.7	1437.9
GLAXOSMITHK	7231.4	7288.6
GLENMARK PH	640.4	661.5
GLOBAL EDUC	149	149
GLOBAL VEC	62.05	63
GLOBUS SPIR	147.65	151.65
GMM PFAUDLE	1147.75	1160.5
GNA AXLES L	351.55	359.75
GOA CARBON	504.65	515.55
GOCL CORPOR	268.35	268.8
GODAWARI PO	244.95	250
GODFREY PHI	951.8	964.6
GODREJ AGRO	499.95	506.9
GODREJ INDU	525.6	527.85
GODREJ PROP	749.45	759.95
GOKALDAS EX	74.6	74.8
GOLDIAM INT	85.75	82.95
GOODLUCK IN	71.85	73.35
GP PETROLEU	62.3	62.45
GPT INFRAPR	54.25	55.65
GRAPHITE IN	699.75	729.85
GRAVITA IND	68.75	71.8
GREAVES COT	122.55	123.3
GREENLAM IN	869.85	870.25
GREENPLY IN	139	141.1
GRINDWELL N	566.9	555.4
GRP LIMITED	1018.55	1048
GRUH FINANC	232.3	237.9
GSS INFOTEC	128.25	130.9
GTPL HATHWA	83.05	84.3
GUFIC BIOSC	90.6	91.45
GUJ IND POW	77	76.95
GUJ NAR VAL	366.75	363.1
GUJ STATE F	107.85	111.05
GUJ. APOLLO	160.55	160.5
GUJARAT ALK	525.25	518.6
GUJARAT AMB	217.6	222.7
GUJARAT FLU	938.25	942.2
GUJARAT GAS	136.45	140.8
GUJARAT MIN	85.1	86.05
GUJARAT PIP	92.4	93.75
GUJARAT STA	182.45	177.75
GULF OIL LU	889.35	894.85
GULSHAN POL	67	67.55
H.G.INFRA E	199.5	199.3
HARITA SEAT	516.55	521.1
HARRISON MA	80.45	81.55
HATSUN AGRO	695.95	680.65
HDFC AMC LI	1485.15	1475.15
HEALTHCARE	200.3	200.65
HEG LTD	3544.5	3585.7
HEIDELBERGC	151.65	152
HERCULES HO	118.75	116.65
HESTER BIOS	1148.8	1130.25
HEXAWARE TE	325.15	324.85
HI-TECH PIP	191	195.4
HIKAL LIMIT	157.15	159.35
HIL LIMITED	1985	1995
HIMADRI SPE	130.85	131.75
HIMATSINGKA	212.3	210.4
HIND NATL G	92.5	91.3
HIND RECTIF	112.55	115.95
HINDUJA GLO	644.25	649.4
HINDUJA VEN	393.2	398.5
HINDUSTAN Aero	784.5	778.7
HINDUSTAN Com	275.4	276.7
HINDUSTAN Med	121.95	122.9
HINDUSTAN Oil&E	131.6	127.6
HITECH CORP	116.25	118.1
HONDA SIEL	1085.15	1081.9
HONEYWELL A	22040.2	21937.05
HOV SERVICE	172.95	173.6
HPL ELECTRI	59.9	60.4
HSIL LIMITE	236.95	242.5
HUHTAMAKI P	181.55	184.05

I J K L		
I G PETROCH	397.85	401.25
IBVENTURES	198.55	198.35
ICICI SECUR	228.7	245.1
ICRA LIMITE	3186.45	3187
IDBI BANK L	58.2	60.7
IFB AGRO IN	599.2	618.4
IFB INDUSTR	892.95	918.85
IFGL REFRAC	243.05	246.85
IGARASHI MO	527.7	535.15
IIFL HOLDIN	454.75	461.85
IND MOTOR P	881.15	898.85
IND TERRAIN	132.8	134.95
INDIA GLYCO	312.6	321.8
INDIA GRID	89.12	88.6
INDIA NIPPO	422.9	427.05
INDIA TOUR.	301.1	308.1
INDIABULLS	85.15	85.75
INDIABULLS	367.25	349.8
INDIABULLS	371.2	376.25
INDIAN BANK	245.95	260.15
INDIAN CARD	104.05	103.8
INDIAN ENER	162	164.25
INDIAN HUME	346.4	348.2
INDIAN META	234.05	239.2
INDO COUNT	53.25	54.35
INDO TECH T	120.9	123.2
INDOCO REME	198.85	216.4
INDOSTAR CA	347	349.8
INDRAPRASTH	280.45	277.2
INDUSTRIAL	73.45	73.8
INEOS STYRO	684.3	685.2
INFO EDGE (	1579.4	1622.85
INFOBEANS T	80.5	77.5
INGERSOLL-R	589.15	583.65
INNOVANA TH	359.9	350.5
INOX LEISUR	237.1	246.05
INOX WIND L	75.05	73.5
INSECTICIDE	604.85	604.3
INSPIRISYS	56.3	56.75
INTELLECT D	216.75	219.4
INTERNATION	445.85	449.1
INTRASOFT T	168.4	170.75
IOL CHEM AN	212.4	208.25
IPCA LABORA	771	787.95
IRB INFRA D	149.9	155
IRB INVIT F	69.9	69.48
IRCON INTER	410.6	421.2
ITD CEMENTA	123.6	120.1
ITI LTD	104.2	109.6
IVP LTD	125	126.1
IZMO LIMITE	63.2	64.7
J B CHEMICA	310.45	315.65
JAGRAN PRAK	110.3	110.3
JAI CORP LI	111.95	112.1
JAIN IRRIGA	64.65	65.25
JAMNA AUTO	60.8	61.05
JAY BHARAT	285.05	289.95
JAYANT AGRO	212.2	210.35
JAYSHREE TE	82.55	83.65
JBM AUTO LI	287.05	292.4
JET AIRWAYS	281.2	285.3
JET KNITWEA	48.05	50.55
JINDAL DRIL	110.45	112.5
JINDAL POLY	244.9	244.95
JINDAL SAW	78.8	79.6
JINDAL STAI	85.9	86.1
JINDAL STEE	145.65	146.05
JINDAL WORL	74.05	75.1
JK CEMENT L	733.65	716.9
JK LAKSHMI	300.25	301.75
JK PAPER LI	149.6	153.25
JK TYRE & I	100	101.1
JKUMAR INFR	123.85	127.6
JM FINANCIA	86.65	87.65
JMC PROJECT	91.9	93.65
JOCIL LIMIT	120.15	124.8
JOHNSON CON	1791.4	1809
JSW ENERGY	68	68.8
JSW HOLDING	2589.7	2588.1
JTEKT INDIA	104.55	104.05
JUBILANT FO	1217.95	1212.3
JUBILANT IN	116.95	117.6
JUBILANT LI	709.1	703.65
JULLUNDUR M	166.75	166.75
JUSTDIAL LT	472.2	477.35
JYOTHY LABS	196.35	196.05
KABRA EXTRU	74.3	75.35
KAJARIA CER	535	535
KALPATARU P	377.3	375.3
KALYANI INV	1649.95	1697.4
KALYANI STE	217.25	211.6
KAMDHENU LI	163.45	164.2
KANORIA CHE	72.05	72.25
KANSAI NERO	455.8	449.65
KARDA CONST	207.05	208.65
KARNATAKA B	122.1	120.95
KARUR VYSYA	92.1	91.9
KAVERI SEED	561.7	572
KAYA LIMITE	721.65	725.25
KDDL LIMITE	499.85	488.6
KEC INTL. L	274.45	274.85
KEERTI KNOW	59.25	59.85
KEI INDUSTR	355.85	355.1
KESAR TER &	64	64.5
KESORAM IND	80.85	82.05
KEWAL KIRAN	1244.35	1245.85
KHADIM INDI	481.7	492.15
KILITCH DRU	220	220.15
KINGFA SCI	766.6	769.95
KIOCL LIMIT	146.2	148.8
KIRI INDUST	442.35	448.8
KIRLOSKAR B	147.05	149.6
KIRLOSKAR I	880.85	868.5
KIRLOSKAR O	193.1	195.1
KITEX GARME	108.7	108.9
KOKUYO CAML	107.2	109
KOLTE PATIL	263.15	266.6
KOTHARI PRO	99.1	100.15
KPIT TECHNO	216.15	213.55
KPR MILL LT	530.5	531.25
KRBL LIMITE	379.9	339.1
KREBS BIOCH	119.55	127.7
KRISHANA PH	58	58.5
KSB LIMITED	729.6	726.25
L&T INFOTEC	1807.25	1780.8
L&T TECHNOL	1641.25	1693.4
LA OPALA RG	220.55	219.95
LAKSHMI MAC	5500.2	5679.8
LAKSHMI VIL	73.45	74.8
LAURUS LABS	375.5	376.7
LEMON TREE	68.55	69.3
LG BALAKRIS	411.8	410.2
LIBERTY SHO	168.05	171.3
LINC PEN &	261.45	265
LINCOLN PHA	218.65	220.05
LINDE INDIA	614.1	767.6
LOVABLE LIN	111.4	113.8
LUMAX AUTO	177	177.6
LUMAX INDUS	1681.45	1687.1
LUX INDUSTR	1311.65	1331.7

M N O P		
M&M FIN. SE	441.55	447.75
MAAN ALUMIN	99.25	99.65
MACPOWER CN	145	145
MADHAV COPP	167	160.9
MAGADH SUGA	86.15	87.2
MAGMA FINCO	106.5	105.55
MAHAMAYA ST	80.45	76.7
MAHANAGAR G	904.45	899.9
MAHARASHTRA	486.15	487.25
MAHARASHTRA	3371.85	3470
MAHESHWARI	190.1	189.95
MAHINDRA CI	231.55	231.75
MAHINDRA HO	215.1	215.9
MAHINDRA LI	392.85	392.9
MAHINDRA LO	503.8	500.75
MAITHAN ALL	460.9	463.7
MAJESCO LIM	497.55	495.3
MAN INDUSTR	67.6	69.1
MANAPPURAM	97.4	99.6
MANGALAM CE	221.5	226.65
MANGALAM DR	72.35	72.1
MANPASAND B	82.65	83.9
MARATHON NX	123.05	126.05
MARINE ELEC	88.95	87
MAS FINANCI	549.75	558
MASTEK LTD	420.95	429.9
MATRIMONY.C	443.9	455.2
MAX FINANCI	457.15	457.2
MAX INDIA L	85.9	86.4
MAX VENTURE	52.3	52.45
MAYUR UNIQU	395.55	394.1
MAZDA LIMIT	280.65	295.05
MCLEOD RUSS	108.3	110.6
MEGHMANI OR	59.4	61.65
MENON BEARI	84.6	84.8
MERCK LIMIT	3189.3	3182.65
MINDA CORPO	150.25	154.85
MINDA INDUS	303.3	305.2
MINDTREE LI	887	867.85
MIRZA INTER	79.15	79.4
MISHRA DHAT	129.9	129.75
MITTAL LIFE	82.5	79.3
MM FORGINGS	580.85	589.4
MMP INDUSTR	195.1	199
MOHOTA INDU	71.6	70.3
MOIL LIMITE	163.4	164.6
MOLD-TEK PA	261.45	260.25
MONSANTO IN	2567.95	2561.6
MONTE CARLO	376.1	379.1
MOTILAL OSW	671.95	681.8
MPHASIS LIM	871.6	900.7
MPS LIMITED	487.2	491.7
MRPL	69.35	70.35
MT EDUCARE	67.45	64
MUKAND LTD.	56.45	57.8
MULTI COMMO	742.2	750.6
MUNJAL AUTO	57.05	57.95
MUNJAL SHOW	179.1	175.6
MUSIC BROAD	293.35	295.1
MUTHOOT CAP	972.95	950.35
MUTHOOT FIN	527.6	533.4
N R AGARWAL	360.6	371.9
N.B.I. IND.	1237.5	1234.25
NAGA DHUNSE	840	825.45
NAHAR CAP &	93	93.9
NAHAR INDS	57.05	57.55
NAHAR SPINN	91.9	92.4
NALWA SONS	1090.75	1050.7
NANDAN DENI	61.15	61.3
NARAYANA HR	197.6	198
NATH BIO-GE	421.8	426.5
NALCO	61.45	61.8
NAVIN FLUOR	661.75	667.05
NAVKAR CORP	48.3	50.8
NAVNEET EDU	108.8	109
NBCC (INDIA	57.95	58.95
NCC LIMITED	87.95	89.7
NELCAST LIM	80.65	81.8
NELCO LTD	275.65	285.8
NESCO LTD.	451.15	451.4
NESTLE INDI	11248.4	11165.7
NEWGEN SOFT	301.8	302.8
NIIT LIMITE	91.1	88.9
NIIT TECHNO	1224.75	1222.15
NILKAMAL LI	1362.45	1365.5
NITIN SPINN	92.35	92.4
NLC INDIA L	67.7	67.75
NOCIL LIMIT	162.15	162.25
NRB BEARING	208.55	216.6
NUCLEUS SOF	368.6	371.15
OBEROI REAL	449.85	460.25
OLECTRA GRE	237.3	239.9
OMAX AUTOS	86.65	86.65
OMAXE LIMIT	213.7	213.7
ONWARD TECH	63.15	63.45
OPTIEMUS IN	113.8	117.25
ORBIT EXPOR	116.4	117.45
ORIENT BELL	178.6	179.6
ORIENT CEME	77.7	76.8
ORIENT ELEC	150.35	147.75
ORIENT PRES	172.15	167
ORIENT REFR	225.4	227.1
ORIENTAL BA	95.4	96.8
ORIENTAL CA	1148.95	1150.9
ORISSA MIN	879.15	895.6
PAGE INDUST	22969.7	23265.75
PAISALO DIG	301.25	309
PANACEA BIO	169.4	180.8
PANACHE DIG	85.5	84.5
PANAMA PETR	124.3	125.75
PARAG MILK	237.7	239.6
PARIN FURNI	69.7	68
PASHUPATI C	57	57
PC JEWELLER	78.15	79.7
PDS MULTINA	270.15	270.1
PEARL GLOBA	153.6	152
PENNAR ENG	59.8	59.6
PERSISTENT	550.75	549.9
PFIZER LTD	2664.45	2685
PG ELECTROP	103.15	102.1
PHILIPS CAR	183.65	207.65
PI INDUSTRI	855.65	855.75
PIONEER DIS	164.75	165.2
PITTI ENGIN	64.6	66.35
PLASTIBLEND	178.7	180.55
PNB HOUSING	885.35	898.7
PNC INFRATE	152.95	151
PODDAR HOUS	516.2	500.65
PODDAR PIGM	180.75	181.7
POKARNA LIM	189.35	189.6
POLY MEDICU	215.35	219.4
POLYPLEX CO	509.15	512.15
PONNIE SUGA	136.5	140.8
POWER FIN C	107.3	107
POWER MECH	913.7	938
PPAP AUTOMO	348.55	353.4
PRABHAT DAI	91.9	93.75
PRAJ INDUST	139.85	142.5
PRAKASH IND	89.8	94.8
PRATAAP SNA	1044.55	1040.1
PRAXIS HOME	168.25	168.15
PRECISION C	66.9	67.25
PRECISION W	227.35	229.3
PRECOT MERI	65.65	64
PREMIER EXP	232.9	236.75
PRESTIGE ES	211.4	215.25
PRIME FOCUS	61.25	62.05
PRISM JOHNS	84	84.45
PRITI INTER	91	101
PSP PROJECT	400.6	409.7
PTC INDIA L	87.35	89.45
PUNJAB CHEM	748.8	743.95
PUNJAB NATI	82.85	84.55
PURAVANKARA	76.85	79.55
PVR LIMITED	1621.05	1634.1
QUESS CORP	677.6	683.15
QUICK HEAL	206.8	209.45

R S T U		
R SYS INTER	52.05	52.55
R.P.P INFRA	131.3	136.55
RADICO KHAI	407.25	413.25
RAIN INDUST	120.2	121.65
RAJESH EXPO	580.15	593.6
RAJSHREE PO	103	103
RALLIS INDI	164.4	173.5
RAMA STEEL	101.7	98.9
RAMCO INDUS	215.7	220.6
RAMCO SYSTE	256.8	263.05
RAMKRISHNA	491.6	510.95
RAMKY INFRA	142	146.55
RANE (MADRA	482.8	485.85
RANE BRAKE	555.3	559.1
RANE ENG VA	450.1	450.1
RANE HOLDIN	1137.1	1168.45
RASHTRIYA C	64.5	64.9
RATNAMANI M	920.4	920.45
RAYMOND LTD	806.95	809.45
RBL BANK LI	569.65	569.95
REC LIMITED	126.15	128.35
REDINGTON (	80	80.75
RELAXO FOOT	748.6	739.75
RELIANCE CA	210.05	217.65
RELIANCE IN	298.3	296.45
RELIANCE IN	338.75	336.65
RELIANCE NI	152.25	153.5
REMSONS IND	120.05	109.75
RENAISSANCE	307.35	308.55
REPCO HOME	430.7	445.15
REPRO INDIA	586.35	584.1
RESPONSIVE	94.85	94.85
REVATHI EQU	383.05	383.15
RICO AUTO I	69.8	69.75
RITES LIMIT	254.15	254.7
RKEC PROJEC	57	59
ROSSELL IND	84	84.25
ROYAL ORCHI	124.4	123.8
RPG LIFE SC	226.95	229.2
RSWM LIMITE	230.5	229.8
RUCHIRA PAP	120	122.05
RUPA & COMP	349	349.15
RUSHIL DECO	560.25	587.15
S CHAND AND	236.8	227.45
S H KELKAR	180.25	181.3
S. P. APPAR	231.4	232.8
SADBHAV ENG	206.85	215.75
SADBHAV INF	94.5	94.4
SAGARDEEP A	91.85	91.95
SAKAR HEALT	58.5	60.35
SAKETH EXIM	78.75	76
SAKSOFT LIM	282.25	287.65
SALASAR TEC	285	287.75
SALONA COTS	75.6	72.15
SALZER ELEC	132	132.05
SANDESH LTD	771.8	789.15
SANDHAR TEC	258.95	259.05
SANGAM (IND	65	65
SANGHVI MOV	105	104.9
SANGINITA C	48.5	50.9
SANOFI INDI	6389.15	6388.25
SARDA ENERG	252.3	254.55
SAREGAMA IN	615.2	608.6
SASKEN TECH	671.05	670.95
SASTASUNDAR	90.45	90.1
SATIN CREDI	254.05	249.75
SAVITA OIL	961.6	1014.55
SCHAEFFLER	5631.05	5604.75
SCHNEIDER E	96.3	97.1
SEAMEC LIMI	252	247.6
SECURITY IN	770.55	773.2
SELAN EXPLO	184.2	184.7
SEQUENT SCI	83.3	81.85
SESHASAYEE	1051.75	1045.35
SHAKTI PUMP	406.65	413.9
SHALBY LIMI	145.9	146.7
SHALIM PAIN	66.15	67.8
SHANKARA BL	507.85	515.15
SHANTHI GEA	127.55	127.85
SHARDA CROP	309.35	309.5
SHARDA MOTO	1451.9	1457.6
SHEELA FOAM	1295.05	1285.55
SHEMAROO EN	429	435.55
SHILPA MEDI	398.25	397.6
SHIRPUR GOL	84.5	83.5
SHIVA MILLS	58.55	61
SHIVA TEXYA	194.05	204.25
SHOPPERS ST	508.4	508.35
SHRE PUSH C	149.55	150.05
SHREE VASU	76.2	76
SHRENIK LIM	91	95.75
SHREYANS IN	140	141.5
SHREYAS SHI	208.4	208.05
SHRIRAM CIT	1773.4	1738.3
SICAL LOGIS	143.65	146.75
SIL INVESTM	221.65	227.55
SILLY MONKS	69.5	68.1
SILVER TOUC	124	124
SIMPLEX INF	184.2	187.8
SINTERCOM I	61	61.1
SIYARAM SIL	345.6	347.8
SKF INDIA L	1929.55	1930.65
SKIPPER LIM	78.3	77.75
SKM EGG PRO	65.9	66.65
SMARTLINK H	86.65	88.2
SML ISUZU L	634.2	633.1
SMS LIFESCI	722.1	714.9
SMS PHARMAC	76.35	79.35
SOBHA LIMIT	502.25	503.9
SOLAR INDUS	1029.85	1024.35
SOLARA ACTI	334.25	338
SOM DIST &	148.9	151.85
SOMANY CERA	358.7	367.15
SONATA SOFT	306.15	312.4
SORIL INFRA	368.3	372.45
SPECIALITY	108.6	110.1
SPL INDUSTR	68.6	69.7
SQS INDIA B	450.8	448.5
SREELEATHER	222.3	224.6
SRF LTD	2071.15	2050.9
SRIKALAHAST	183.9	188
STAR CEMENT	96.45	96.5
STAR PAPER	148.55	152.15
STEEL CITY	63	62.1
STEEL STRIP	887.6	889.85
STEL HOLDIN	105.85	105.95
STERLING TO	342.1	346.8
STERLITE TE	291.35	289.1
STRIDES PHA	517.25	528.4
SUBROS LIMI	256.55	262.15
SUDARSHAN C	330.35	333.95
SUMMIT SECU	547.95	532.55
SUN PHARMA	148.25	171.7
SUNDARAM BR	373.7	375.4
SUNDARAM CL	3237.9	3243.1
SUNDARAM FI	97.45	100
SUNDARAM FI	1477.55	1458.5
SUNDRAM FAS	519.95	534.95
SUNFLAG IRO	53.35	53.35
SUNTECK REA	339.2	345.5
SUPERHOUSE	135.8	138.6
SUPRAJIT EN	219.65	223.75
SUPREME IND	1066.25	1080
SUPREME PET	190.1	191.5
SURYA ROSHN	242	242.25
SWAN ENERGY	98.3	99
SWARAJ ENGI	1550.7	1601.65
SWELECT ENE	268.15	267.95
SYMPHONY LI	1137.8	1151.55
SYNGENE INT	561.85	562.25
T T LIMITED	64.95	66.8
TAINWALA CH	70.4	70.1
TAKE SOLUTI	154.3	151.9
TALBROS AUT	229.75	231.95
TALWALKARS	116.25	117.55
TAMILNADU N	239.45	239.25
TASTY BITE	8270.05	8512.5
TATA CHEMIC	693.7	693.1
TATA COFFEE	97.75	98.7
TATA COMMUN	520.05	531.15
TATA ELXSI	962.9	968.4
TATA GLOBAL	216.25	218.15
TATA INVEST	835.4	836.3
TATA METALI	602.9	614.3
TATA MOTORS	97.1	98.15
TATA POWER	76	76
TATA SPONGE	770.5	779
TCI DEVELOP	356.95	352.15
TCI EXPRESS	632	632
TCNS CLOTHI	727.55	726.05
TCPL PACKAG	422.3	427.9
TD POWER SY	127.2	127.9
TEAMLEASE S	2698.4	2748.55
TECHNO ELEC	245.5	247.1
TECHNOCRAFT	582.45	594.65
TECHNOFAB E	135.3	136
TEJAS NETWO	216.2	222.3
TEXMACO INF	62.55	62.2
TEXMACO RAI	58.8	59.95
THANGAMAYIL	341.85	348.55
THE BYKE HO	55.15	55.85
THE GE SHPG	306	308.55
THE GROB TE	589.25	577.75
THE HI-TECH	314.15	320.5
THE INDIA C	85	86.1
THE INDIAN	136.75	137.35
THE INVEST	142.25	145.8
THE PHOENIX	577.4	564.65
THE RAMCO C	622.85	627.1
THE RUBY MI	295.65	309.25
THE STATE T	128.85	130.4
THE TINPLAT	146.3	149.85
THEJO ENGIN	600	600
THEMIS MEDI	312.45	330
THERMAX LTD	1080.5	1079.25
THIRUMALAI	106.05	107.15
THOMAS COOK	229.95	232.9
THYROCARE T	542.2	546
TI FINANCIA	469.5	461
TIDE WATER	5282.3	5307.8
TIL LTD	264.35	267.95
TIME TECHNO	100.4	101.4
TIMKEN INDI	578.35	576.2
TIPS INDUST	60.9	60.1
TITAGARH WA	78.8	79.8
TOKYO PLAST	51.8	50.85
TORRENT PHA	1897.75	1886
TORRENT POW	264.95	261.6
TOURISM FIN	138	127
TPL PLASTEC	133.65	138.8
TRENT LTD	359	355.3
TRF LIMITED	119.45	122.95
TRIB BHIMJI	63.05	63.6
TRIDENT LIM	69.95	70.8
TRIGYN TECH	82.8	85.1
TRIVENI TUR	113.4	113.35
TTK HEALTHC	758.35	764.55
TTK PRESTIG	7678.15	7571.05
TUBE INVEST	341.7	330.4
TV TODAY NE	371.7	372.8
TVS ELECTRO	203.35	211.95
TVS MOTOR C	535.65	547.15
TVS SRICHAK	2420.85	2402.6
UCAL FUEL S	176.35	179.75
UFLEX LIMIT	266.7	269
UFO MOVIEZ	262.15	262.6
UJJIVAN FIN	286.45	287.6
UMANG DAIRI	59.7	61.6
UNICHEM LAB	208.15	213.7
UNION BANK	92.5	94.85
UNIPHOS ENT	101.7	102.6
UNIPLY INDU	56.4	56.5
UNITED BREW	1414.8	1410.55
UNITED NILG	332.7	330.85
UNIVERSAL C	263.6	270.45
URAVI T AND	98.5	95
UTTAM SUGAR	94.15	97.15

V W Z		
V-GUARD IND	207.3	206.9
V2 RETAIL L	270.85	269.45
VA TECH WAB	300.6	309
VADILAL IND	510.7	510.3
VAIBHAV GLO	712	709.6
VARDHMAN HO	2317.2	2353.4
VARDHMAN SP	93	95.25
VARDHMAN TE	1072.45	1078.7
VARROC ENGI	722.1	716.95
VARUN BEVER	816.75	824.5
VENKY'S (IN	2320.65	2344.85
VERTOZ ADVE	187	188
VESUVIUS IN	1205	1220
VETO SWITCH	68.2	66.8
VIDHI SPCLT	79.5	81.8
VINATI ORGA	1588.9	1597.55
VINDHYA TEL	1762.25	1783.9
VINYL CHEMI	82.15	83.5
VIP INDUSTR	511.8	518.4
VISHNU CHEM	153.1	155.5
VLS FINANCE	55.1	55.95
VMART RETAI	2298	2257.95
VOLTAMP TRA	1093.85	1101.6
VOLTAS LTD	535.15	534.65
VRL LOGISTI	288.7	289.95
VST TILLERS	1598.6	1591.75
WABCO INDIA	6384.45	6446.85
WALCHANDNAG	97.85	98.65
WEIZMANN FO	511.95	513.35
WELSPUN COR	119.9	124.05
WELSPUN ENT	108.25	109.5
WELSPUN IND	60.4	61.05
WELSPUN INV	153.4	151.8
WENDT (INDI	3001.65	3019.3
WEST COAST	291.25	299.6
WHEELS INDI	869.5	859.7
WHIRLPOOL O	1460.6	1462.75
WILLIAMSON	58.3	61.25
WINDSOR MAC	65.3	66.5
WOCKHARDT L	489.35	501.3
WONDERLA HO	277.1	275.7
WORTH PERIP	72	74.15
ZEN TECHNOL	79.7	80.9
ZENSAR TECH	235	232.85
ZODIAC CLOT	138.5	138.8
ZOTA HEALTH	254.2	257.1
ZUARI AGRO	228.35	235.05
ZUARI GLOBA	119.2	121.85

బీఎస్ఈలో ఏపీ,టీఎస్ స్టాక్స్

కంపెనీ పేరు	ముగింపు ధర	క్రితం ముగింపు
AditSpin	5.71	6.01
Alphageo	470.15	476.95
Alu Flouride	119	122.4
Amar Raja Bat	779	781.1
And Bank	28.5	28.8
And Cemen	5.73	5.73
And Paper	446.1	449.4
And Petro	67	68
Anjani Portl	130.45	130.1
Aries Agro Ltd	98	99.55
Aurobindo Ph	770.55	774.3
Avantel Soft	228.6	228.3
Avanti Feeds	375.15	378.65
BN Rathi Sec	26.25	25.8
Bakelite	16.3	17.05
Balaji Amin	477.95	482.25
Bambino Agro	183.05	188.2
Baron Info	0.19	0.19
Bartronics	7.18	7.17
Bhagira Chem	439.5	432.7
Bhagya Nag	35.5	36.5
Bhagya Wood	19	18.1
Bhaskar Agro	34.05	32.45
Brilliant Sec	1.12	1.12
CIL Securi	15.2	15.8
Cont Coffee	274.95	266.95
CoroFert	445.1	454.35
Country Club	7.16	7.4
Cybermate	2.08	2.09
DR Reddy	2599.5	2616.8
Danlaw Tec	97.3	92.7
DecCement	396.25	400.45
Divi's Lab	1508.85	1504.25
Divya Granit	103.8	98.9
Dolphin Medi	0.65	0.65
Dredgin Corp	421.8	437.4
Empee Sugars	1.48	1.49
Everest Org	117	116
Fortune Info	41.8	40.35
Four Soft	40.7	37
GMR Ferro	1.35	1.42
GMR Infra	16.25	16.35
GVK Power	7.33	7.49
Gati Corpn	78.1	80.8
Gayatri Proj	176.7	180.95
Gayatri Sugrs	2.9	2.88
Gennex Lab	3.6	3.63
GodavDru	22.5	22.5
Goldstn Tele	236.15	242.05
Goldstone Tech	15.25	15.55
Granules (I)	87.8	90.05
HBL Nife Pow	28.05	28.75
HYDIndus	1969	2002.2
Heritage Food	531.85	531.1
IDL Industrs	270.9	269.45
IQMS Soft	10	10.01
IVRCL Infras	0.98	1
IndoNationl	712	705.35
Infotech En	618	627.55
JSTL	35.5	38.75
KCP LTD	89	89.45
KNR Constructio	213.5	210.7
KakatiCem	194.3	195.5
Kallam Spg	18.1	18.2
Kernex Micro	27	26.7
LGS Global	3.06	2.91
LancoIndus	184.85	188.25
Lokesh Mach	45.05	45.4
MIC Elec	0.96	0.92
Madhucon Proje	6.99	7.05
Maytas Infra	14	14.7
Mold-tek	46.15	48.2
Moldtek Plastic	262.3	262.75
Moschip Semi	23.9	24.25
NCCBlue Wat	6.04	5.76
NCLInd	128	129.55
NETTLINX	50.5	49.7
NMDC Ltd	90.7	91.8
NagarAgrich	27.25	27.55
NagarConst	87.85	89.55
Natco Pharma	685.05	692.65
Nava Bh Ventur	111.15	111.3
Neha Inter	4	3.98
Neocure Ther	2.5	2.55
Neuland Lab	515	501.75
Nihar Info Glo	13.9	13.5
Nile	358.2	368.15
Northgate Tech	0.7	0.73
Oil Country	14.8	15.3
Ortin Lab	15.50	15.30
Padmalaya Tele	2.28	2.38
Panyam Cemen	12.99	13.68
PennInd	38.2	37.65
Phytochem I	43.75	44.8
Pitti Lamin	65.7	66.65
Pokarna	186.3	188.8
Prajay Engs	8.45	8.84
PremiExpl	232.35	236.6
Prism Cement	83.7	84.6
Raasi Refrac	14.98	14.37
Rain Industries	119.4	121.85
Raj Packagin	29	27
Ram Informat	42.9	42.35
RavilGr	13.95	13.3
Restile Cer	4.25	4.05
Sagar Cem	648.2	648.9
Samkrg Pist	188.7	191.7
SangInd	58.55	57.9
Satvah. Ispat	9.42	9.2
Saven Techno	26.65	25.4
Sibar Auto	31.1	32.7
South Bio Tech	2.04	2.05
SrRayAlk	35.85	36.35
Srinivasa Ship	42.8	40
Starchik Sp	26	26
Sujana Metal	0.39	0.41
Sujana Towers	1.26	1.32
Suryachakra Pow	0.3	0.3
Suryalata Sp	127.5	127.5
Suven Pharma	217.6	218.7
TCI Finance	17.05	14.8
Taj Gvk Hotel	176.6	179.45
Tanla Solutions	30.75	30.15
Trans Biotek	5.42	5.17
Transport Co	290.6	292.2
Trendy Knit	0.24	0.24
V&K Soft	4.1	4.1
VBC Ferro	39.15	39.15
VST Indus	3225	3221.95
Vamshi Rubb	32	31.95
Viceroy Hotels	4.58	4.45
VijayTextil	41.5	42.5
Vimta Labs	282	285.15
Virat Crane	32.55	33
Virinchi Con	79.2	80
VisakaInd	429.15	429.15
Vista Pharma	28.5	28.4
Vivimed Labs	33.45	33.1
Vjil Consult	41.9	40.5
ZenoTech Lab	30.95	31.95

సంచలన కేసుల్లోనూ స్తబ్ధతే..

సీఐడీలో విచారణాధికారులకు తీవ్ర కొరత

- రూ. 600 కోట్ల బోధన్ స్కాంలో దర్యాప్తు అధికారిలేని వైనం
- ఎస్సీ, ఎస్టీ కేసుల విచారణలోనూ తీవ్ర జాప్యం
- ఆర్థిక నేరాల దర్యాప్తు కూడా అంతంతమాత్రమే
- చుట్టపు చూపుగా డిప్యుటేషన్‌లోకి అధికారులు

సాక్షి, హైదరాబాద్

రాష్ట్ర నేర పరిశోధన విభాగం (సీఐడీ) పనితీరు రోజురోజుకూ ఆందోళన కలిగిస్తోంది. ఏళ్లకేళ్లుగా కేసుల దర్యాప్తు నత్తనడకన నడుస్తుండగా, దర్యాప్తు పూర్తైన కేసుల విచారణ సైతం కోర్టుల్లో పెండింగ్‌పడుతూ వస్తోంది. అనేక సంచలనాత్మక కేసులు, భారీ కుంభకోణాల కేసుల దర్యాప్తు ఆశించిన రీతిలో జరగకపోవడం, ప్రభుత్వ ఖజానాకు గండిపడ్డ కేసుల్లోనూ ఉదాసీనత సర్వత్రా చర్చకు దారితీస్తోంది. సీఎం రిలీఫ్ ఫండ్‌లో నిధుల గోల్‌మాల్ నుంచి మొన్నటి బోధన్ స్కాం వరకు అన్ని కేసుల దర్యాప్తు పెండింగ్‌లోనే ఉంది. దర్యాప్తు అధికారులు మారిపోవడం, అవసరమైన స్థాయిలో అధికారులు, సిబ్బంది లేకపోవడం సైతం సీఐడీని తీవ్ర ఒత్తిడికి లోనయ్యేలా చేస్తోంది. ఆర్థికపరమైన నేరాలతోపాటు సాధారణ నేరాలు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల విచారణ కూడా అటకెక్కిపోతోంది. దీంతో ఏళ్లు గడిచినా న్యాయం దక్కక బాధితులు విసిగిపోతున్నారు.

అతీగతీలేని రూ. 600 కోట్ల కుంభకోణం

ప్రభుత్వ ఖజానాకు గండికొట్టి, కమర్షియల్ ట్యాక్స్ అధికారుల అవినీతితో రూ.600 కోట్లమేర కుంభకోణం జరిగితే ఆ కేసులో ఇప్పటివరకు సీఐడీ చార్జిషీట్ దాఖలు చేయలేకపోయింది. ఈ కేసు దర్యాప్తు ప్రారంభంలోనే అనేక ఒడిదుడుకులు ఎదుర్కొన్నది. కేసు విచారణ మొదలైన నాటి నుంచి నలుగురు విచారణాధికారులు మారిపోయారు. మరో అధికారి ఏకంగా నిందితులతో కుమ్మక్కవడంతో సస్పెండ్ చేశారు. ఇంతటి కేసులో ప్రస్తుతం దర్యాప్తు అధికారి లేకపోవడం విస్మయానికి గురిచేస్తోంది.

మూడేళ్లుగా పెండింగ్‌లోనే...

రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ కేసుల విచారణకు నోడల్ ఏజెన్సీగా నేర పరిశోధన విభాగం (సీఐడీ) వ్యవహరిస్తుంది. అలాంటి విభాగంలో ఈ కేసుల విచారణకు అధికారులు లేకపోవడం బాధితులను ఆవేదనకు గురిచేస్తోంది. ఎస్సీ, ఎస్టీ పేరుతో వేధింపులకు గురవుతున్నామని రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ శంకర్‌పల్లికి చెందిన బాధితులు ఫిర్యాదు చేస్తే మూడేళ్లుగా కనీసం కేసు డైరీ కూడా మెయింటెయిన్ చేయలేదు. అట్రాసిటీ కేసులు పెండింగ్ పెరిగిపోవడంతో పాటు చార్జిషీట్‌కు నోచుకోని కేసులు 60కి పైగా ఉన్నట్టు తెలిసింది. కేసు నమోదు సమయంలో ఉన్న అధికారి బదిలీ కావడంతో విచారణ మొదటికి వస్తోంది.



ఆర్థిక నేరాల దర్యాప్తులోనూ...

రాష్ట్రవ్యాప్తంగా వేల కోట్ల రూపాయల కుంభకోణాలు జరిగినా, ఆర్థిక నేరాల కేసుల దర్యాప్తు విషయంలోనూ సీఐడీలో పెద్దగా అధికారులు లేకపోవడం సంచలనంగా మారింది. ఫిర్యాదు వచ్చిన నాటినుంచి ఎఫ్ఐఆర్ నమోదయ్యే వరకు ఒక అధికారి, ఎఫ్ఐఆర్ నమోదైన తర్వాత మరో అధికారిని బదిలీ చేయడం, సంబంధిత అధికారి దర్యాప్తు మొదలుపెట్టిన కొన్ని రోజులకే బదిలీ కావడం లేదా పదోన్నతి పేరుతో వెళ్లిపోవడంతో వాటి దర్యాప్తు ఏమాత్రం ముందుకు సాగడంలేదు. ఆర్థిక నేరాల్లో ఆధారాలు సేకరించడం అంత సులువు కాదు, ఆర్బీఐ, సెబీ, ఐటీ, బ్యాంకులు తదితరాలకు లేఖలు రాయడం, కావాల్సిన డేటా ఆధారాలుగా తెప్పించుకోవడం.. ఇవన్నీ రావాలంటే నెల లేదా రెండు నెలల సమయం పడుతుంది. దీంతో అధికారులు తమకెందుకులే అన్న రీతిలో బదిలీ చేసుకుంటున్నారు. లేదా మరో కొత్త కేసులో బిజీగా ఉంటూ పాత కేసులను పక్కనపడేస్తున్నారు. సీఐడీలోని ఈవోడబ్ల్యూ (ఎకనామిక్ అఫెన్స్ వింగ్)లో అధికారులు, సిబ్బంది కొరత సైతం తీవ్రంగా వేధిస్తోంది.

చుట్టపు చూపుకేనా...

రాష్ట్రంలో పోలీసులు తప్పకుండా రెండేళ్ల పాటు డిప్యుటేషన్ విభాగంలో పనిచేయాలని నిబంధన అమల్లో ఉంది. అయితే సీఐడీ లాంటి డిప్యుటేషన్ విభాగంలో ఆసక్తిగా పనిచేసేందుకు ఏ సబ్ ఇన్‌స్పెక్టర్‌గానీ, ఇన్‌స్పెక్టర్ గానీ ముందుకు రావడంలేదు. పదోన్నతి సమయంలో సడలింపు చేసుకోవచ్చులే అనే ఉద్దేశంతో శాంతిభద్రతలు, ట్రాఫిక్, ఇతర విభాగాలకే పరిమితమవుతున్నారు. అంతేకాకుండా తప్పకుండా వచ్చిన అధికారులు నాలుగు రోజులు టైమ్ పాస్ చేసి వెళ్లిపోతున్నారు. ఈ లెక్కలో ఎక్కువగా ఇన్‌స్పెక్టర్లే ఉండటం గమనార్హం. సీఐడీలో నమోదయ్యే కేసుల్లో దర్యాప్తు అధికారులుగా ఇన్‌స్పెక్టర్ ర్యాంకు ఆపై స్థాయి అధికారులే ఉండాలి. అయితే డీఎస్పీలు, అదనపు ఎస్పీలు మానిటరింగ్ కోసం పనిచేస్తున్నా ఇన్‌స్పెక్టర్లు బదిలీ అయిపోయి కొత్త వాళ్లు రావడంతో అంతా గజిబిజిగా మారిపోతోంది. అటు డీఎస్పీలు నాలుగు రోజులు గడపడం, శాంతి భద్రతల విభాగంలో పోస్టింగ్ ప్రయత్నం చేసుకొని వెళ్లిపోవడం చేస్తున్నారు. దీంతో సీఐడీలో ఉన్నతాధికారుల కొరత విషయంలో ఏం చేయాలో పాలుపోవడం లేదు.

సీఐడీలో పెండింగ్‌లో ఉన్న కేసులు...

నేరం	దర్యాప్తు పెండింగ్	పెండింగ్ ట్రయల్
ఆర్థిక నేరాలు	108 కేసులు	92 కేసులు
సాధారణ నేరాలు	148 కేసులు	136 కేసులు
ఉమెన్ ప్రొటెక్షన్ సెల్	152 కేసులు	218 కేసులు
ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ	28 కేసులు	43 కేసులు

రాష్ట్ర సీఐడీలో ప్రస్తుతం సంచలనాత్మకమైన కేసులన్నీ పెండింగ్‌లోనే ఉన్నాయి. అధికారులు మారిపోవడం, అవసరమైన స్థాయిలో సిబ్బంది లేకపోవడంతో కేసుల దర్యాప్తు పెండింగ్‌లో పడుతున్నట్టు తెలిసింది. వీటిలో ప్రధానంగా అక్షయగోల్డ్, అభయగోల్డ్, ఎంసెట్ ప్రశ్నపత్రం లీక్ స్కాం, బోధన్ కమర్షియల్ ట్యాక్స్ కుంభకోణం, ఇందిరమ్మ ఇళ్ల నిధుల గోల్‌మాల్, సీఎం రిలీఫ్ ఫండ్ స్కాం, క్యూ-నెట్ స్కాం/గోల్డ్ కెస్ట్ స్కాం, పాస్‌పోర్టు స్కాంతోపాటు మరికొన్ని కేసుల్లో దర్యాప్తు పెండింగ్‌లో ఉంది. వీటితోపాటు ఆమ్వే మల్టీలెవల్ మార్కెటింగ్ కేసులో దర్యాప్తు పూర్తిచేసి చార్జిషీట్ వేసినా కోర్టులో విచారణ ఇంకా ప్రారంభం కాలేదు. ఈ కేసులన్నీ దాదాపుగా నాలుగేళ్ల క్రితం నమోదయినవే కావడం గమనార్హం.

నాలుగేళ్లుగా వాయిదాలోనే..

షర్మిలపై అసత్య ప్రచారం కేసులో

ఐదుగురికి నోటీసులు

- యూట్యూబ్‌లో అప్‌లోడ్ చేసిన వారిని గుర్తిస్తున్న పోలీసులు
- ఐదుగురికి నోటీసులు జారీచేసిన హైదరాబాద్ సైబర్ క్రైమ్ అధికారులు
- సూత్రధారుల్ని గుర్తించేందుకు ముమ్మర దర్యాప్తు

సాక్షి, హైదరాబాద్

వైఎస్సార్ కుమార్తె, ఏపీ ప్రతిపక్షనేత వైఎస్ జగన్ సోదరి షర్మిలపై సోషల్ మీడియాలో అసత్య ప్రచారంపై నమోదైన కేసులో హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు చర్యలు ప్రారంభించారు. సోమవారం ఆమె ఫిర్యాదు మేరకు ఈ కేసు నమోదైన విషయం విదితమే. దీనికి కీలక ప్రాధాన్యం ఇస్తున్న అధికారులు బాధ్యుల్ని పట్టుకోవడానికి చర్యలు తీసుకుంటున్నారు. యూట్యూబ్‌లో దాదాపు 60 వీడియో లింకుల్ని గుర్తించిన పోలీసులు అవి ఏయే యూట్యూబ్ చానల్స్‌కు సంబంధించినవో గుర్తించే పనిలో ఉన్నారు. ఆయా చానల్స్‌లో ఉండే వివరాల ఆధారంగా బాధ్యుల్ని గుర్తిస్తున్నారు. శుక్రవారం నాటికి మొత్తం 15 మందిని గుర్తించారు. వీరిలో ఐదుగురిని పట్టుకున్న సైబర్ క్రైమ్ పోలీసులు ఠాణాకు తీసుకువచ్చారు. లోతుగా విచారించిన తర్వాత వీరిని నిందితులుగా పరిగణిస్తూ సీఆర్పీసీ 41 (ఏ) కింద నోటీసులు జారీ చేశారు. వీరంతా తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చి హైదరాబాద్‌లో స్థిరపడిన వారే. ఐదుగురూ సొంతంగా యూట్యూబ్ చానల్స్ నిర్వహిస్తున్నట్లు పోలీసులు చెప్తున్నారు. శని, ఆదివారాల్లో మరికొందరిని విచారించాలని ఉన్నతాధికారులు నిర్ణయించారు. అసలు సూత్రధారుల్ని గుర్తించాలంటే ప్రాథమికంగా ఆయా అంశాలతో కూడిన వీడియోలను సృష్టిస్తూ, యూ-ట్యూబ్‌లోకి అప్‌లోడ్ చేసే వారి వివరాలు తెలియాల్సి ఉంది. వారు యూ-ట్యూబ్‌ను వినియోగించే సమయంలో ఏ ఐపీ (ఇంటర్‌నెట్ ప్రొటోకాల్) అడ్రస్ ఆధారంగా ఇంటర్‌నెట్‌ను యాక్సిస్ చేశారో గుర్తించాలి. ఈ వివరాలు కోరుతూ యూట్యూబ్ యాజమాన్యానికి లేఖ రాశారు. మరోపక్క ఆయా చానల్స్‌లో ఉన్న 60 వీడియోలకు దిగువన అనేక మంది సబ్‌స్క్రైబర్స్ కామెంట్స్ చేశారు. ఇవి కూడా అత్యంత అభ్యంతరకరంగా ఉన్నాయని పోలీసులు గుర్తించారు. వీడియో పోస్ట్ చేసిన వారితోపాటు ఈ కామెంట్స్ చేసిన వ్యక్తులు కూడా నిందితులుగా మారుతారని చెప్తున్నారు. అయితే యూట్యూబ్‌లోని ఆ వీడియోల కింద వీరు క్రియేట్ చేసుకున్న పేరు మినహా మిగిలిన వివరాలు ఉండవు. ఇవన్నీ యూట్యూబ్ నిర్వాహకులకే తెలుస్తాయి. దీంతో కామెంట్ చేసిన వారి ఐడీలను గుర్తిస్తున్న సైబర్ క్రైమ్ పోలీసులు వారి లాగిన్, ఐపీ వివరాలు ఇవ్వాల్సిందిగా కోరుతూ యూట్యూబ్‌కు వరుస లేఖలు రాస్తున్నారు. ఇలా సాంకేతిక దర్యాప్తు పూర్తయిన తర్వాతే అసలు సూత్రధారులైన నిందితుల్ని గుర్తించడానికి ఆస్కారం ఉందని అధికారులు చెప్తున్నారు.



సత్యంబాబును విచారిస్తున్న అధికారులు

ఆయేషా హత్య కేసులో..

సీబీఐ విచారణ ముమ్మరం

- బెదిరించి ఈ కేసులో ఇరికించారు
- సీబీఐ ఎదుట సత్యంబాబు వాగ్మూలం

సాక్షి, అమరావతిబ్యూరో/నందిగామ: సంచలనం కలిగించిన బీ ఫార్మసీ విద్యార్థిని ఆయేషామీరా హత్యకేసులో సీబీఐ తన దర్యాప్తును వేగవంతం చేసింది. ఏపీలోని కృష్ణాజిల్లా కంచికచర్ల మండలం అనాసాగరంలో సత్యంబాబును శుక్రవారం సీబీఐ అధికారులు సుదీర్ఘంగా..దాదాపు 10 గంటలపాటు విచారించారు. అలాగే సత్యంబాబు కుటుంబ సభ్యుల వాంగ్మూలాన్ని రికార్డు చేశారు. ఈ కేసులో అభియోగాలు ఎదుర్కొని జైలుకు వెళ్లి వచ్చిన సత్యంబాబును ఐదుగురు సభ్యులతో కూడిన సీబీఐ బృందం గంటల తరబడి ప్రశ్నించింది. ఈ కేసులో నిర్దోషిగా విడుదలైన సత్యంబాబు ప్రస్తుతం తన తల్లితో కలిసి అనాసాగరంలో నివసిస్తున్నాడు. సీబీఐ అధికారులు ముందుగా సత్యంబాబు తల్లి, సోదరి వాంగ్మూలాన్ని రికార్డు చేశారు. ఆ తరువాత సత్యంబాబును అదే ఇంటిలో విచారించారు. ఈ క్రమంలో తాను నిర్దోషినని, అసలు ఆయేషా ఎవరో తనకు తెలియదని, హత్య ఎలా జరిగిందో తెలియదని, కేవలం విచారణ పేరుతో రాత్రి సమయంలో వచ్చి తనను తీసుకెళ్లారని చెప్పాడు. నేరం అంగీకరించాల్సిందిగా బలవంతం చేశారని, తాను అంగీకరించకపోవడంతో తన తల్లిని, చెల్లిని చంపేస్తామంటూ బెదిరించి మరీ ఒప్పించారని తెలిపాడు. సత్యంబాబు వాంగ్మూలాన్ని నమోదు చేసిన తరువాత ఇబ్రహీంపట్నంలోని లక్ష్మీ దుర్గ హాస్టల్‌ను పరిశీలించారు. అనంతరం ఆయేషామీరా హత్య కేసులో అప్పట్లో ఆరోపణలు ఎదుర్కొన్న కోనేరు సతీష్‌ను గూడవల్లిలోని అతని ఇంట్లో సుదీర్ఘంగా విచారించారు. ఇప్పటికే ఆయేషా మీరా కేసులో కీలకమైన సాక్ష్యాలు ధ్వంసం అయిన ఘటనలో ముగ్గురు విజయవాడ మహిళా కోర్టు సిబ్బందిపై సీబీఐ ఎఫ్ఐఆర్ నమోదు చేసిన సంగతి తెలిసిందే.

Published and Printed by K. Ramachandra Murthy, Editorial Director on behalf of Jagati Publications Limited, Published at Jagati Publications Limited, Survey No 1612, Arjalabai Village & Mandal, Nalgonda Dist – 508 001, T.G., and Printed at Jagati Publications Limited, Survey No 1612, Arjalabai Village & Mandal, Nalgonda Dist – 508 001, T.G., Editor: V. Murali, Phone No. 08682 248277, 248311, Fax No. 08682 247911. RNI Regn No. TELTEL/2008/23792



సాక్షి ఫ్యామిలీ

నల్లగొండ ॥ శనివారం
19-1-2019

వెబ్ ఫ్లిక్స్

ఘూల్... అంటే అరబిక్‌లో ఆత్మ అని అర్థం!
అబు ఘ్రైబ్.. అంటే
కోవర్ట్ డిటెన్షన్ సెంటర్.
బ్రిటిషర్స్ కాలంలోని కాలాపాని లాంటిది..
నాజీ కాన్‌సంట్రేషన్ క్యాంప్ లాంటిది.
అండర్ గ్రౌండ్‌లో నిర్వహిస్తూ ఉంటారు
ఆర్మీ అధికారులు.
ఈ రెండిటి కథే.. **ఘూల్.**
నెట్‌ఫ్లిక్స్ సెకండ్ ఒరిజినల్.
మూడు ఎపిసోడ్ల మినీ సిరీస్.

ఆత్మల ఇంటరాగేషన్

నిదా రహీమ్ (రాధికా ఆప్టే).. నేషనల్ ప్రొటెక్షన్ స్క్వాడ్ ట్రైనీ. ఆమె తండ్రి ప్రొఫెసర్. యాక్టివిస్ట్ కూడా. ప్రభుత్వం నిషేధించిన సిలబస్‌ను పిల్లలకు బోధిస్తున్నాడని తండ్రి గురించి పోలీసులకు ఉప్పందించి అతనిని అరెస్ట్ చేయిస్తుంది. ప్రొఫెసర్‌ను కోవర్ట్ డిటెన్షన్ సెంటర్‌కు తరలిస్తారు. ఇంటరాగేషన్ ద్వారా తండ్రి తన తప్పు తెలుసుకొని పరివర్తన చెందిన వ్యక్తిగా బయటకు వస్తాడని నిదా నమ్మకం. ఆమె ఇంటరాగేషన్ స్కిల్స్ పట్ల ఆర్మీలో మంచి పేరుంటుంది. సొంత తండ్రినే పట్టించిందన్న కీర్తి కూడి డిటెన్షన్ సెంటర్‌లో ఇంటరాగేషన్ ఆఫీసర్‌గా అవకాశం వస్తుంది నిదాకు. దానికి హెడ్ డకున్హా (మానవ్ కౌల్) అనే మిలటరీ ఆఫీసర్.

అనుమానం.. అసహనం

ఆ సెంటర్ ఒక చీకటి గుహ. అందులో పనిచేసే వాళ్లకు కనీసం పగలు, రాత్రి తేడా తెలిసేలా ఉండాలని డిమ్ లైట్లు పెడ్తారు. ఆ వాతావరణానికి త్వరగా అలవాటు పడమని నిదాకు హుకుం జారీ చేస్తాడు ఆఫీసర్ డకున్హా. అక్కడే ఉన్న మరో లేడీ ఆఫీసర్ మేజర్ దాస్ (రత్నాబాలి భట్టాచార్జి). దేశభక్తిని నరనరాన నింపుకున్న ఆమెకు నిదా నచ్చదు. ముస్లిం అని, ఆమెను నమ్మడానికి వీల్లేదని డకున్హాకు చెప్తుంది. నిత్యం నిదాను అనుమానిస్తూ, మాటలతో వేధిస్తూంటుంది. అప్పుడే అక్కడికి మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్ట్ అలి సయీద్‌ను తీసుకొస్తారు. ''అలి సయీద్ నోట నిజాలు కక్కించి నీ ఇంటరాగేషన్ స్కిల్స్ నిరూపించుకో'' అని సవాలు విసురుతాడు డకున్హా. ఆ ప్రయత్నంలోనే అలి సయీద్ నిదాను ''నిదా'' అని పిలుస్తాడు. షాక్ అవుతుంది ఆమె. ''నువ్వెవరు?''అని రెట్టిస్తుంది సయీద్‌ని. మొహం, నోటి నుంచి రక్తమోడుతున్న అతడు వికృతంగా నవ్వుతాడు. భీతిల్లి వెనక్కి తగ్గుతుంది నిదా. ''భయపడొద్దు.. బయట ఇంటరాగేషన్‌కు, ఇక్కడ జరిగేదానికి చాలా తేడా ఉంటుంది. నేర్చుకోవాలి'' అని చెప్పి వెళ్లిపోతాడు డకున్హా. అసహనంగా నసుగుతూ నిదాను క్యాంటీన్‌కి తీసుకెళ్తుంది మేజర్ దాస్. ''ఏమైందీ భయపడ్డావా?'' అంటూ అనునయం నటిస్తుంది ''నన్ను నిదా అని మా నాన్న మాత్రమే పిలుస్తారు. ఆ పేరు సయీద్‌కెలా తెలిసింది?'' అదే షాక్‌లో అడుగుతుంది నిదా. ''వేషాలు వేయకు. నీకన్నీ తెలుసు. మీరంతా ఒకటే'' స్థిరమైన గొంతుతో బెదిరిస్తుంది మేజర్ దాస్. అవాక్కవుతుంది నిదా. తండ్రి గుర్తొస్తాడు. ''నాన్న ఏమైనట్టు?'' ఆలోచన మొదలవుతుంది. ఆ రాత్రి ఆమెకు పీడకలొకటి వస్తుంది. తండ్రి పిశాచమై తనను పీక్కు తింటున్నట్టు. దిగ్గున లేచి కూర్చుంటుంది. ఆ రాత్రంతా నిద్రపోదు. ఏదో తెలియని గిల్ట్ వెంటాడుతుంటుంది.

తెల్లవారి..

తన తండ్రి గురించి డకున్హాను అడుగుతుంది నిదా. అక్కడి నుంచి పంపేశామని చెప్పి.. అలి సయీద్ ఇంటరాగేషన్ కంటిన్యూ చేయమంటాడు. ఆరోజు.. నిదాతో పాటు చౌదరి, గుప్తా ఇద్దరూ ఇంటరాగేషన్ సెల్‌లోకి వెళ్తారు. సయీద్‌ను ఇంటరాగేట్ చేయడానికి సన్నద్ధమవుతుంటే.. ఆ సెంటర్‌లో జరిగిన కొన్ని నేరాల గురించి మాట్లాడ్తాడు సయీద్. విస్మయానికి లోనవుతారు చౌదరి, గుప్త. నిదాకు అంతా అయోమయంగా ఉంటుంది. చౌదరీకి తెలియకుండా, గుప్తా, గుప్తాకు తెలియకుండా చౌదరి చేసినవీ చెప్పి వాళ్లిద్దరి మధ్య చిచ్చు పెడ్తాడు. సయీద్ ఇంటరాగేషన్‌ను మరిచిపోయి ఆ ఇద్దరూ గొడవపడ్తుంటారు. వాళ్లను కంట్రోల్ చేయడానికి ప్రయత్నించి విఫలమవుతుంది నిదా. గుప్తాను కత్తితో పొడిచేస్తాడు చౌదరి. ఈ గొడవకు పరిగెత్తుకొచ్చిన డకున్హా, నిదా అంతా హతాశులవుతారు.



అప్పుడూ నింద నిదా మీద తోసెయ్యడానికే చూస్తుంది మేజర్ దాస్. వాళ్లందరినీ బయటకు పంపేసి సయీద్‌కు కరెంట్ షాక్ ఇస్తాడు డకున్హా. ''ఘూల్ ఘూల్'' అని సణుగుతూ నోట్లోంచి నురగలు కక్కి తలవాల్చేస్తాడు సయీద్. అతను చనిపోయాడనుకుంటాడు డకున్హా. ఇదంతా రికార్డ్ రూమ్‌లోంచి గమనిస్తున్న నిదా.. సయీద్ సణిగిన మాట ఏంటో తెలుసుకోవాలనుకుంటుంది. టెర్రరిస్ట్ ముద్రతో సెల్‌లో ఉన్న ఒక మౌల్వీని పిలిచి ఆ రికార్డింగ్ వినిపించి అర్థం అడుగుతుంది. బిత్తరపోతాడు మౌల్వీ. చెప్పమని గద్దిస్తుంది నిదా. ''ఘూల్ అంటే అరబిక్‌లో ఆత్మ. సయీద్ మనిషి కాదు. వాడు ఆత్మ'' అని చెప్పి భయంతో అక్కడి నుంచి వెళ్లిపోతాడు మౌల్వీ. డకున్హా ఇంటరాగేషన్ గదిలోంచి బయటకు రాగానే నిదా వెళ్లి చూస్తుంది. అక్కడ సయీద్ శరీరం ఉండదు. మళ్లీ ఎప్పటిలాగే గొలుసులతో బంధించి ఉంటుంది. అతను వికటాట్టహాసం చేస్తుంటాడు. చంపాలని ప్రయత్నిస్తుంది కాని కుదరదు. అప్పుడు నిదాకూ నిర్ధారణవుతుంది సయీద్ మనిషి కాదు అని. ఆ విషయమే డకున్హా, మేజర్ దాస్‌లతో చెప్తుంది. ఎవరూ నమ్మరు. మేజర్ దాసైతే నిదానూ టెర్రరిస్ట్‌గా ముద్ర వేసేస్తుంది.

ఇంకో రోజు..

ఇంటరాగేషన్ స్పెషలిస్ట్ ఫౌలాద్ సింగ్ వస్తాడు సయీద్‌ను హింసించడానికి. ఆ టైమ్‌లోనే నిదా మౌల్వీ సెల్‌లోకి వెళ్తుంది ఘూల్‌కి సంబంధించిన మరిన్ని వివరాల కోసం. అపరాధభావంతో బాధపడేవాళ్ల శరీరాన్ని ఘూల్ కోరుకుంటుందని, అలా వాళ్ల శరీరంలోకి జొరబడి ప్రతీకారం తీర్చుకుంటుందని చెప్తాడు మౌల్వీ. తన తండ్రి గురించీ ఆరా తీస్తుంది. ఏమీ చెప్పడు మౌల్వీ. ఈ లోపు స్పెషల్ ఇంటరాగేషన్ సెల్ నుంచి పెద్ద కేక వినిపిస్తుంది. అటుగా పరిగెత్తుతుంది నిదా. అప్పుడే డకున్హాకు ఫోన్ వస్తుంది. ''సర్.. సయీద్ రాత్రి చనిపోయాడు. వాళ్లింట్లోనే శవం దొరికింది'' అనే సమాచారంతో. డకున్హాకు నోట మాటరాదు. మరిక్కడ ఉంది ఎవరు? స్పెషల్ ఇంటరాగేషన్ సెల్‌లో ఫౌలాద్ సింగ్ బాడీ కనిపిస్తుంది నిదాకు. సయీద్ అనుకుంటున్న వాడు ఏమైనట్టు? అనే డౌట్ వచ్చేలోపే ఫౌలాద్ సింగ్ శరీరంలో ఉన్న ఆత్మ గబగబా సెల్ నుంచి బయటకు వచ్చి ఇతర సెల్స్ తలుపులు తెరిచి అందులోని ఖైదీలందరినీ విడుదల చేస్తుంది. ఈ క్రమంలోనే నిదాను చూస్తుంది. ఆమె భయపడి తప్పించుకోవడానికి పరిగెత్తుతుంది. సరైన సమయంలో డకున్హా అండ్ టీమ్ వచ్చి ఆమెను రక్షిస్తారు. అప్పుడు జరిగిందంతా చెప్తుంది. వెళ్లి చూసి నిజమనే నమ్ముతారు. కాని మేజర్ దాస్ నమ్మదు. ఆ ఖైదీలను విడిపించడానికి నిదా ఆడుతున్న నాటకం అని, ఆమె వచ్చాకే ఆ సెంటర్ అంతా గందరగోళంగా తయారైందని, తమలో తామే తన్నుకు చస్తున్నారని మిగిలిన వాళ్లను రెచ్చగొడ్తుంది. వాళ్లూ నమ్ముతారు. మేజర్ దాస్ ఆజ్ఞ మేరకు నిదాను సెల్‌లో వేస్తారు. లోపలికి వెళ్లి చూస్తే అక్కడ మిగిలిన ఖైదీలు కనిపిస్తారు. ఆ గదిలో హత్యలు జరిగినట్టు గోడకు తుపాకీ తూటాల ఛిద్రాలు, రక్తం మరకలు కనిపిస్తాయి. అప్పుడు అర్థమవుతుంది నిదాకు. అది ఇంటరాగేట్ చేసి మనుషులను మార్చే సెంటర్ కాదు.. ఫక్తు హత్యలు చేసే సెంటర్ అని. అప్పుడు అక్కడే ఉన్న మౌల్వీని అడుగుతుంది మళ్లీ తన తండ్రి గురించి. చనిపోయి ఉంటాడని చెప్తాడు. అక్కడున్న ఖైదీల్లోనే ఎవరో ఘూల్ అన్న విషయమూ బోధపడ్తుంది నిదాకు. 'అహ్మద్' అనే వ్యక్తిని చూపిస్తూ నువ్వేనా అని అడుగుతుంది. ''వాడు మూగవాడు.. ఆత్మ మూగవాడి శరీరంలోకి ప్రవేశించదు'' అంటాడు మౌల్వీ. ''ఒక టీ అమ్ముకునే వాడిని టెర్రరిస్ట్ అని పట్టుకొచ్చారు. వీడి నుంచి విషయాలు ఏమీ రాబట్టలేకపోయే సరికి వీడి భార్య, కొడుకును పట్టుకొచ్చి వీడి కళ్లముందే చంపేశారు. అప్పటి నుంచి వీడికి మాట పడిపోయింది'' అని జరిగింది చెప్తాడు మౌల్వీ. దిమ్మ తిరుగుతుంది నిదాకు. చిమ్నీ చూపించి దాన్నుంచి బయటకు పొమ్మని అహ్మద్‌కు చెప్పి తనూ అహ్మద్ వెనక వెళ్తుంది. అహ్మద్ బయటపడి.. నిదాకూడా బయటపడే టైమ్‌కి ఘూల్ ఆమెను లోపలికి లాగి కాలి పిక్కను కొరుకుతుంది. అయినా తప్పించుకుని బయటకు వస్తుంది. ఇద్దరూ కలిసి డకున్హా చాంబర్‌కు వెళ్తారు. అక్కడ జరిగిన పెనుగులాటలో నిదా రూపంలో ఉంది ఆత్మ అని అర్థమవుతుంది అహ్మద్ కు. లోపల అసలు నిదా ఉంటుంది. మేజర్ దాస్.. నిదాను చంపబోతుంటే డకున్హా మేజర్ దాస్‌ను చంపేస్తాడు. మిగిలిన వాళ్లలో ఒకొక్కరిలోకే ఆత్మ చేరి ఒకొక్కరినీ చంపేస్తుంటుంది. ఈలోపు తన తండ్రిని చంపమని ఆర్డర్ ఇచ్చింది డకున్హానే అని తెలుస్తుంది నిదాకు. పశ్చాత్తాపంతో కుమిలిపోతుంది. అహ్మద్‌తో కలిసి ఆ సెంటర్ నుంచి బయటకు వస్తుంది. బాంబు వేసి ఆ సెంటర్‌ను పేల్చేసి తనూ బయట పడ్తాడు డకున్హా. సెంటర్ బయట ఆర్మీ ఉంటుంది. డకున్హాను చూసి ''వీడు మనిషి కాదు.. ఘూల్ '' అంటూ ఆర్మీ వారిస్తున్నా వినకుండా డకున్హాను చంపేస్తుంది నిదా. ఆర్మీ పోలీసులు ఆమెను అరెస్ట్ చేస్తారు. అప్పుడు చెప్తుంది నిదా.. ''అది కోవర్ట్ డిటెన్షన్ సెంటర్ కాదు.. హత్యలు చేసే సెంటర్. అందరూ కరప్ట్ అయ్యారు'' అంటూ. నిదా కూడా టెర్రరిస్టే అని ముద్ర వేసి ఆమెనూ కోవర్ట్ డిటెన్షన్ సెంటర్‌కు పంపిస్తారు.

అక్కడ.. బ్లేడ్‌తో అర చేతిని కోసుకొని రక్త తర్పణ చేసి తన శరీరంలోకి ఘూల్‌ని ఆహ్వానించేందుకు సిద్ధపడ్తుంది నిదా!

ఇక్కడితో 'ఘూల్' సీజన్ వన్ ఎండ్ అవుతుంది. హైపర్ నేషనలిజం, ఇస్లామోఫోబియా వల్ల తలెత్తిన ఘర్షణకు దృశ్యరూపం ''ఘూల్''. హిందీ, తెలుగు, ఇంగ్లిష్ భాషల్లో ఉంది. దర్శకుడు పాట్రిక్ గ్రాహమ్.

– సరస్వతి రమ

> "వేషాలు వేయకు. నీకన్నీ తెలుసు. మీరంతా ఒకటే" స్థిరమైన గొంతుతో బెదిరిస్తుంది మేజర్ దాస్. అవాక్కవుతుంది నిదా. తండ్రి గుర్తొస్తాడు. "నాన్న ఏమైనట్టు?" ఆలోచన మొదలవుతుంది. ఆ రాత్రి ఆమెకు పీడకలొకటి వస్తుంది. తండ్రి పిశాచమై తనను పీక్కు తింటున్నట్టు.

ఉమెన్స్ మార్చ్

దారితెన్నులు

లక్షల మంది మహిళల పదఘట్టనలకు ఒకవేళ ట్రంప్ అదురుపాటుగా కింద పడినా, ఆయనతో పాటు పదవి దిగిపోయే సమస్యలు పోయేవి పోగా, మిగిలిన వాటిపై మహిళల మార్చ్ కొనసాగుతూనే ఉంటుందని వాళ్లు వచ్చిన దారి, వెళుతున్న తీరు చెబుతున్నాయి.

● మాధవ్ శింగరాజు

స్త్రీని అదోలా చూసే పురుషుడి ఇమేజ్‌కి భూమ్మీద ఆట్టే నూకలు ఉండవు. అస్సలు సహించరు ఆడవాళ్లు. అయినప్పటికీ డొనాల్డ్ ట్రంప్ రెండేళ్లుగా చక్కగా టై కట్టుకుని ఓవల్ ఆఫీస్‌కి వచ్చి వెళుతూనే ఉన్నారు! మధ్యలో ఎవరైనా ఎదురు పడితే 'హాయ్.. బేబ్' అంటూనే ఉన్నారు. అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ ప్రమాణ స్వీకారం చేసి రేపటికి రెండేళ్లు. 2017 జనవరి 20న ఆయన.. 'ఐ డు సొలెమ్నీ స్వేర్ దట్ ఐ ఫెయిత్‌ఫుల్లీ..' అని అంటుండగానే, అధ్యక్ష భవనం బయట అమెరికన్ మహిళామణులు ఆయన్ని గద్దె దింపడానికి ప్రతిజ్ఞ చేసి, మర్నాడే పెద్ద ర్యాలీ తీశారు. ఏడాది తర్వాత మళ్లీ 2018 జనవరిలో, ఏడాది తర్వాత మళ్లీ ఇప్పుడు.. ఇవాళ న్యూయార్క్‌లో, వాషింగ్టన్‌లో, ఇంకా చాలా చోట్ల, చాలా దేశాల్లో 'ఉమెన్ మార్చ్ 2019' నిర్వహిస్తున్నారు. వచ్చే ఏడాదీ చేస్తారు. ఆ పైయ్యొచ్చే ఏడాదీ చెయ్యొచ్చు.. ట్రంప్ ఇంకా సీట్లోనే ఉంటేనో, మరో టెర్మ్ ఉండబోతుంటేనో.

ట్రంప్‌కు వ్యతిరేకంగా మొదలైన ఈ మహిళా మార్చ్‌లో క్రమంగా వేరే లక్ష్యాలు కూడా వచ్చి చేరాయి. మీటూ, సాధికారత, సమానత్వం, ఎల్జీబీటీ హక్కులు.. ఇలాంటివి.

ఆత్మాభిమాన సమస్యలు కొన్ని.. బయట తిరిగే మగాళ్లకు అర్థం కావు. ఇంట్లో ఉండే ఆడవాళ్లకు అర్థం కాకుండా ఉండవు. చెప్పినా అర్థం చేసుకునే మగవాళ్లు, చెప్పనిచ్చే మగవాళ్లతో ఎంగిలి పడుతోంది. పిల్లలు 'అమ్మా.. ఆకలీ' అని ఏడుస్తున్నారు. 'కింగ్ పదహారవ లూయీ ఏమైనా చేయకపోతాడా' అని మగవాళ్లంతా ఎదురుచూస్తున్నారు. ఎదురు చూస్తున్నారంతే. మగాళ్లు ఏం చేయడం లేదు. రాజుగారూ ఏం చేయడం లేదు. చూసి, చూసి మహిళలే గడప బయటికి వచ్చారు. ఏడు వేల మంది కలిసి, ప్యారిస్‌కి పన్నెండు మైళ్ల దూరంలో రాజుగారి ప్యాలెస్‌కు 'మార్చ్' చేశారు. 'కష్టం. ఖజానాలో డబ్బుల్లేవు' అన్నారు రాజుగారు. 'తమరసలు రాజుగారేనా?' అన్నారు మహిళలు. హింస చెలరేగింది. మహిళల ఒంటిపై దెబ్బ పడింది. రాజ్యానికే చేటు. చెంపలు వేసుకుని ప్యాలెస్ నుంచి ప్యారిస్ వచ్చి కూర్చున్నారు రాజుగారు. మహిళా విజయం!

యు.ఎస్.లో మహిళలకు ఓటు హక్కు కూడా మహిళల 'మార్చ్' వల్ల వచ్చిందే. 1913లో ఉడ్రో విల్సన్ అమెరికా అధ్యక్షుడి సీటులో సర్దుకుని కూర్చోబోతుండగా ఐదు వేల మంది మహిళలు శ్వేతసౌధానికి వెళ్లే మార్గంలో ధనాధన్‌మని మార్చింగ్ చేశారు. 'మహాశయా బయటికి రండి' అని నినదించారు. ఆయన రాలేదు. వీళ్లూ కదల్లేదు. చివరికి విల్సన్‌గారి వర్తమానం బయటికి వచ్చింది. 'రాష్ట్రాలన్నిటితో మాట్లాడి అలాగే చేద్దాం' అని. మహిళా విజయం! 1970లో న్యూయార్క్ సిటీలో యాభై వేల మంది మహిళలు సమానత్వం కోసం పెద్ద 'మార్చ్' జరిపారు. విద్యావకాశాల్లో సమానత్వం, ఉద్యోగావకాశాల్లో సమానత్వం, రాజకీయ



తక్కువ కనుకే, 'ట్రంప్' అనే ఆడవాళ్ల ఆత్మాభిమాన సమస్య వైట్‌హౌస్‌లో కూర్చోగలిగింది. మహిళలపై ఆయన వెలిబుచ్చే అభిప్రాయాలు, వాళ్లపై తరచూ ఆయన వేస్తుండే జోకులు, అది చేస్తాను, ఇది చేస్తాను అని ఆయన పలికిన 'పొలిటికల్లీ మిసాజనిస్ట్' డాంబికాలు మగాళ్లకు నచ్చి ఆయనకు ఓటేశారేమో కానీ, ఆడవాళ్లకు నచ్చే ఫేస్ కాదు ట్రంప్‌ది. యు.ఎస్.లోకి ఎవర్నీ రానివ్వకపోవడం, గోడ కడతాననడం, వలస వచ్చిన తల్లుల నుంచి బిడ్డల్ని వేరు చెయ్యడం అసలే నచ్చేవి కావు. నచ్చకనే.. ఫ్రమ్ డే వన్ ఆయనకు వ్యతిరేకంగా 'మార్చ్' చేస్తున్నారు మహిళలు. అయితే రిడిక్యులస్ అంటున్నారు మగవాళ్లు ఈ మార్చ్‌ని! నవ్వి కొట్టిపారేసే విషయం అని 'రిడిక్యులస్' అంటే.

అవును. ఇంట్లో బియ్యం లేకపోవడం మగవాళ్లకు రిడిక్యులస్. ఇరవై నాలుగు గంటలూ ఇంట్లోనే ఉండలేకపోతున్నానని ఆడవాళ్లు ఏడుపుముఖం పెట్టడం రిడిక్యులస్. 'నేనూ ఓటేస్తా' అనడం రిడిక్యులస్. 'యుద్ధాల్లేకుండా దేశాలు ప్రశాంతంగా ఉండలేవా?' అని అడగడం రిడిక్యులస్. అయితే చరిత్రలో ఇలా మగవాళ్లు రిడిక్యులస్ అనిన ప్రతి సందర్భంలోనూ మహిళలే ముందుకొచ్చి వందలు, వేలు, లక్షల్లో 'మార్చ్' చేశారు. మార్పు తెచ్చారు. 1789 ఫ్రెంచి విప్లవం మహిళల మార్చ్ నుంచే మొదలైంది! ప్యారిస్‌లో రొట్టె ముక్కల ధరలు ఆకాశంలో చుక్కలై కూర్చున్నాయి. ధనిక, పేద లేకుండా ప్రతి ఇల్లూ పస్తు

అవకాశాల్లో సమానత్వం. ఓటు హక్కు పోరాటం తర్వాత మళ్లీ అంత పెద్ద మార్చ్ ఇదేనని 'టైమ్' మేగజీన్ వర్ణించింది. ఈ సమానత్వ పోరును మిగతా దేశాల్లోని మహిళలూ అందుకున్నారు. సమానత్వ చట్టాలు తెచ్చుకున్నారు. మహిళా విజయం! దేశాల మధ్య యుద్ధాలకు వ్యతిరేకంగా 1976లో ప్రపంచవ్యాప్తంగా జరిగిన 'పీస్ మార్చ్'లు మహిళలు ప్రారంభించినవే. ఉత్తర ఐర్లండ్‌లో ఇరవయ్యో శతాబ్దాంతపు అతి భయానక గెరిల్లా యుద్ధాన్ని ఆపింది మహిళలే! 2003లో లైబీరియా అంతర్యుద్ధాన్ని చర్చల బల్లల మీదికి తెచ్చి శాంతి శంఖం పూరించిందీ మహిళలే. పిల్లల్ని, పాలు తాగే పసికందుల్నీ వెంటేసుకుని మరీ మార్చ్ చేశారు!

నేడు జరగబోతున్న 'ఉమెన్స్ మార్చ్'లో ప్రపంచంలోని అన్ని దేశాల్లో కలుపుకుని అరవై లక్షల మంది మహిళలకు పైగా పాల్గొంటున్నారు. హిస్టారిక్ ఇది. స్త్రీజాతిని చులకనగా చూడ్డం ఒక్కటే డొనాల్డ్ ట్రంప్‌పై ఉన్న కంప్లయింట్ కాదు. డొనాల్డ్ ట్రంప్ ఒక్కరే ఇవాళ్టి హిస్టారిక్ మార్చ్‌కి కేంద్ర బిందువూ కాదు. ట్రంప్‌ను దింపేందుకు రెండేళ్ల క్రితం ప్రారంభమైన మహిళా మహోద్యమం.. ఒకవేళ ట్రంప్ దిగిపోయినా కూడా.. ప్రపంచంలోని అన్ని రకాల వివక్షల్ని, అసమానతల్ని చదును చేసేవరకు ఆగబోయేది లేదని ఇప్పటి వరకు జరిగిన చరిత్రాత్మక మహిళా ఉద్యమాల దారితెన్నులను బట్టి స్పష్టం అవుతోంది. ●

పంటల ఊరేగింపు

ధాన్యపు సిరుల జాతర

జనవరి 14న భోగి పండుగ రోజున లంబాడా సంప్రదాయ ఆటపాటలతో మొదలైన ఈ 'పంటల జాతర'.. ఫిబ్రవరి 13 వరకు కొనసాగుతుంది.





నేల ఉంది నీరు లేదు. చేవ ఉంది సాగు లేదు. బీజం ఉంది జీవం లేదు. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే ఆకలి తీరేదెలా? మనిషి బతికేదెలా? ఏడాదిలో ఎప్పుడో ఓసారి పడీపడనట్లు పడే నాలుగు వాన చుక్కలతోనే జీవం పోసుకోవాలి. మబ్బు ఎంతిస్తే నేల అంతే తీసుకోవాలి. అంతకంటే వేరే ఆధారం లేదు. కరెంటు బోర్లు లేవు, పంట కాలువలు లేవు. నేలలో ఇంకిన నాలుగు నీటి చుక్కలతోనే జీవం పోసుకోగలిగిన గింజలను నమ్ముకోవాలి. అందులోనే పచ్చదనాన్ని వెతుక్కోవాలి... బతుకు చిత్రాన్ని దిద్దుకోవాలి. జహీరాబాద్‌లోని గిరిజన తండాలు ఇప్పుడు ఈ 'దిద్దుబాట'లోనే పండుగ సంతోషాన్ని వెతుక్కుంటున్నాయి. పంటల జాతర చేసుకుంటున్నాయి.

మెదక్ జిల్లా జహీరాబాద్‌లోని గిరిజన తండాల ప్రజలు నది తీరంలో ఏమీ జీవించడం లేదు. ప్రాజెక్టు సాగు కింద లేదు వాళ్ల భూమి. ఎర్రటి ప్రచండభానుడి తీక్షణ దృక్కుల కింద ఉంది వాళ్ల జీవితం. ఆ నేలలో తల్లిని చూశారు వాళ్లు. పొద్దు పొడవక ముందు నుంచి పొద్దు కుంకే వరకు రెక్కలు ముక్కలు చేసుకున్నారు. మట్టిని నమ్ముకుంటే బతుకు పండుతుందని నిరూపిస్తున్నారు. పండుగ చేసుకుంటున్నారు. సంక్రాంతి పండుగ అంటే పంటల పండుగ. పంట లక్ష్మి ఇంటికి వచ్చిన లక్షణమైన పండుగ. ఈ లక్షణాలను అందరూ పుణికిపుచ్చుకోవాలని ఊరూరా తిరిగి చెబుతున్నారు. 'దేవుడమ్మ దేవుడు... మా ఊరి దేవుడు... మీ ఊరికొచ్చాడు' అని జాతర చేస్తూ ఇరుగుపొరుగు తండాలకు చెబుతున్నారు. పంటల జాతరలో ఊళ్లకు ఊళ్లు కలిసి సంబరం చేసుకుంటున్నాయి.

మెదక్ జిల్లా, జహీరాబాద్ మండలంలోని లక్ష్మణ్ నాయక్ పంచాయతీలోని మూడ్‌తండాలో మొదలైంది ఈ పంటల జాతర. ఈ నెల 14వ తేదీన భోగిపండుగ రోజున లంబాడా సంప్రదాయ ఆటపాటలతో మొదలైన ఈ జాతర బండ్లు ఇప్పుడు ఇరుగుపొరుగు తండాలలో పర్యటిస్తున్నాయి. ఈ పంటల బండ్లు ఫిబ్రవరి 13వ తేదీ నాటికి ఝరాసంఘం మండలంలోని మాచ్‌నూర్ గ్రామం చేరుకుంటాయి. మొత్తం 23 గ్రామాల్లో డెబ్బైకి పైగా తండాల జనాలకు తాము పండించిన పంటలను ఊరేగిస్తారు. మాచ్‌నూర్‌లో ఆటపాటలతో ముగింపు వేడుక చేసుకుంటారు.

ప్రకృతిని దైవంగా పూజించడం ప్రాచీనంగా వస్తున్న ఆచారమే, నేలకు మొక్కే కల్చర్ మనది. చెట్టును ప్రేమించే సంప్రదాయం మనది. చెట్టు కోసం ప్రాణాలర్పించే బిష్ణోయి గిరిజనులున్నారు రాజస్తాన్‌లో, మచ్చిక చేసుకున్న మృగాన్ని అక్కున చేర్చుకుని స్తన్యమిచ్చి ఆకలి తీర్చే తల్లులు ఆ గిరిజన మహిళలు. తోటి వారి ఆకలి తీర్చే సంప్రదాయంలో కొత్త ఒరవడిని తీసుకొచ్చారు అర్జున్ నాయక్ తండా గిరిజన మహిళలు. తాము పండించిన పంటలనే దేవుళ్లుగా కొలుస్తున్నారు. ఆ పంటలకే జాతర చేస్తున్నారు. అంకాళమ్మ, పోలేరమ్మ వంటి గ్రామ దేవతల జాతర్లలో వేడుక చేసుకున్నట్లే పంటల జాతరనూ ఊరు ఊరంతా కలిసి సంతోషాల పంటగా మలుచుకున్నారు. ఒకరి దగ్గరున్న గింజలను మరొకరికి పంచుతారు. అందరూ నేలనిండుగా పంటలు పండించుకోవాలని కోరుకుంటారు.

ఇన్ని రకాల ధాన్యాలా!

వరి పండని నేలలో పండే ప్రతి గింజనూ అపురూపంగా దాచుకున్నారీ మహిళలు. తమకున్న కొద్ది నేలలోనే మడులు కట్టారు. జొన్నలు, రాగులు, సజ్జలు, అరికెలు, వరిగెలు, కొర్రలు, నువ్వులు, అవిశెలు, సాయిజొన్న, కందులు, పెసలు, అండుకొర్రలు, సామలు... ఇలా దేనికది విడిగా పంటలు పెట్టారు. ఇన్ని పంటలెందుకంటే... ''ఒకటి పోయినా ఒకటి పండుతుంది. ఏడాదికి కడుపు నింపుతుంది. ఒకటి వానకు తట్టుకునే పంట, ఒకటి ఎండకు తట్టుకునే రకం, ఒకటి మంచుకు పట్టే తెగుళ్లను తట్టుకుంటుంది. ఇలా కలిపి పెట్టుకుంటే ఒక పంట మరో పంటకు ఎరువవుతుంది'' అంటారు. ఒక్కొక్కరు పది రకాలకు తక్కువ లేకుండా పండిస్తున్నారు. మొత్తం ఎనభై రకాల చిరుధాన్యాలు పండిస్తున్నారు. ఇంకా ''వాన నీళ్లు, నేల మట్టి సారంతోనే పండుతాయి. మందుల్లేవు, ఎరువుల్లేవు మా పంటలకు. మేము గంపలో గింజను నిల్వ చేస్తే మూడేళ్లకు నేల మీద చల్లినా మొలకలొస్తాయి. పెద్ద కంపెనీలు మా దగ్గర తీసుకెళ్లి సరిగ్గా నిల్వ చేయకుండా బస్తాల్లో నింపి వాళ్ల పేర్లు వేసి (లేబిల్) అమ్ముతారు. వాటిలో సగం మొలకలొస్తే అదే చాలా ఎక్కువ. అందుకే మా తండాల్లో ఆడవాళ్లందరికీ ధాన్యాన్ని గింజ కట్టడం నేర్పిస్తున్నాం. మేము పండించిన ధాన్యానికి మరొకరు గింజకట్టి వ్యాపారం చేయడమేంటి, వాళ్ల దగ్గర మేము గింజలను కొనడమేంటి'' అని ఎదురు ప్రశ్నించారు వాళ్లు.

పలకా బలపం పట్టని గిరిజన మహిళలు... దేశం బహుళ జాతి విత్తనాల కంపెనీల బారిన పడకుండా స్వయంసమృద్ధి సాధన దిశగా నడిపిస్తున్నారు. దేశీయ గింజను కాపాడటం ఎంత గొప్ప పని అనేది వాళ్లకు తెలియదు. వాళ్లకు తెలిసిందల్లా... బిష్ణోయిలు ప్రకృతిని కాపాడటానికి తమ ప్రాణాలను అడ్డువేసినట్లే, కన్నబిడ్డకూ, జింకపిల్లకూ స్తన్యమిచ్చి కాపాడినట్లే... తమతో పాటు తోటి వారి జీవితాలనూ పరిరక్షించుకోవడం. అలాగే... వ్యవసాయంలో జీవ వైవిధ్యతను కాపాడటానికి రెక్కలు ముక్కలు చేసుకోవడం, తాము జీవిస్తూ తోటి వారికి జీవికనివ్వడం కూడా.

– వాకా మంజులారెడ్డి

సాక్షి ఫ్యామిలీ
నల్లగొండ ॥ శనివారం
19-1-2019

ఈ పాటకు ట్యూన్ తెలుసా?



అమ్మ నాన్నలేని పసివాళ్లు
అయినా అన్నీ ఉన్నోళ్లు
నింగీ నేలా వీరి నేస్తాలు
కొమ్మారెమ్మా చుట్టాలు
ఈ ఆడిపాడే పాండవులు
కలతే లేని మహరాజులు
ఏ బంధం లేని బంధువులు
కలిసుంటారంటా ఎనలేని రోజులు

లాలీజో లాలీజో
లాలీజో లాలీజో

కదిలే దేహాలే ఐదైనా
ప్రాణం మాత్రం ఒకటేగా
వేరూ మూలాలన్నీ వేరైనా
వెళ్లే మార్గం ఒక్కటేగా
ఒక రక్తం కానే కాకున్నా
అంత కన్నా మిన్నై కలిశారుగా
ఈ బంధం పేరే వివరంగా
వివరించే మాటే జన్మించలేదుగా

॥లాలి జో॥

చిత్రం : వినయ విధేయ రామ
రచన : శ్రీమణి
గానం : కాలభైరవ
సంగీతం : దేవిశ్రీప్రసాద్

కట్‌చేయ్…దాచేయ్…


కాసుకో సుడోకు

2		4	5		1			
	6		4			2	1	9
		7		8		5		
			2				5	6
			6		8			
3	1				9			
		5		2		7		
7	2	3			4		8	
			3		5	9		2

నిబంధనలు: ప్రతి వరుసలో 1 నుంచి 9 అంకెలు నింపండి (అడ్డంగా,నిలువుగా). ఒక వరుసలో ఒక అంకెను ఒకసారి మాత్రమే వాడాలి. ప్రతి 3X3 చదరం లోనూ 1 నుంచి 9 అంకెలు రావాలి.

నిన్నటి జవాబు

5	9	7	8	1	2	3	4	6
1	3	2	4	9	6	5	7	8
8	4	6	5	7	3	2	1	9
2	7	5	1	8	9	6	3	4
4	8	3	2	6	7	1	9	5
9	6	1	3	4	5	7	8	2
7	2	8	9	5	1	4	6	3
6	5	4	7	3	8	9	2	1
3	1	9	6	2	4	8	5	7



ఖాళీ కడుపు మీద తీసుకునే పానీయం -
ప్రాణం పోసేది అయి ఉండాలి.
ఆరోగ్యం ఇచ్చేదిగా ఉండాలి.
ఉత్సాహాన్ని పెంచేది కావాలి.
శక్తిని ఇచ్చేదిగా ఉండాలి.
ఎన్నో ఏళ్ల నుంచి అలవాటైన కాఫీలు, టీల కంటె...
ఈ పానీయాలు ఇంట్లో వారందరికీ
మార్నింగ్ సంజీవని కావాలి.
ఇంకెందుకు ఆలస్యం...
ఈ రోజు నుంచి నిద్ర లేస్తూనే
ఈ ఆరోగ్య పానీయాలను
సేవించడం ప్రారంభించండి...

కుదిరితే ఓ కప్పు కాఫీ వద్దు...

దాల్చిన చెక్క-తేనె నీళ్లు



కావలసినవి: తేనె – ఒక టేబుల్ స్పూను; దాల్చిన చెక్క పొడి – ఒక టీ స్పూను; నీళ్లు – ఒక కప్పు, నిమ్మ రసం – అర టీ స్పూను

తయారీ: ● నీళ్లను మరిగించి, బాగా పొంగుతుండగా మంట ఆపేయాలి ● దాల్చినచెక్క పొడి వేసి సుమారు పావు గంటసేపు అలాగే ఉంచేయాలి ● చల్లారిన ఈ నీళ్లకు నిమ్మరసం, తేనె జత చేయాలి ● ఈ పానీయాన్ని రోజుకి రెండు సార్లు తాగాలి ● ఉదయమే పరగడుపున ఒకసారి, రాత్రి నిద్రపోవడానికి ముందు ఒకసారి ఈ పానీయం తీసుకోవడం మంచిది.

ఉపయోగాలు
- గుండె సంబంధిత వ్యాధులు దూరమవుతాయి
- వ్యాధినిరోధక శక్తి పెరుగుతుంది
- చర్మసంబంధిత వ్యాధులు దరిచేరవు
- మధుమేహులకు మంచిది
- బ్లాడర్ వ్యాధులు రాకుండా కాపాడుతుంది
- అజీర్ణవ్యాధులు దరిచేరవు
- నోటి నుండి దుర్వాసన రాదు
- శరీరానికి శక్తినిస్తుంది
- అలర్జీలు రాకుండా కాపాడుతుంది
- గొంతు సంబంధ వ్యాధులను నివారిస్తుంది
- దగ్గు, జలుబు రాకుండా కాపాడుతుంది

టర్మరిక్ అండ్ పెప్పర్ వాటర్



కావలసినవి: పచ్చి పసుపు కొమ్ము ముక్క – చిన్నది; మిరియాలు – అర టీ స్పూను; నిమ్మ చెక్క – 1 (చిన్నది); నీళ్లు – కప్పుడు

తయారీ: ● ముందుగా కప్పుడు నీళ్లను గోరు వెచ్చన చేయాలి ● చిన్న నిమ్మ చెక్క, పసుపు కొమ్ము, మిరియాల పొడి వేసి బాగా కలియబెట్టి, వడబోయాలి ● గోరువెచ్చగానే తాగాలి.

ఉపయోగాలు
● జీర్ణశక్తి మెరుగవుతుంది ● క్యాన్సర్ కణాలతో పోరాడుతుంది
● రోగనిరోధక శక్తి పెరుగుతుంది

తేనె - గ్రీన్ టీ



కావలసినవి: నీళ్లు – ఒక కప్పు; తేనె – ఒక టీ స్పూను; గ్రీన్ టీ బ్యాగ్ – 1

తయారీ: ● నీళ్లను బాగా మరిగించాలి ● గ్రీన్ టీ బ్యాగ్ వేసి రెండు నిమిషాలు వదిలేయాలి ● తేనె జత చేసి బాగా కలపాలి ● వేడివేడిగా గ్రీన్ టీ సర్వ్ చేయాలి.

ఉపయోగాలు: ● గుండె ఆరోగ్యానికి మంచిది ● కొలెస్ట్రాల్‌ను నివారిస్తుంది ● దుర్వాసన రాకుండా నివారిస్తుంది ● ఎముకల పటుత్వానికి మంచిది ● చర్మసంబంధిత వ్యాధులు రాకుండా నివారిస్తుంది ● మెదడు పనితీరు మెరుగుపడుతుంది. ● జుట్టు పెరుగుతుంది ● సాధారణ జలుబులు దరిచేరవు.

అలోవెరా ఆమ్లా జ్యూస్

కావలసినవి: అలోవెరా జ్యూస్ – 5 టీస్పూన్లు (మార్కెట్లో రెడీగా దొరుకుతుంది); ఉసిరి రసం – ఒక టీ స్పూను (మార్కెట్లో రెడీగా దొరుకుతుంది); నీళ్లు – ఒక గ్లాసుడు

తయారీ: ●ఒక గ్లాసులో నీళ్లు పోసి, అలోవెరా జ్యూస్ వేసి కలపాలి ● ఆ తరవాత ఉసిరి రసం జత చేసి బాగా కలియబెట్టి, చల్లగా తాగాలి.

ఉపయోగాలు: ● అలొవెరా, ఉసిరి రసాలు రెండూ చర్మానికి, జుట్టుకి ఉపయోగపడతాయి ● మెటబాలిజం పెరుగుదలకు ఉపకరిస్తాయి ● జీర్ణకోశాన్ని శుద్ధి చేస్తాయి ● శరీరంలో టాక్సిన్స్ పేరుకుపోకుండా, కొవ్వు నిల్వ ఉండిపోకుండా చేస్తూ కొవ్వుని కరిగిస్తాయి.



ఆపిల్ సైడర్ వెనిగర్ ఇన్ వాటర్



కావలసినవి: ఆపిల్ సైడర్ వెనిగర్ – ఒక టేబుల్ స్పూను; నిమ్మ రసం – 2 టీ స్పూన్లు; దాల్చిన చెక్క పొడి – అర టీ స్పూను; మిరియాల పొడి – చిటికెడు; తేనె – ఒక టేబుల్ స్పూను.

తయారీ: ● ముందుగా ఒక గ్లాసులోకి నీళ్లు తీసుకోవాలి ● ఆపిల్ సైడర్ వెనిగర్, నిమ్మరసం, దాల్చినచెక్క పొడి, మిరియాల పొడి వేసి బాగా కలియబెట్టి, వడగట్టాలి ● తేనె జత చేసి తీసుకోవాలి.

ఉపయోగాలు: ● బ్లడ్ సుగర్ లెవెల్స్‌ను తగ్గిస్తుంది
● బరువు తగ్గడానికి ఉపకరిస్తుంది
● వ్యాధికారకాలను నశింపచేస్తుంది

సేకరణ: **వైజయంతి పురాణపండ**

రాశి ఫలాలు (సౌరమానం)

జన్మనక్షత్రం తెలియదా? నో ప్రాబ్లమ్! మీ పుట్టినరోజు తెలుసా? మీ పుట్టిన తేదీని బట్టి ఈ వారం (జనవరి 19 నుంచి 25 వరకు) మీ రాశి ఫలితాలు

డా॥ మైలవరపు శ్రీనివాసరావు
జ్యోతిష్య పండితులు

మేషం (మార్చి 21 - ఏప్రిల్ 19)

చేసుకున్నవాళ్లకి చేసుకున్నంత మహదేవా! అనేది సామెత. ఎవరెంతగా విధి నిర్వహణలో శ్రమ పడితే అంతగా సంస్థలోని ప్రముఖుల దృష్టిలో పడే అవకాశముంది. అలాగని వాళ్ల దృష్టిలో పడేందుకోసం నటన చేస్తూ వాళ్ల దృష్టిని ఆకర్షించేందుకే విధి నిర్వహణని గాని చేస్తే పై అధికారుల దృష్టిలో అది మరో తీరుగా పడే అవకాశముంది. ఎంతో రుచిగా ఉండే పెరుగు ఎలా పాలనుండి పెరుగుగా మారిందో మన దృష్టిలో పడనే పడదు. అయితే ఫలితంగా కనిపించిన పెరుగు ద్వారా ఆ పాలూ మజ్జిగల మిశ్రమపు గొప్పదనాన్ని లెక్కిస్తాం కదా! అదే తీరుగా మీరు మీ పనిని సక్రమంగానూ సకాలంలోనూ పూర్తి చేస్తూ ఉండండి అది చాలు.

అనుకోకుండా మీ భార్యవైపు నుండి వారి పుట్టింటి వారికి కలిగిన స్థాయి ప్రకారం ధనం లేదా బంగారం వంటి వస్తువులు లభించే అవకాశముంది. కాదనకండి.

తక్కువైందంటూ నిర్బంధించకండి. మరెవరితోనో పోటీ పెట్టుకుని ఈ ఇస్తున్నదాన్ని తృణీకరించకండి. మంచి జరగబోయే అవకాశముంది.

ఎంతటి ఇనుప యంత్రమైనా నిర్విరామంగా గాని పని చేస్తూంటే చేయిస్తుంటే తప్పక మరమ్మతుకి గురి ఔతుంది. మీ శరీరాన్ని కూడా ఇదే పోలికతో సరైనంత పనిని మాత్రమే చేయిస్తూ ఉండండి తప్ప అత్యాశకి పెయి శరీరాన్ని విపరీతంగా శ్రమకి గురి చేయకండి.

మీరరే గనక పారిశ్రామిక వేత్తలయ్యుంటే విదేశీ ఆహ్వానాలు లభింవచ్చు. విదేశాహ్వానం కదా! అని మురిసిపోకండి. ముందూ వెనకా ఆలోచించుకుని మాత్రమే దిగండి పనిలోకి. ప్రస్తుతం ఈ రాశివారు చేసే జీవ (చేపలు...) .జంతు(... గొర్రెలు, మేకలు..) వ్యాపారాలు బాగా ఉండకపోవచ్చు.

లౌకిక పరిహారాలు: ఆరోగ్యాన్ని పరిశీలించుకుంటూ ఉండండి.
అలౌకిక పరిహారాలు: ఆదిత్య హృదయ స్తోత్రాన్ని పఠిస్తూ ఉండండి.

మిథునం (మే 21 - జూన్ 20)

గరుడం పప్రచ్ఛ కౌశలమ్ అని సంస్కృతంలో ఓ సామెత. ఎప్పుడూ గరుడునికి భయపడే వాసుకి మెల్లగా శంకరుని కంఠానికి ఆభరణం అయ్యాడు. అలా ఉన్న కాలంలో గరుడుడు శంకరుని దగ్గరికి ఏదో పనిమీద రాగానే వాసుకి అడిగాడుట గరుడుణ్ణి 'ఏమోయ్ కులాసాగా ఉన్నావా?' అని. అలా మీకు గట్టివాళ్ళున్న పెద్దల పరిచయం లభించడంతో మీ పై అధికారులతో కూడా గట్టిగా వాదించడం ప్రారంభిస్తారు. గుర్తుంచుకోండి– శ్రుతి మించకూడదని.

ఏదో ఒక స్థిరమైన ఆస్తిని సంపాదించుకోవాలనే బలమైన నిర్ణయానికొస్తారు. దాని కోసమంటూ కృషి చేస్తారు. సంతానమే ఇప్పటికీ లేకపోవడమో లేక ఉన్న సంతానం సరైన ధోరణిలో లేకపోవడమో కారణంగా మానసిక వేదనతో ఉంటారు. పిల్లల ప్రవర్తన మీద మీ భార్యాభర్తల ప్రభావం హెచ్చుగా ఉండే అవకాశముంది. ప్రశాంతవేళలలో నిదానంగా వివరించి చెప్పండి. లేనిపక్షంలో సంసారం బయటపడిపోతుంది. చులకన అయిపోతారు కూడా.

చేస్తున్న ఉద్యోగంలో పదవీ ఉన్నతీ లేదా స్థిరీకరణం వంటివి జరిగే అవకాశముంది. ప్రస్తుతం నడుస్తున్న దశకి అనుగుణంగా మీకు పదవీ ఉన్నతి రాగానే ఆమె బదలీ మీద మరో స్థలానికి వెళ్లవలసి రావచ్చు లేదా మీరే మరో దూరంలో ఉద్యోగాన్ని చేయవలసి రావచ్చు– మొత్తానికి ఒకచోట ఉండే వీలు ఉండకపోవచ్చు.

పాత సంఘటనలని కళ్లముందుకొచ్చేలా చేసుకోవడం వల్ల సమయనష్టం మానసిక అశాంతి ఆరోగ్య భంగం వీటితోపాటు గుండె ఆ బరువుకి తట్టుకోలేని కారణంగా ఆ సమాచారాన్ని మరో ఇద్దరు ముగ్గురికీ చేరవేయడం– తద్వారా అందరికీ మన కుటుంబ సమాచారం చేరిపోవడం– ఆ సమాచారానికి వారి వారి పైత్యం జోడింపబడి ఊరంతా ప్రచారం కావడం జరిగిపోతుంది. కాబట్టి భూతకాలానికి వెళ్లకండి.

లౌకిక పరిహారాలు: జరిగిన జీవితంలో దుఃఖ సంఘటనల్ని గుర్తు చేసుకోకండి.
అలౌకిక పరిహారాలు: శ్రీ విష్ణు సహస్రనామ పఠనం మంచిది.

సింహం (జూలై 23 - ఆగస్ట్ 22)

శ్రీమద్రామాయణంలో రాముడు అరణ్యాలకి వెళ్తూ లక్ష్మణునితో తనతో రావడం పైగా అరణ్యాల్లో ఉండడం కష్టం కాబట్టి రావద్దన్నాడు. దానికి లక్ష్మణుడు బదులిస్తూ – అక్కడ కౌసల్యామాతతో మాట్లాడుతూ దశరథుణ్నీ భరత శత్రుఘ్నుల్నీ చక్కగా చూసుకోవలసిందనే చెప్పావు గదా! అంటే నన్ను నీతో తీసుకుపోతున్నావనేగా దానర్థం. రెండు మాటలు మాట్లాడని నీకు నన్ను తీసుకుపోకపోవడం సబబా? అన్నాడు. సరిగ్గా ఇలాగే మీ వృత్తిలో, వ్యాపారంలో వచ్చిన చిక్కుని అప్పటికప్పుడే మీ నేర్పరితనంతో క్షణంలో తొలగించేసుకుంటారు. ఏమౌతుందో ఆ చిక్కు? అని భయపడకండి. మంచి కాలం మీకు ఇది. వివాదాలు రాబోతున్నాయని భయపడకండి. వెలుగులో నిలబడి చీకట్లోకి చూస్తే కనిపించేదంటూ ఏమీ ఉండదు. చీకట్లో నిలబడి వెలుగులోకి చూస్తే, అన్నీ స్పష్టంగా కనిపిస్తాయి. ఆ అన్నిటినీ గమనిస్తున్న మిమ్మల్ని ఎవరూ చూడ(లే)రు కూడా. అలాగే వివాదాలు మీరు లోగడ చేసిన కొన్ని పొరపాట్లు కారణంగా రాబోతున్నాయంటే స్పష్టంగా మీ పొరపాటుని అంగీకరించండి తప్ప దాన్ని ఎటెటో తిప్పడం – లేదా – తప్పుని మరొకరి మీదకి నెట్టే ప్రయత్నాన్ని చేయడం వద్దు. లౌకికమైన న్యాయం ప్రకారం మీరు చేసిన తప్పిదాన్ని కాగితం మీద పెట్టకండి. పెద్ద ప్రవాహం బాగా వేగంగా వస్తే అడ్డుగా, బలంగా నిలిచే తాడిచెట్టు, కొబ్బరిచెట్టు, అరటి వంటివి పడిపోతాయి తప్ప తలవంచి నిలిచే చిన్న చిన్న మొక్కలకి ఏ విధమైన ప్రాణ భయమూ ఉండదు. ప్రవాహం తగ్గాక పెద్ద చెట్లని పెరికి వేస్తారు గాని చిన్న మొక్కలు ప్రవాహానికి సాక్షులుగా అలా నిలిచే ఉంటాయి. ఎదుర్కోవడం కంటే అంగీకరించడమనేది నిజంగా తప్పు జరిగిన పక్షంలో సరైన ఉపాయం. మీమీద ఉండే గౌరవం కారణంగా ధనంతో సన్మానం జరుగుతుంది. ఇతరులకి మీమీద ఉండే ప్రతిష్ఠని కాపాడుకుంటూ ఉండండి.

లౌకిక పరిహారాలు: తప్పిదాన్ని ఒప్పుకోండి. లిఖితపూర్వకంగా వద్దు.
అలౌకిక పరిహారాలు: లలితా సహస్ర నామ పఠనం మంచిది.

వృషభం (ఏప్రిల్ 20 - మే 20)

పిల్లలిద్దరికీ చెరొక్కటి అనే సూత్రం ప్రకారం మరో ఇంటిని కొనే ఆలోచనకొస్తారు. కొద్దిగా రుణాన్ని తీసుకుని ఆ పనిని పూర్తి చేసే అవకాశం బలంగా ఉంది. ఈ దశలో మీకు అత్యంత ఆప్తుడు కొద్దిగా సొమ్ముని రుణంగా కావాలని అడిగే సూచన ఉంది. ఇయ్యలేనని మొగమాటం లేకుండా చెప్పండి తప్ప ఇంతైతే ఇయ్యగలనంటూ ఆ సొమ్ములో నుండి ఇయ్య దలచడం ఇయ్యడమంటే అది కుటుంబానికి చేస్తున్న ద్రోహంతో సమానమే. (పెద్దమాటలనుకోకండి). రోజు మారితే పరిస్థితులెలా ఉంటాయో తెలియని కాలంలో ముందు నాటికి వేరే అవసరం మీకొస్తే ఇల్లు కాస్తా వెనక్కి పోవచ్చు.

మీ వ్యాపారం వృత్తి ఉద్యోగం వంటి అన్నీ మీరనుకున్న ప్రణాళికకి అనుగుణంగానే నడుస్తూ చక్కని ఆదాయాన్ని సమకూరుస్తూ ఉంటాయి. కటుంబంలో భార్యాభర్తల మధ్య సదవగాహన ఉంటూండడం చెప్పుకోదగ్గ అభివృద్ధే. ఇద్దరిలో ఒకరికి అకస్మాత్తుగా వచ్చే తీవ్ర స్థాయి కోపం కారణంగా అప్పుడప్పుడు ఒడుదుడుకులకి గురి అవుతూ ఉండొచ్చు. సమయమనం పాటించడం తప్పనిసరి. మీపట్ల అసూయా ద్వేషాలతో ఏవో కొన్ని అపప్రచారాలూ అడ్డంకులూ సృష్టించే ప్రయత్నాలు జరుగుతాయి. అయితే మీరు ఎంత శ్రమిస్తారో, ఉద్యోగ వ్యాపార వృత్తుల పట్ల ఎంత నిజాయితీతో నిబద్ధతతో ఉంటారో తెలిసిన మీ పైవాళ్లు మీ అదృష్టవశాత్తూ ఆ మాటల్ని నమ్మకపోవడం, తద్వారా మీకు ఇబ్బంది లేకపోవడం.. అనే ఇంత పరిస్థితికీ కారణం– మీరు ఆచితూచి మాత్రమే మాట్లాడడమే.

ఎవరు ఎంత అడ్డుపడినా అంతిమ విజయం మాత్రం మీదే.

కంఠానికీ మెడకీ ఇటు అటు భుజాలకీ సంబంధించిన నొప్పులూ వాపులూ వచ్చే అవకాశముంది కాబట్టి కొద్దిగా ఆ అవయవాల ఆరోగ్యవిధానం పట్ల జాగరూకత తప్పనిసరి.

లౌకిక పరిహారాలు: భార్యాభర్తల మధ్య అవగాహన పట్ల శ్రద్ధని వహించండి.
అలౌకిక పరిహారాలు: అర్ధనారీశ్వర స్తోత్రాన్ని పఠిస్తూ ఉండండి.

కర్కాటకం (జూన్ 21 - జూలై 22)

మీ దంపతిలో ఒకరివల్ల మీ కుటుంబ రహస్యాలన్నీ క్రమంగా బయటపడిపోతూ ఉంటాయి. ఇలా ఎందుకు చెప్పడమని మీరు అనేలోగా విషయం వాదంలోకి జారిపోయి పదిమందికీ విన్పడే తీరులో కంఠధ్వని పెరిగి కొండమీద రహస్యమేమిటంటే ఫలానివారి కుటుంబ విషయాల చర్చ అని అనిపించుకునేలా వాదం సాగిపోవచ్చు. వాదం వైపుకి మాటలు వెళ్లబోతున్నాయనిపిస్తే వెంటనే ఏదో వంక పెట్టుకుని ఆ ప్రదేశాన్ని విడిచిపొండి.

మీ ఇంటి విషయాల గురించి ఎవరైనా వచ్చి చర్చించబోతుంటే లేదా సలహాలనియ్యదలిస్తే– ఫలాని వారొచ్చారు, మన ఇంటి సమస్య గురించి చర్చించబోతున్నారుట– మనకేదో మంచి చెప్పదలిచి సిద్ధంగా ఉన్నాడట– అని స్పష్టంగా అందరి మధ్యలో చెప్పండి– మా కుటుంబ విషయాలు మీకనవసరమని. తన భార్య రుమనీ, కిష్కింధారాజ్యాన్ని పోగొట్టుకున్న సుగ్రీవుని వద్దకి రాముడు వెళ్లి తన భార్య సీతని ఎవరో ఎత్తుకుపోయారనీ– రాజ్యం కూడా లేనివాడిననీ దుఃఖిస్తూ చెప్పాడు.

రాముడన్నాడు కదా– రాజ్యం పోతేనేం, భార్య లేకపోతేనేం? ధైర్యంగా ఉండాలి. దుఃఖపడకు– అని. నిజంగా సుగ్రీవుడు తీవ్రంగా దుఃఖిస్తూనే ఉన్నాడు. అయితే రాముడొచ్చి చెప్పేసరికి ధైర్యాన్ని చెప్తున్నాడు (లోలోపల ఏడుస్తూ). అలాగే ప్రతివాళ్లూ వాళ్ల ఇంటి పరిస్థితుల్ని మనకి సలహాలనిచ్చేటప్పుడు గుర్తుంచుకోరు. కాబట్టి మీ ఇంటి విషయాలు బహిరంగ చర్చకి చర్చనీయాంశాలు కాకూడదు. దానివల్ల పిల్లల పెళ్లిళ్లు కూడా చెడిపోయే అవకాశాలు రావచ్చు. అది ఇప్పుడు తెలియదు.

ఉద్యోగంలో సమయ పాలన మీకు తప్పనిసరి. శత్రువులున్నారనీ గమనించుకోండి. దీనిక్కారణం ఉద్యోగ నిర్వహణలో మీకున్న నైపుణ్యమూ వాళ్లకి గుర్తించదగిన నేర్పరితనం ఏమీ లేకపోవడమున్నూ.

లౌకిక పరిహారాలు: ఇంటి విషయాలని బయటికి పోనీయకండి. ఈ వారం అతి ముఖ్యం.
అలౌకిక పరిహారాలు: దుర్గాదేవీ స్తోత్రాన్ని పఠించుకుంటూ ఉండండి.

కన్య (ఆగస్ట్ 23 - సెప్టెంబర్ 22)

తన పనిని సాధించుకునేవాడు ఉత్తముడు. తన పనిని చేసుకుంటూ ఇతరులక్కూడా సహాయాన్ని చేస్తూ తనకి కొంత ప్రయోజనాన్ని దీనిద్వారా పొందేవాడు మధ్యముడు. తనకీ ఇతరులకీ కూడా పనిచేయడం తెలియని కారణంగా పని కాకుండా చేసుకునేవాడు అధముడు. ఇంతవరకూ బాగానే ఉంది గాని, మీరు ఏ పనిని చేపట్టినా కావాలని అడ్డు పెడుతూ ఉండే వ్యక్తులున్నారు కాబట్టి ప్రతి పనినీ శ్రద్ధతో, అవగాహనతో చేసుకోండి. ఎదుటివాళ్లు అంతగా ప్రయత్నించినా మీదే అంతిమ విజయం. దాన్నే దైవానుకూలత అంటారు. అది మీకు పుష్కలంగా ఉంది.

కళా సాహిత్య రంగాల్లో ఉన్నవాళ్లకి మంచి అవకాశాలొస్తాయి. ధన లాభం కూడా ఉంటుంది. చేస్తున్న వ్యాపారం కూడా కలిసొస్తుంది. అయితే అత్యాశకి పోవడం మాత్రం సరికాదు. నష్టపోతారు కూడా. ఉద్యోగాల్లో ఒకప్పుడు పెట్టిన ఒత్తిడి ప్రస్తుతం ఏ మాత్రమూ లేకపోయే కారణంగా మనశ్శాంతిగా ఉంటారు. వృత్తి, ఉద్యోగ, వ్యాపార రంగాలకి చెందినవారు మాత్రం అతి ముఖ్యమైన పత్రాలని భద్రంగా ఉన్నదీ లేనిదీ గమనించుకోవడం తప్పనిసరి. అనవసరమైన కాగితాల్లో అత్యవసరమైన కాగితాలు కలిసిపోయే అవకాశం ఉంది. జాగ్రత్త! అలాగే వాహనాలూ ఇళ్లూ పొలాలూ మొదలైనవాటికి చెల్లించవలసిన పన్నుల విషయాలని ఒక మారు పరిశీలించుకుని ఉండడం తప్పనిసరి. లేని పక్షంలో ఈనాటి చిన్న పని రేపటికి పెద్దపనిగా అయిపోయి కొన్ని రోజుల కాలాన్ని ధ్వంసం చేయవచ్చు. జీర్ణాశయానికి సంబంధించిన అనారోగ్యం ఇప్పటికే ఉన్న మీకు తిండి విషయంలో జాగ్రత్తని పాటించని పక్షంలో మీ వ్యాధే మిమ్మల్ని అనుక్షణం గుర్తుచేస్తూ మీ విలువైన సమయాన్ని వైద్యుని వద్ద నిరీక్షణం నిమిత్తం వ్యయం చే(యి)స్తుంది. సకాలంలో చిరుగుని కుట్టుకుంటే మొదటికి మోసం రాదు. గమనించుకోండి!

లౌకిక పరిహారాలు: అతి ముఖ్యమైన పత్రాలని భద్రం చేసుకోండి! ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకోండి!
అలౌకిక పరిహారాలు: ఆదిత్య హృదయ స్తోత్రాన్ని పఠించండి రోజూ.

ఫుడ్ ప్రింట్స్

తాపేశ్వరం... తియ్యటి పాకం...


పోలిశెట్టి సత్తిరాజు
● తాపేశ్వరం కాజాను పరిశీలిస్తున్న మల్లిబాబు

తాపేశ్వరం... ఈ పేరు చెప్పగానే గుర్తుకొచ్చేది తేనెలూరే మడత కాజా. తాపేశ్వరం పేరును ఈ మడత కాజాలు దేశానికి పరిచయం చేశాయి.

మడతకాజా సృష్టికర్త పోలిశెట్టి సత్తిరాజు. ఆయన స్వస్థలం తూర్పుగోదావరి జిల్లా కాజులూరు మండలం బ్రహ్మపురి. సత్తిరాజు చిన్నతనంలో గోదావరికి వరదలు పోటెత్తి లంకల్లోని పొలాలు పూర్తిగా కొట్టుకుపోవడంతో, వీరికుటుంబం వీధులపాలైంది. ఉపాధి కోసం తల్లి మంగమ్మ తన ముగ్గురు పిల్లలను తీసుకుని మండపేట పక్కనే ఉన్న తాపేశ్వరానికి వలస వచ్చింది. పెద్ద కొడుకులిద్దరినీ వ్యవసాయానికి పంపి, ఆఖరివాడైన సత్తిరాజును మండపేటలోనే రామస్వామి అనే వ్యాపారి నడుపుతున్న మిఠాయి కొట్టులో ఉంచింది.

ఇలా నేర్చుకున్నారు...

ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు తాపేశ్వరంలోని రామస్వామి ఇంటిదగ్గర సత్తిరాజు మిఠాయి తయారీలో పనిచేసేవాడు. మధ్యాహ్నం అయ్యాక వాటిని గంపలో పెట్టుకుని గ్రామం నుంచి మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న మండపేటలోని రామస్వామి మిఠాయికొట్టుకు తీసుకువచ్చేవాడు. రాత్రికి మండపేటలోనే ఉండి ఉదయం పచ్చగడ్డి మోపు కొనుక్కుని గ్రామం తీసుకువెళ్లి పాడి రైతులకు అమ్మేవాడు. ఇదీ సత్తిరాజు దినచర్య. రామస్వామి దగ్గర మిఠాయితోపాటు మడత కాజా తయారీ కూడా నేర్చుకున్నాడు సత్తిరాజు.

సరికొత్తగా మార్చారు...

కొంతకాలానికి అనారోగ్యం కారణంగా వ్యాపారం మానేశాడు రామస్వామి. అప్పటికే మిఠాయిల తయారీలో నైపుణ్యం సాధించిన సత్తిరాజు... ఆ ఊరి ఆడపిల్లలకు సారె తయారుచేయడం, గ్రామంలోని పెద్ద వాళ్ల ఇళ్లకు వెళ్లి మిఠాయి తయారు చేయడం ప్రారంభించారు. అప్పట్లో మడత కాజాలు పూర్తిగా పొడిగా ఉండేవి. ఆ కాజాలను కొత్తగా మార్చాలనుకున్నారు సత్తిరాజు. మడతకాజాను పొరలుపొరలుగా వచ్చేలా తయారుచేయడం ప్రారంభించారు. అలా చేయడం వల్ల, కాజా లోపలి భాగంలోకి పాకం చేరుతుంది. అలా మడత కాజాకు సరికొత్త హంగులు అద్దారు సత్తిరాజు.

ఇంటి దగ్గరే...

గతంలో మిఠాయి ఉండలు, పంచదార చిలకలు, జీళ్లు... అన్ని పిండివంటలు కేవలం తీర్థాల సమయంలో, లేదంటే దగ్గరలో ఉన్న పట్టణాల్లో అక్కడక్కడ దొరికేవి. సత్తిరాజు తయారుచేసిన మడత కాజా పేరు ఆనోటా ఈనోటా వ్యాపించడంతో ఆర్డర్లు రావడం పెరిగింది. ఇళ్లకు వెళ్లి చేసే వీలు లేక తన ఇంటి వద్దనే మిఠాయిలు తయారుచేసి ఇచ్చేవారు.

ఎదురు కట్నం...

1939లో కాఫీహోటల్ పెట్టి టిఫిన్, మిఠాయిలు అమ్మేవారు. అదే సమయంలో సత్తిరాజుకి వివాహం చేయాలనుకున్నారు సత్తిరాజు తల్లి. 'ప్లేటులు కడుక్కునేవాడికి పిల్లను ఇవ్వం' అనడంతో సత్తిరాజు తల్లి మంగమ్మ యాభై రూపాయలు ఎదురు కట్నం ఇచ్చి పెళ్లి జరిపించారు. ప్రత్యేక తరహాలో సత్తిరాజు తయారు చేసే మడతకాజా మాధుర్యం అందరినీ ఆకర్షించింది. 1950 ప్రాంతంలో హోటల్‌ను తొలగించి, బంధువులను తన దగ్గరే ఉంచుకుని పూర్తిగా మిఠాయి దుకాణంగా అభివృద్ధి చేశారు. 1990లో సత్తిరాజు కాలం చేయడంతో షాపు నిర్వహణను ఆయన భార్య భూషణం, కుమారుడు మల్లిబాబు తీసుకున్నారు.

అన్నిటినీ అధిగమించి...

భూషణం, మల్లిబాబులకు పెద్దగా అనుభవం లేకపోవడంతో ఆర్డర్లు తగ్గాయి. మడత కాజా తయారీలో పిండిని గట్టిగా నొక్కి పల్చగా చేయడం కీలకమని గ్రహించి, అందుకు ప్రస్తుతం పనిచేస్తున్న వారి శక్తి చాలడం లేదని తెలుసుకుని పిండిని సిద్ధం చేసేందుకు యంత్రసామాగ్రిని స్వయంగా తయారు చేయించుకున్నారు. మునుపటి మాదిరిగా మడత కాజాలోని ప్రతి పొరలోకి పాకం ఉండేవిధంగా చేసిన ప్రయత్నాలు ఫలించాయి. పదిసంవత్సరాల తరవాత కాజాకు పూర్వవైభవం వచ్చింది. ప్రస్తుతం 'సురుచి ఫుడ్స్' పేరిట తండ్రి పెట్టిన సంస్థను కొనసాగిస్తున్నారు.

పుష్కరాలే పబ్లిసిటీ:

గోదావరి పుష్కరాలు కాజా చరిత్రను తిరగరాశాయి. పుష్కరాల కోసం ట్రాఫిక్‌ను ద్వారపూడి-యానాం రోడ్డుకు మళ్లించడంతో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారు ఇక్కడ కాజాల మాధుర్యాన్ని రుచి చూశారు. తన తల్లిదండ్రుల పేరిట తాపేశ్వరంలో తాను చదువుకున్న పాఠశాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో 1.15 కోట్లు వెచ్చించారు. గ్రామంలోని ఆలయాల పునరుద్ధరణకు విరాళాలు అందిస్తున్నారు.

– సంభాషణ, ఫొటోలు:
పెనుబోతుల విజయ్‌కుమార్, సాక్షి, మండపేట


● విదేశీ మహిళల చేతిలో కాజాలు

సెలబ్రిటీల సందర్శన
చిరంజీవి, కె. విశ్వనాథ్, కె. రాఘవేంద్రరావు, కోటి, ఆమని, జబర్దస్త్ టీమ్, మరెందరో సెలబ్రిటీలు తాపేశ్వరం కాజాలోని తీపిని రుచి చూశారు.

నేటికీ మరచిపోలేను...

ఎనిమిదేళ్ల క్రితం ఒక రోజు 'హైదరాబాద్ నుంచి అక్కినేని నాగేశ్వరరావును మాట్లాడుతున్నాను' అన్నారు. ఆయనకు జాతీయస్థాయి అవార్డు రావడంతో అంతకు ముందు రోజే హైదరాబాద్ వెళ్లి తాపేశ్వరం కాజా, పిండి వంటలను కానుకగా అందజేశాను. స్వీట్‌బాక్స్ పైన ఉన్న నంబరుకు ఫోన్ చేసి నా నంబర్ తీసుకున్నారట ఆయన. 'ప్రతి శనివారం మా కుటుంబ సభ్యులంతా కలిసి భోజనం చేస్తాం. నిన్న శనివారం మీరు పంపిన స్వీట్స్ మా భోజనంలో వడ్డించుకున్నాం. అందరికీ బాగా నచ్చాయి. మరో కేజీ కాజాలు పంపండి, డబ్బులు తప్పనిసరిగా తీసుకోవాలి' అని ఆయన చెప్పడం ఇప్పటికీ మర్చిపోలేను. నేనే స్వయంగా వెళ్లి ఆయనకు కాజాలను అందజేశాను.

– మల్లిబాబు, సురుచి ఫుడ్స్ అధినేత

ప్రమోషన్స్ ఎంజాయ్ చేయలేను


● రాధికా ఆప్టే

సినిమా తీయడం ఎంత ముఖ్యమో దాన్ని ప్రమోట్ చేయడం కూడా అంతే ముఖ్యం. బాలీవుడ్ స్టార్స్ అయితే సినిమా ప్రమోషన్స్ కోసం నెలకుపైనే సమయాన్ని వెచ్చిస్తుంటారు. అయితే ప్రమోషన్ చేయడాన్ని ఎక్కువ ఎంజాయ్ చేయలేను అంటున్నారు బాలీవుడ్ నటి రాధికా ఆప్టే. ఆమె నటించిన లేటెస్ట్ చిత్రం 'బొంబేరియా'. ఈ సినిమాలో రాధికా ఆప్టే పీఆర్ (పబ్లిక్ రిలేషన్) ఏజెంట్‌గా పాత్ర చేశారు. ఈ చిత్రంలో తన పాత్ర గురించి మాట్లాడుతూ – ''హీరోయిన్‌గా రోజూ చాలా మంది పీఆర్‌లతో జర్నీ చేస్తుంటాం. వాళ్ల పాయింట్ ఆఫ్ వ్యూ ఈ సినిమాలో చేసిన పాత్ర తర్వాత తెలుసుకున్నాను. ఏదైనా పని చేయించుకోవడానికి వాళ్లు చాలా మంది ఈగోని సంతృప్తిపరచాల్సి ఉంటుంది. ఎంతో మందిని డీల్ చేయాల్సి ఉంటుంది. సినిమా ప్రమోషన్స్‌లో కీలక భాగమై ఉంటారు. ప్రమోషన్స్ చేసే విషయానికి వస్తే.. నేను ఎంజాయ్ చేయలేని పని ఏదైనా ఉందంటే అది సినిమా ప్రమోషన్సే. నటిగా నా సినిమాలను నేను ప్రమోట్ చేయాలి.. అది నా బాధ్యత. కానీ ఆ పనిని ఎంజాయ్ చేయలేను. సినిమా షూటింగ్ చేయడమో, చేయబోయే క్యారెక్టర్‌ని ఇంకా బాగా స్టడీ చేయడమో లాంటి పనులను బాగా ఇష్టపడతాను'' అని పేర్కొన్నారు రాధికా ఆప్టే.



అలోవెరా గ్రీన్ టీ

కావలసినవి: నీళ్లు – రెండు కప్పులు; గ్రీన్ టీ బ్యాగ్స్ – 2; అలోవెరా ఆకు – 1 (కొద్దిగా పెద్ద ఆకు), పుదీనా ఆకులు – 2

తయారీ: ● ముందుగా నీళ్లను బాగా మరిగించాలి ● అలోవెరా ఆకు అంచులు కత్తిరించి, ఆకును మధ్యకు చేసి, అంచులను చెక్కేయాలి ● మధ్యలో ఉండే జెల్లీని, పుదీనా ఆకులను మరుగుతున్న నీటిలో వేసి బాగా కలిపి దింపేసి, ఈ మిశ్రమాన్ని కప్పులలో పోసి, గ్రీన్ టీ బ్యాగ్ వేసి వేడివేడిగా అందించాలి.

ఉపయోగాలు: ● ఈ టీ ఉదయం తీసుకోగానే మనసుకి ఉల్లాసం కలిగి, ప్రశాంతంగా అనిపిస్తుంది ● అలోవెరా వలన విటమిన్లు, మినరల్స్, అమెనో ఆసిడ్స్ అధికంగా అందుతాయి ● రోగనిరోధక శక్తి బలపడుతుంది ● రోగాలబారిన పడకుండా ఆరోగ్యంగా ఉండటానికి ఉపయోగపడుతుంది ● శారీరక, మానసిక ఆరోగ్యాలు మెరుగవుతాయి.



జీరా వాటర్

కావలసినవి: జీలకర్ర – ఒక టీ స్పూను; నీళ్లు – ఒక కప్పు; తేనె – ఒక టీ స్పూను

తయారీ: ● కప్పుడు నీళ్లను బాగా మరిగించి దింపేయాలి ● టీ స్పూను జీలకర్ర వేసి ఒక నిమిషం పాటు వదిలేయాలి ● జీలకర్రను వడకట్టి, తేనె జత చేసి బాగా కలిపి వేడి వేడిగా తాగాలి.

ఉపయోగాలు: ● తరచుగా అజీర్ణంతో బాధపడేవారికి ఈ నీళ్లు బాగా ఉపయోగపడతాయి ● ఈ నీళ్లను పరగడుపునే తీసుకోవాలి ● జీర్ణశక్తి మెరుగుపడి, అసిడిటీ రాకుండా, కడుపు ఉబ్బరించకుండా కాపాడుతుంది.

దోషం ఎవరికి?


● సన

కిషోర్, సన జంటగా నటించిన చిత్రం 'దోషం'. 'నాకా.. దేవుడికా..?' అన్నది ఉపశీర్షిక. రా మూవీ రిక్రియేషన్స్ పతాకంపై రఘు గోపసాని స్వీయ దర్శకత్వంలో నిర్మించిన ఈ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు పూర్తి చేసుకుంది. చిత్ర దర్శక–నిర్మాత రఘు గోపసాని మాట్లాడుతూ– ''వజ్రాన్ని వజ్రంతో కోసినట్లు. మనిషిని పట్టి పీడిస్తున్న దోషాల తలలను కోయడానికి త్రిశూలంగా దూసుకొస్తున్న చిత్రం 'దోషం'. ఈ చిత్రంలోని నటీనటులు నెల్లూరులోని రామాపురం వాస్తవ్యులు. అందరూ చక్కగా నటించారు. ప్రవీణ్ పున్నూరు విలన్‌గా బాగా నటించాడు. మా సినిమాని ఫిబ్రవరి నెలాఖరులో విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నాం'' అన్నారు. పున్నూరు రాజేష్, వసీమ్, అనిల్ డబ్బు, వెన్నెల తదితరులు నటించిన ఈ చిత్రానికి సంగీతం: గౌతమ్ రవిరామ్, కెమెరా:శంకర్ కేసరి, సహ నిర్మాతలు: ఒంటేరు మాల్యాద్రి, మోహన్ రామచంద్రయ్య, సురేశ్ పెంట్యాల, కోటపాటి రుషీల్ , డబ్బుగుంట వెంకయ్య.

మహాలక్ష్మి ముస్తాబు


● తమన్నా

ఓ సాధారణ యువతి అసాధారణ మహిళగా ఎలా మారిందనే కథాంశంతో తెరకెక్కిన చిత్రం 'దట్ ఈజ్ మహాలక్ష్మి'. తమన్నా ప్రధాన పాత్రలో నటించారు. టైజాన్ ఖొరాకివాలా సమర్పణలో మెడైంటే ఇంటర్నేషనల్ పతాకంపై మను కుమరన్ నిర్మించిన ఈ చిత్రం షూటింగ్ పూర్తయింది. ఈ సందర్భంగా మను కుమరన్ మాట్లాడుతూ– ''హిందీలో ఘన విజయం సాధించిన 'క్వీన్' చిత్రానికి రీమేక్‌గా తెరకెక్కిన చిత్రం 'దటీజ్ మహాలక్ష్మి'. ఇటీవల విడుదలైన టీజర్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. ఈ చిత్రం ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటోంది. ఇప్పటికే ప్రమోషన్ పనులు మొదలుపెట్టాం. త్వరలోనే విడుదల తేదీని ప్రకటించనున్నాం. అమిత్ త్రివేది చక్కని సంగీతం అందించారు. మైఖెల్ ట్యాబ్యురియస్ సినిమాటోగ్రఫీ అద్భుతంగా ఉంటుంది'' అన్నారు. సిద్ధు జొన్నలగడ్డ ముఖ్య పాత్రలో నటించారు. ఈ చిత్రానికి సహ నిర్మాతలు: పరుల్ యాదవ్, పంకజ్ కపూర్, కె. వెంకట్రామన్, మనోజ్ కేశవన్ లైగర్, త్యాగరాజన్, అసోసియేట్ ప్రొడ్యూసర్స్: జి. మోహన్ చంద్రన్, హేటల్ యాదవ్, యోగేష్ ఈశ్వర్ ధబువాలా.

తుల
(సెప్టెంబర్ 23 - అక్టోబర్ 22)

భారత కథలో దుర్యోధనుడు మయసభలోకి ప్రవేశించి చక్కగా సమతలంగా ఆకుపచ్చని పచ్చికతో ఆకర్షణీయంగా కప్పినట్టుగా ఉన్న భూమిలో నడుచుకుంటూ వెళ్లి నీటి గోతిలో పడ్డాడు. దాంతో ఆ సంఘటన కురుక్షేత్రం దాకా సాగి సాగి చివరికి దుర్యోధనునికి చెడ్డ పేరూ సోదరులందరి మరణం అతనికి ఫలితాలుగా అయ్యాయి. గమనించుకోండి.

ప్రస్తుత పరిస్థితి మీకు లాభకరంగానూ, మీ మాటే నెగ్గుతున్నట్లుగానూ, బంగారపు భవిష్యత్తు మీ ముందు కదలాడుతున్నట్టూనూ మీకు అనిపిస్తూండవచ్చు. సుకృతం దుష్కృతం చైవ... అని సంస్కృతంలో ఓ మాట ఉంది. మన శరీరం వెంట ఉండే నీడ మన ఆకారంలోనే ఎలా నడిచి వస్తూంటుందో అలాగే మీరు (కావాలని) చేసిన చెడ్డ పనులే మీ వెనుక నడుస్తూ మిమ్మల్ని కుంగదీయచ్చు. పట్టుదల అనేది బుద్ధిని పూర్తిగా కప్పేస్తుంది. ఆలోచించనీయదు. ఒంటికి పట్టించుకుని ఈ విషయాన్ని గ్రహించుకోండి.

శారీరకంగా గాని చూస్తే మీకు శిరస్సులో ఉండే అతిముఖ్యమైన అవయవాలు అంటే కళ్లలో పార్శ్వభాగాల్లో (కణతలలో) వీటితోపాటు చెవులలో వ్యాధి ప్రవేశించి ఉంది. సరైన వైద్యునికి తేలికపాటి వ్యయమయ్యే తీరులో తాత్కాలికంగా చూపించుకోండి. అవసరమని తోస్తే ఆ మీదటి కర్తవ్యాన్ని చూద్దాం! పురాణంలోని మారుమూల కథ! గుర్రం ఓసారి లేడితో పరుగు పందాన్ని పెట్టుకుంది. లేడి గెలిచిపోయింది. లేడి గొప్పదనాన్ని తగ్గించాలనే భావంతో గుర్రం మనిషిని ఆశ్రయించి – తనని ఎక్కి, తనకంటే వేగంగా పరిగెత్తే ఆ లేడిని చంపి తన పగ తీర్చవలసిందిగా కోరింది! వ్యక్తి గుర్రాన్నెక్కుతూ ఉన్నాడే గాని లేడిని చంపే ఉద్దేశ్యమే లేకపోయింది అతనికి. గుర్రంతో సేవని చేయించుకుంటూనే ఉండిపోయాడు.

లౌకిక పరిహారం: ఒకరి మీది పగతో మరొకరిని ఆశ్రయించకండి.
అలౌకిక పరిహారం: హనుమత్ స్తోత్రాన్ని జపించుకుంటూ ఉండండి.

వృశ్చికం
(అక్టోబర్ 23 - నవంబర్ 21)

రాముడంటాడు కదా – 'రామోస్మి సర్వం సహే' – అని. నేను ఏ కష్టం వచ్చినా భయపడను. తట్టుకోగలను. దానిక్కారణం కష్టాలకీ దుఃఖానికీ అలవాటుపడిపోయిన రాముణ్ని కదా నేను! ఎంతటిదాన్నైనా సహిస్తానని పైవాక్యానికర్థం. ప్రస్తుతం మీది అదే పరిస్థితి. 'పడ్డవాడెప్పుడూ చెడ్డవాడు కాద'ని సామెత. ప్రస్తుతం శని అననుకూలుడుగా ఉన్న కారణంగానూ ఇక మెల్లగా తొలగిపోబోతున్న సందర్భంగా తన ఉద్యోగ కర్తవ్యం ప్రకారం అలా మనోవ్యథని కలిగిస్తూనే ఉంటాడు మరికొంత కాలం. అయితే ఒంటి నిండుగా గోనె సంచుల్ని చుట్టి, దానిమీద కొడితే ఎలా వ్యక్తికి దెబ్బ తగలదో, అయితే పరువూ ప్రతిష్ఠా పోతుందో, సరిగ్గా అలాంటి స్థితి మీది. న్యాయస్థానంలో ఎన్ని కాగితాలని దాఖలు చేసినా వ్యతిరేక ఫలితమంటూ మీకు రాదు గాని, నలుగురిలో చిన్నతనం అనిపించకమానదు. చిత్రమేమంటే ఇటు ఆర్థికంగా బలపడుతూండడం, మీ సోదరుల్లో ఒకరికో ఇద్దరికో వస్తు వాహనాల్ని కొనుగోలు చేయదలిస్తే వడ్డీ లేకుండా బదుళ్లని ఈయడం, బంధువుల వద్దకి రాకపోకలూ... వంటివన్నీ సుఖంగా సాగుతూ ఉంటాయి. మీరు అంగీకరించిన పక్షంలో పదవీ ఉన్నతి మీద మరో ప్రదేశానికి బదిలీ చేయడానిక్కూడా. పై అధికారులు సిద్ధంగా ఉన్నారనే యదార్థమూ మీకు తెలుసు. అయితే స్థాన చలనం వద్దు. నాలుగు రూపాయాలని పదవీ ఉన్నతి కారణంగా పొందగలిగినా అది ప్రస్తుత శని దశలో విడుచుకోవడమే శనికి ప్రీతికరం – మీకు లాభకరం.

ఎవరో మిమ్మల్ని రెచ్చగొట్టి రాజకీయ – చిత్ర రంగాల్లోకి నెట్టే ప్రయత్నం చేయవచ్చు. వారి లాభమే వారు చేస్తున్న ప్రోత్సాహానిక్కారణం. కచ్చితంగా చెప్పడం మంచిది – రానే రానని. మొగమాటపడితే పాతాళం లోతు ఎంతో మీరు అనుభవపూర్వకంగా అందరికీ చెప్పగలుగుతారు.

లౌకిక పరిహారం: ఒకరి ఒత్తిళ్లకి లొంబడకండి. కష్టాన్ని సహించండి. వ్యతిరేకత ఉండదు.
అలౌకిక పరిహారం: శని శ్లోకాన్ని రోజుకి 361 మార్లు చదవడం తప్పనిసరి.

ధనుస్సు
(నవంబర్ 22 - డిసెంబర్ 21)

రాముడు శ్రీమద్రామాయణంలో వాపోయాడు. రాజ్యం నుండి వెళ్లగొట్టబడ్డాను. పోనీ అయోధ్య పొలిమేరల్లో ఉన్నానా? దండకారణ్యానికి పోవాలనేది నియమం. భార్యతో ఉన్నాను గదా! అనుకుంటే తాపసునిగా జీవించాలనేది ఆజ్ఞ. సరే అనుకుంటూ కాలాన్ని గడుపుతూంటే సీతాహరణం... ఏమిటీ జీవితం? – అని.

భయపడకండి. దిగులు పడకండి. కష్టాలన్నీ వరసగా ఎదురుచూస్తున్నాయి. క్రమంగా ఒకటి తర్వాత ఒకటి రాబోవడానికి. మరేం చేయాలి? అనేదేగా ప్రశ్న.

మీకు సంబంధించిన విద్యార్హతల (సర్టిఫికేట్లు...) పత్రాలూ స్థలాలకి చెందిన దస్తావేజులూ... అన్నిటినీ భద్రంగా చూసుకోండి. మీరు ఉండకుండా ఉన్న స్థలాలూ ఇళ్లూ... ప్రతి వారమూ (7 రోజులకి చూసుకుంటూ ఉండాల్సిందే! పిల్లల్ని చరవాణి (సెల్)లో ఏం మాట్లాడుతున్నారో తప్పక గమనించండి – గమనిస్తూ ఉండండి. ఇదంతా లౌకిక ప్రయత్నమే.

నిత్యం శనిపూజని చేస్తూ ఉండండి. ఆయనని రోజుకోమారు తల్చుకుంటూ ఉంటే – వీడు/ ఈమె నాకు భయపడ్డాడనే ఆనందంతో ఉన్న శని – మీకు అలా కష్టాన్ని కలిగించి అంతలోనే ఇబ్బందిని తొలగిస్తూ ఉంటాడు. మీకు కష్టం తీరడం లేనేలేదనిపిస్తే మీరు శనిని సరిగానూ తగినంతగానూ ఆరాధించడం లేదనే దానర్థం.

ఉద్యోగులకి మానసిక అశాంతత, ప్రయాణాల్లో వస్తు నష్టమూ ఉండే అవకాశముంది కాబట్టి తక్కువ మాట్లాడటం ఆచితూచి వ్యవహరించడం వస్తు భద్రతతో ఉండడం అవసరం. ఆర్థికంగా ఉన్న లోటు కారణంగా రుణాన్ని చేయకండి. ఎంత గుడ్డ ఉంటే అంతే అంగీ (చొక్కా) అన్నట్టు ప్రణాళికాబద్ధంగా వ్యయం చేసుకుంటూ ఉండండి కొంతకాలం పాటు.

లౌకిక పరిహారం: తగినదానికి మించిన జాగ్రత్త, మోసపోతామనే భయంతో ఉండండి.
అలౌకిక పరిహారం: శని స్తోత్రాన్ని రోజూ ముమ్మారు కచ్చితంగా చదువుకుంటూ ఉండండి.

మకరం
(డిసెంబర్ 22 - జనవరి 19)

మంచి రద్దీగా ఉన్న ప్రయాణీకుల వరసలో మీరెక్కడో మధ్యలో ఉంటే వెనుకవాళ్ల తోపుడు కారణంగా మీ ప్రయత్నమేమీ లేకుండా ఎలా మీరు ముందు ముందుకి వెళ్తూ సరిగ్గా వాహనంలోకి ఎక్కగలుగుతారో అలా మీ ప్రయత్నాలేమీ అక్కర్లేకుండానే – ఏడ్చాదాని మగడొస్తే.. అనే సామెతగా అన్నీ కలిసొస్తాయి. మీ పట్ల శత్రుత్వం ఉన్న వాళ్లు తప్పనిసరి పరిస్థితుల్లో మిమ్మల్ని కలుసుకోడానికొస్తారు.

ఎంత చెడ్డా విరిగిన కాలుని వైద్యం చేసుకున్నాక సరైన కాలుగానే ఉందని మీరనుకున్నా– ఎలా అది సహజమైన కాలు కా(లే)దో అలాగే ఎంత మీకు పరిచితులే అయినా ఒకసారి శత్రుత్వమంటూ వచ్చి తిరిగి కలుసుకున్నా పైపై పెదవి చిరు (చివరి) నవ్వులే గాని హృదయపూర్వక హాసాలుండవని గమనించండి. తీర్థయాత్రల పట్ల దృష్టి మళ్లి దగ్గరే కాకుండా దూరప్రాంతాలక్కూడ వెళ్లి పుణ్యస్నానాలూ దానధర్మాలూ చేసి వచ్చే అవకాశముంది. ఆ కారణంగా మనశ్శాంతి కలగడమే కాక వివాదాల్లో ఉన్న ఆస్తిపాస్తుల తగాదాలకి ఓ చక్కని పరిష్కారం కూడ మీకు దాదాపుగా లభించినట్లే అవుతుంది.

వ్యాపారాన్ని బలం చేసుకోవడం తప్ప కొత్త వ్యాపారాన్ని ప్రారంభించడం అంత సరికాదు. బంధువులొచ్చి ఎప్పటివో అయిన మాటల్ని తిరగదోడుతూ విరోధాన్ని బలం చేస్తూ గనుక మాట్లాడడం ప్రారంభిస్తే వెంటనే అక్కడి నుండి వెళ్లిపోండి లేదా మౌనంగా ఉండండి తప్ప తిరిగి సమాధానాన్ని ఈయాలని కనీసం ప్రయత్నాన్ని కూడ చేయకండి. ఈ సందర్భంలో ఎవరైనా మధ్యవర్తిగా వ్యవహరించబోతూంటే 'అది మా ఇద్దరి మధ్య వ్యవహారం, తమకి అనవసరమ'ని నిష్కర్షగా చెప్పెయ్యండి. స్త్రీలతో వివాదాలు అసలు ఉండకూడని వారం ఇది.

లౌకిక పరిహారం: మంచి చెడుల మిశ్రమంగా ఉంటుంది కాబట్టి దూకుడుతనమూ వద్దు. నిదానమూ వద్దు.
అలౌకిక పరిహారం: గణపతి షోడశనామాలని పఠించండి.

కుంభం
(జనవరి 20 - ఫిబ్రవరి 18)

లోతైన నది మీద నావలో విహరించడమేనేది ఓ మంచి అనుభవాన్నీ సంతోషాన్నీ ఓ పక్క కలగజేస్తున్నా– సుఖంగా ఒడ్డు చేరేవరకూ లోలోపల కొంత భయం తప్పనిసరిగా ఉండేటట్లు ఏ పనిని చేస్తున్నా ఓ మానసిక భీరుత్వం (పిరికితనం) ఉంటుంది. అయితే వ్యతిరేక ఫలితాలుండవు.

ఆస్తులపట్ల వివాదాలున్నట్లయితే అవతలివారు ఏదో ఓ పరిష్కారాని కంటూ గనుక వస్తే కొద్ది అటూ ఇటుగా వ్యవహారాన్ని పరిష్కరించేసుకోవడం ఉచితం తప్ప, ఇప్పటిక్కూడ తేల్చకుండా అలానే నానుస్తూ గాని ఉన్నట్లయితే చీడపురుగు చేరి చెరచురా వృక్షంబు – అన్నట్టు వివాదంలో పడ్డ ఆస్తి ఆ వివాదం కారణంగా మొత్తానికి మోసపోయే స్థితికి సాగిపోవచ్చు. ఉద్యోగస్థులే అయినట్లయితే అత్యాశకి పోతూ పదవీ ఉన్నతి మీద స్థానచలనాన్ని చేస్తూ – తాత్కాలికంగానే కదా అనుకుంటూ సుదూర ప్రాంతానికి వెళ్లవలసి వస్తే 'కాద'ని నిర్భయంగా చెప్పండి తప్ప అంగీకరించి స్థానాన్ని విడిచిపెట్టేసుకోకండి.

చేస్తున్న ఉద్యోగంలో అదనపు బాధ్యతలే గాని వహించవలసి వస్తే అంగీకరించండి తప్ప వ్యతిరేకించడం సరికాదు.

సంతానంలో ఇంకా విద్యార్థి దశలో ఉన్నవారుంటే వాళ్లకి మీరనుకున్నంత ఉత్తమఫలితాలు రావనే స్థిరమైన ఆలోచనతో ఉండండి.

నిరాశాపూర్వకంగా ఫలితాలు వచ్చినట్లయితే మీ దుఃఖాన్ని వాళ్లు గమనించేలా ప్రవర్తించండి తప్ప నోటికొచ్చినట్టు మందిలించడం ప్రస్తుతానికి వద్దు.

లౌకిక పరిహారం: ఆస్తుల్ని తరచూ చూసుకుంటూ ఉండండి. సంతానంతో జాగ్రత్తగా ప్రవర్తించండి.
అలౌకిక పరిహారం: కాలభైరవస్తోత్ర పఠనం ఉత్తమం.

మీనం
(ఫిబ్రవరి 19 - మార్చి 20)

దేవాలయాలకి ఉత్సవాలు జరిగే వేళ ఓ చక్రాన్ని తిప్పుతూ ఏ అంకెమీద సొమ్ముని పందెంగా పెట్టదలిచారో చెప్పవలసిందంటూ కవ్విస్తారు. ఏదో ఓ అంకెమీద పందేన్ని పెట్టి ఆ చక్రం తిరగడం ప్రారంభమయ్యాక ఆపేంతవరకూ తీవ్ర మానసిక సంక్షోభాన్నీ ఆత్రుతనీ పొందుతారు పందెం పెట్టి వ్యక్తులు. అలాగే మీరు కూడ ఏ మాత్రమూ సరిలేదని బాగా తెలిసిన సంస్థలో పెట్టుబడిని పెట్టి స్వల్పకాలికమైన పెట్టుబడే కదా! అనుకుంటూ తీవ్ర మానసిక సంక్షోభంతో ఉంటారు.

వ్యతిరేక ఫలితం రాదుగాని గుండెమీద తీవ్రభారం తప్పదు. అతితక్కువ మూల్యంతో వాహనాన్ని కొనుక్కోగలిగే అవకాశముంది. అయితే అవసరమా? అని ఆలోచించి మాత్రమే తీసుకోండి. కళాసాహిత్య నాటక రంగాలవారికి ప్రోత్సాహకరంగా ఉంటుంది ఈ వారం. అయితే ఈ గుర్తింపు కారణంగా తీరుబడి లేకుండా గడపవలసి వస్తుంది.

కుటుంబసభ్యులంతా కొంత విసుగు అసహనం చిరాకు వ్యతిరేక సంభాషణలతో ఉండవచ్చు. ఎక్కువసేపు వాళ్లతో గడుపుతూన్న పక్షంలో వైద్యావసరం ఉండదు. వ్యయం అవసరం కూడ ఏర్పడదు. అనుకోకుండా ఎందరో పెద్దపెద్దలతో పరిచయాలు ఔతాయి.

అంతమాత్రాన అంతటి పలుకుబడీ హోదా మీకుందని భావించకండి. ఆ స్థాయి వ్యక్తులు మీరెలా వారికి ఉపయోగపడతారా? అనే తీరు ఆలోచనలోనే ఉంటారు తప్ప మీకు అవసరవేళలో కలిసొస్తారని భావించకండి.

పైగా వాళ్ల గొప్పదనాన్ని అడ్డుపెట్టుకుని మీతో కొన్ని పనుల్ని చేయించుకుంటూ మీ సమయాన్ని పాడుచేస్తారు. రాగిలోహం బంగారంతో కలవడం మంచిది తప్ప ఇనుము కాదు.

లౌకిక పరిహారం: అత్యాశకి పోవద్దు. గుండె మీద భారాన్ని పడనివ్వద్దు.
అలౌకిక పరిహారం: నవగ్రహ ప్రదక్షిణాలని చేస్తూ ఉండండి.

సాక్షి ఫ్యామిలీ సినిమా
నల్లగొండ ॥ శనివారం
19-1-2019



● మెహరీన్, శిరీష్, వరుణ్ తేజ్, వెంకటేశ్, అనిల్ రావిపూడి, 'దిల్' రాజు, లక్ష్మణ్

అందరూ నవ్వుతుంటే కన్నీళ్లొచ్చాయ్

- వెంకటేశ్

''ఈ సంక్రాంతికి 'ఎఫ్ 2'ని హిట్ కాదు.. సూపర్ హిట్ కాదు.. సూపర్ డూపర్ హిట్ చేశారు. నిజంగా అభిమానుల కళ్లలో ఆ ఆనందం చూసి మనస్ఫూర్తిగా థ్యాంక్స్ చెబుతున్నా'' అని వెంకటేశ్ అన్నారు. అనిల్ రావిపూడి దర్శకత్వంలో వెంకటేశ్, వరుణ్ తేజ్ హీరోలుగా తమన్నా, మెహరీన్ హీరోయిన్లుగా తెరకెక్కిన చిత్రం 'ఎఫ్ 2'. 'ఫన్ అండ్ ఫ్రస్ట్రేషన్' అన్నది ఉపశీర్షిక. 'దిల్' రాజు సమర్పణలో శిరీశ్, లక్ష్మణ్ నిర్మించిన ఈ సినిమా ఈనెల 12న విడుదలైంది. శుక్రవారం హైదరాబాద్‌లో నిర్వహించిన గ్రాండ్ సక్సెస్ మీట్‌లో వెంకటేశ్ మాట్లాడుతూ– ''పదేళ్ల తర్వాత థియేటర్‌కి వెళ్లి ప్రేక్షకుల రియాక్షన్ చూసినప్పుడు అక్కడ అందరూ నవ్వుతున్నారు.. కానీ, నాకు మాత్రం కన్నీళ్లు వచ్చాయ్. చాలా రోజుల తర్వాత థియేటర్లో అంత రియాక్షన్ చూసినప్పుడు.. మేమంతా కష్టపడి పనిచేసి ఆ సినిమా మీకు చూపెట్టినప్పుడు మీరు అంత బాగా ఆదరించి ప్రేమ చూపెట్టడం నిజంగా వండ్రఫుల్ ఫీలింగ్. ఇందుకు మనస్ఫూర్తిగా ప్రేక్షకులు, ఫ్యాన్స్‌కి థ్యాంక్స్ చెబుతున్నా. నావి ఎన్నో సినిమాలు సంక్రాంతికి విడుదలయ్యాయి. 'గణేశ్, ప్రేమించుకుందాం రా... నా బిగినింగ్ సినిమా 'బొబ్బిలి రాజా నుంచి మొన్న 'సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు, చంటి, ఇంట్లో ఇల్లాలు వంటింట్లో ప్రియురాలు సినిమాలు కానీ, నవ్వు నాకు నచ్చావ్, మల్లీశ్వరి... ఇలా ఎన్నో సినిమాలను సూపర్ హిట్ చేశారు. అనిల్ ఈ కథ చెప్పి నన్ను ఒప్పించడం.. చాలా రోజుల తర్వాత మళ్లీ ఇలాంటి ఎంటర్‌టైన్‌మెంట్ సినిమా చేయడం.. ప్రేక్షకులు ఇంత పెద్ద సక్సెస్ చేయడం చాలా ఆనందంగా ఉంది. ఇలాంటి వండ్రఫుల్ సినిమా ఇచ్చినందుకు 'దిల్' రాజు, శిరీష్, లక్ష్మణ్‌లకు థ్యాంక్స్. అనిల్ చాలా మంచి ఎనర్జీ ఇచ్చాడు. వరుణ్ టెరిఫిక్ పెర్ఫార్మెన్స్ ఇచ్చాడు. ఈ సినిమాని కుటుంబంతో కలిసి మళ్లీ మళ్లీ చూసి ఎంజాయ్ చేయండి'' అన్నారు.


'దిల్' రాజు మాట్లాడుతూ– '' మా సినిమా టైటిల్‌ని అనిల్ 'ఎఫ్ 2' అని అనౌన్స్ చేశాడు. దాని తర్వాత 'వీ 2' అని వెంకటేశ్ గారు, వరుణ్‌గారు జాయిన్ అయ్యారు. సినిమా రిలీజ్ రోజు 'ఈ 2' అని(ఎంటర్‌టైన్‌మెంట్ ఎంటర్‌టైన్‌మెంట్) కొందరు మెసేజ్‌లు పంపించారు. ఫైనల్‌గా 'బీ 2' అని (బొమ్మ బ్లాక్‌బస్టర్) బిరుదు ఇచ్చేశారు. మా బ్యానర్లో ఇది 31వ సినిమా. ఈ సంక్రాంతికి అద్భుతమైన సినిమా అయినందుకు టీమ్ అంతా చాలా ఎంజాయ్ చేస్తున్నాం. ఈ సక్సెస్ అనిల్ ఒక్కడిదే కాదు.. టెక్నీషియన్స్ అందరిదీ. మీరందరూ ఉన్నారు కాబట్టే ఇంతపెద్ద సక్సెస్ వచ్చింది. ఈ సినిమా హిట్ అవుతుందనుకున్నా.. కానీ ఇంత పెద్ద హిట్ అవుతుందని నేను కూడా ఊహించలేదు. ఈ క్రెడిట్ మా టీమ్‌తో పాటు ప్రేక్షకులదే. మిమ్మల్ని కొంచెం నవ్విస్తే చాలు ఆ సినిమాకి బ్రహ్మరథం పడతారని అర్థం అయింది. వెంకటేశ్‌గారు 'సీతమ్మవాకిట్లో సిరిమల్లె చెట్టు' తో 50కోట్ల క్లబ్‌లో ఉన్నారు. వరుణ్ 'ఫిదా' సినిమాతో 50కోట్ల క్లబ్‌లో చేరారు. ఇద్దరూ 'ఎఫ్ 2' తో 50కోట్ల క్లబ్ దాటేశారు. మా బ్యానర్‌కి హయ్యస్ట్ ప్రాఫిట్ తెచ్చిన సినిమా ఇదే.. చాలా హ్యాపీ'' అన్నారు.

వరుణ్ తేజ్ మాట్లాడుతూ– ''ఎఫ్ 2' సినిమాని ఇంత పెద్ద సక్సెస్ చేసిన ప్రేక్షకులకు బిగ్ థ్యాంక్స్. ఓ సినిమా చేయాలంటే 100 నుంచి 200 మంది ఎఫర్ట్ ఉంటుంది. మా 'ఎఫ్ 2' సినిమాకి ఇంకా ఎక్కువ మంది పనిచేశారు. ఈ సినిమాకి అందరూ చాలా పాజిటివ్ మైండ్‌సెట్‌తో పనిచేశారు.. అందరికీ థ్యాంక్స్. నేను నిజంగా కామెడీ అంటే ఇద్దర్నే చూశా. ఒక్కరు చిరంజీవిగారు, రెండోది వెంకటేశ్‌గారు. వాళ్లను చూసి ఇలా మనం చేయగలుగుతామా? అనిపించేది. వెంకీగారి పక్కన ఎలా చేస్తాం అనే భయం, సిగ్గు ఉండేది. ఆయన ఓ బ్రదర్‌లా నా పక్కన ఉంటూ సపోర్ట్ చేశారు. వెంకీగారు నిజంగా నా కో బ్రదర్, బెస్ట్‌ఫ్రెండ్. మీతో పనిచేయడం మరచిపోలేను. వెంకీగార్ని, అనిల్‌గార్ని, ఈ టీమ్‌ని మిస్ అవుతున్నందుకు ఎక్కడో ఫీలింగ్ ఉండేది. కానీ, త్వరలోనే 'ఎఫ్ 3' సినిమా చేయబోతున్నాం. మీ అభిమాన హీరో ఎవరైనా కావొచ్చు. కానీ, వాళ్లందరికీ నచ్చే కామన్ వ్యక్తి వెంకటేశ్‌గారు'' అన్నారు.

అనిల్ రావిపూడి మాట్లాడుతూ– ''ఈ సంక్రాంతికి ఇంత మంచి సినిమా తీసే అవకాశం ఇచ్చిన మా నిర్మాతలకి థ్యాంక్స్. ప్రతి సినిమా నాకు ఓ ఎత్తు అయితే ఈ సినిమా మరో ఎత్తు. నటీనటులందరూ లైఫ్‌పెట్టి పనిచేశారు. అందరికీ థ్యాంక్స్. తమన్నా, మెహరీన్ చాలా బాగా నటించారు. దేవిశ్రీ గారు మంచి మ్యూజిక్ ఇచ్చారు. వెంకీ సార్‌తో కలిసి వరుణ్ చాలా కష్టపడి చేశాడు. మళ్లీ మళ్లీ వరుణ్‌తో పనిచేయాలనుకుంటున్నా. వెంకటేశ్‌గారి దెబ్బకి బాక్సాఫీస్ అబ్బ. ఈ చిత్రంలో వెంకీగారు లుంగీ కట్టుకుని డ్యాన్స్ చేస్తుంటే 'ఇంట్లో ఇల్లాలు వంటింట్లో ప్రియురాలు' గుర్తొచ్చింది. ఆయన ఒక లైబ్రరీ. మనం ఏరుకోవడమే. ఆయన ఈ సినిమా కోసం ఎంతో కష్టపడ్డారు. ఈ నవ్వుల్ని మీకు ఇచ్చినందుకు మీరు నవ్వుతూ కలెక్షన్లు ఇచ్చారు. నా లైఫ్‌లో ఇది నవ్వుల సంక్రాంతి.. ఇంత పెద్ద సక్సెస్ ఇచ్చినందుకు ప్రేక్షకులకు ఎప్పుడూ రుణపడి ఉంటాం. మా టీమ్‌ని ఎంతో ఎంకరేజ్ చేసిన మహేశ్ బాబుగారికి థ్యాంక్స్. 'ఎఫ్ 3' సినిమా కచ్చితంగా ఉంటుంది'' అన్నారు.

నిర్మాతలు శిరీష్, లక్ష్మణ్, కథానాయిక మెహరీన్, సంగీత దర్శకుడు దేవిశ్రీ ప్రసాద్, నటీమణులు అన్నపూర్ణ, రజిత, ప్రగతి, అనసూయ, పాటల రచయితలు శ్రీమణి, కాసర్ల శ్యాం తదితరులు పాల్గొన్నారు.

వేసవి నుంచి వేగం



● శర్వానంద్

2018లో తమిళంలో వచ్చిన సూపర్ హిట్ చిత్రాల్లో '96' ఒకటి. విజయ్ సేతుపతి, త్రిష నటించిన ఈ చిత్రం తెలుగులో రీమేక్ అవుతున్న సంగతి తెలిసిందే. విజయ్ సేతుపతి పాత్రను శర్వానంద్ పోషించనున్నారు. 'దిల్' రాజు నిర్మించనున్న ఈ లవ్ స్టోరీని తమిళ వెర్షన్‌ను డైరెక్ట్ చేసిన ప్రేమ్ కుమార్ దర్శకత్వం వహించనున్నారు. ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ఏప్రిల్ నుంచి స్టార్ట్ కానుందని సమాచారం. హీరోయిన్‌గా సమంత యాక్ట్ చేస్తారనే ప్రచారం జరుగుతోంది. కలిసి చదువుకున్న ఫ్రెండ్స్ అందరూ చాలా ఏళ్ల తర్వాత మళ్లీ కలుసుకోవడం, పాత రోజుల్ని గుర్తు చేసుకోవడం, వారిలో ఓ ప్రేమ జంట వాళ్ల తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకోవడం.. ఇలా సినిమా కథ సాగుతుంది. వేసవి నుంచి ఈ షూటింగ్‌లో జాయిన్ అయి జ్ఞాపకాల్లో వేగంగా వెనక్కి వెళ్తారన్నమాట శర్వానంద్. ప్రస్తుతం సుధీర్‌వర్మ దర్శకత్వంలో నటిస్తున్నారు శర్వానంద్.

మరో భారతీయుడు



● కమల్ హాసన్

చేతివేళ్లు మెలితిప్పి అవినీతిని తుడిచేసే ప్రయత్నం చేశారు 'భారతీయుడు' సినిమాలో సైనాపతి. ఇప్పుడు మరో సమస్యను చర్చించడానికి వస్తున్నారాయన. శంకర్ దర్శకత్వంలో కమల్ హాసన్ హీరోగా వచ్చిన చిత్రం 'ఇండియన్' (తెలుగులో భారతీయుడు). ఇప్పుడు ఆ సినిమాకు సీక్వెల్‌గా 'ఇండియన్ 2' రూపొందిస్తున్నారు. లైకా ప్రొడక్షన్స్ నిర్మిస్తున్న ఈ చిత్రం ముహూర్తం శుక్రవారం జరిగింది. కాజల్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రానికి అనిరుధ్ స్వరాలు అందిస్తారు.



● కంగనా రనౌత్

వాళ్ల అంతు చూస్తా

'మణికర్ణిక' సినిమా మొదలైనప్పటి నుంచి ఏదో ఓ వివాదం నడుస్తోంది. దర్శకులు మారడం.. నటుడు సోనూసూద్ తప్పుకోవడం.. తాజాగా సినిమాలో ఝాన్సీ లక్ష్మీ భాయ్‌ను తప్పుగా చిత్రీకరించారంటూ కర్ణిసేన నిరసన తెలియజేస్తున్నారు. ఈ విషయంపై కంగనా రనౌత్ స్పందిస్తూ– ''మా సినిమాను నలుగురు చరిత్రకారులు చూసి సర్టిఫై చేశారు. సెన్సార్ బృందం కూడా చూసింది. కర్ణిసేనకు కూడా ఈ విషయాన్ని తెలియజేశాం. ఇంకా మా సినిమా మీద అనవసరమైన వివాదాన్ని సృష్టిస్తున్నారు వాళ్లు. ఆ పనులు ఆపకపోతే వాళ్లు తెలుసుకోవాల్సిన విషయం ఏంటంటే.. నేనూ రాజ్‌పుత్‌నే.. వాళ్ల అంతు చూస్తాను'' అని ఘాటుగా పేర్కొన్నారు.



● సుశాంత్ సింగ్

గన్ టు గన్

బందిపోటుగా తుపాకీ పట్టిన సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ నెక్ట్స్ చిత్రం కోసం ఆర్మీ ఆఫీసర్‌గా గన్ను పట్టనున్నారు. ఆర్మీ డే సందర్భంగా 'రైఫిల్ మేన్' అనే సినిమాలో సోల్జర్‌గా నటించనున్నట్లు అనౌన్స్ చేశారు సుశాంత్ సింగ్ రాజ్‌పుత్. ఈ సినిమాకు విక్రమ్ మల్హోత్రా, వసు భగ్నానీ నిర్మాతలు. ''ఆధునిక శత్రుత్వం.. కాపాడుకోవాల్సిన సరిహద్దు.. ధైర్యవంతుడైన సైనికుడు'' అంటూ ఈ సినిమా మోషన్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. త్వరలో ఈ చిత్రం షూటింగ్ స్టార్ట్ చేసి ఈ ఏడాదే రిలీజ్ చేయాలనుకుంటున్నారు. 'కిజీ ఔర్ మన్నీ' షూటింగ్‌ను ఇటీవలే కంప్లీట్ చేసుకున్న సుశాంత్ ఇప్పుడు తన బర్త్ డే కోసం 'సంచిరియా' షూట్ నుంచి బ్రేక్ తీసుకుంటారని సమాచారం. ఈ సినిమాలో సుశాంత్ బందిపోటుగా నటిస్తున్నారు. ఈ సినిమా కూడా ఈ ఏడాదే విడుదల కానుంది.

పనిలోనే ఆనందం!



● రకుల్

ఒకటి కాదు రెండు కాదు.. ఏకంగా అర డజను సినిమాలు (తమిళంలో 'ఎన్‌జీకే, దేవ్' శివ కార్తికేయన్‌తో ఓ సినిమా', బాలీవుడ్‌లో 'దే దే ప్యార్‌దే', మర్‌జవాన్, తెలుగులో 'వెంకీమామ') రకుల్ ప్రీత్ సింగ్ బ్యాంక్‌లో ఉన్నాయి. రీసెంట్‌గా ఎన్టీఆర్ బయోపిక్ తొలి భాగం 'యన్.టి.ఆర్: కథానాయకుడు' సినిమాలో ఆమె శ్రీదేవి పాత్రలో కనిపించిన విషయం గుర్తుండే ఉంటుంది. 'దేవ్, ఎన్‌జీకే, దే దే ప్యార్‌దే' సినిమాలు రిలీజ్‌కు రెడీగా ఉన్నాయి. ఇలా ఇన్ని ప్రాజెక్ట్స్ షెడ్యూల్స్, డేట్స్, ప్రమోషన్స్‌ను ఎలా ప్లాన్ చేసుకుంటున్నారు? మీకు అలసటగా అనిపించదా? అన్న ప్రశ్నలను రకుల్ ముందు ఉంచితే.. ''మనం చేసే పనిని ప్రేమిస్తే ఎంత కష్టమైనా సులభంగానే అనిపిస్తుంది. వర్క్ కమిట్‌మెంట్స్ ఎక్కువగా ఉన్నప్పుడు మనల్ని మనం మోటివేట్ చేసుకోవాల్సిన అవసరం ఉంది. కెరీర్‌కు ప్లస్ అవుతున్నప్పుడు ఎక్కువ టైమ్ వర్క్ చేయడంలో తప్పులేదు. ఒక్కోసారి లాంగ్ జర్నీ చేసి కూడా షూటింగ్‌లో పాల్గొనాల్సి వస్తుంది. అయినప్పటికీ నేను ఇబ్బంది ఫీలవ్వను. ఎందుకంటే రోజులో ఎక్కువ పని గంటలు ఉండటాన్ని ఇష్టపడతాను. ఆ పనిలోనే ఆనందం వెతుక్కుంటా'' అని పేర్కొన్నారు రకుల్.

సస్పెన్స్ థ్రిల్లర్

ధ్రువ, అశ్విని, శ్రావణి, తిలక్, సాధన, అప్పలరాజు, హరిత, వంశీ, ఇంద్రతేజ ముఖ్య తారలుగా జైరామ్‌వర్మ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'యమ్ 6'. విశ్వనాథ్ ఫిలిం ఫ్యాక్టరీ, శ్రీలక్ష్మి వెంకటాద్రి క్రియేషన్స్ పతాకాలపై విశ్వనాథ్ తన్నీరు నిర్మించిన ఈ చిత్రం ఫిబ్రవరిలో విడుదల కానుంది. విశ్వనాథ్ తన్నీరు మాట్లాడుతూ– ''సస్పెన్స్ థ్రిల్లర్‌గా రూపొందిన చిత్రమిది. ప్రేక్షకుల్ని థ్రిల్ చేసే అద్భుతమైన కథని జైరాం అంతే అద్భుతంగా తెరకెక్కించారు. ఫిబ్రవరి మొదటి వారంలో రిలీజ్ చేస్తాం'' అన్నారు. ''ఇలాంటి సినిమాలు తమిళ, మలయాళ, కన్నడలో వచ్చేవి. తెలుగు ప్రేక్షకులు కూడా ఇప్పుడు ఈ రకమైన సినిమాల్ని ఎంజాయ్ చేస్తున్నారు'' అన్నారు జైరామ్‌వర్మ. ''మంచి చిత్రం ద్వారా హీరోగా పరిచయం అవుతుండటం హ్యాపీగా ఉంది'' అని ధ్రువ అన్నారు. ఈ చిత్రానికి సంగీతం: విజయ్ బాలాజీ, కెమెరా: మహ్మద్ రియాజ్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: సురేష్, సమర్పణ: పార్వతి.



● ధృవ, అశ్వని